Recently, the Madras Government has taken much pains to survey the under-ground water in Cauvery delta. In that report it has been clearly stated that if as proposed all the wells are dug and deepened in the belt area and after pumping the entire fresh water from the soil, there is a likelihood of sea water entering into the belt and becoming saltish water. They also said that it will take another 10 or 15 years and it will need to spend crores of rupees to pump out again this saltish water and reinforce the ordinary water. These difficulties are there. We are also afraid whether the drought affected areas also may go completely dry after some years after water is taken away as it is done now. For this, the hon. Minister has said we need to send water to the soil also. Though the Bill provides for this, it has not given any specific objectives except a rough picture. There are various small rivers which take water drains for some period. There are proposals with the Central Government to construct certain sluices inside the soil so that the water that comes into the rivers may spread either side thereby make the water to get into the soil to preserve for the future. There are various other schemes also.

My only doubt is whether the Government is really sincere to push through the schemes. Or is it simply to have the Act in their hands for their own reasons? In this respect, I would like to submit one more thing The way in which the Constitution of a Committee to prepare various plans is really a defective one. This has to be changed. Not only these people, the Legislators have to be taken into confidence and included in these Committees for the future Plans.

Thank you, Sir.

(శ్రీ ఎం. వి. పరాంకుశం (ఉనుకూరు) : —అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ భూమి అభివృద్ధి పథకం బిల్లు తీసుకురావటంలో ప్రభుత్వం ఒక సత్యాన్ని గ్రహించిందని మనం తెలుసుకోవలసి ఉంటుంది. ప్రభుత్వం సంవత్సరం క్రిందట జిల్లా అభివృద్ధి బోర్డులు ఏర్పాటు చేసింది. ఇపుడు వాటివల్ల ఏమీ ప్రయోజనము జరగలేదని, వివిధ రకాల భూముల అభివృద్ధి ఏమీ సాగలేదని ప్రభుత్వం ఒక నిశ్చయానికివచ్చి భూముల అభివృద్ధికోసం ప్రత్యేకంగా ఒక చట్టం చేయాలనే అభిప్రాయానికి వచ్చి — యీ బిల్లు తెచ్చినట్లుగా ఉంది. సంవత్సరం క్రిందట జిల్లా అభివృద్ధి బోర్డులన్నారు. ఇపుడు భూముల అభివృద్ధి బోర్డులన్నారు. ఈ విధంగా బోర్డుల అభివృద్ధి చేయటం తప్ప రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎలాంటి కృషి జరగటం లేదన్నది తెలుస్తున్నది. ఈ బిల్లులో వివిధ రకాల మెట్ట భూముల అభివృద్ధికి అనేక మార్గాలు సూచించినా—ఏదైనా భూమి అభివృద్ధి చేస్తే భూమి కలవారి దగ్గరనుండి పన్ను తీసుకోవాలి, డబ్బు వసూలు చేయాలి అనేది యీ బిల్లుయొక్క నిజమైన ఉద్దేశ్యము. రాష్ట్రంలో రైతాంగంయొక్క పరిస్థితులు మెరుగుపర్చటానికి ప్రభుత్వం యే చిన్న

కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ అభివృద్ధి బోర్డు—అని పేరు పెట్టి ఆ భూమి మీద భూమిశిస్తుతోబాటు భూమి అభివృద్ధి పన్నును సకాలంలో కట్టకపోతే 9 పర్సెంట్ వడీతో కూడ లాండ్ రెవిన్యూవలె వసూలుచేసే అధికారాన్ని ప్రభుత్వం చేపట్టటం కోసం యీ బిల్లు తేబడింది. ఈ బిల్లు మేకతోలు కప్పుకొన్న పులివలె కనుపిస్తున్నది. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మెరుగుపర్చటకు ఏ చిన్న కార్యక్రమం చేపట్టాలన్నా ప్రభుత్వానికి అయ్యే డబ్బు ఆ రైతులనుండి రాబట్టాలనే దురుద్దేశం యీ బిల్లులో కనుపిస్తున్నది. ఆంధ్ర తెలంగాణా అనే విచక్షణ చూపకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తించేటట్లు యీ బిల్లు తీసుకురావచ్చారు. ఆంధ్ర తెలంగాణా విచక్షణ చూపకుండా ఉండటంలో మాత్రం యీ బిల్లు గొప్పగా ఉన్నది. ఈ బిల్లు రీజినల్ కమిటీకి పంపించాలన్నారు. ఇది ఒక్క తెలంగాణాకే సంబంధించిన బిల్లు కాదు. ఇది మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తించే బిల్లు కాబట్టి దీనిని రీజినల్ కమిటీకి పంపించే బదులు, సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

• శ్రీ పి. గుస్నయ్య :—అధ్యక్షా, యీ బిల్లు చాలా మంచిది. అయితే యీ బిల్లులో పేర్కొన్న అశయాలు రైతాంగానికి, భూములు కలవారికి లభించవని నాకు పూర్తి విశ్వాసం ఉన్నది. అభివృద్ధి అన్న పేరుతో బెటర్‌మెంటు లెవీ వేస్తున్నారు. ఇపుడు జిల్లాకు ఒక డెవలప్‌మెంటు బోర్డు వేశారు. అది ఎంత అభివృద్ధిలోకి వచ్చిందంటే—ఆ కమిటీ మెంబర్స్ యొక్క కాగితాలు అభివృద్ధిలోకి వచ్చాయి కాని జిల్లా అభివృద్ధి కాలేదు. ఇపుడు భూమి అభివృద్ధి అన్నపేరుతో భూమిపై ఇపుడు ఉన్న శిస్తులే కాకుండా అదనమైన బెటర్‌మెంటు లెవీ తీసుకోవటం తప్పిస్తే భూమి అభివృద్ధి చేసేది అందులో లేదని మనవిచేస్తున్నాను. ఇపుడు బ్లాకులలో భూమి అభివృద్ధి చేయటానికి లోన్స్ ఇస్తున్నారు. వెయ్యి రూపాయలు ఒక రైతుకు భూమి ఇంప్రూవ్‌మెంటుకు లోన్ యిస్తే—ఆయనకు ముట్టేది 500 రూపాయలు మాత్రమే. ఆ 500 రూపాయలలో ఆయన తిరగటానికి 200 రూపాయలు ఖర్చవుతుంది. బ్లాక్ ఆఫీసు ఏరియాలో 500 రూపాయలు ఖర్చవుతుంది. చివరకు రైతుకు 300 రు.లు అందుతున్నది. ఇది రైతులకు భూమి అభివృద్ధికి పనికివచ్చేది కాదు. మా జిల్లాలో యీ సంవత్సరం రెండువేల బస్తాలు భూమిమీద ఎరువులు వేయమని చెప్పి ఉచితంగా ఇచ్చారు. కాని అక్కడ ఉన్నటువంటి జిల్లా అధికారులు బ్లాక్ అధికారులు కలిసి రైతులందరికి ఇచ్చినట్లుగా వూరకే లిస్టు వ్రాసి బజారులో 30, 40 వేల రు. లకు అమ్ముకొన్నారు శ్రీకాకుళం జిల్లాలో మొన్న కరువు వచ్చింది. 60 కోట్ల రు.ల నష్టం వచ్చింది. తుఫాను వచ్చింది. 60 కోట్ల రు.ల నష్టం వచ్చింది. ఆ జిల్లా చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉంది. ఆ జిల్లాను యీ బెటర్‌మెంటు లెవీనుండి తప్పించాలి. ఇవాళ ఇరిగేషన్ క్రింద కోట్ల లక్షల రూ.లు ఖర్చుచేస్తున్నారు. మన పి. డబ్ల్యు. డి. మన భూములకు నీరు వెళ్ళటానికి కట్టరు. వారికి ఎక్కువ లాభం ఎక్కడ వస్తుందో, వారికి హెచ్చు పర్సంటేజ్ ఎక్కడ ఇస్తారో, ఎవరైతే వారి వెనుక భజన చేసుకొని తిరుగుతారో, అక్కడ వారికి లక్ష, 50 వేలు ఎస్టిమేట్సు శాంక్షన్ చేస్తారు. ఒక ఎం.ఎల్.ఏ ఏ వర్క్ గురించి అయినావ్రాస్తే దిక్కులేదు. అక్కడ 50 వేల ఎకరాలు ఆయకట్టులో కలుస్తుందని, ఆ వర్క్ చేయమని నలుగురు

ఎం. ఎల్. ఏలు వ్రాసినా దానిమీద ఏమీ నిబంధనలు జరగలేదు. వారంలో రావులు త్రవ్వుతున్నారు. మూడు వేల రూ.లు ఒక దానికి ఎస్టిమేట్ వేస్తే — రివైజ్డ్ ఎస్టిమేట్స్ 9 వేలు, 12 వేలు అవుతుంది. సుమ్యూ 3 వేలు రూ.లకు తయారయి పోతుంది. రివైజ్డ్ ఎస్టిమేట్సు మాత్రం 12 వేల రూ.లకు జరుగుతుంది కష్టపడి ప్రజలిచ్చిన డబ్బును ప్రభుత్వ దబ్బును దుబారాగా వారికి ఇవ్వటమే ప్రభుత్వానికి తెలుసుగాని "ఆ డబ్బు ఏమైంది, ఎట్లా ఖర్చుపెట్టారు" అని చెబుతుకొనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను. 20, 30 వేలు ఖర్చుచేసి 70 అడుగుల పెడల్పున పెద్ద బావి త్రవ్వి ఐదిమంది, ఐదుగురు కలసి సుమారు 100 ఎకరాలు. 50 ఎకరాలు వ్యవసాయం చేయటానికి రెండుమూడు పంపులు పెట్టించటానికి కావలసి నటువంటి ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తే బాగుంటుంది. ఆలా చేయకుండా ఇలా రివైజ్డ్ ఎస్టిమట్సు క్రింద యీ డబ్బు అంతా ఖర్చు చేసి ప్రజల డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు, అది బాగాలేదు. భూమి అభివృద్ధి పేరుతో అక్కడ కాగితాల అభివృద్ధి తప్ప రైతులకు కావలసిన సహాయం, భూమికి కావలసిన ఎరువులు యిత్యాదులు యిటువంటివేమీ లేకుండా పోతున్నది. దీని సంబంధించి ప్రభుత్వం ఏమి చేస్తుందో నాకు తెలియదు. తమ దయ—ఏ విధంగా చేస్తే ఆ విధంగా చేయవచ్చునని నేను హృదయపూర్వకంగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్ష, ఈ బిల్లు చాలా గొప్పది. కాని, యిది ప్రాక్టికల్‌గా మన ఆంధ్రప్రదేశ్‌లో జరగదని మాత్రం గట్టిగా చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఎందుకంటే — దీనికి సంబంధించి తీసుకునే స్కీము చాలా వ్యయంతో కూడినటువంటిది. ఎందుకంటే —సముద్ర ప్రాంతంలో తుఫానులవలన విపరీతంగా నష్టపడిన ప్రాంతాలను సంబంధించి మొట్టనే అవసరమైన పథకాలు వేసి వాటిని సరిజేసే పరిస్థితి యిప్పటికే లేదు. ప్రభుత్వం ఆ విషయంలో ఫెయిల్ అయింది. 57 వ సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో బ్రహ్మాండమైన వెల్లువలు వచ్చి, అటు నదులు, యిటు సముద్రం పొంగి చెప్పలేని నష్టం కలిగింది. దాదాపు కొన్ని వేల ఎకరాలలో యిసుక మేట వేసేసింది. ఎంతో నష్టకరమైన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆఫీసర్సు వచ్చి చూసినారు. ఆ ఇసుకను తీసివేసి సాగుకులాయకి చేసే దానికి యింతవరకూ పూనుకోలేకపోయినారంటే —యిలాంటి కార్యక్రమం యింక ఎట్లా అమలులోనికి వస్తుందని మనం నమ్మాలి ? ఎందుకంటే — యీనాడు ప్రతి దానికీ డబ్బు లేదు, డబ్బు లేదు అని చెబుతున్నారు. అందులోనూ యీనాడు గ్రామాలలో వుండే అన్ని రకాలైన భూములయొక్క భూసారాన్ని ఏదో విధంగా దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతున్నవి. గాలి తుఫానులవల్లగాని, సముద్రం పొంగడంవలనగాని, కొండవాలు ప్రాంతాలలోగాని, ఎక్కువ వర్షాలవల్ల కారే నీటివల్లగాని రకరకాలుగా యీనాడు అనేక ప్రాంతాలలో భూసారాన్ని రక్షించుకోలేని పరిస్థితులు వున్నాయి. మేము అమధ్య అప్పర్ సీలేరు వెళ్ళి చూశాము. ఒరిస్సా ప్రభుత్వం యీ కార్యక్రమాన్ని చేబట్టి వుంది. ఉధృతంగా పైనుంచి వచ్చే నీటికి

మట్టి కొట్టుకుపోకుండా గట్లు వేశారు; పచ్చిక పెంచారు; జీడి మామిడి మొదలైన రకరకాలైన చెట్లు వేశారు. చెట్లు వేసిన ఫలితంగా—ఆ ప్లాన్ ఎవరు వేశారో తెలియదుగాని—ఎక్కువ విస్తృతంగా వేయడంవలన ఆ చెట్లతో నిండి, సాగుకు లాయకీ అయిన భూమి తక్కువ ఆయింది. వేసిన గట్లు దిగిపోయాయి ఈ భూమిలో—ఏ కొండవాలు ప్రాంతం నుంచి దిగజారి వెళ్ళే నీటి ఆధారంతో పైరు పెట్టుకుని జీవించేవారు. ఎప్పుడైతే యిక్కడ గట్లు పెట్టిన ని అరికట్టారో క్రింద నీళ్లు రాక వారు యిబ్బందిలో పడ్డారు. ఇలాంటి పరిస్థితులలో కొన్ని ప్రాంతాలలో నీటిని నిలబెట్టి పైరు సాగించడానికి అవకాశం వున్నప్పటికి, దానిపై నీటి ఊట వస్తుందని దాని ప్రకారంగా నీటి సరఫరా అవుతుందని ఆశించేవారు దెబ్బ తినడానికి అవకాశాలు వుంటాయి.

మరొక విషయం. భూగర్భ జలసంపదను, తద్వారా సరఫరా చేయడం కొరకు ఆ విషయాన్ని మంత్రిగారు చెప్పాడు, చాలా సంతోషం. ఇలాంటి ప్రయత్నం ఏ ప్రాంతంలో చేస్తారో ఆలోచించాలి. కొండవాలు ప్రాంతాలలో చేయగలమా? కొన్ని ప్రాంతాలలో—సత్యవేడు మొదలైన ఏ ప్రాంతమైనాగాని—చెరువులు మొదలైన వాటికి సంబంధించి, ఎన్ని సంవత్సరాలనుంచి ఎన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికి, మూడు పూసాలకంటె ఎక్కువ అక్కడ నీళ్ళు వుండడంలేదు. స్టాగ్‌నెట్ కావడానికి అవకాశాలు లేవు. మూడు నాలుగు వేలు ఖర్చుపెట్టి త్రవ్వినప్పటికికూడ ఉపయోగమేమీ వుండే పరిస్థితి లేదు. దీనిని ఏ విధంగా పరిష్కరిస్తారో అర్థం కావడంలేదు. ఈ భూసారాన్ని రక్షించే విధానం ఏమిటి? నీటిని నిలబెట్టగలిగిన పరిస్థితులను, వాటికి సంబంధించివున్న అవకాశాలను ప్రజలకు విచ్చలవిడిగా చెప్పి వారికి కావలసిన సబ్సిడీ యితర రూపాలలో ఆర్థికంగా సహాయం చేసి, ఆ యా గ్రామాలలో వున్న వారి భూములలోని భూసారాన్ని రక్షించుకునే విధానం, నీటిని స్టోర్ చేసుకునే విధానం చెప్పగలిగినవారిని ప్రోత్సాహపరచాలి. ఎందుకంటే—ప్రభుత్వం తానే స్వయంగా చేస్తానని ముందుకు వచ్చినట్లయితే, ఎక్కడనో ఒక ప్రాంతంలో మాత్రం చేస్తారు—బెటర్‌మెంటులాగా అన్నిచోట్లా కలెక్టు చేస్తారు; దానివలన కలెక్టు చేయడం జరుగుతుంది, పనిమాత్రం పూర్తికాదు. ప్రోగ్రాం అంతా అట్టర్ ఫెయిల్యూర్ అవుచుంది. వారు అక్కడ గోలపెట్టడం జరుగుతుంది. ఇంతకుముందు అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఒక స్కీము వేసింది. పచ్చిరొట్ట ప్రచారం చేయాలి; ఎక్కువ పంట పండుతుందని. అందువల్ల రైలు కట్టలు, బోరంబోకులు, పొలంగట్లు వాటి చుట్టూ జిల్లేడు, నేలతంగేడు యివన్నీ పెంచారు. వాటి పరిస్థితి ఏమైనది? ఈనాడు సాగుకు లాయకి ఆయిన భూములు ముళ్ళచెట్లతో అరణ్యంగా మారిసవితప్ప, వాటిని వంట చెరుకుగా వుపయోగించే పరిస్థితి వచ్చిందితప్ప, ప్రభుత్వం ఆలోచించిన విధంగా పచ్చి ఎరువులు వుపయోగించి ఎక్కువ పంటను పండించే పథకం మాత్రం ఫెయిల్ అయింది. అదేవిధంగా యిదికూడా ఫెయిల్ ఆవుతుంది. మన పొరుగు రాష్ట్రంవారు చేశారు, కళ్లారా చూస్తున్నాం. ప్రకృతి సిద్ధంగా వుండే పరిస్థితులనుబట్టి గ్రామాలలో రైతు చేసుకుంటూ వెడుతున్నాడు. ఈ భూసారం విషయంలో వేల అంతా రాష్ట్రి మంతటా ఒకటే విధంగా వుండదు. హైదరాబాదుకు నెల్లూరుకు ఎంతో

తేడా వుంటుంది. రైతులను గనుక ఎంకరేజ్ చేస్తే వారే అందుకు అనుగుణమైన విధానాలతో ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం చేయవలసింది కల్ల; అందువల్ల నేను యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్ష, మన రాష్ట్రంలో ఇది ఒక మంచి బిల్లుగా ప్రవేశపెట్టారు. ఆంధ్రలో 49 నుండి ఇలాంటి శాసనం ఒకటివున్నది; కాబట్టి రాష్ట్రం మొత్తంమీద ఎక్కడెక్కడ ఎలాంటి కార్యక్రమం అమలు చేయవలసిన అవసరం వున్నది, అందుకు కావలసిన వనర్లు ముఖ్యంగా సమకూర్చాలి అన్న విషయాలన్నీ కూడ ప్రభుత్వముందు వుండివుండాలి న్యాయానికి. కాని, అంతటి కార్యక్రమం 19 నుండీకూడ జరిగినట్లు కనిపించడం లేదు. 49 అనంతరం 58 లో తెలంగాణాకు విస్తరించబడిన మరొక చట్టం వున్నా మొత్తంమీద జరగవలసిన కార్యక్రమం ఏదైనా ఇక్కడో, అక్కడో చాల చిన్న ఎత్తులో జరిగిందేమోతప్ప రాష్ట్రంలో వున్న భూమి అంతాకూడ, ఏరులవల్లగాని, గడలవల్లగాని అప్పుడప్పుడు కొండలమీదనుండి వచ్చే పెద్ద ప్రవాహాలవల్లగాని కొట్టుకుపోకుండా నిలబెట్టటం సాధ్యపడిందా, నీరంతాకూడ ఆ ప్రాంతములోనే ఇంకిపోవడానికి అక్కడ సాధ్యపడి, ఆ మాగాని అనువుగా మార్చడానికి కావలసిన ఏర్పాట్లు సాగినాయా అనేది ఆలోచించుకున్నప్పుడు అలాంటిది ఆటే జరిగినట్లుగా కనిపించదు బాగా జరిగివున్నట్లుగా వుంటే యీ ప్రాంతాలలో సాయిల్ ఇరోజను లేకుండా—కాంటూర్ బండింగ్‌వల్ల ఇన్ని లక్షల ఎకరాలుగాని, ఇన్ని వేల ఎకరాలుగాని సాగుకు వచ్చిందవి, ఆ ప్రాంతాలలో వున్న వ్యవసాయదారులంతాకూడ ఆర్థికంగా అభివృద్ధి చెందారని, దీనికోసం ప్రభుత్వం ఇంత వ్యయం చేసిందని చెప్పడానికి వీలుగా వుండేది. కాని, అలాంటి సమాచారంమాత్రం శాసనసభ ముందుకు రాలేదు. కాని, ఇది చాల అత్యవసరంగా చేయవలసిన కార్యక్రమం. అయితే, దీనికి ఆర్థిక వనర్లు ఏపాటిగా కావలసి వస్తాయి అంటే దానికికూడ వారిముందు అంచనా లేదు. అంచనా వుండడానికికూడ సాధ్యంకాని పరిస్థితిలోనే యీ బిల్లు వచ్చింది. రాష్ట్రం మొత్తంమీద ఏ యే ప్రాంతాలలో ఏలాంటి అభివృద్ధిని సాధించవలసిందీ, యీ ఆశయాలకు లోబడి ఆలోచనలో వున్నవేతప్ప ఇంతవరకు ఒక కార్యరూపం కనీసం ప్రణాళికా రచనరూపంలోకూడ లేనందువల్లనే మనం యీ స్థితిలో వున్నాము. చట్టాలు వుంటే అక్కరకు వస్తాయేమో అనే ఉద్దేశ్యంతోనే మనం దీనిని పాస్ చేయాలి. ఒకవేళ చట్టం లేకపోతే ఆంధ్ర దేశానికి ఆర్థికంగా అదనమైన వనర్లు సమకూడితే, అగ్రికల్చరు డిపార్టుమెంటువారి చేతికి పది డబ్బులు వస్తే, ఏ పనిఅయినా చేయడానికి సాధ్యపడదు, చట్టం వుంటే నే యీ పని చేయడానికి సాధ్యపడుతుందనే ఆలోచనతో యిది వచ్చివుంటుంది, కాబట్టి పాస్ చేయవలసి వుంటుంది. మనకు యీనాడున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వచ్చే 5 సంవత్సరముల కాలంలో లేక వచ్చే పది సంవత్సరాల కాలంలో సాయిల్ ఇరోజన్ క్రింద కాంటోర్ బండింగ్ క్రింద యింతింత ఖర్చు పెట్టబోతున్నాము, యీ యీ ప్రాంతాలను అభివృద్ధి చేయబోతున్నాము అన్న విషయాలు మనముందుకు రాలేదు. సముద్ర ప్రాంతాలలో ఒక్కొక్కప్పుడు ఒక తుపాను వచ్చిందంటే పేద్యం చేస్తున్న భూములన్నీ కూడా మేటలు వేసిపోతూ వుంటాయి. ఇసుకతిన్నెలు వచ్చి చిన్న

కొండవలె తయారవుతుంది. సాధారణమైన రైతుకు ఆ ఇసుకలిన్నెలను అవతలకు నెట్టి, మళ్ళా ఆ భూమిని సాగులోకి తేవడం సాధ్యం కాదు. చీరాల ప్రాంతములో తోటవారిపాలెంలో యీ స్కీము మూడు సంవత్సరాలు అమలు జరిగినప్పటికీ కూడ, అక్కడ ఆయకట్టు 5,500 ఎకరాలున్నప్పటికిని కూడ, యీ నాటికి 3 వేల ఎకరాలు మాత్రమే సాగుబడికి వచ్చింది తప్ప రెండువేల ఎకరాలూ సాగుబడికి రాలేదు. భూమి అంతా కూడ నీటి పారుదలకు అనుకూలంగా వున్నా, పైన పెద్ద పెద్దగా ఏర్పడిన తిప్పలను తొలగించడం రైతులకు సాధ్యం కాకుండా వున్నది. స్వయంగా చేసుకుంటాము, ట్రాక్టరులు యివ్వండి అంటే నల్లభూమి అయితే ఒక రేటు, ఇసుక భూమి అయితే మరొక రేటు పెట్టారు. నల్లభూమిలో అయితే త్వరగా ఆరిగిపోదట, ఇసుక భూమిలో త్వరగా ఆరిగిపోతుందట. అందువల్ల నల్లభూమిలోకంటె ఇక్కడ నూటికి 20–30 రూపాయలు అదనంగా ఛార్జి చేస్తున్నారు అందులో కూడ కావలసిన యంత్రాలు సరఫరా కావడం లేదు, మనకున్న ఇంజనీరింగు సెక్షను మనం తలపెట్టిన శాసనానికి అనుకూలంగా భూమిని అభివృద్ధి చేయడానికి తగినట్లుగా వున్నదా లేదా అనేది కూడ చూడాలి. అగ్రికల్చరు డిపార్టుమెంటు స్వాధీనంలో వున్నటువంటి ఇంజనీరింగు సెక్షను వసర్లు ఏపాటి, సిబ్బంది ఏపాటి, మనం తలపెట్టిన కార్యక్రమం చేయడానికి దీనికి సాధ్యపడుతుందా అందుకోసం మనం చేస్తున్న ఆలోచన ఏమిటి అన్న విషయం గురించి కూడ ఆలోచించడం లేదు. సమగ్రమైన స్వరూపంలో శాసనం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే యీ శాసనం చిత్తుకాగితాలలో వుండిపోతుందా, లేకపోతే స్టాట్యూట్ బుక్‌లోనే విలిచిపోతుందా, లేక ఆచరణలోకి వస్తుందా, లేదా అనేది సందేహంగా వున్నది. మన వ్యవసాయ మంత్రి రైతులకు ఆత్మీయుడుగా చెప్పుకుంటున్నారు కాబట్టి, ఇంత కాలం శ్రద్ధ వహించక పోయినా, ఇప్పుడైనా ప్రత్యేకమైన శ్రద్ధ వహించి యీ చట్టాన్ని పూర్తిగా అమలులోకి తీసుకువచ్చి, ఇటు రాయలసీమ ప్రాంతములోగాని, తెలంగాణా ప్రాంతములోగాని, కోస్తా ప్రాంతములోగాని రైతులకు జరుగుతున్న అపారనష్టాన్ని తొలగించడానికి అవసరమైన ఆర్థికవనర్లు బడ్జెటులో సమకూర్చి అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను. వారు ఆ లక్ష్యంతోనే ఇప్పుడు దీనిని తీసుకువస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. అయితే, ఒక విషయం ప్రత్యేకంగా మనవి చేయాలి. ఇందులో కమిటీలకు కలెక్టరులనే చైర్మనులు ఆంటున్నారు. ప్రతి ఒక్క కార్యక్రమం చేయడానికీ యీ నాడు కలెక్టరుకు తీరుబడి వున్నదా అని ఆలోచిస్తే వాస్తవానికి లేదని మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఆయనకే అప్పగిస్తే కలెక్టరు యీ నాడు దశకంఠుడుగా మారిపోయాడని ఎవరో అన్నారు. జిల్లాలోవున్న యావత్తు వ్యవహారాలన్నీ కూడ—ప్లానింగు, అగ్రికల్చరు, ఇరిగేషను, కో ఆపరేషను—ఆదేమిటి, ఇదేమిటి, ప్రతి చిన్న వ్యవహారం కూడ కలెక్టరు దగ్గరకు వెళ్ళవలసిన పరిస్థితి వున్నప్పుడు కలెక్టరుకువున్న శక్తి ఎంత, సామర్థ్యం ఎంత, సమయం ఎంత—అయన ఇంత బ్రహ్మాండమైన పరిపాలనా భారాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తారా, లేదా అనే ఆలోచన లేకుండా మళ్ళా యీ కమిటీకి చైర్మను ఆంటున్నారు. డెవలప్‌మెంట్ బోర్డులు వున్నాయి, జిల్లా పరిషత్తులలో కలెక్టరు వ్యవహరించవలసిన పనులు వున్నాయి, ప్రతి డిపార్టుమెంటుకూ ఆయన తల

అయినాడు. ఇప్పుడూ యీ కమిటీలకు చెర్మనుగా కూడ ఆయనే వుండాలంటే ఆయనకు ఇన్ని పనులు చూడడానికి సాధ్యపడుతుందా లేదా అనేదికూడ ఆలోచించాలి, మేము ప్రత్యేకం రెవిన్యూకోసం వేరే యింకొక ఐ ఎ. ఎస్. ఆఫీసరును వేశాము, ఆయన చూస్తారు అని ప్రభుత్వంవారు చెబుతారు. ఒక్కొక్క జిల్లాలో వేయి పంచాయతీలు వుంటాయి, ప్రతి రోజూ తగాదాలు, పిటిషనులు వస్తూవుంటాయి పంచాయతీల కార్యక్రమాలు చూస్తారా, ఇరిగేషను విషయం చూస్తారా, కో ఆపరేషను కార్యక్రమాలు చూస్తారా—కో ఆపరేటివ్స్ లో చెప్పుతానికే అంతులేని తగాదాల ఆకాశాన్ని అంటుతూ వుంటాయి. ఇన్ని వ్యవహారాల మధ్య చిక్కుకుపోయిన కలెక్టరు యీ పని చేయగలడా లేదా అనేది చూడాలి. ప్రజలచే డైరక్టుగా ఎన్నుకోబడిన శాసన సభ్యునికి ప్రాతినిధ్యం లేదు. ఏదో ఇన్ డైరక్టుగా ఎన్నికై వచ్చిన జిల్లా పరిషత్తు చైర్మెనుకు, పంచాయతీ సమితి ప్రెసిడెంటుకు తప్పకుండా స్థానం ఇస్తున్నారు. ప్రభుత్వ విధానం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. కలెక్టరును ఆక్కడ పెడుతున్నారు. ఈ జిల్లా పరిషత్తు చేర్మెనులు, పంచాయతీ సమితి ప్రసిడెంట్లు డబ్బులు ఇచ్చి కొంత మందిని తిరుపతిలోనో శ్రీశైలంలోనో దాచి, లేదా హైదరాబాదుకు తెచ్చి, అధ్యక్షులుగా ఎన్నికైన వారే కాని ప్రజలతో సన్నిహితమైన సంబంధం ఉన్న వారుకారు. మహారాజులు, జమీందారులు పోతే, ఈ కొత్త మహారాజులను, జమీందారులను సృష్టించి ఏ కమిటీ వచ్చినా వీరికే ప్రాతినిధ్యమట. శాసన సభ్యులు ప్రజల ప్రతినిధి కాదా? శాసన సభ్యుల మీదనే విశ్వాసం లేకపోతే మన ప్రభుత్వం ఎక్కడ ఉంటుంది?

శ్రీ పి వి. కె. రావు:—మన శాసన సభ్యులు చేతులు ఎత్తడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. అది మన కర్మ.

శ్రీ పగిడ కోటయ్య:—ఈ కమిటీ ప్రాతినిధ్యంలో ప్రజా ప్రతినిధులైన శాసన సభ్యులకు స్థానం ఉండాలని కోరుతున్నాను. కులం ఉన్నది కాబట్టి స్థోమత ఉన్నది కాబట్టి రాజకీయ పలుకుబడి ఉన్నది కాబట్టి ప్రతి ఒక్క కమిటీలోను వారికే స్థానం ఇవ్వాలనే లక్ష్యాన్ని, ఆశయాన్ని ప్రభుత్వం విడనాడి ప్రజా ప్రతినిధులకు సరియైన గౌరవం ఇవ్వాలని అర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య:—అధ్యక్షా, ప్రభుత్వం తలపెట్టిన భూసార విధానాన్ని నేను బలపరుస్తున్నాను. ఇది మంచిదే కాని ఆమలు చేసేటప్పుడు జాగ్రత్తతో చేయాలి. స్థితిమంతులు, తెలివికలవారు, గొప్ప వారు ప్రయోజనాన్ని పొందకలుగుతున్నారు కాని పేదలకు ఎందులోను ఎక్కువ ప్రాతినిధ్యం ఇచ్చే ఏర్పాట్లు జరగడం లేదని మనవి చేస్తున్నాను. మా తాలూకాలో కోయలు, గొంత కోయలు, కొండ రెడ్లు ఇటువంటి వారు చాలా మంది ఉన్నారు. వారు ఆఫీసులంటే తెలియని వారు వారు పేరుకు మనుష్యులే కాని నిజానికి పశువుల మాదిరి బ్రతుకుతున్న వారు. వారు స్త్రీపురుషులు కలిసి ఒకే చోట స్నానం చేసే అలవాటు కలవారు. ఇటువంటి వారు పట్టణాలకువచ్చి ఆఫీసుల చుట్టూ తిరిగి ఏ పద్ధతి ఏదో తెలుసుకోడం చాలా కష్టం. పటేలు, పట్వారీలు స్థానికంగా పంచాయతీ ప్రెసిడెంట్లుకూడా పేద వారిని చూచి

వారికి సహకారం ఇవ్వాలని కోరుతున్నాను. తుంపరసే వర్షం భూమికి ఉపయోగించే విధానం చున దేశానికి చాలా అవసరం. పేదలకు ఉపయోగపడే రీతిగా రహస్యిల్దారులకు కలెక్టర్లకు ఉత్తరువులు ఇవ్వాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ) :—అధ్యక్ష. భూసార సంరక్షణ మెట్ట ప్రాంతాలలో ఉపయోగకరమైనదే కాని ఇంతవరకు చేసిన పనులు చూస్తే రైతుకు సంబంధంలేదు. వ్యవసాయ డిపార్టుమెంటు వారు స్వంత డిపార్టుమెంటు ద్వారానో ఇతరులకు కంట్రాక్టు ఇచ్చి కాని చేయించడంలో రెండింతలు మూడింతలు ఖర్చుచేసి, మధ్య దళారీలు బాగుపడుతున్నారు. పనులుమాత్రం సరియైన పద్ధతిలో చేయడం లేదు. రైతు క్రమంగా ఏకేటా చెల్లించవలసిన లాండ్ రివెన్యూతోపాటు అన్నీ చెల్లిస్తున్నారు. పనులు జరగడం విషయంలో రైతుకు ఏమీ అధికారంలేదు. వ్యవసాయ డిపార్టుమెంటు, కంట్రాక్టర్ల పర్యవేక్షణ క్రింద జరుగుతోంది. వంద రూపాయల పని మూడు, నాలుగు వందలు అవుతుంది. అంచే పనికి మించినఖర్చు రైతు నెత్తిపై పడుతోందన్న మాట. ఇది మొదటి లోపం. ఇది చాలా జాగ్రత్తగా చేయవలసిన పని. నాలుగు కాలాలపాటు ఉండాలి. ఈ పనులన్నీ పెద్ద వర్షంకాని, తుపాను కాని వస్తే కొట్టుకుపోతున్నాయి. చేసిన పని ప్రయోజనం లేకుండాపోతుంది. రైతుకు ఈ పనిపై అధికారంలేదు. భద్రంగా చేయాలని చెప్పడానికి లేదు. పని చేసే కంట్రాక్టరు రైతుకు బాధ్యత వహించడు. అందువల్ల ఎవరూ ముందుకు రావడంలేదు. రైతు రు. 200 లతో చేయించుకోగలిగే పనిని ప్రభుత్వం చేస్తే రు. 500 లు అవుతుంది. అంచే రైతు భరించలేని ఖర్చును భరించుకుంటున్నాడన్న మాట. దీనిని సరిదిద్దాలని కోరుతున్నాను. ఈ కమిటీలలో ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం ఉండడంలేదు, సమితి ప్రసిడెంట్లకు కూడా ప్రాతినిధ్యం ఉంచే మాకు ఆక్షేపణలేదు కాని ప్రత్యక్ష సంబంధం లేనివారికి ఇచ్చి శాసనసభ్యులకు ప్రాతినిధ్యం లేకపోవడం న్యాయంకాదు. అన్ని అధికారాలు కలెక్టరుకే అప్పగించడం వల్ల పథకాలు తయారుచేయడంలో సరియైన జాగ్రత్త వహించడంలో లోపాలు జరుగ వచ్చును. ప్రత్యక్ష సంబంధం కలిగిన శాసనసభ్యులకు ఇందులో ప్రమేయం ఇవ్వాలని నా కోరిక. రైతుకు ప్రత్యక్ష సంబంధం ఉండాలి. ఎస్టిమేట్లు వేసేటప్పుడు తగిన జాగ్రత్త వహించాలి. ఎక్కువ ఖర్చు భరించే స్థితిలో రైతులేదు. ఈ లోపాలు సవరించి ఈ బిల్లులో పొందుపరచాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, ఈ బిల్లును ఎప్పుడో తీసుకు రావలసింది. ఇప్పుడు మన మంత్రులకు కొంత మతి పచ్చిందన్న మాట. బుర్రలు కొంచెం యాక్టివ్‌గా పని చేస్తున్నాయన్న మాట. 20 సంవత్సరాలు తరువాత దీనిని తెస్తున్నారు. ప్రభుత్వం చేసే పనులన్నీ తిరుపతి మంగలివాని పని మాదిరి ఉంటున్నాయి. గిరాకీపోకుండా కొంచెం కొంచెం జుట్టు కత్తిరించి అక్కడ ఉంచుతాడు.

Sri G. Sivaiah :—I strongly protest, Sir, to the words she referred "Tirupathi Mangaliwadu".

శ్రీమతి జె: ఈశ్వరీబాయి :—వచ్చిన గిరాకీని వదలకుండా ముందు కొంచెం కొంచెం జుట్టు కత్తిరించి తరువాత ఒక్కరికే గుండు చేస్తాడు. ప్రభుత్వం గూడా

అనేక స్కీములు ప్రారంభించేరు, సగం సగం చేసి వదిలిపెట్టేది. ప్రారంభించిన స్కీములన్నీ ఎంతవరకు అమలు జరిగాయి, ఎంతవరకు లాభమైనదని అడుగుతున్నాను. ఈ బిల్లు బాగానే ఉంది. కాని అమలులో పెడతారా లేదా ? మనదేశం వ్యవసాయ దేశం అన్నిపార్టీ అని పేరు పొందినప్పుడు మనకు తెలుసు. రాజుగారు సూటుబూటులో ఉంటారు. రైతుల కష్టాలు ఆయనకు ఏమి తెలుస్తాయి. పెద్ద భూస్వాములైతే ఏ డబ్బు వేసినా ఇవ్వగలరు చేబదులు ఎక్కడనుంచి ఇస్తారు ? మరల కీజిలియనల్ కమిటీకి పంపుతున్నారు కాబట్టి ఎక్కువ చెప్పకుండా ముగిస్తాను.

Mr. Deputy Speaker :—Now, Sri Raju will speak.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలలో ముఖ్యమైనవి, కమిటీయొక్క కాంపోజిషను విషయంలో యిందులో కాపస సభ్యులు కూడా ఎందుకు ఉండకూడదనేటటువంటి వాదం చాలా బలీయంగా చేయబడినది. ఈ స్కీమ్ను తయారు చేసి వీటిని అమలు పెట్టడంలో రైతుకు ఎంతవరకు భారం పడుతుందనే విషయం ఒకటి. మూడవది మన రాష్ట్రం తక్కిన రాష్ట్రాలకంటె వెనుకబడి ఉన్నాము. ఈ కార్యక్రమం జరగలేదని. మునుస్వామిగారు చెబుతూ యింకొక చోట ఈ స్కీము ఫైలైపోయిందని చెప్పారు. దానికొరకు ముందు స్కీము తయారు చేయడమే కాదు. అభ్యంతరాలు కూడా ఉంటే వాటిని తీసుకోవడం అవి పరిశీలించడం, 50 కంటె ఎక్కువ వద్దంటే ప్రభుత్వానికి పంపించడం ప్రభుత్వం ఆ విషయం సమగ్రంగా పరిశీలించడం, యింత కార్యకలాపం జరిగిన తరువాతనే ఈ స్కీము అమలుపరచడం జరుగుతుంది, గౌరవ సభ్యులందరూ ఒప్పుకున్నారు, ఇది చాలా అవసరమని. భూసారాన్ని బాగుచేయనిదే వీటి ఒనరులు ఏర్పాటు చేయనిదే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయలేము కనుక ఈ బిల్లు చాలా ప్రాముఖ్యం వహించినది, యిది అవసరం, యింతకుముందే రావలసి ఉండె అన్నారు. ఇదివరకు ఆంధ్రలోనూ తెలంగాణాలోనూ యించుమించు యిదే ఉద్దేశ్యములు కలిగిన ఆక్టులు ఉండె. వాటిని అమలుపరచడంలో కొంత జాప్యం జరిగింది. ఏకైక శాసనాన్ని చేసి ఈ కార్యాన్ని సాధించడానికి ప్రయత్నం జరుగుతోంది. నాలుగవ ప్రణాళికలో ఈ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు చెప్పినట్లుగా 5% పెరుగుదల ప్రతి సంవత్సరం వ్యవసాయంలో ఉండాలి. భూసారం, నీరు యీ రెండూ చాలా ప్రాముఖ్యం వహించుతున్నాయి. వీటికి ఎక్కువ డబ్బు వెచ్చించాలి. 70% మెరక వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు బాగుపడాలంటే ఇది తప్పితే యింకొక మార్గం లేదు. గౌరవ సభ్యులు ఈ బిల్లును ఆహ్వానించి నందుకు దీని ప్రాముఖ్యతను గుర్తించినందుకు అభినందిస్తూ ఈ బిల్లును మొట్టమొదట చర్చకు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The question is "That the Andhra Pradesh Land Improvement Schemes Bill, 1968 be read a first time".

The motion was adopted.

Sri V. B. Raju :—I beg to move : That the Bill be referred to the Regional Committee for consideration and report to the Assembly"

Mr. Deputy Speaker :—Motion moved.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వావిలాల గోపాలకృష్ణయ్యగారి అమెండుమెంటు ఉన్నది. రూల్సు ప్రకారం రూలు 128 (B) లో చూడండి. సెలెక్టు కమిటీకి పంపడానికి వీలుందా ? కొంచెం చూడండి. "128-B Motion for introduction of regional Bills : When a regional Bill is introduced, or on some subsequent occasion, the member-in-charge may make one of the following motions in regard to his Bill, namely :—

(a) that it be referred to the regional committee, or

(b) that it be circulated for purposes of eliciting opinion thereon by a date specified in the motion : దీని ప్రకారం యివి రెండే రావాలి. రీజియనలు కమిటీకి పోవాలి. ఆర్కడనుంచి వచ్చిన తరువాత అవసరమైతే సెలెక్టు కమిటీకి పోవచ్చును.

Sri Vavilala Gopalakrishnayya :—We can directly send it to the Select Committee and after coming from the Select Committee, we can send it to the Regional Committee.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సెలెక్టు కమిటీనుంచి వచ్చిన తరువాత మళ్ళీ రీజియనలు కమిటీకి పంపవచ్చునంటారా ? As you said, the rule does not provide.

Sri Vavilala Gopalakrishniah :—That is why, I am giving a precedent. Please refer to the Panchayati Samithi and Zilla Parishad Act It was referred to the Select Committee. పంచాయితీ సమితి జిల్లా పరిషత్తు బిల్లు వచ్చినప్పుడు చాలా సీరియసు డిస్కషను జరిగింది. రీజియనలు కమిటీకి పంపిస్తే యిబ్బంది అవుతుంది. సెలెక్టు కమిటీ మార్పులు చేస్తే మళ్ళా రీజియనలు కమిటీకి పంపించాలా ? If a major change is made, whether that should be referred to the Regional Committee or it be circulated for public opinion ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇదివరకు జరిగి ఉండవచ్చు. కాని రూలులో స్పెసిఫిక్‌గా ఉంది. రీజియనలు కమిటీకి రిఫరు చేయాలని ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సెలెక్టు కమిటీకి ఎప్పుడు పోవాలి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రీజియనల్ కమిటీ నుంచి వచ్చిన తరువాత it becomes the property of the House.

Sri Vavilala Gopalakrishnayya :—If you are going to add anything any substantial changes to the recommendation, then the Regional Committee has a right to say.....

Mr. Deputy Speaker :—As you say, the rule does not provide that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఫస్టు ఈ యిస్యూ తేలనీయండి. ఎందుచేతనంటే అది సీరియస్ విషయం.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—రూల్సు ప్రకారం పీలు లేదు. కన్వెన్షన్సు ఉన్నా యంటారా ?

Sri Vavilala Goplakrishnayya :—That is why I am giving the precedent. You please refer to the Panchayat Samithis and Zilla Parishads Act. Hon'ble Mr. Raju will remember it. It was sent to the Select Committee first and then to the Regional Committee.

Mr. Deputy Speaker :—That Convention is there. I have also noted some of the Bills. But what has the Minister to say about this ?

Sri Vavilala Gopalakrishnayya :—It is a serious issue, Sir. We must follow the convention. Rules have come after that convention. It is being implemented every time. We have got a right to refer it to the Select Committee.

శ్రీ వి. బి. రాజు :—సెలెక్టు కమిటీకి పోతే చాలా ఆలస్యం అవుతుంది. ఈ సెషనులోనే పూర్తిచేయాలనుకుంటున్నాము. రీజియనలు కమిటీకి పంపించి త్వరగా తెప్పించడానికి ప్రయత్నం చేయాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—రూల్సులో లేకున్నా కన్వెన్షన్సు ప్రకారం సెలెక్టు కమిటీకి పంపించాము.

శ్రీ వి. బి. రాజు :—రూల్సు మీద కాదు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—రూల్సు మీద కాదు గాని ఆ పాయింటు చూసుకోవాలా లేదా ?

శ్రీ వి. బి. రాజు :—సెలెక్టు కమిటీ పోవలసిన అవసరంలేదు. మార్పులు అవసరమైతే ఈ హౌసులోనే తీసుకు రావచ్చును.

Sri Vavilala Gopalakrishnayya :—There are two points. One is, whether it can be sent to the Select Committee at this stage. The second is, whether the Minister agrees to it or not.

Mr. Deputy Speaker :—If it is left at that stage, how am I to decide? I am guided only by Rules and not by conventions.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, Rules comes first and that the conventions you say. The precedent has been in the House itself. The ruling was there. Not only the ruling but action was also taken. A bill has come. We have referred it to the Select Committee. The Select Committee has sent it to the Regional Committee.

Mr. Deputy Speaker :—I do not know whether the Government has agreed to it or not. As you say the Panchayati Samithi's Bill must have been agreed to by the Government and then subsequently the House must have allowed the leave.

Sri Vavilala Gopalakrisnayya :—It is not the agreement of the Government. Government have nothing to do here.

Sri V. B. Raju :—I think it is better if you reverse the process. If the House agrees to send it to the Select Committee, it will be allright. Then it will go to the Regional Committee.

Sri P. Subbaiah :—On a point of order, Sir.

Mr. Deputy Speaker :—Under what rule, are you raising the point of order ?

Sri P. Subbaiah :—There is a rule, there is a convention and there is a precedent. They are not contradictory or conflicting. If that is the position, either rule or precedent or convention will go together.

Mr. Deputy Speaker :-What is the procedure you are referring?

Sri P. Subbaiah :—For a precedent, the Government need not agree.

Once a convention or precedent is established, it should be followed. It is a force of law.

Sri V. B. Raju :—It does not need any discussion. The point is simple. Whether the Bill should go to Select Committee or not?

Mr. Deputy Speaker : -The position is that whether the amendment given by Mr. Vavilala Gopalakrishnayya could be admitted or not. He told us that precedents and conventions were there and the Bills were sent to the Select Committee and that convention should be followed.

Sri Vavilala Gopalakrishnayya :—You reject it or accept it, the whole descretion is left to you. The Government has nothing to do with it.

Mr. Deputy Speaker : —I cannot at the same time rule out or give any ruling. I have to look into it. I will defer it.

Sri Vavilala Gopalakrishnayya :—If you defer it, whether this issue will be taken tomorrow ?

Mr. Deputy Speaker :—If your amendment is allowed today, the opinion of the House will have to be taken. Do not press for that. You can withdraw.

Sri Vavilala Gopalakrishnayya :—I am not going to withdraw, Whatever it may be. It is not a convention of any other House. It is a convention of this House.

Mr. Deputy Speaker :—Under what circumstances, it must have been taken we have to look into it.

Sri Vavilala Gopalakrishnayya :—I have asked the Secretary, Legislature to give all the records.

Mr. Deputy Speaker :—I will have to call for the records and have to look into it. Or I have to disallow it, since it is not governed by Rules.

Sri Vavilala Gopalakrishnayya :—No. There is a convention.

Mr. Deputy Speaker : Conventions are not binding.

Sri Vavilala Gopalakrishnayya :—How can it be ? The House is having a convention. If you please see that the conventions are more important, in so many cases than the rules. For instance.....

Mr. Deputy Syeaker : That is why I have asked you not to press for it.

Sri Vavilala Gopalakrishnayya :—It is a right of the House. For instance, the Call Attentions are there. If you go according to the Rule, only one call attention is allowed. But we are taking many call attentions. When it was raised, it was said that we are going by convention and that rule would not stand.

Mr. Deputy Speaker :—Whether we should follow convention or not I wanted to see. Let us examine it ; and bring an amendment to it. You withdraw it first.

Sri Vavilala Gopalakrishnayya : -Losing the right and afterwords claiming the right it is some hing....

Mr. Deputy Speaker :—Otherwise postpone it.

Sri Vavilala Gopalakrishnayya : It is a most important issue. If the House is not going to follow....

The Minister for Law. (Sri T. V. Raghavulu) :—Even after giving the ruling, if there is an argument, there cannot be a finality.

Mr. Deputy Speaker :—There is nothing lost Mr. Raghavulu. I have disallowed it.

Sri Vavilala Gopalakrishnayya :—What is the ruling ?

Mr. Deputy Speaker :—Because, it does not provide in the Rules, I have disallowed it.

Sri Vavilala Gopalakrishnayya :—You are creating a very serious situation in the House. Tomorrow, the whole thing will be upset.

Mr. Deputy Speaker :—Let us review it.

Sri C. V. K. Rao :—How can you disallow it ? The opinion of the House must be taken. Vote must be taken here.

Mr Deputy Speaker :—He has raised a point of Order and I have given my decision.

Sri P. Subbayya :—You have a right to allow or disallow ; that is not the point ; we have set up certain conventions in this House and we have followed them so far.

Sri Vavilala Gopalakrishnayya :—What is the use if the House isnot able to follow its own conventions ?

Mr. Deputy Speaker : - I never meant that the conventions should not be followed. I said, your amendment is not covered by the rule. Therefore, I have disallowed it.

Sri Vavilala Gopalakrishnayya :--The House has allowed such amendments ten times earlier.

Mr. Deputy Speaker :—I do not know the circumstances.

Sri Vavilala Gopalakrishnayya :—Circumstances cannot change the convention or rule.

Mr. Deputy Speaker :—Therefore I said that he should withdraw ; and you wanted postponement.

Sri Vavilala Gopalakrishnayya :—Please let me know when I can move an amendment to refer a Bill to a Select Committee.

Mr. Deputy Speaker : - Not on this issue, but in other issues. What you say should apply to other Bills also.

Sri Vavilala Gopalakrishnayya—I have got a right to say....

Sri C. V. K. Rao :—We are very much confused. There may be precedents.

Mr. Deputy Speaker :—There may be precedents and I do not know the circumstances in which it might have been done.

Sri C. V. K. Rao :—Here is a Member who has given an amendment that the Bill should be referred to a Select Committee and you have got to take the opinion of the House. There is no question of convention or precedent. I think the hon. Minister may be generous enough to agree to this.

Mr. Deputy Speaker :—Rule 128-B of the Assembly Rules does not provide for this. It only says, that it may be referred to the Regional Committee, or that it be circulated for purposes of eliciting opinion thereon by a date specified in the motion'.

Sri C. V. K. Rao :—This is a consolidated Bill.

Mr. Deputy Speaker :—It does not apply to this.

Sri K. Prabhakara Rao :—When once the amendment is admitted by the Speaker and placed on the agenda of the House, can it be again disllowed ?

Mr. Deputy Speaker : - I have given my ruling.

Sri C. V. K Rao :—Let it not be so mechanical, Sir.

Mr. Deputy Speaker :—The rules do not provide for that. Otherwise, there is no objection.

Sri C. V. K. Rao :—The hon. Member was talking about conventions on which the hon. Minister may be good enough to accept that But if the hon Minister is so stiff, we are helpless. Then, you can at least take the opinion of the House whether it should be referred to the Select Committee or not.

Mr. Deputy Speaker : -But the rules do not provide for it.

Sri C V. K. Rao :—The rule does not provide that the Minister should give notice that the Bill should be referred to the Regional Committee. How does the rule provide for it? It is because it is a matter which affects Telangana area and that such bill should be referred to the Regional Committee. How is it that the wonderful Minister has brought an amendment that it may be referred to a Select Committee.

Mr. Deputy Speaker : -I have just heard you.

Sri C. V. K. Rao :—I should not be kept in suspense.

Mr. Deputy Speaker :—What is it you want ?

Sri C. V. K. Rao :—You take the opinion of the House. What will happen to the amendment ? You cannot rule out an amendment.

Mr. Deputy Speaker :—The rules do not provide for it.

Sri C. V. K. Rao : -How can the Chair disallow an amendment ? I have not come across in these two years where an amendment has been disallowed on this account. It it has been disallowed, it would not have found a place on the agenda.

Mr. Deputy Speaker :—Because it is placed on the agenda, it does not mean that it cannot be disallowed.

Sri Ch. Rajeswara Rao :—Rule 128-B does not preclude or prohibit its reference to a Select Committee.

Mr. Deputy Speaker : -The rule (128-B) specifically allows two things, that the Bill may be referred to the Regional Committee or that it may be circulated for purpose of eliciting opinion thereon.

Sri Ch. Rajeswara Rao :—Now we are at the stage of referring the Bill to the Regional Committee. Before it goes to the Regional Committee, a Member can move that it may be referred to a Select Committee, and thereafter it will go to the Regional Committee.

Mr. Deputy Speaker :—The third alternative which you now said, is not in the rules.

Sri Ch. Rajeswara Rao :—We are more interested, not in the letter of the rule, but in the spirit of the rule.

Mr. Deputy Speaker :—But the Government can accept it, and so I have asked the Government.

Sri V. B Raju : -If I understand correctly, there is no positive prohibition that it shall not be referred to a Select Committee. But if the Government agrees or if the House actually accepts that it should go to a Select Committee, then it can go to a Select Committee. If the Government has come with a motion that the Bill may be referred to a Select Committee, it is not actually objectionable and it cannot be objectionable because there is no positive objection in the rules.

Mr. Deputy Speaker :—In the Rules there is no scope to move that it should be referred to a Select Committee. It can be referred to a Regional Committee.

Sri Vavilala Gopalakrishnayya :—Why ?

Sri Ch. Rajeswara Rao :—An hon. Member has moved a motion and the proper authority to discuss about that matter is this House itself.

Mr. Deputy Speaker:—Whether it can be sent to a Select Committee is one of the proposals which the House should decide. But, as it is, it is not governed by the rules. Then, Sri Vavilala Gopalakrishnayya wants that a convention should be established and though it is not it the rules it must be allowed.

Sri Ch. Rajeswara Rao :—You can follow the rule or establish? a convention.

Mr. Deputy Speaker :—For that, the Government also must agree.

Sri Ch. Rajeswara Rao :—Since the subject matter is before the House, under your stewardship or guidance this can be referred to Select Committee provided the Government accepts it.

Mr. Deputy Speaker :—The Minister says it is not necessary.

Sri V. B. Raju :—The argument is about the admissibility of the motion for referring the Bill to a Select Committee. An hon. Member has actually said, 'how can it be admitted ? It is against the rules and it could not have been admitted'.....Still, as I understand, there is no bar for this House to consider if the Member in charge comes with a motion that it should be referred to a Select Committee.

Mr. Deputy Speaker :—That power is there in the previous convention. But there is the bar according to the rule. If it is a matter of convention, if the Government accepts to take the opinion of the House it can be done.

Sri Ch. Rajeswara Rao :—It is not a question of convention or no convention. Now the question is that it should be referred to the Regional Committee. The amendment is that it should be referred to a Select Committee.

Mr. Deputy Speaker :—Which has to be taken first ?

Sri V. B. Raju :—If you want, you may take the opinion of the House. We have no objection.

Mr. Deputy Speaker :—This amendment is being allowed though there is no provision in the rules. That is exactly my point of view.

Sri V. B. Raju :—Whether the amendment is in order, you are trying to examine When you have referred to me whether I am accepting it, there is not much of a room for a controversy.

Sri Ch. Raieswara Rao :-- It is all hair-splitting. The rule is clear The rule does not preclude the House from referring the Bill to a Select Committee .

Sri V. B. Raju :—Even according to the rules, when it is to be circulated for eliciting public opinion, there need not be a bar for referring it to a Select Committee. Therefore there is no positive impediment that it shall not be referred to a Select Committee.

Mr. Deputy Speaker: -It is better for the Government to accept·

Sri V. B. Raju :- Why should Government accept ? Why the House carnot consider the amendment, it can be examined. As far as the Government is concerned, when there is an amendment for the house to consider, we are preparedto consider that amendment.

Sri Ch. Rajeswara Rao :—The amendment may be taken up.

Mr. Deputy Speaker .—It would mean this way, that the amendment is taken up by convention.

Sri C. V. K. Rao : There is no question of convention. The rule specifically provides for it.

Mr. Deputy Speaker :—The rule does not provide.

Sri Ch. Rajeswara Rao :—Even the convention has mo e force than the rule.

Sri V. B Raju ;—There is no rule that it must go to the Select Committee. There is no rule prohibiting also.

Sri Ch. Rajeswara Rao : - For amending the rule, this point also may be taken note of ; and rules may be amended accordingly.

Mr. Deputy Speaker :—Yes, we have taken note of it.

Sri Vavilala Gopalakrishnayya :—For the amendment of the rules we have no right because it is an Order given by Rashtrapathi. As there is no prohibitory order, convention has to be followed.

Sri P. Subbayya : - We have to follow certain things by convention. Everything need not be explicit. Conventions which are not controry to the rules can be followed. Here. there is no prohibition ; the convention is there and it has automatically to be followed.

Mr. Deputy Speaker :—Having heard the Members, I revise my ruling now. I go straight to the amendment whether the Bill may be referred to a Select Committee.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :-- ఇప్పుడు రీజియనల్ కమిటీకి పెడు తోందన్నారు. బాగానేవుంది. కానీ యీ లోగా ఆంధ్రా ఏరియాను గురించినటు వంటి అభిప్రాయాన్ని చెప్పడానికి ఎక్కడా చోటులేదు. వేరే ఈ house కాకుండా అది చెపగల్గినదల్లా ఒక Select Committee మాత్రమే. అక్కడ కూడా తెలం గాణా ఏరియాకు చెందిన సభ్యులుకూడా వుంటారు. దాంట్లో అక్కడ discuss

చేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి అందులో discuss చేయవలసినవి చాలా వున్నాయి. ఇందాక కోటయ్యగారు ఒక చాలా direct point చెప్పారు ; ఏమిటంటే దీంట్లో Assembly members కి ఎక్కడా స్థానంలేదు. Nominated గా ఎవరినో వేశామంటున్నారు. బిల్లు బాగానేవుంది. దానిని బాగుచేయాలనే అభిప్రాయమూ లేకపోతే అట్లాగే వుంచాలనా దానినేమన్నా యింకా కూడా ఉపయోగపడేటట్లు చేయాలనే అభిప్రాయం కూడావుంది. అందువల్ల దానిని ఎక్కడ discuss చేయగలం ? దానిని House లో discuss చేస్తామా అంటే, House లో discuss చేయడం చాలా కష్టమవుతుంది. కనుక Select Committee లో members చెప్పేటట్లయితే చాలా బాగుంటుంది. అందువల్లనే ఈ Select Committees ఏర్పడ్డవి కూడాను. అందువల్ల ఈ బిల్లును Select Committee కి పంపిస్తే యింకా దీనిని బాగా చర్చించడానికి వీలవుతుంది. కనుక తప్పకుండా దీనిని Select Committee కి పంపించాలనేదే నా అభిప్రాయం.

Sir, I move :

"That the Bill be referred to a Select Committee"

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri C. V. K. Rao :—I raise a point for information after following the discussion. This particular Bill is not a purely regional Bill. It is an Andhra Pradesh Bill in which the Telangana region is also included. And the hon. Minister for Revenue thinks it as though it is a purely regional Bill. Therefore, he makes out a point that it should go to the regional committee, under Rule 128-B of the Assembly Rules. Rule 128-A reads thus : "Not withstanding anything contained in Rules 104 to 128, the provisions hereinafter made in relation to regional bills shall apply to all such Bills ; and if any question arises whether a Bill is a regional Bill or not, the question shall be referred to the Governor and a certificate issued by him in this behalf shall be final." So, whether he can refer the Bill to a Select Committee or circulate it for public opinion, he can bring in an amendment while moving for second reading. Now, he can only take it to the Regional Committee ; and it is not a purely regional Bill ; if any doubt arises whether it is a regional bill or not, the Governor's consent is needed. I think I am not confusing you under Rule 128-A We know this is a Bill concerning the entire Andhra Pradesh. I shall give an instance. In the case of Andhra Pradesh Municipalities Bill, we moved it here, discussed it and automatically it went to the Regional Committee and then it came back. So, in this, the Minister will relieve us much of tension and it is also good for him if he agrees that it may be referred to the Select Committee. They are all experienced men who can be in that body. I do not come in, Sir . Mr. Brahmananda Reddy will never agree that I should be there. They are all experienced persons who can sit down and then thrash it out in the Select Committee. Therefore, I would request you, Sir, to put in enough influence on the concerned Minister so that he may accept it.

Sri Ch. Rajeswara Rao :-Here it is confusion worst confounded. I think the situation must be improved now. ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లుగా, మీరు చెప్పినట్లుగా కన్వెన్షన్ అనుకొని గౌరవ సభ్యుల యొక్క అమెండ్‌మెంట్ డిస్పోస్ చేసి తరువాత కార్యక్రమానికి పోండి.

Mr. Deputy Speaker :-The question is :

"That the Bill be referred to a Select Committee".

The amendment was declared negatived.

Sri C. V. K. Rao :-I demand division, Sir.

The House then divided thus:

Ayes : 38 Noes : 66 Neutrals : 1

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That the Bill be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The motion was adopted.

THE ANDHRA PRADESH HOUSING BOARD (AMENDMEN) BILL, 1968.

Sri N. Chenchuramanaidu —Sir, I beg to move.

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1968 be read a first time"

Mr Deputy Speaker —Motion Moved.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు:— అధ్యక్ష, ఈ హౌసింగ్ బోర్డు బిల్లులో ముందు లాండ్ ఆక్వీజిషన్‌కు సంబంధించి ఒక క్లాజు ఉండినది. దానినిగురించి కొంతమంది హైకోర్టుకు వెళ్ళారు. ఆ క్లాజు కాన్‌స్టిట్యూషనుకు వ్యతిరేకమని, అక్కడ యిచ్చే రెమ్యూనరేషన్ సక్రమంగా లేగని అది కొట్టివేయడం, అందువల్ల అది తీసివేయాలని ఒక అమెండ్‌మెంట్. తరువాత, ప్రస్తుతం చైర్మన్‌కు జీతాలుగాని సర్వీస్ కండిషన్స్ గాని ఇవన్నీకూడా ఆక్టులో ఉండే రూల్సుప్రకారం చేస్తున్నారు. సబార్డినేట్ లెజిస్లేషన్‌వారు ఈ రూల్సుప్రకారం చేయడం బాగలేదు. ఆక్టుప్రకారం గవర్నమెంటు ఆర్డరు ఇస్యూచేస్తేనే బాగుంటుందని చెప్పడం జరిగింది. దానిప్రకారం అమెండ్ చేయాలని ఉద్దేశం. తరువాత ఇదివరకు హైదరాబాదు హౌసింగ్ బోర్డు అని ఉండేది. అది ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు అని ఉండాలని 2, 3 కాన్సెక్వెన్షియల్ అమెండ్‌మెంట్స్ ఉన్నాయి. ఇవన్నీ చిన్న సవరణలు. కాంట్రవర్సీ ఏమీ లేదు.

శ్రీ ఆర్. మహానంద:—అధ్యక్ష, ఈ ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యాక్టు అనేటటువంటిది సరే తీసుకువచ్చారు. దీనికి అసలు మొట్టమొదట ప్రధానంగా ఏమిటంటే దానికి ప్రత్యేకంగా అక్కడ ఎవరినో ఒక రిటైర్డు ఆఫీసరును వేసి వారిద్వారా ఈ పరిపాలన విధానం సాగిస్తున్నటువంటి విషయాన్ని మనం చూస్తున్నాము. దీంట్లో ఎన్నెన్నో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయనే విషయాలు చాలాసార్లు ఈసభలో చాలామంది సభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చారు. అసలు ఈ గవర్నమెంటు హౌసింగ్ బోర్డుయొక్క కార్యక్రమాలు సక్రమంగా, న్యాయంగా, ధర్మంగా సాగించాలనే ఉద్దేశ్యం ఉన్నట్లయితే ఈ విధంగా ఒక రిటైరు ఆఫీసర్‌ను వేసేబదులు, ఒక రిటైర్డు హైకోర్టు జడ్జినిగాని లేకపోతే ఒక హైకోర్టు జడ్జినిగాని వేసి, ఆ కార్యకలాపాలన్ని వారిద్వారా సాగించి ఉన్నట్లయితే ఆశించినదానికంటే ఎక్కువ న్యాయం, ధర్మం జరిగి వుండేది అనే విషయం ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను. అది అలా ఉండగా ఇప్పుడు వీరికి సంబంధించినటువంటివారికి సంబంధించిన జీతాలు, భత్యాలు, రెమ్యూనరేషన్ ఇలాంటివన్నికూడా చట్టముద్వారా కాకుండా, సబార్డినేట్ లెజిస్లేషన్ వారు చెప్పినట్లుగా గవర్నమెంట్ సుయోమోటోగా ఉత్తరువుగా ఇస్తే మంచిదనే సూచన చేశారని అన్నారు. అదేమి ధర్మం, న్యాయంగా ఆ క్యాడరుకు సంబంధించి ఆయనకు ఎంత రెమ్యూనరేషన్ రావాలి, ఎంత జీతము రావాలి, ఇతర సదుపాయాలు ఏవిధంగా వుండాలి అనేటటువంటివి అన్నీ చట్టములోనే సెక్షన్ రూపేణా వుంటే మంచిదిగాని, అలాకాకుండా సుయోమోటోగా ఏదో వుత్తరువుద్వారా ఇచ్చేటటువంటి పద్ధతిగా వున్నట్లయితే అది మిగతా సర్వీసెస్‌వాటియొక్క కండిషన్సు, రూల్సు అవన్నీ దృష్టిలో పెట్టుకొని చూస్తే అది మంచి పద్ధతికాదేమో అనే విషయాన్ని ఈ సందర్భంలో నేను మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

భూముల స్వాధీనం విషయంలో కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా ఉన్నదనే ఉద్దేశ్యంతో హైకోర్టువారు దానిని కొట్టివేసినందువల్ల 40-బి-అదేదో వదలుకొంటున్నాము అంటున్నారు. ఈ భూములు ఏవిధంగా స్వాధీనం చేసుకోవాలి, ఏవిధంగా వారికి నష్టపరిహారం ఇవ్వాలనేది ఆలోచిస్తే— లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారం తీసుకొంటామంటున్నారు. ఆ ప్రకారంగా తీసుకొంటే, ఆ భూమికి సరైన విలువ ఇచ్చే పద్ధతి కనబడదు. ప్రక్కన ఉన్న భూమి విలువ చూసి ఆ రేటు కట్టి ఇస్తారు. వారికి రిజిస్ట్రేషన్, ఇతరతా డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉంటే వాటిని ఆధారపడి ఇస్తారు. న్యాయంగా ఆ భూమికి రావలసిన విలువబట్టి ఇవ్వటం లేదు. పెద్ద పెద్ద కాలనీలు ఏర్పాటు చేసినపుడు ప్రక్కన ఉన్న చిన్న చిన్న భూఖండాలు కలిగినవారి భూములు తీసుకొన్నప్పుడు యీ నష్టపరిహారం ఇచ్చే విషయంలో రెండు మూడు సంవత్సరాల క్రిందట అయిన రిజిస్ట్రేషన్, ఇతర అధికారుల రిపోర్టునుబట్టి వారికి నష్టపరిహారం నిర్ణయిస్తే అన్యాయంగా ఉంటుంది. రిజిస్ట్రేషన్ విషయంలో స్టాంప్ డ్యూటీ ఎక్కువ పడుతుందని కాస్ట్ తగ్గించి, విలువ తగ్గించి అమ్ముకోవటం జరుగుతుంది. అది దృష్టిలో పెట్టుకొని నష్టపరిహారం నిర్ణయిస్తే అది చాల అన్యాయానికి దారి తీస్తుంది. ఇపుడు న్యాయంగా ఉన్న విలువలో ఐదవవంతో, పదవవంతోకూడ

వచ్చే పరిస్థితి కనబడటం లేదు. పెద్ద పెద్ద జమిందార్లకు, పెద్ద భూఖండాలు కలిగిన వారికి కాస్త తక్కువ ఇచ్చినా ప్రభుత్వం అది న్యాయమేనని అనవచ్చునుగాని ఆ పెద్ద భూఖండాలు పరిక్కన రెండు సెంట్లు నాలుగు సెంట్లు భూమిరంగి, చిన్న గుడిసే వేసుకొని చిన్న భూఖండాలు కలిగినవారికి ఆ చిన్న భూఖండాలుకూడ లాక్కొని కలుపు కొంటున్నప్పుడు—ఇదే సూత్రం అమ్వయిస్తే చాలా అన్యాయంగా ఉంటుంది. లాండ్ ఎక్విజిషన్ యాక్టుప్రకారం నష్ట పరిహారం ఇవ్వటం అన్నది కాకుండా, అక్కడ ఉన్న పరిస్థితులనుబట్టి, న్యాయంగా అక్కడ ఉన్న విలువబట్టి ఆ భూమి తీసుకోవలసి ఉన్నది అనే విషయాన్ని గవర్నమెంటు గమనించాలని కోరుతున్నాను.

హౌసింగ్ బోర్డు—ఇళ్లు కేటాయించే విషయంలో ఒక పాలసీ ఉన్నదంటున్నారు. ఈ ఇండ్లు కట్టడం విషయంలో వారు మొట్టమొదట పరికటించటం ఒక పద్ధతి. తీరా కట్టిన తర్వాత ఆ ఇండ్ల విలువ ఒకటికి రెండు రెట్లు పెరుగుతున్నది. బోర్డువారు అట్లా పెంచకుండా మొదట ఎంత ఎస్టిమేషన్‌తో ఇళ్ల నిర్మాణం ప్రారంభించారో, అదే ఎస్టిమేట్స్ ప్రకారం నిర్మాణం సాగించటానికి—అదే రేటుతో అమ్మటానికి స్టిక్ అయి ఉంటే బాగుంటుంది. అంతేగాని వారి ఇష్టం వచ్చినట్లు పెంచుతూపోతే ఆ ఇళ్లు తక్కువ ఆదాయం వచ్చేవారికి అందుబాటులో లేకుండాపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ కార్యకలాపాలు జరపటానికి వేసే కమిటీలలో ప్రతిపక్షంవారినికూడ వేయండి. సాధారణంగా ఇపుడు వేసే కమిటీలలో గవర్నమెంట్‌కు అనుకూలంగా ఉన్నవారే ఉండటంవల్ల యీ ఇళ్ల కేటాయింపుల విషయంలో అన్యాయం జరగటానికి అవకాశం ఉన్నది. హౌసింగ్ బోర్డు మానేజ్ చేయబడేటపుడు ప్రతిపక్షాలకు సంబంధించినవారినికూడ వేయాలి. ఆ కమిటీలో రిటైర్డ్ ఇంజనీర్స్‌నుకూడ తీసుకొనే పద్ధతి ఉంటే, వారు ఎక్కువ సలహాలిచ్చి దానిని సరి అయిన పద్ధతులలో నడపటానికి అవకాశం ఉండేటట్లు ఇష్టం వచ్చినట్లు ఇండ్ల ధరలు పెరిగిపోకుండా ఉండేటట్లు చేయటానికి అవకాశం ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సమగ్రంగా యీ హౌసింగ్ బోర్డు చట్టానికి సవరణలు తీసుకువస్తే బాగుండేది. అట్లాగాక, రెమ్యూనరేషన్‌కు సంబంధించి, లాండ్ఎక్విజిషన్‌కు సంబంధించి—ఆ రెండు క్లాజులకు సంబంధించే సవరణలు తీసుకువచ్చినందువల్ల దీనియొక్క సమగ్ర స్వరూపం ఏర్పడలేదు. ఆచరణలో ప్రజలకు అన్యాయం జరగకుండా ఉండే పద్ధతిలో యీ బిల్లులో మార్పులు తీసుకురావలెనని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—హౌసింగ్ బోర్డుయాక్టుకు ఎమెండ్‌మెంట్స్ తీసుకువస్తున్నామని చెప్పారు. ఇందులో రెండు ప్రధానాంశాలు ఉన్నవి. ఇదివరకు ఉన్నటువంటి గవర్నమెంట్ హౌసింగ్ కాలనీస్‌ను దీనిలోకి తీసుకురావటమనేది ఒకటి. రెండు—యీ లాండ్ ఎక్విజిషన్ యాక్టులో వచ్చిన చిక్కు తొలగించటము "ఇదివరకు ఒక నోటిఫికేషన్ ఇచ్చాము; అది హైకోర్టులో చెల్లలేదు" అన్నారు. ఇపుడు వచ్చిన చైర్‌మన్‌కు జీతం రూల్సుబట్టి కాకుండా స్టేట్యూటరీగా గవర్నమెంట్ యే నిర్ణయించాలి అని అన్నారు. ఇది బాగానే ఉంది. హౌసింగ్ బోర్డుకు ఇదివరకు ఇచ్చినటువంటి స్థలాలను ఏ ప్రకారంగా అసలు డిక్లేర్ చేశారు? లాండ్ ఎక్విజిషన్ యాక్టు క్రింద చేసేటపుడు ఎంత అన్యాయం జరుగుతున్నది? అన్నది ప్రభుత్వం

గుర్తించిందా ? వారు లాండ్ ఎక్విజిషన్ చేసేటపుడు తూర్పు వైపున ఫలానా రాయి దగ్గరనుండి పడమర వైపున ఉన్నటువంటి గట్టువరకు మేము డిక్లేర్ చేశామని మొట్టమొదట వ్రాసేస్తారు. ఆ తర్వాత—అది ఎవరికి చెప్పరు. అది ఇండివిడ్యువల్‌గా ఎవరికి తెలియదు. ప్రిలిమినరీ నోటిఫికేషన్ అయిపోతుంది. సెకండ్ నోటీసు వచ్చేటప్పటికల్లా సర్వే నెంబర్లు కొన్ని తీసుకొంటారు. ఆ సర్వే నెంబర్లు కూడ దొరకక—36 వ సర్వే నెంబరునుండి 66 వ సర్వే నెంబరువరకు ఉన్న మొత్తం ప్రదేశం అని వ్రాస్తే—తక్కిన వారందరూ నోటీసు తీసుకోవాలనే ప్రశ్న వస్తుంది. అప్పటికి దానిమీద వాళ్ళు కంప్లెయింట్ చేసుకొనటానికి టైమ్ అయిపోతుంది. ఇది మీరు ఎట్లా తీసుకొన్నారు అని అడగటానికి చోటులేకపోతుంది. మొట్టమొదట ఊహమీద—రెండవది—నెంబరు మీద—మూడవది పర్సనల్ నోటిఫికేషన్ మీద తీసుకొంటారు. నీ పొలము తీసుకొంటున్నాము అని నోటీసు ఇచ్చిన తర్వాత—లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారం అతడు అభ్యంతరం చెప్పుకోటానికి అవకాశం ఎక్కడ ఉంది ? లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారం తనకు ఇవ్వబడిన నష్టపరిహారం చాలదని, గజానికి రెండు రూ.ల చొ. ఇచ్చారు; అది చాలదని, గజానికి ఐదు రూ.ల చొప్పున ఇవ్వాలి—అని నష్టపరిహారం గురించి అడగటానికి అవకాశం ఉన్నదిగాని, అసలు నా స్థలం తీసుకోవటం తప్పు; రాంగ్‌గా తీసుకొన్నారు. యీ పద్ధతి మంచిది కాదు; అని చెప్పుకొనే హక్కు ఆయనకు లేకుండా ఉన్నది. కోపరేటివ్ సొసైటీస్ యాక్టు క్రింద దీనిని ఏదో చేశామన్నారు. అదేమిటో అర్థం కావటంలేదు. రీజన్స్ అండ్ అబ్‌జక్ట్స్‌లో కోపరేటివ్‌కు సంబంధించిన మాటనే చెప్పలేదు. అది ఎట్లా అన్యాయం అయినదో మాకు బోధపడటంలేదు.

ఇంతకుముందు ఉన్న చైర్‌మన్‌గారు 12 ఎకరాలు కావాలని నోటీసు ఇచ్చి—ఒకటిన్నర ఎకరాలే తీసుకొని—మొత్తం 12 ఎకరాలకు చెల్లించవలసినటువంటి 12 లక్షల రూ.లు చెల్లించారు. ఆ 12 లక్షల రూ.లు ఎక్కడనుండి వచ్చిందో తెలియదు. తీసుకొన్నది కొద్ది స్థలము. కాని డబ్బు ఇచ్చింది మొత్తం స్థలానికి. అది ఆరు నెలలకు బయటపడింది. It is already cashed; so we cannot help it అన్నారు. ఈ డబ్బు అంతా ఎవరినెత్తిన పడుతున్నది ? ఆ ఇళ్లు కొనుక్కొనేవారి నెత్తిన పడుతున్నది. అసలు యీ నెగోటిజమ్ ఏమిటి ? ఒకటిన్నర ఎకరమే తీసుకొని 12 ఎకరాలకు ఎగ్రిమెంట్‌కు వచ్చిన డబ్బు అంతా ఇవ్వటానికి కారణం ఏమిటి ? దానిమీద చైర్‌మన్‌గారిని అడిగితే వారు నాకు తెలియదు అన్నారు. ఆయన వెళ్ళిపోయారు. గవర్నమెంట్‌కు పిటీషన్ వెళ్ళినపుడు—వారు ఆలోచిస్తామంటే—తర్వాత ఇన్‌ప్లయన్స్ ఉపయోగించారు. ఆయనను రిలీవ్ చేశారు

శ్రీ ఎన్. వెంచురామనాయుడు :—ఆ 12 ఎకరాలు ఎక్కడ ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సంజీవరెడ్డినగర్ ప్రక్కన. ఆ పోరపాటు జరిగిందని మీకు తెలుసు.

శ్రీ ఎన్. వెంచురామనాయుడు :—ఏ సంవత్సరం తీసుకొన్నారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రెండు సంవత్సరాల క్రిందట. రాఘవ రెడ్డిగారు రాకపూర్వము.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—1965 కు ముందా ? ఇవతలనా ? 65 కు తర్వాత జరగలేదు.

మిస్టర్ స్పీకర్ :—అంటే వారికి మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ పోర్టుఫోలియో వచ్చిన తర్వాత జరిగిందా ? లేకపోతే అంతకు ముందా అని అడుగుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారికి వచ్చిన తర్వాతనే జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—మీ హయాములోనే జరిగిందని వారు చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను యీ సంగతి వారికి కూడ పర్సనల్‌గా పోయి చెప్పాను. ఆలోచిస్తున్నాము అన్నారు. ఆ ఆలోచన ఇంకా పూర్తి కాలేదు. అందువల్ల, చివరకు, రిజైన్ చేస్తే విత్‌హోల్డ్ చెయ్యమన్నారు. ఈ విధంగా జరుగుతున్నది.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—గౌరవ సభ్యులు యిద్దరు మాత్రం.....

మిస్టర్ స్పీకర్ :—మీతో వారు స్వయంగా కూడా చెప్పారట ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—పన్నెండు ఎకరాల విషయం నాకు చెప్పలేదు. 64 ఫిబ్రవరి నుంచి నాకు యీ పోర్టుఫోలియో వచ్చింది. ఈ విషయం మాత్రం వారు నాతో ఎప్పుడూ సెలవివ్వలేదు. ఆ విషయం నాకు తెలియదు. ఇంతకుముందు ఆక్టులో ఎగ్రిమెంటు ప్రకారంగా యిచ్చే పద్ధతి వున్నది ; సబార్డినేటు లెజిస్లేషన్‌వారు 'ఆ పద్ధతి బాగుండదు, జి.ఓ. ప్రకారంగా నేరుగా యిస్తేనే బాగుంటుందనడంవలన యీ అమెండుమెంటు తీసుకురావడం జరిగింది—అని మహానందగారు చైర్మన్ జీతానికి సంబంధించి ఆక్షేపణ తెలియజేశారు. దానిలో చైర్మన్‌గారి జీతం నిర్ణయించాము. రిట్రైర్డ్ ఆఫీసర్‌ను వేశారు అన్నారు. వారికి హౌసింగ్ బోర్డుయొక్క యాక్టివిటీస్‌లో చాలా అనుభవం వుండడంవలన, సమర్థతతో చేసారనే వుద్దేశంతో వారిని నియమించడం జరిగింది. లాండ్ ఎక్విజిషన్ గురించి మహానందగారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. లాండ్ ఎక్విజిషన్‌లో కొన్ని చోట్ల తక్కువ కాంపెన్‌సేషన్ యిస్తున్నట్లుగా వారు చెప్పారు. వావిలాల గోపాల కృష్ణయ్యగారు కొన్నిచోట్ల ఎక్కువ కాంపెన్‌సేషన్ యిస్తున్నట్లుగా చెప్పారు. ఇద్దరు చెప్పినవీ చాలా కాన్‌ప్లిక్టింగ్‌గా వున్నవి. వీది ఎట్లా వున్నప్పటికి, రిజిస్టర్డు డాక్యుమెంటునుబట్టి, యితర పరిస్థితులనుబట్టి కాంపెన్‌సేషన్ యివ్వడం జరుగుతుంది. లాండ్ ఎక్విజిషన్ డెప్యూటీ కలెక్టరుగారు యీ విషయాలను చూస్తారు. హౌసింగ్ బోర్డుకు సంబంధం లేదు. కాంపెన్‌సేషన్ యిచ్చేది డెప్యూటీ కలెక్టరు కాబట్టి. వారు మొత్తం విషయాన్నంతా పరిశీలించి యిస్తారు. దీనిని రీజినల్ కమిటీకి పంపించమని కోరుతున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రపంచమంతా బాగుంచన్నట్లుగా చెప్పారు వారు. వారికి అవసరం వచ్చినప్పుడు ఎక్కువ యిప్పించారు ; అవసరం లేనప్పుడు తక్కువ యిచ్చారు.

Mr. Speaker :—So far as payment of compensation is concerned, if a party is affected or aggrieved, he has got a right to prefer a suit also in a court. As a matter of fact, in 99 out of 100 cases, they generally go and file a suit in the court. In a number of cases, when the parties are aggrieved, they will file suits.

Sri Vavilala Gopalakrishnayya :—In 99 per cent of the cases, the compensation is low.

Mr Speaker :—It is only in a few cases-may be for their own reasons, where they pay twice the real value. That is due to several considerations. It is a misfortune : we have such people in the country; and we cannot help it.

(శ్రీ) ఎన్. చెంచురామనాయుడు :—కొన్ని కేసులలో గజం అయిదు రూపాయలు యిస్తే, హైకోర్టుకు వెడితే పది రూపాయలు నిర్ణయించడం కూడా జరిగింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అటువంటి ప్లీడరుగారి విషయంకాదు. డబ్బు గవర్నమెంటు యిచ్చింది; ప్లీడరుగారు మాత్రం కోర్టుకు వెళ్ళలేదు. ఆయనకు మనం ఆరువేలు యిచ్చాము.

Mr. Speaker :—If such things happen, we cannot help it.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఒక చిన్న క్లారిఫికేషన్. రిటైర్డ్ ఆఫిషియల్‌ను చైర్మన్‌గా నియమించడాన్ని సమర్థిస్తూ వచ్చారు మంత్రిగారు. జీతం విషయంలో యింతకంటే తక్కువకు వచ్చే రిటైర్డ్ ఆఫిషియల్‌ను పెడితే మంచిది. ఈనాడు చాలామంది సమర్థులైనవారున్నారు మన రాష్ట్రంలో. ఈ ప్రాక్టీసును మానుకోవడం మంచిదని నా సలహా.

(శ్రీ) ఎన్. చెంచురామనాయుడు :—అప్పాయింట్ చేసికూడా సంవత్సరంన్నర అయిపోయింది. ఇంకొక సంవత్సరంన్నర వున్నది. మూడు సంవత్సరాలే ఎగ్రిమెంటు. సమర్థుడని, హౌసింగ్ బోర్డు యాక్టివిటీస్‌ను చక్కగా నిర్వహించగలరని నియమించడమైనది.

Mr. Speaker :—It is a separate thing. The hon. Member may put a separate question. It has nothing to do with the present matter.

The question is :

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1968 be read a first time".

The motion was adopted.

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1968 be referred to the Regional Committee for consideration and report to the Assembly".

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill. 1963 be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The motion was adopted.

THE HYDERABAD MUNICIPAL CORPORATION (AMENDMENT) BILL, 1968

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1968 be read a first time".

Mr. Speaker : —Motion moved.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—అధ్యక్షా, ప్రస్తుతం కార్పొరేషన్‌లో 80 వార్డ్సు వున్నాయి. కొన్ని డబుల్ వార్డ్సుగా వున్నాయి, జనరల్ ఎన్నికల దృష్ట్యా డబుల్ కాన్స్టిట్యూయన్సీస్‌ని ఎబాలిష్ చేసి. సింగిల్ కాన్స్టిట్యూయన్సీస్ చేయాలనే ప్రతిపాదన ఒకటి వున్నది ఇప్పుడు కార్పొరేషన్‌కు సంబంధించి 94 మంది కౌన్సిలర్స్ సంఖ్య వున్నది. దానిని 95 చేయాలనే ప్రతిపాదన వున్నది. వార్డ్సును యిదివరకు డైనిమైజ్ చేసేది కమిషన్. ఇప్పుడు ప్రభుత్వం ఆ అధికారాన్ని తీసుకుని చేయాలని సంకల్పం. ఈ సవరణలు ప్రతిపాదించడం జరుగుతున్నది. వార్డ్సు విషయంలో ఇంతకుముందు సిటీలో మేయర్స్‌గా వున్నవారిని (ఎక్స్‌మేయర్స్‌ను) అనుభవం వున్న వారిని ఒక కమిటీగా వేయడం జరిగింది. ఆ కమిటీవారు చాలా దీర్ఘంగా చర్చించడం, వారు ఒక నిర్ణయానికి రావడం జరిగింది. వారి నుండి సలహాలు తీసుకోవడం జరిగింది.

(Sri Vasudev Krishnaji Naik rose in his seat ,)

Mr. Speaker :—You are a member of the Regional Committee. Whatever suggestions you have got, you can tell them; when the Bill comes back to the Assembly from the Regional Committee, I will again give you an opportunity.

Sri Vasudev Krishnaji Naik :—Is it coming in this Session ?

Sri N. Chenchurama Naidu :—It is coming in this Session.

Mr. Speaker :—It will be referred to the Regional Committee. After it comes back, you can say.

Sri Vasudev Krishnaji Naik :—Our House sits upto 9th. If the Bill is to come back from the Regional Committee by that date, there is point in discussing it at the Regional Committee level. Otherwise, if it comes in February session....

Mr. Speaker :—The Minister says it should be passed in this Session itself, before 10th.

Sri N. Chenchurama Naidu :—We will request the Regional Committee to summon immediately.

Sri Vasudev Krishnaji Naik :—Otherwise the question of giving notice of one month or three months for elections will be there.

(శ్రీ) ఎన్. చెంచురామ నాయుడు :—ఎలఘున్న యీ టర్మ్‌లోపలనే పెట్టాలని ఉద్దేశం.

Mr. Speaker :—The question is :

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1968 be read a first time".

The motion was adopted.

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to move :

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1968, be referred to the Regional Committee for consideration and report to the Assembly".

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :— The question is :

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1968, be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The motion was adopted.

THE ANDHRA PRADESH PUBLIC LIBRARIES (AMENDMENT) BILL, 1968.

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1968, be read a first time.

Mr. Speaker —Motion moved.

(శ్రీ) పి. వి. నరసింహారావు :—అధ్యక్ష, గ్రంథాలయ చట్టములో వున్న కొన్ని ప్రొవిజన్సు మార్చడానికి యీ సవరణ బిల్లు తేబడింది. ఇదివరకు యీ గ్రంథాలయ పరిషత్తులకు—లోకల్ లైబ్రరీస్ అథారిటీస్‌కు మూడు సంవత్సరాల కాల అవధి వుండేది. ఇప్పుడు దానిని 5 సం.లు చేయాలనేది ఒక సవరణ. ఆ తరువాత, ఫ్లూ లోకల్ అథారిటీ అనే దాట్లో యీ లోకల్ అనే శబ్దంవల్ల కొంత గజిబిజి ఉత్పన్నం అయినదని అనుభవంవల్ల తేలింది కాబట్టి జిల్లా గ్రంథాలయ పరిషత్తులను ఆయా జిల్లాలవరకే పరిమితం చేస్తే బాగుంటుందని ఒక సవరణ. తరువాత,

ఇప్పటివరకు యీ పుస్తకాలు కొనడం అనే దానిని గురించి ఎవరికి యిష్టం వచ్చిన పుస్తకాలు వారు కొనడం జరుగుతున్నది. ఈ పుస్తకాలు కొనడంలో చాలవరకు అవకతవకలు జరుగుతున్నాయని, కొనవలసిన పుస్తకాలు కొనడంలేదని, కొనకూడని పుస్తకాలు, అనవసరమైన పుస్తకాలు, కొంతవరకు హానికరమైన పుస్తకాలు కూడ అక్కడక్కడ బాహాటంగా కొనడం జరుగుతున్నదని చాలమంది బాధ్యత గలవారు ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. మన అకాడమీవారు చెప్పడం జరిగింది. పెద్ద పెద్ద పబ్లిషర్సు అంతాకూడా చెప్పడం జరిగింది. అనుభవంలో కూడ అదే రుజువు అయింది. చాల కాలంనుండి మంచి పుస్తకాలు కొనేటటువంటి పరిస్థితి తీసుకురావడానికి ప్రయత్నం చేసినప్పటికీ సామోపాయంవల్ల, పట్టి ఇన్స్ట్రక్షన్సువల్ల అది జరగలేదు. చట్టరీత్యా ప్రభుత్వానికి అటువంటి అధికారం లేకపోతే ఇది జరగదనే వుద్దేశంతో అటువంటి ప్రొవిజను ఒకటి పెట్టడం జరిగింది. కొన్ని కొన్ని లోకల్ లైబ్రరీ అథారిటీస్‌లో అక్కడి అధ్యక్షుల చర్యలవల్ల అక్కడి కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోవడం అనేది కూడ అనుభవంలోకి వచ్చింది కాబట్టి అక్కడి కార్యక్రమం ఒక వ్యక్తియొక్క చర్యలవల్ల స్తంభించిపోవడం కాని, అవకతవకలు ఎక్కువ కావడంగాని, అక్కడి పరిస్థితులు పూర్తిగా దిగజారిపోవడం కాని వాంఛనీయం కాదనే ఉద్దేశంతో లోకల్ లైబ్రరీ అథారిటీ యొక్క అధ్యక్షుని తొలగించడానికి ప్రభుత్వానికి అధికారం యిస్తూ ఒక ప్రొవిజను చేయడం జరిగింది. ఇది చాల అవసరమని అనుభవంవల్ల తెలింది. ఇతర చట్టాలలో కూడ ఇటువంటిదే ఒక ప్రొవిజను వుంది. ఈ ప్రొవిజను వున్నంత మాత్రాన ఎప్పుడూ అధ్యక్షులను తొలగిస్తారని అనుకోడానికి వీలు లేదు. కాని ప్రొవిజను వున్నందువల్ల కొంతవరకు ఆ అధ్యక్షులు ఇదివరకు చేసిన చర్యల వంటివి చేయకుండా వుంటారనే ఆశతోనే యీ ప్రొవిజను పెట్టడం జరిగింది. ఇందులోని ముఖ్యమైన మార్పులు ఇవి. దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

(శ్రీ టి. సి రాజన్:—అధ్యక్షా, మంత్రిగారు ఈ సవరణ బిల్లును ఏ కారణాల చేత తెచ్చారో చెప్పారు, బాగానేవున్నది. ఇంతకుముందువున్న బిల్లుకూ యిప్పుడు తెచ్చిన బిల్లుకూ వున్న భేదమేమంటే—ఇందులో ప్రభుత్వంవారు రెండు భస్మాసుర వరాలు కోరుతున్నారు. చైర్మనుగారిని తాము అనుకున్నప్పుడు, వారంటే తమకు ఇష్టం లేనప్పుడు తొలగించే హక్కు ప్రభుత్వానికి కావాలన్నారు. ఇది ఎలెక్టెడ్ బాడీ ఎక్కువమంది ప్రభుత్వంచేత నామినేట్ చేయబడిన మెంబర్సుకూడ వున్నారు. చైర్మను చర్యలవల్ల ఎప్పుడైనా ఈ లైబ్రరీలు స్తంభించిపోయే పరిస్థితి వచ్చినప్పుడు వో కాన్ఫిడెన్సు మోషనుద్వారా చైర్మనును తీసేయడానికి అవకాశం వుండగాకూడ, ప్రభుత్వంవారు తమకు యిష్టమైనవారు రానప్పుడు తొలగించుకోవాలనే ఉద్దేశంతో యీ సవరణ తేవడంమాత్రం చాలా దురాశాపూరితంగాను, విపరీతంగాను కనిపిస్తోంది. ప్రజాస్వామ్య సూత్రాలపైన నమ్మకంవుండే కాంగ్రెసు మంత్రులే యిలాంటి సవరణలు తేవడం అంత సబబుగా లేదు. ఇది చాలా అన్యాయం కాబట్టి, యీబిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. అంతేకాకుండా, పుస్తకాలు కొనడంలో లోకల్ లైబ్రరీస్‌కు వున్న స్వేచ్ఛ అరికట్టేశారు. పనికిరాని పుస్తకాలు కొంటున్నారని మంత్రిగారు చెప్పారు. కాని, పనికిరాని పుస్తకాలు ఏవో లిస్టు అవుట్ చేసి వాటిని

కొనకూడదు అంటే సరిపోయేది. ఈ సాకుతో లైబ్రరీలకు ఏమాత్రం స్వేచ్ఛ లేకుండా అధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. స్థానికంగా వారికి వుండే అభిరుచులు, అనుభూతులు మనసులో పెట్టుకోకుండా, మన ప్రభుత్వంవారు లిస్టుఅవుట్ చేసిన పుస్తకాలు కొనాలి అంటే ప్రభుత్వ అనుమతి పొందడానికి గడువు తీరిపోతుంది ఆ పుస్తకాలు ఎవరికీ యిష్టలేకుండాపోయి, యీ లైబ్రరీలే వృధా అయిపోతాయి. ఆసక్తి కలిగినవారెవ్వరూ అక్కడికి పోవడానికి అవకాశం లేకుండా మృగ్యం చేస్తున్నారు. ఈ రెండూ ప్రమాదమైన భస్మాసుర వరాలవలె వున్నాయి. ఇది సవ్యం కాదు. ఇంత బిల్లు తెచ్చారుకాని ఇందులో యీ లైబ్రరీలో పనిచేస్తుండే సర్వెంట్సుగురించి ఒక్క క్లాజుకూడ చెప్పలేదు. వీరు ప్రభుత్వోద్యోగులుకాదు. వీరికి పెన్షను, గ్రాట్యుయిటీ లేదు. ఇంతకుముందు ఒక పర్యాయం ఈ విద్యాశాఖామంత్రిగారే దీనినిగురించి ఒక సవరణ తెచ్చారు 64 లో, యీ సెక్రటరీలనందరినీ కూడ ప్రభుత్వోద్యోగులుగా పరిగణిస్తామని దానిని యింతవరకు, మెటీరియలైజ్ చేయలేదు. వీరి సర్వీసు రెగ్యులరైజ్ చేయడంలేదు, ప్రభుత్వోద్యోగులుగా పరిగణించడం లేదు. ఇన్నిరోజులూ లైబ్రరీలలో పనిచేసినా చేసినన్ని రోజులకు జీతం తీసుకొని ఇంటికి వెళ్ళవలసిందే కాని వారికి ఏ మాత్రం భద్రతలేకుండా పోతున్నది. మన ప్రక్కనవున్న మైసూరు గవర్నమెంటు వారు లైబ్రరీలలో పనిచేసే ప్రతి ఒక్కరినికూడ ప్రభుత్వోద్యోగులుగా పరిగణిస్తూ చట్టం తెచ్చారు. ప్రధానమైన యీ విషయాన్ని ఎందుకు మరచిపోయారో అర్థంకావడంలేదు. ఇందులో చేర్చివుంటే బాగుండేది. అది చేర్చలేదు కాబట్టి యీ బిల్లు పూర్తిగా లైబ్రరీలకు వ్యతిరేకంగా వుంటుందేగాని అనుకూలంగా జరిగే అవకాశంలేదు. కాబట్టి, యీ బిల్లును సమర్థించడానికిగాని, ఆమోదించడానికిగాని వీలుకాదని మనవిచేస్తున్నాను. తరువాత, చాలచోట్ల లైబ్రరీ సెస్సులు కలెక్టు కావడంలేదు. చాలా లైబ్రరీలు మూతపడిపోతున్నాయి. ఈ సెస్సుల గురించి కూడా ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చేయలేదు. ప్రభుత్వం టోకెన్‌గా అయినా వసూలు చేసుకునే హామీతో కనీసం 50 వేల రూపాయలైనా యీ గ్రాంటు పెంచాలని, గ్రాంటు యీ విధంగా లేకపోతే, లైబ్రరీలు నడపడానికి అవకాశాలు వుండవు, కనుక యీ నాలుగు పాయింట్లతోకూడ సవరించి యీ బిల్లును తేవాలికాని, యథాతథంగా ఆలోచించడానికి వీలులేదని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్ష, మన జాతీయ ఉద్యమం కాలంనుంచి గాడిచెర్ల హరిసర్వోత్తమరావు గారి కాలంనుంచి గ్రంథాలయ ఉద్యమం అభివృద్ధి చెందుతూ వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఆశించిన రీతిగా అభివృద్ధిచెందుతున్నదా అంటే ఒకసారి వెనుకకు తిరిగిచూస్తే అంతగా అభివృద్ధిచెందలేదని స్పష్టం అవుతుంది. ప్రజలు ఆశించిన రీతిగా గ్రంథాలయ ఉద్యమ అభివృద్ధికి సవరణ బిల్లు తెచ్చినట్లయితే అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేది. ఇప్పుడు తెచ్చిన బిల్లులో కొన్ని పేర్ల మార్పులు కనిపిస్తున్నాయి. లోకల్ లైబ్రరీ అథారిటీఅన్న దానిని జిల్లా గ్రంథాలయ పరిషత్తు అన్నారు. ఏమైనా మిగిలిపోయిన మంచి అంశాలుంటే వాటిని వెనుకకు తీసుకువెళ్ళారు. హైదరాబాదు

పట్టణంలోను ఇతర పెద్ద పట్టణాలలోను గ్రంథాలయాలు బాగా అభివృద్ధిచెందిన మాట వాస్తవమే. కాని గ్రామసీమలలో చూసుకుంటే లోకల్ లైబ్రరీ అథారిటీ క్రింద ఏర్పడిన గ్రంథాలయాలను చూస్తే అవి చాలా దారుణమైన ఆర్థిక పరిస్థితులలో ఉన్నాయి. కొన్నిచోట్ల పుస్తకాలు చాలా తక్కువగా ఉన్నాయి. పాత కాలంగా ఉండే పుస్తకాలు తప్ప, డబ్బులేక ఈ మధ్యకొనిన పుస్తకాలు లేక ఆకర్షణ తగి పోతోంది. పెరగడానికి మారుగా సంఖ్య తరిగిపోతోంది. దీనికి ముఖ్యమైన కారణం ఆర్థిక పరిస్థితులు. అనకాపల్లిలో కొరదా గ్రంథాలయం ఉన్నది. అక్కడ ప్రజలు తమంత తాము కొంత చందాలు వేసుకున్నారు. ప్రభుత్వం కొంత సహాయం చేసినది. మంచి గ్రంథాలయం ఐనది. అటువంటివి ఏ కొద్ది గ్రంథాలయాలో తప్ప ప్రభుత్వ సహాయంతో లోకల్ లైబ్రరీ అథారిటీ వారు నడిపేవి చాలా దారుణమైన పరిస్థితులలో ఉన్నాయి. కొన్నిచోట్ల మనుష్యులు చెళ్ళడమే లేదు. అక్కడ క్రొత్త పుస్తకాలు లేవు. కూర్చోడానికి వసతులు లేవు, క్రమంగా దిగజారిపోతున్నాయి. సెస్సు విషయంలో మా మిత్రులు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మునిసిపాలిటీలు, పంచాయతీలు వసూలుచేసిన సెస్సు మొత్తం అంతా వీటికే ఖర్చు అవుతోందా అంటే లేదని చెప్పవలసి ఉంటుంది. సక్రమంగా డబ్బుఅంతా లైబ్రరీలకు వెళ్ళడంలేదు. వచ్చిన కాస్త డబ్బు అభివృద్ధికి తోడ్పడకపోవడం ఒక ఆటంకం. వెనుకబడిన తెలంగాణా, ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని వెనుకబడిన ప్రాంతాలనుంచి వసూలయే మొత్తమే చాలా తక్కువగా ఉంటుంది. వసూలైన దానికి ఈక్వల్ ఎమౌంటు ప్రభుత్వం ఇస్తుంది. వసూలయ్యేది రు. 100 ఐతే ప్రభుత్వం రు. 100లు ఇస్తుంది. ఆ డబ్బు వీటి నిర్వహణకు ఏమాత్రం చాలదు. లోకల్ లైబ్రరీ అథారిటీ వీటికి కనీసం 50 వేలైనా ఇస్తే కొంతవరకు అభివృద్ధి చెందుతాయి. గవర్నమెంటు ఇచ్చిన లిస్టులోనుంచి మాత్రమే పుస్తకాలు కొనాలనికూడా ఇందులో పెట్టారు. ఈ విషయంలో లోకల్ లైబ్రరీ అథారిటీకి ఉన్న కొంచెం డిస్క్రిషన్ తీసివేస్తున్నారని అనుకోవాలి. పనికిరాని లిటరేచర్ అక్కడ పెడుతున్నారు, దానికి ఆటంకం చెప్పడానికి లేకుండా ఉంది. అందువల్ల దీనిని మంత్రిగారు చెప్పవచ్చును. ఇదివరలోకూడా ఎల్లో లిటరేచర్ గురించి చర్చ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు మేము ఆశ్చర్యపోయాము. ఇటువంటి లిటరేచర్ దేశమంతటా విచ్చలవిడిగా వచ్చి మన యువకులను పెడదారిని పెడుతున్నప్పుడు అటువంటి లిటరేచరును ఎందుకు స్టాప్ చేయరు? బజారులోనికి రానివ్వనే వద్దు. ఆ రకంగాచేస్తే కొంత ఉపయోగం ఉంటుంది. పనికిరాని పుస్తకాలు లైబ్రరీలకు కొనగూడదనేదే అభిప్రాయమైనప్పుడు ఫలానా పుస్తకాలు కొనకూడదని లిస్టు ఇస్తే సరిపోతుంది. కావలసినవి కొనుక్కునే హక్కు ఐనా లేకపోతే ఎట్లా? స్థానికంగా వచ్చే పీరియాడికల్స్ కొన్ని ఉంటాయి. అక్కడ ప్రజల అభీష్టాన్ని బట్టి తీసుకుంటారు. అట్లాగే ప్రతిపక్షానికి చెందిన పత్రికలుంటాయి. వాటిని తీసుకోకూడదంటే కష్టం. ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే పనికిరాని వాటి లిస్టు ఇస్తే సరిపోతుంది. స్టేటు లైబ్రరీ సర్వీసు గురించి కూడా మిత్రులు చెప్పారు. 1964లో సవరణ తెచ్చినప్పుడు స్టేటు సర్వీసు చేస్తాం కాని మరొకటికాదని హామీ ఇచ్చారు. లైబ్రరీ సర్వీస్ అని పెట్టారు. ప్రభుత్వ ఏన్.జి.ఓ.లకు ఉండే హక్కులైనా వీరికి ఉండకపోతే ఎట్లా? దీనిని మరొకసారి

ఆలోచించి సవరణ చట్టం చేయాలని కోరుతున్నాను. గ్రంథాలయ ఉద్యమం వికసింప చేసే విధంగా సవరణలెత్తే అందరికి ఆమోదయోగ్యంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్ష, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును పరిశీలిస్తే ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై నమ్మకంపోయి డిక్టేటరుషిప్పుపై నమ్మకం కలుగు తున్నట్లు ఉన్నది. మొన్న మునిసిపల్‌శాఖా మంత్రిగారు కూడా ఎన్నికైన వారిని తొలగించే అధికారంకావాలని చెప్పారు. ప్రజాస్వామికంపై నమ్మకం పోయిందనడానికి ఇవన్నీ మచ్చుతునకలు. జిల్లాకు రెండుమూడు లైబ్రరీలుంటాయి. పంచాయతీ సమితులలోను పంచాయతీలలోను ఎన్నుకుంటారు, విశ్వాసరాహిత్య తీర్మానంపెట్టి వారిని తీసివేయవచ్చును. అటువంటివి ప్రొవైడ్ చేయకుండా తొలగించే పద్ధతి ప్రవేశపెట్టడం ఇందులో ఉన్నది. పుస్తకాలుకూడా ఏవి ఉంచాలి, ఏవి ఉంచకూడదు అనేది ప్రభుత్వమే నిర్ణయించడం రెండవ సంగతి. ఇప్పటికి చాలా లైబ్రరీలలో వారి పార్టీ పుస్తకాలు, పత్రికలు తప్ప తెప్పించకూడదనే పరిస్థితి ఉన్నప్పుడు ఈ అధికారంకూడా వారికే ఉంటే చెత్తపుస్తకాలు వస్తున్నాయనే కారణం చెప్పి తమ ఇష్టం వచ్చిన వాటితో నింపవచ్చును. ఈ ప్రొవిజన్‌ను కూడా నిరసించవలసి ఉన్నది. మూడవ విషయం, వారు లైబ్రరీ సెస్సు అని చెబుతున్నారు. నాకు యిప్పటికీ అర్థం కాని సమస్య ఒకటుంది. పంచాయతీలనుంచి ప్రతి రూపాయకు 4 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారు. ఆ పంచాయతీలకు లైబ్రరీలనుంచి చేసే సహాయం వీసం ఉండదు. జిల్లాకు ఒక లైబ్రరీ పెడితే జిల్లాలోని ప్రతివాడు చదవగలుగుతారా ? నా ప్రతిపాదన ఏమిటంటే ఏ పంచాయతీలో వసూలయిన సెస్సులోనుంచే ఆ పంచాయతీకి కొన్ని పుస్తకాలయినా యిచ్చి పంచాయతి తరపున సామాన్యమైన లైబ్రరీ ఎంతో కొంత విజ్ఞానాన్ని కలిగించే విధముగా ప్రతి పంచాయతి లైబ్రరీలో ఏర్పాటు చేయించే చర్య దీనిలో యిమిడి ఉండాలి. కాని సెస్సుమాత్రం వసూలుచేసి ఎప్పుడైనా జిల్లా గ్రంథాలయానికి వస్తే పుస్తకాలు చదువుకోండి అంటే ప్రయోజనం ఉండదు. గ్రంథాలయోద్యమం పంచాయతీకి వ్యాపించే విధముగా ఉండాలి. తొలగించే పద్ధతి విరమించాలి, అట్లాగే అన్ని అభిప్రాయాలకు సంబంధించిన పత్రికలు, పుస్తకాలు తెప్పించే విధముగా బిల్లు ఉండడం మంచిదని భావిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్ష, ఈ చట్టంలో పొందుపరచ బడిన మార్పులకు హర్షం వెల్లడిస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. మూడు సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలకు మార్చడం చాలా సముఖంగా ఉన్నది. పుస్తకాలు కొనడం విషయంలో నూటికి నూరుపాళ్ళు గవర్నమెంటు అభ్యంతరాలు పొందిన తరువాతనే లోకల్ లైబ్రరీ అథారిటీస్ తీసుకోవాలని చెప్పడం అంత సమంజసము గాదు. చదువరుల ఉత్సాహ, ఆసక్తినిబట్టి ఆయా జిల్లాలలో కొన్ని పుస్తకాలు కొనవలసి ఉంటుంది. ఇదివరకు కొన్ని పుస్తకాలు కొని ఉంటారు. గవర్నమెంటు లిస్టు వచ్చినా అక్కడ ఉన్న అధ్యక్షులు ఏవయినా పుస్తకాలు కొనవలసిన అవసరం వస్తే జిల్లా గ్రంథాలయ పరిషత్తుకి ఆ అవకాశం ఉండడం మంచిది. 25 % గవర్నమెంటు కొన్న దానిలోనుంచి తీసుకోండి, మిగిలిన 75% లోకల్

లైబ్రరీ అథారిటీ కొనడానికి సావకాశం ఉంది. దానిలో ఉంచాలి. మంచి పుస్తకాలు కొనలేని అసమర్థమైన లోకల్ లైబ్రరీ అథారిటీస్ ఉంచే దానికి గార్డు ఏర్పాటు చేసుకోవడం మంచిది. అధ్యక్షుని తొలగించే విషయంలో లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షులకు ఫైనాన్షియల్ లయబిలిటీస్ ఉన్నట్లు కనిపించడం లేదు. దానిని దుర్వినియోగం జరుగుతుందనడం సమంజసం కాదు. లోకల్ లైబ్రరీ అథారిటీ అందరి విశ్వాసానికి పాత్రుడుకాడని తొలగించే పరిస్థితి ఏదయినా వస్తే విచారకరం అవుతుంది. ఈ క్లాజును ఎత్తివేయడం మంచిది. ఆలోచించవలసినదని మనవి చేస్తున్నాను. నామినేటెడు సభ్యులను 5 గురికి పెంచడం సంతోషంగా ఉంది. కాని పాత ఆక్టులో విద్యారంగంలో లైబ్రరీ సర్వీసులో ఎమినెంటు పీపులును నామినేటు చేయడానికి సావకాశం ఉంది. ప్రత్యేకంగా ఈ ఆక్టులో ప్రొఫెషను రీత్యా ఒక డాక్టరును, లీగలు మేటర్సు తెలిసిన వకీలును, హెడ్‌మాస్టరును, హెడ్‌మిస్ట్రెసును పొందుపరచాలని యిందులో పొందుపరచబడినది. లైబ్రరీ సర్వీసులో అనుభవం లేకపోయినా నామినేటు చేసే అవకాశం ఉంది. కాబట్టి అది ఎత్తివేయడం మంచిది. సెస్సు విషయంలో పంచాయతులుగాని మునిసిపాలిటీలుగాని సక్రమంగా వసూలయిన సెస్సుని లోకల్ లైబ్రరీ అథారిటీకి చెల్లించకపోవడంవల్ల నడపడం కష్టం. సిబ్బందికి జీతాలు యివ్వడం కష్టం. అందువల్ల గవర్నమెంటుకు రిపరు చేయడం గవర్నమెంటు మునిసిపాలిటీలకు పంచాయతులకు చెప్పడం ఒక రెగ్యులరు న్యూసెన్సుగా ఉంది అనడానికి ఆక్షేపణ లేదు. దీనికి గార్డుపెట్టి తప్పనిసరిగా వసూలుచేసిన సెస్సు లోకలు లైబ్రరీ అథారిటీస్‌కి చెల్లించేటట్లు గట్టిగా ఆలోచించాలి ఎన్నికల విషయంలో నామినేషను వద్దని లేదు. డివిజనువైజు జరిగే ఎన్నికలలో పోటీ ఉన్నా లేకపోయినా ఒకచోట చేయడం వ్యయప్రయాసలతో కూడినది. డివిజను అంటే రెండు మూడు తాలూకాలుంటాయి. అందుచేత యిబ్బంది కనిపిస్తుంది. అందుచేత నామినేషను పెట్టి పోటీఉన్న పరిస్థితిలో సభ్యులు వచ్చి వోటు చేయడానికి అవకాశం యిచ్చి పోటీ లేని పరిస్థితిలో డిక్లేరుచేసి ఎన్నికల పద్ధతిలాగానే ఉంచవలసినదని మనవి చేస్తున్నాను. లోకల్ లైబ్రరీ అథారిటీస్ సర్వీస్ గవర్నమెంటు సర్వీసా, లోకల్ బాడీస్ సర్వీసా రెండుకాక త్రిశంకు స్వర్గంవలె బాధపడుతున్నామని చెబుతున్నారు. వారిని లోకల్ బాడీస్‌కుగాని గవర్నమెంటుకుగాని మార్చండి. వారికి గ్రాట్యూటీ సౌకర్యం, ప్రావిడెంటు సౌకర్యం, పిల్లలకు విద్య, వైద్య సౌకర్యం వర్తించేటట్లు చేసే న్యాయం కలుగచేయవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పానుగంటి పిచ్చయ్య :—అధ్యక్ష, గ్రంథాలయం అంటే దేవాలయంతో సమానమైనది. అయితే గ్రంథాలయంలో ఏమిచేస్తున్నారంటే ఎక్కువ మంది యువకులు పేకలు ఆడుతున్నారు. ఏదో బల్ల పెట్టుకొని ప్రొద్దస్తమానం ఆడుతున్నారు. డబ్బులకూడా పెట్టి ఆడుతున్నారు. దేవాలయంవంటి గ్రంథాలయంలో భగవంతునికి సంబంధించిన మంచి గ్రంథాలు చదవడంగాని మంచి కార్యక్రమాలు చేయడంగాని చేసుకుంటే బాగుంటుంది. అక్కడ జరిగే అన్యాయాల విషయంలో కఠిన చర్యలు తీసుకునేటట్లు ప్రభుత్వం యిందులో ఏర్పాటుచేస్తే బాగా ఉంటుంది. భగవద్భక్తి ఆధ్యాత్మిక చింతన కలిగించే పుస్తకాలు ఉంచే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఈలి వాడపల్లి (తాళ్ళరేవు) :—ఈ సవరణ బిల్లులో ఇంకొక విషయం చేర్చవలసి ఉంటుంది. 1951 వ సంవత్సరంలో రామచంద్రాపురంలో లోకల్ లైబ్రరీ బిల్డింగు 16 వేల రూపాయలు శాంక్షను చేశారు. 1956 లో శంకుస్థాపన చేశారు. ఆది జిల్లా పరిషత్తు కట్టాలా, లేక పబ్లికు వర్క్సు డిపార్టుమెంటువారు కట్టాలా అనే వాదోపవాదాలు జరిగాయి. ఆ రెండు కాళ్ళకు రెండు ఫర్లాంగుల దూరమే అయినా రెండున్నర సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు ఒక ధర్మదాత 6 వేల రూపాయల స్థలం యిచ్చారు. లోకల్ లైబ్రరీకి వేసిన పునాదిరాళ్ళు ఎవరో పట్టుకుపోయారు. 6 సంవత్సరాలయింది. బిల్డింగు పూర్తికాలేదు. ఇంక ఆశ్రద్ధ కాకుండా ఆ యా జిల్లాల లోకల్ లైబ్రరీ శక్రటరీకిగాని చైర్మనుకిగాని అధికారం యిచ్చి త్వరగా పూర్తి చేసేటట్లు చేయాలని కోరుతున్నాను. లోకల్ లైబ్రరీలలో బంట్రోతులుగాను, గుమస్తాలుగాను షెడ్యూలు కాస్టువారిని నియమించడానికి అధికారంలేదు అని వారియిష్టం వచ్చినట్లు నియమిస్తున్నారు. షెడ్యూలు కులాలవారిని నియమించే అవకాశం కలుగ చేయాలని కోరుతున్నాను. బిల్డింగు విషయంలో ఆశ్రద్ధ జరగకుండా చూడాలని కోరుతున్నాను.

(శ్రీ ఎ. మాధవరావు :—మూడు సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలకు పెంచడంలో యిబ్బందిగా వుంది. మామూలుగా లైబ్రరీలలో కానుగోలు చేసేటప్పుడు అవకతవకలు జరుగుతాయని తమకుకూడా తెలుసును. అందుచేత 3 సంవత్సరాలను 5 సంవత్సరాలకు పెంచడం మంచిదికాదు. ఇక్కడ గ్రూపు పాలిటిక్సు ఎక్కువవుతున్నాయి. వాటి ప్రభావం జిల్లాలమీద వుంటుంది. ఇక్కడ రూలింగ్ పార్టీకి సంబంధించినవారు అక్కడ వుంటే యిబ్బందిలేదు. (18) (ఎ) (1) లో యిచ్చిన అధికారాలు చూడండి; "18 A (1) The Government may, by notification remove any Chairman of the Zilla Grandhalaya Parishad; who in their opinion wilfully omits or refuses to carry out or disobeys the provisions of this Act, or the rules, bye laws or lawful orders made thereunder, or abuses his position or powers vested in him" ఇది చాలా వైడుగా వుంది. ఏదయినా దీనిక్రిందికే వస్తుంది. మునిసిపాలిటీల ఆక్టులోకూడా యిటువంటి ప్రొవిజను వుంది. ఇటువంటి వైడ్ పవర్సు వుండడం ఎంతవరకు సమంజసమని ఆలోచించాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ సి. వి. కె. రావు: —అధ్యక్ష, గ్రంథాలయములకు సంబంధించి ఈ సవరణ బిల్లు ప్రవేశపెట్టడం చీకట్లో చిందులాడుతున్నట్లు కన్పిస్తున్నది. మనదేశంయొక్క నాగరికతను పరిశీలించాలంటే మచ్చుకు మన గ్రంథాలయాలకు వెళ్ళిచూస్తే తెలుస్తుంది. మనుష్యుల స్థాయిని అంచనావేయాలంటే వారు చదివే పుస్తకాలబట్టి తెలుస్తుంది. అందుచేత గ్రంథాలయాలు చాలా ప్రముఖమైనవి. కనుక ప్రభుత్వం గ్రంథాలయాలను బాగుచేయడానికి వాటిలో ఉత్తమమైన పుస్తకాలు పెట్టటానికి తగు చర్యలు తీసుకోవలసి వుంది. ఒక మనిషియొక్క లక్ష్యాన్ని విలువను తెలుసుకోవాలంటే అతను వృత్తిరీత్యా చదివే పుస్తకాలబట్టికాదు, మనసారా చదివే పుస్తకాలబట్టి మనిషియొక్క స్థాయిని అంచనా వేయవచ్చు. ఇపుడు చాలా వెనుకబడివున్నాము. ఆ బూజు మన గ్రంథాలలోకి కూడా పోయింది. కమిటీలలో ఎంత పెద్ద ఉద్యోగులు వున్నారనేది వుండకూడదు,

మంత్రిగారికి ఎన్ని ఓట్లు వచ్చాయన్నది సమస్య కాకూడదు. ఈనాడు విజ్ఞానంలో మనిషిచేసిన కృషినిబట్టి, విజ్ఞానపరునిబట్టి ఆ స్థానం పుండాలి. సెక్రటరీ అయినంత మాత్రాన డి. పి. ఐ. అయినంతమాత్రాన ప్రత్యేకంగా విజ్ఞానపరుడు కానక్కరలేదు. ఆయన వుద్యోగరీత్యా తన ధర్మం నెరవేరుస్తాడు. ఇక మినిష్టరు తప్పడనుకోండి. కమిటీలో విజ్ఞానంలో పేరు సంపాదించిన వ్యక్తులను వేయాలి. ఇక, ఎన్నికలకు సంబంధించి సోదరసభ్యులతో నేను ఏకీభవించడంలేదు. ఇతరవాటిమాదిరి దీనికి ఎన్నికలు కావాలని, తద్వారా వీరు వీదో చేస్తారని నేను అనుకోవడం లేదు. ఎన్నుకోబడిన ప్రతి వ్యక్తి పుస్తకాల విలువ గుర్తుపట్టలేరు. కనుక ప్రభుత్వం లైబ్రరీస్ అభివృద్ధి కావడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కాని ప్రభుత్వం ఈ విషయాలు తెలుసుకోక ఈ సవరణ బిల్లు తెచ్చి చీకట్లో చిందులాడుతున్నట్లు కన్పిస్తున్నది

మిస్టర్ స్పీకర్ :—చీకట్లో చిందులాడితే ఏమి జరుగుతుంకో మీకు తెలుసుకదా.

శ్రీ ఆర్. బుచ్చిరామ శేషయ్యశ్రేష్ఠి (జగ్గయ్యపేట) :—అధ్యక్ష, నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. సమితి జిల్లా కేంద్ర గ్రంథ పాలకులు ఇద్దరిని ప్రభుత్వం నామినేట్ చేయవచ్చునన్నారు. నామినేషన్ కంటె ఎలక్షన్ పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎలక్షన్స్‌కు సంబంధించి ఈ నాటి నుండి అయిదు సంవత్సరాలు అని కాక గత దానిని కూడా కలిపి అయిదు సంవత్సరాలు పుంచితే బాగుంటుందని సలహా ఇస్తున్నాను. ఎన్నికలకు ముందు నామినేషన్స్, స్క్రూటిని లేకుండా ఎన్నికలకు తేదీ ఇచ్చినంత మాత్రాన డివిజన్‌లో వుండే గ్రంథాలయ అధ్యక్షులు అందరూ సమావేశం కావాలంటే చాలా వ్యయప్రయాసలకు లోను కావలసి వుంటుంది. కనుక నామినేషన్స్, స్క్రూటిని, నికరజాబితా ముందు ప్రకటించి తరువాత ఎన్నికలు జరిగితే బాగుంటుంది. దీనిలో అధికారుల కంటె అనధికారులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది. మెంబర్స్ ద్వారా ఎన్నుకోబడే చైర్‌మన్‌ను ప్రభుత్వంవారు తొలగించడం భావ్యంగా లేదు. అధ్యక్షుడు తప్పు చేస్తే అక్కడ వున్న సభ్యులు విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టి తొలగించే అవకాశం వుంటే బాగుంటుంది. కనుక ఆ విధంగా మార్చాలని కోరుతున్నాను. ఇక, సెస్‌కు సంబంధించి గ్రంథాలయ సెస్ సకాలంలో చెల్లించనందువల్ల జిల్లా పరిషత్తులకు, సమితులకు గవర్నమెంటు ఇచ్చే గ్రాంటు, పంచాయితీలు వసూలు చేసిన సెస్ ఎల్.ఎల్.ఎ. కి జమకట్టినట్లుగా ధృవపత్రం తీసికొంటే తప్ప లేకపోతే ఇబ్బంది కలుగుతుంది. ముందు గవర్నమెంటు విరాళం ఇవ్వడం ఆరికట్టితే పారు తప్పకుండా సెస్ జమకడతారు. విజయవాడ మునిసిపాలిటి 2 లక్షల 80 వేల రూపాయలు వసూలు చేసి ఇతరత్రా ఖర్చు పెట్టటంవల్ల కృష్ణా జిల్లా గ్రంథాలయం స్తంభించి జీతాలులేని దుస్థితి ఏర్పడింది. వసూలు చేసిన సొమ్ము సకాలంలో ఎల్.ఎల్.ఎ. కి జమకట్టని కారణంగా ఈ బాధలు పడవలసి వస్తున్నది. కనుక ఇవన్నీ జాగ్రత్తగా గమనించి చక్కదిద్దాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది వరకు గ్రంథాలయ కాసవం చేసినప్పుడు ప్రధాన లోపాలు జరిగాయనుకొన్నాము. వాటిని సవరించటానికి వెంటనే ప్రయత్నం చేసి వుంటే బాగుండేది. ఇప్పటికైనా తీసుకువచ్చినందుకు సంతోషం.

గవర్నమెంటు ఆల్ ఆఫ్ ఎ సడెన్‌గా కాకుండా కొంత సమయం ఇస్తే కొన్ని సూచనలు ఇవ్వటానికి అవకాశం వుండేది. క్రిందటిసారి 4-7-64 లో ఎమెండ్‌మెంట్ యాక్టు చేసినప్పుడు మేము ఒక ప్రశ్న వేశాము. ఇప్పుడు వున్న లైబ్రరి అథారిటీస్ క్రింద వున్న స్టాఫ్ గవర్నమెంటు స్టాఫ్ క్రిందకు వస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. దానికి అప్పుడు వారు ఒప్పుకొనడం జరిగింది. పి వి నరసింహారావుగారు చెప్పిన ఇన్టెన్షన్ వుంటే గవర్నమెంటు రూల్స్ ఎప్లయి అవుతాయి. అయినా ఆనాడు వారు గవర్నమెంటు క్రిందకు వస్తుందని చెప్పారు; కాని అది ఇంత వరకు గవర్నమెంటు సర్వీసు క్రిందకు రాలేదు. దానిని కంట్రోలు చేయడం లైబ్రరి డైరెక్టరుగారు చేస్తున్నారు. సర్వీసెస్ ఒకరికి ఒకరికి సంబంధం లేకుండా పోయాయి. మనం చేసిన తరువాత మైసూరు వారు లైబ్రరి యాక్టు చేశారు. "State Library Service — notwithstanding any thing contained in any other law, all posts in the Department of Public Lib ary, State Library and Local Library Author ty shall be filled by appointment of persons belonging to Mysore State Library. The State Library Service shall consist of State Librarian, Chief Librarian of Cities and District Librarians of every class and categeries of posts as the State Government may from time to time determine and their recruitment and condition of service shall be subject to the provision of Art. 309 of the Constitution be regulated by such rules as may be prescribed. The salary, allowances, gratuity, pension and other benefits of the Mysore State Library Service shall be made from the consolidated fund of the State." అని చెప్పి కాటగారికల్‌గా నిర్ణయం చేశారు కాన్‌స్టిట్యూషనల్‌గా వచ్చిన ఇబ్బంది అప్పుడు వుందని మనం ఎమెండ్ చేశాము. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ ఇండిపెండెంట్‌గా వుంటూ అనే సంశయం లేకుండా దానిని క్లారిఫై చేసినందుకు సంతోషం. క్రిందటిసారి బిల్లు వచ్చినప్పుడు నరసింహారావుగారు మంత్రిగా లేరు. పట్టాభిరామారావుగారు అరగంటలో కొన్ని ఇన్స్యూస్ తీసుకొని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఇక, అయిదు సంవత్సరాల వరకు పిరియడ్ ఎక్స్‌టెండ్ చేశారు. అన్నిటికి అయిదు సంవత్సరాలు వున్నది. ఎసంబ్లి మెంబర్‌షిప్ అయిదు సంవత్సరాలు వుంది. విశ్వవిద్యాలయ సెనేట్ మెంబర్‌షిప్ ఎసంబ్లి నుండి పోయినప్పటి నుండి అయిదు సంవత్సరాలు వుంది. కాని అక్కడ ఏమవుతున్నది? 2½ సంవత్సరముల తరువాత elections ప్రారంభం అవుతున్నాయ్. ఆ రెండు సంవత్సరాలలోగా మళ్ళా elections జరుగుతూనే వుండవలసి వస్తున్నది. అసలు మొట్టమొదట్లోనే permanent గా వుండేటటువంటి పద్ధతి లేకపోయేటట్లయితే నష్టం వస్తుంది. ఇప్పుడే పంచాయితీలున్నాయ్, పంచాయితీలకు elections ఉన్నాయి; ఈ పంచాయితీ elections అన్నీ జరిగి ఆ authorities ఏర్పడేటప్పటికల్లా ఒక member కి member-ship ముందే పోతున్నది. ఒకాయన చివరి వరకూ వుంటున్నాడు. అందువల్ల ఎప్పుడూ కూడాను, ఏ కమిటీ అయినా సరే co-terminus గా అందరు members ఓకేసారి రద్దవుతారు అని చెప్పకపోయేట్లైతే నష్టం వస్తుంది; చాలా చిక్కు వస్తుంది

ఆ పద్ధతి కనుక ప్రవేశపెట్టకపోయేటట్లయితే బహుశః జిల్లా లైబ్రరీ అథారిటీస్‌లో Director of Libraries కూడాను, రోజూ యిబ్బంది పడుతున్నాడు. Elections జరగవు. Elections కు 6 నెలలు పడుతుంది. మళ్ళీ యింకోసారి జరపాలంటే, ఇంకొక member నెన్నుకోడానికి 8 నెలలు పడుతుంది. తరువాత మళ్లా యింకోసారి, యింకొక body ఏర్పడ లేదంటారు. ఆద . తా constitute కాబడేటప్పటికల్లా 8 నెలలు పడుతుంది. ఆ body ఏర్పడ్డ తరువాత అప్పటికి 3 సంవత్సరాలలో ఒకటిన్నర ($1\frac{1}{2}$) సంవత్సరాలయ్యేటప్పటికల్లా ఆయన భాగీ అయినాడు కనుక, full body లేదు కనుక వాళ్లు యిదీ లేదంటున్నారు. అందువల్ల యిప్పుడు an anomalous position ఏర్పడ్డది. ఇప్పుడు దీంట్లో అవి రాలేదు. అది కూడా వారు ఆలోచించాలని నేను చెప్పాను ఆయనకు. Co-terminus కావాలి. Membership అంతా కూడా ఒక్కసారి elections అయినప్పటి నుంచీ, elections అయి ఆ body ఏర్పడినప్పటి నుంచీ 3 సంవత్సరాలకు వచ్చేటట్లుగా వుంటే కాని పీలులేదని నేను ఆ తరువాత పుస్తకాల విషయంలో వారొక అభిప్రాయపడి list ఒకటి తయారు చేశారనుకొంటున్నాను. ఇదివరకు ఒకసారి Central Government మనకు కబురు చేసింది, ఏమనంటే మీరు standard books అని ఒక list తయారు చేయండి అవి మీరు గ్రంధాలయాలకు కూడా యిచ్చేటట్లయితే బాగా వుంటుందని. అప్పుడు ఎకాడెమీల యొక్క books, అంటే Central Academy, State Academy వాళ్ళందరూ కూడా పుస్తకాలను అచ్చు వేస్తే అవన్నీ కూడాను కొనమంటే కొనడంలేదు. అందువల్ల అప్పుడు Government యిచ్చేటటువంటి grants లో $\frac{1}{4}$th grant పుస్తకాల రూపంలో యిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఆ విధంగా standard books committee అని వేశారు. నేను దానికి కన్వీనరును. మూడు సంవత్సరాల్లో మేము ఏం చేయాలనేది తేల్చలేదు. చివరికి ఒక పుస్తకాల list మాత్రమే తయారు చేశాం. అది అచ్చయ్యేటప్పటికి రెండు సంవత్సరాలు పట్టింది. కాని యిప్పుడు ఆ ఉద్దేశ్యం మనసులో పెట్టుకొని వారు చేసిన దేమంటే ఏ పుస్తకం కూడా Government permission లేకుండా వేయకూడదన్నారు. ఇది ఎవరికి తెలిసి వ్రాసినారో, లేదో నాకు తెలీదు. ఇది బహుశః నరసింహారావుగారే వ్రాసి వుంటారని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే ఆయన democrat. పుస్తకాల విషయం ఆయనకు తెలుసు. గవర్నమెంటు ఒప్పుకున్న పుస్తకాలే వేయాలనంటే అచ్చం Hitler రాజ్యమే వచ్చింది దేశంలో అని అనుకోవాల్సించే. అంతకన్నా చుంకేమీ లేదు. తెలంగాణా ఏరియాలో వాళ్ళకు అందరికీ తెలుసును పూర్వం ఒక ఆలిఫ్ form అని ఏదో వుండేది. Libraries పెట్టుకుంటే ఆ list లో వున్నవే పెడుతూ వుండాలని అంటే దానిమీద గ్రంధాలయోద్యమం వచ్చి, తీవ్రమైనటువంటి ప్రచారం చేసేసి మాకు హక్కు వుండాలంటే దీనికి గవర్నమెంటు వొంగిపోయింది. దాంట్లో అప్పుడు ఆ పుస్తకం వుంటుందనేటటువంటి పరిస్థితి వచ్చింది. ఇదే Madras లో ఒకసారి తీసుకువస్తే దానిని కూడా వ్యతిరేకించారు. బహుశః యిది పొరపాటున పడ్డది అని నేననుకుంటున్నాను. అదొకటై పోయింది. అది వుంచవద్దు అని చెప్పాము. అందువల్ల ఆ పుస్తకాలది మాత్రం పెట్టవద్దు. దీనిని పెట్టడానికి మాత్రం నాకు

మాత్రం అంగీకార యోగ్యంగా లేదు దీనిని అంగీకరించ వద్దండి. Government యిచ్చేటటువంటి grant లో కొన్ని select చేసుకున్నటువంటి పుస్తకాల రూపంగా యిచ్చేటట్లయితే అది చాలా బాగా వుంటుంది. ఆ విధంగా గ్రంధాలయాలను, ఆ తరువాత గ్రంధకర్తలను కొందరిని పోషించి ఉత్సాహపరచడానికి కూడా వీలుగా వుంటుంది. ఆ తరువాత nominations అని కొన్ని పెట్టారు అవి గ్రంధాల సంస్థలకన్నా పైదాంట్లో వున్నది. అది కాస్త తగ్గిస్తే బాగా వుంటుందేమోనను కుంటున్నాను. ఇతర గ్రంధాలయాధికారుల విషయం మనవి చేశాను. ఇంకొకటి ప్రధానంగా వుందండి. దాంట్లో పుస్తకాలు మనకు అచ్చవుతున్నాయి. ఈ అచ్చయిన పుస్తకాలన్నీ కూడా ప్రతి State కు కూడాను వున్నటువంటి ఒక Central Library కి పంపించాలి. That is a copyright ఆ copyright అన్నది పుస్తకాలయొక్క హక్కు మనకు వున్నది. పుస్తకాలు అచ్చు వేసిన తరువాత మనకు obligatory గా వాటిపై హక్కు వుంటుంది. Copyright Act క్రింద 3 నెలలకొకసారి, రాష్ట్రంలో అచ్చైనటువంటి అని భాషల పుస్తకాలకూ కూడా సంబంధించి quarterly list ఆ పుస్తకాల list ను తయారు చేయాలి. ఇదేమన్నా Madras లో జరిగింది. Andhra State లో జరిగింది. కానియిక్కడ జరగడం లేదు. జరిగినది ఎవరికీ తెలియదు. అది ఎవరు చూడాలంటే Copyright కు సంబంధించినటువంటి ఎవరూ Registrar అంటే అదీ తెలీలేదు. ఇది ఎవరికి పెట్టారంటే translator కి పెట్టారు యీ సంగతంతా. Translator కు యిస్తే తెలుగు translator కు యిస్తే ఆయన పుస్తకాలన్నీ మూల పారేసేశారు. అసలు list లు లేవు. అవి ఎక్కడ వున్నాయో కూడా ఎవరికీ తెలియలేదు. అందువల్ల యింతవరకూ ఆ అయోమయ పరిస్థితిలో వుంది యిదంతా. Library Authority వాళ్లు అలజడి ఏమి చేశారంటే State Central Library ఏదైతే వుంటుందో ఆ librarian ను Books Registrar కినుక పెట్టేటట్లయితే పుస్తకాలన్నీ అక్కడికి వస్తాయి. అన్ని లిస్టులు maintain అవుతాయి. ఎవరికైన చూడడానికి వుంటుంది అని. ఆ తరువాత కాపీరైట్ maintain అవుతుంది. అసలు దీంట్లో ఆ point clear గా రాలేదు. అది దీంట్లో రావడం అవసరంగా వుంది. అది ఒకటి చేయవలసినటువంటి అవసరం వుంది. తరువాత రద్దు చేయడం విషయంలో దీనిని మార్పు చేస్తామంటున్నారు ఈ రద్దు చేయడం మంచిది కాదు. దీనికంటే రద్దు చేసే అధికారం ఒకవేళ ఒకటి కావలసి వస్తుందేమో కానివ్వండి ; కాని మనకు ఇదివరకు దాంట్లో వుంది. Act లోనే వుంది. ఎప్పుడైనా కనుక తప్పు చేసేటట్లైతే Act లోని 19 వ సెక్షనులో కొన్ని అధికారాలు Government తీసుకొన్నారు. ఇదివరకు వున్నటువంటి Act లో " such failure, excess or abuse or to give a satisfactory explanation therefor within such time as the Government may fix in this behalf, the Government may suspend, dissolve or supersede the Local Library Authority.." అని చెప్పేసి కూడా clear గా దాంట్లో వుంది. అట్లాంటప్పుడు అది 19 వ సెక్షన్ లో వున్నట్టి దానిని మళ్లీ యిప్పుడు ఎందుకు మార్పు చేస్తున్నారో తెలియదు. అప్పుడు Board మొత్తాన్నే రద్దుచేయడానికి వీలున్నది. ఇపుడేమన్నా Chairman నొక్కణ్ణే

రద్దు చేసేందుకు ఆలోచిస్తున్నారేమో అని నేననుకొంటున్నాను. అందువల్ల అది కాస్త తీవ్రంగా ఆలోచించాలి. ఇంకొక విషయం వుంది. అదేమిటంటే యిపుడు ఈ డబ్బు విషయంలో ఒకటుందండి. పంచాయితీలు, మునిసిపాలిటీలు డబ్బు Pay చేయాలి. కాని యిప్పుడు వీళ్లు ఏమి చేస్తున్నారంటే మా దగ్గర Accounts తేలలేదని చెప్పేసి తీసేస్తున్నారు. ఇప్పుడు Central Government నుంచి grants రావాలి. Income tax లో వాళ్లేమి చేస్తున్నారు? 3 సంవత్సరాలుగా వున్నటువంటి average తీసుకొని మూర్చి ఒకటవ తారీఖున మనకు డబ్బు యిస్తున్నారు. తరువాత accounts తక్కువగాని ఎక్కువగాని ఉండేటట్లయితే adjust చేయడానికి వీలులేదు. అందువల్ల obligatory గా April 1వ తారీఖు నాటికి యింత డబ్బు వీళ్లకు చెల్లించాలనరబోతే ఈ Libraries Act నిరుపయోగమై పోతుంది. ఇప్పుడు బెజవాడ సంగతి చెప్పారు. దాదాపు అన్ని చోట్లా, ఎన్ని చోట్లయినా చూడండి. ఎవరూ డబ్బు యివ్వడం లేదు ఏమీలేదు. Libraries పాడై పోతున్నాయి. అందువల్ల వున్నటువంటి Act మొత్తం నిష్పక్షపాతంగా వున్నది. అందువల్ల అది చేయాలని, పుస్తకాల విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలనేదికూడా మనవిచేస్తూ మంచి పుస్తకాలు వచ్చేటట్లు చూడమని నేను కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు చేసిన సూచనలకు వారికి కృతజ్ఞత తెలుపుతూ వున్నాను. ముఖ్యంగా యిది సమగ్రమైనటువంటి బిల్లు మాత్రంకాదని చెప్పి నేనంగీకరిస్తున్నాను. ఇందులో కొన్ని విషయాలింకా ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి. గౌరవసభ్యులు చెప్పినటువంటి విషయాలు కొన్నిటిని ఈ సవరణ బిల్లు సందర్భంలో నేను అంగీకరించడానికి కొన్ని యిబ్బందులున్నాయి. కాని వారు చెప్పినటువంటి సూచనలు మాత్రం త్రోసిపుచ్చడంలేదు. మళ్ళీ అనతికాలంలోనే మళ్ళీ యింకొక సవరణ బిల్లు ఈ చట్టానికి తీసుకురావడం ఆవశ్యకం కావచ్చు; అని నేను కూడా అనుకుంటున్నాను. ఈ సందర్భంలో తప్పకుండా ఆలోచించడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నా. ఇప్పుడే నేను మనవి చేశాను, ఈ అధ్యక్షుణ్ణితొలగించడాన్ని గురించి గౌరవ సభ్యులు అంగీకరించారు. ఇదికాకుండా ఒక provision వుంది. పూర్తిగా Local Laibrary Authority ని Suspend చేయవచ్చును, superesede చేయవచ్చును, ఏమైనా చేయవచ్చును — అనేది ఒకటి వుంది. ఇప్పుడు ఏమిజరుగుతున్నదంటే ఒక అధ్యక్షుడు చేసేటటువంటి ఆవకతవకలవల్ల అధ్యక్షుడి మీద చర్య తీసుకునే అధికారం లేకపోవడం కారణాన మాస్తే పూర్తిగా కమిటీనే సస్పెండు చేయడమో, లేక సూపర్‌సీడ్ చేయడమో యిటువంటి పరిస్థితి ఏర్పడుతుంది లేదా మరీ నిస్సహాయస్థితిలో ఏమీ చేయలేకుండా వుండవలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. కనుక యితర సభ్యుల పొరపాటేమీ లేకుండా Local Library Authority as such ఏ పొరపాటుకూడా చేయకుండా ఒక వ్యక్తియొక్క ఆవకతవకలవల్ల అతను చేసేటటువంటి చర్యలవల్ల కొన్ని యిటువంటి సంఘటనలు వచ్చినాయి. Counter signature cheque మీద చేయాలంటే Secretary తీసుకువచ్చి పెడితే నేనుచేయను పొమ్మంటాడు; ఇలాంటి Capricious, impossible, behaviour

వున్నప్పుడు ఆసలు అప్పుడు ఆ సంస్థ జరిగేటటువంటి పరిస్థితిలోకూడా లేకుండా మరి ఆతను behave చేస్తుంచే పూర్తి సంస్థను మనం రద్దు చేయడం న్యాయం కాదు కాబట్టి యిదివరకున్నటువంటి provision కన్న more rigorous ఈ provision మాత్రం కాదు అని మనవి చేస్తున్నాను. దాంట్లో వున్నటువంటి రిగర్‌ను తగ్గించడానికి ఏ సందర్భంలోనైతే ఒక వ్యక్తి పొరపాటువల్ల అక్కడ కార్యక్రమం స్తంభించిపోతూవున్నదో ఆ ఒక వ్యక్తిని మాత్రమే తొలగించేటువంటి అధికారం మాత్రం తెచ్చుకుంచే ఆ పెద్ద బ్రిహ్మాస్త్రం మాత్రం ఏదైతే ఆ 19వ సెక్షన్‌లోవుందో దానిని ఉపయోగించే అవసరం లేకుండా పోతుందనే ఉద్దేశ్యంతో, యిది సద్భావంతోనే తేవడం జరిగింది. కాని యిదేదో powers అన్నీ తీసుకొని రేపువరసపెట్టి వున్న members నందరినీ తొలగిస్తామనేటటువంటి మాట మాత్రం కాదని నేను మనవిచేస్తున్నాను. దీనిని appreciate చేయవలసినదని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. మాధవరావు :—అంచే దాంట్లో పూర్తియైన, సమగ్రమైనటువంటి Act లేదు కాబట్టి technical గా ఒక మాట అడుగుతున్నాను, ఇంతకు ముందు మీరు Supersession of Bill అన్నారే....

Mr. Speaker :—Instead of removal by the Government they are suggesting removal by vote of no-confidence.

(శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్ష అది ఒకటి రెండవది, యిందులో ఒకప్పుడు Chairman ను తీసేస్తే మళ్లా re-election కు యిందులో provision కనపడదే దీనిలో యెక్కడా ?

(శ్రీ పి. వి. నరసింహారావు :—అది ఎందుకు ? Filling up of vacancy లో వస్తుందండి. ఇప్పుడిదేమిటంచే, ఇప్పుడు no-confidence కనుక మనం ఇక్కడ పెట్టామంచే both courses were open. No-confidence పెట్టినట్లయితే కేవలం యింక మళ్లీ ముఠాతత్వం. ఈ మనుష్యులెంతమంది, ఆ మనుష్యులు ఎంతమంది అని వాళ్లను తీసుకెళ్లడం, దాచడం యాత్రలు చేయించడం ఆవన్నీ ప్రారంభం అవుతూనే వుంటాయి. అది మంచిది కాదు. ఇవి Local Library Authorities లో వుండడం అనే ఉద్దేశ్యంతో; ఎక్కడో చిత్తుగా ఒక మనిషియొక్క behaviour వల్ల అక్కడ సంస్థ పూర్తిగా స్తంభించిపోయి నడవకుండా వుందనే పరిస్థితిలో మాత్రమే దానిని ప్రయోగించడం, ఆ తరువాతకూడా మళ్లా గవర్నమెంటుకు అధికారం యివ్వడం, ఆ యిచ్చినటువంటి ఉత్తరమునుకూడా ఒకవేళ, ఆతను సరిగా behave చేసే పరిస్థితివుందీ అని చెప్పి ఏమైనావుంచే కనుక—if the Government are convinced that it is necessary they can vacate the order. ఒక మనిషియొక్క నడవడికవల్ల అక్కడ ఉండే సంస్థ పూర్తిగా స్తంభించిపోయి నడవకుండా ఉంది అనే పరిస్థితులలో మాత్రమే దీనిని ప్రయోగించడం, ఆ తరువాత అందులోనే మళ్ళీ రివ్యూ అధికారము ఇవ్వడం, ఒకవేళ ఇచ్చినటువంటి ఉత్తరువును ఆయన సరిగా బిహేవ్ చేసేటటువంటి పరిస్థితి ఉన్నదని ఏమైనా అండర్ టేకింగ్ గనుక ఇచ్చినట్లయితే if the Government are convinced that it is not

necessary they can vacate the order. అంతవరకు కూడా చెక్స్ అండ్ బ్యాలెన్స్స్ ఇస్తూ సేఫటీ ఇస్తూ పెట్టడం, మరి అది ఎట్లా అన్యాయమని అనుకొంటారో నాకు అర్థం కావడంలేదు. After the Chairman is removed, a vacancy is created and the vacancy will be filled in the manner prescribed under the Act.

శ్రీ ఎ. మాధవరావు :—అది వేకెన్సీ క్రిందికి వస్తుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—పర్సీలో ఎవరు తూర్పోకపోతే వెకెన్సీ కాక ఏమవుతుంది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తక్కినవాటికేమైనా వైస్ - చాన్సెలర్ ఉండేవాడు. దానికి వైస్-చాన్సెలర్ లేడు. అప్పుడు ఏమవుతుంది, వేకెన్సీ.

శ్రీ పి. వి. నరసింహారావు :—రెండవది, ఈ పుస్తకాలు కొనేదాన్ని గురించి ఆలోచించవచ్చు. దాంట్లో ఏమున్నది. It will have to be filled in the manner prescribed under the Act. ఇందులో కాస్తా మోటివ్స్ ఇంప్యూట్ చేయడం అనేది కాస్తా దుఃఖకరముగా ఉన్నది. అసలు, ఇదివరకు స్టాండర్డు బుక్స్ అనేవి కొనేది ఆలవాటు లేదు. ఎక్కడో సద్భావంతో వాళ్లు మంచివాళ్లు ఉంటే కొంచె కొనాల్సిందే తప్ప ఎక్కడో కొనమని చెప్పే అధికారము మనకు లేదు. ఒక లిస్టు ఇచ్చే అధికారము లేదు. వాళ్లు కొనమని చెప్పినట్లయితే, నిరాకరించినట్లయితే మనము చేసేదేమీ లేదు. సెంట్రల్ సాహిత్య అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ అకాడమీ, పౌత్ ఇండియన్ బుక్ ట్రస్ట్, మన స్టేట్‌లో మన సాహిత్య అకాడమీ, బుక్ ట్రస్ట్ చాలా గొప్ప పుస్తకాలు పబ్లిష్ చేస్తారు. ఈనాడు ఆ పుస్తకాలే అమ్ముడుపోక ఎంతో అవస్థపడుతున్నారు. ఆ మంచి పుస్తకాలు కూడా అసలు ప్రచురించే దిక్కులేనటువంటి పరిస్థితి వచ్చింది. ఇన్ని లైబ్రరీస్ ఉంటూ ఉండగా మరి చిత్ర పుస్తకాలు ఆక్కడెక్కడ కొంటూ ఉంటే, వాటిని స్టాక్ చేస్తూ ఉంటే మరి చూస్తూ ఊరుకోవడం అనేది సాధ్యంకాదు. దాదాపు పది సంవత్సరములనుంచి దీన్ని గురించి ఆలోచన జరుగుతూ ఉన్నది మరి ఈ సవరణ తేవాలి, తేవాలి అని అందరు చెప్పారు కాబట్టి ఈ సవరణ తేవడం జరిగింది. దీనిలో రెండు భాగాలు ఉన్నాయి.— 25 పర్సెంటు వరకు మీరు ఇస్తే, చాలదా, తక్కిన 75 పర్సెంటు వాళ్ళకు వదిలి పెట్టకూడదా అన్నారు. ఈ చిత్ర పుస్తకాలు ఆ 75 పర్సెంటులో కూడా రావచ్చు. ఇప్పుడు గోవిందరావుగారు ఏమన్నారు — ఆ పుస్తకాలు రాకుండా చేయరాదా అన్నారు. ఆ పుస్తకాలు రాకుండా చేయడానికి వేరే చర్యలు ఏమైనా చట్టరీత్యా చేయవలసి ఉంటేనే తప్పకుండా చేస్తాము. కాని ఇదంతా as a supplementary measure మనము నడుపుతున్నటువంటి, మన ప్రజల డబ్బుతో నడుపుతున్నటువంటి గ్రంథాలయాలలో అవి రాకూడదు అని నిషేధించడం ఇది అంతే ముఖ్యమైనటువంటి విషయమని మనవిచేస్తున్నాను. రెండవది, ఫలానా పుస్తకాలు కొనకూడదని అనకూడదా. ఫలానా పుస్తకాలు కొనమని పాజిటివ్‌గా ఎందుకు చెడకారు అని అన్నారు. అసలు మనకు అనే లోపలే వాళ్లు కొనేటట్లయితే, పుస్తకము బయటికి వచ్చిన తరువాత కదా దాని మంచి చెడ్డలను గురించి ప్రభుత్వమైనా ఆలోచించేది. By the time we pass the order, the library would have

purchased it. And the order becomes infructuous. అప్పుడు మనము చేయగలిగేది ఏమీ లేదు. అందుకని దీనిని చాలా జుణ్ణంగా ఆలోచించి పెట్టడం జరిగింది. సానుభూతితో చూడవలసిందని చెప్పుతున్నాను. ఒక లిస్టు ఎట్లా వుంటుంది అంటే కొన్ని వేల పుస్తకాలు ఉంటాయి దాంట్లో—any book, if it is not a bad book, will be approved.

శ్రీ కె మునుస్వామి :—చెడ్డ పుస్తకాలు అంటే ఉదాహరణకు 2, 3 చెప్పగలరా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—చెడ్డ పుస్తకాలు ఎటువంటివి అంటే నేను చదవలేదండి. మరి ఎట్లా చెప్పగలను. దాన్ని గురించి చాలా ఉన్నాయండి. అబ్సీన్ లిటరేచర్ ఉన్నది. ఏమి జరుగుతుందంటే there will be a standing list which will be added on. కొన్ని వేల పుస్తకాలు లిస్టు ఉంటుంది అందులో,

Mr. Speaker :—When it purchases the book, the list need not be approved by Government.

Sri P. V. Narasimha Rao :—Not at that time. I am explaining the statutory provision that we want to adopt.

Mr. Speaker :—Why not you insist that whatever books are purchased by the Local Library Authority should be got approved by the Government?

Sri P. V. Narasimha Rao :—That would still be worse.

Mr. Speaker :—When they suggest a number of books, you can suggest some changes.

Sri K. Govinda Rao :—That will take a long time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ Act రాక పూర్వము అదే పద్ధతి ఉండేది. గవర్నమెంటు grants libraries కు ఇస్తూ ఉండేది. అప్పుడు మేము కొన్నవే తీసుకొమ్మనేవాళ్లు. వీళ్లు list అప్పుడు ఇచ్చేవాళ్లు. మార్చి 20 తారీఖునో 30 తారీఖునో ఇచ్చేవాళ్లు. అప్పుడేమైనా పుస్తకాలు దొరకవు. అందువల్ల ఏ కంపెనీవో అన్నీ తీసుకోవడం జరిగేది.

శ్రీ పి. వి. నరసింహారావు :—అంతేకాదు, ఇదివరకు తీసుకొనినటువంటి పుస్తకాలకు మనము కావలసివస్తే exemption ఇచ్చి ప్రతి సంవత్సరం ఎన్ని పుస్తకాలు ప్రచురణ జరుగుతున్నాయో మనకు తెలుసు. Registrar of Books ఉన్నాడు. ఆ పుస్తకాలను from time to time we go on approving them.

Only we will not approve books which we consider harmful and we consider should not be there in the library. Apart from those books, all the other books will be automatically approved. There will be a very long approved list and from that they will have enough choice.

ఆ తక్కిన 75 per cent లో వాళ్లకు ఎన్ని అంటే అన్నీ తాము కోరుకొన్నటువంటివి అందులో select చేసుకోడానికి అవకాశం ఉంటుంది. That way

we will be excluding the book of an unsuitable nature. That is the only idea. There is no other idea. అసలు వాళ్లమీద అధికారాలు రుద్దాలని గాని, ఇంకేమో చేయాలని గాని ఉద్దేశం లేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీ ఆ wording కున్న చెప్పేదానికిన్నీ చాలా తేడా ఉన్నది. "Provided that the books stocked in the library shall be selected from the list of books approved from time to time by the Government. అంటె మేము అక్కడే కొనక్కోకూడానికి వీలు లేదు. మీరు list ఇచ్చేంతవరకు, ఒక మంచి పుస్తకము వస్తే, ఆ పుస్తకాలు అయిపోయేంత వరకు దండము పెట్టుకొని కూర్చోవాలి.

Sri P. V. Narasimha Rao :—Every year books are being published and we always keep a list of the books published from time to time. ఒక పుస్తకము publication కు వచ్చిందంటె, Registrar of Books దగ్గరకు వచ్చిందంటె, immediately, we will frame rules in such a way that its approval becomes automatic. ఈవేళ పుస్తకము Registrar దగ్గరకు వచ్చిందంటె, అతను ఎవరినో అధికారిని నియమించి public libraries దగ్గరికి పంపించి, this is approved అని చెప్పడం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమకు ఒక చిన్న విషయం చెప్పాలి. బహుశా ఆ procedure తమకు తెలిసి ఉండదేమో. పుస్తకము అచ్చు అయిపోయిన తరువాత 3 నెలలలో వాళ్లు పంపించాలి list, సంవత్సరానికి పంపిస్తున్నారు. అంత వరకు పుస్తకాలు మూలపడి దిక్కులేకుండా అక్కడ పడి ఉంటున్నాయి. సంవత్సరాల కొలది ఆ list రావడంలేదు.

Sri P. V. Narasimha Rao :—He is speaking on something else. I will come to the third point.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—ఈ list అనేదాని కన్నా, ఎందుకంటె list అంటె ఆలస్యం అవుతుంది కదా. ఫలానా రకాలు కొనుక్కోకూడదని చెప్పండి, అది బాగా ఉంటుంది.

Sri P.V. Narasimha Rao :—It is not possible. ఫలానా రకమంటె, we can never describe a good book, unless we see the book, it is impossible. From description, it is not possible. అసలు పెడదామంటె amendment ఈ రూపములో ఉండాలి. లేకపోతే తీసివేయాలి గాని, వారు చెప్పినట్లు ఫలానా పుస్తకాలు అనాలంటె, it is impossible that it becomes another law, Sir.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1968, be read a first time"

The motion was adopted.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1968 be read a Second time."

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I beg to move :

"That the Bill be referred to a Select Committee."

Mr. Speaker :—The question is :

"That the Bill be referred to a Select Committee."

The motion was negatived.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1968, be read a Second time."

The motion was adopted.

CLAUSE 2

Mr. Speaker :—For Clause 2, there are two amendments given notice of by Sri Vavilala Gopalakrishnayya and Sri Palavelli. Sri Palavelli is not in the House.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

"For the words 'parishad' substitute the word "samstha"

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గ్రంథాలయ ఉద్యమాలలో ఇదివరకు ఈ libraries authorities అన్నింటివీ. తెలుగులో వ్రాసినప్పుడు గ్రంథాలయ సంస్థ అని వాడుతున్నాము. పరిషత్ అంటె మళ్ళీ confles on ఉన్నది. జిల్లా పరిషత్తు ఉన్నది. మళ్ళీ ఈ పరిషత్ అనేటప్పటికల్లా confusion.

శ్రీ పి. వి. నరసింహారావు : —విధాన పరిషత్తు కూడా ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—విధాన పరిషత్తు అని వాడేది చాలా తక్కువండి. గ్రామాలలో ఉద్యోగాలకు గాని దేనికి గాని వెళ్ళేటప్పటికి పరిషత్తు అనంగానే అది ఒకటే అనుకొంటారు. తరువాత, భగవంతరాయి కమిటీ రిపోర్టులో కూడా చెప్పారు. ఎందుకంటె సర్పంచ్ అంటె పంచాయితీ ప్రసిడెంటు అని definite గా అర్థం అయిపోవాలి. సమితి అంటె చిన్నదిగా ఉండాలి. పరిషత్ అంటె జిల్లాకు సంబంధించింది. దీంట్లో మార్పు రాకూడదు. ఎందుకంటె.....

Sri P. V. Narasimha Rao :—I have no objections. I do not want to quarrel about it. If it is the general feeling of the House that it should be changed I have no objection. I will accept.

Mr. Speaker :—The question is :

"For the word 'Parishad' Substitute the word 'Samastha'.

The amendment was adopted.

శ్రీ వి. బి. రాజు :—గోపాలకృష్ణయ్యగారు ఏమన్నారంటే అసలు ఏమి ఆస్తి లేనటువంటివారికి ఇవ్వడంలేదు అంటున్నారు. ఆస్తిలేని వాడికి ఇవ్వడానికి కాదు ఇది. గుర్తు పెట్టుకోండి. ఏదో కాశీ, రామేశ్వరానికి పోవడానికి కాదు ఇది. ఎవరికైనా 4, 5 ఎకరాలు పొలం ఉండి, వాటికి ఒక బావి ఉంటే, ఆ బావి లోతు చేసుకోడానికి 500 రూపాయలు ఇవ్వబడుతుంది. లేకపోతే ఏవైన విత్తనాలు కొనుక్కోవడం కోసంగాని లేకపోతే వ్యవసాయానికి పశువులు ఉండి వాటికి గడ్డి కొనుక్కోవాలన్నాగాని ఇది ఉద్దేశింపబడింది.

ఇక డ్రింకింగ్ వాటర్ విషయం గురించి, హోపీ రిగ్సు తీసుకువచ్చి అనంతపురంలో మొదలు పెట్టాము. They have been successful. 114 బావులు త్రవ్వితేనే 108 బావులు సక్సస్‌ఫుల్ అయినాయి. Only six failed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజక వర్గంలోనే త్రవ్వించారా లేక ఇంకెక్కడైనా త్రవ్వించారా?

శ్రీ వి. బి రాజు :—నేను అనంతపురం సంగతి చెప్పుతున్నాను. తరువాత ఫాడర్ విషయం చూస్తాము. ఈ సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో వర్షం పడడం వల్ల ఫాడర్ సమస్య లేకుండా పోయింది. ఈ రిలీఫ్ వర్క్సు కార్యక్రమం జరుగుతున్నది. బావులు త్రవ్వుకోడానికి తక్కావి లోన్సు అని, ఫుడ్ గ్రేయిన్స్ పంపకం ఇవన్నీ జరుగుతున్నాయి. ఇప్పుడు రెమిషన్ కావాలి. తరువాత అప్పులు వసూళ్లు వాయిదా, ఎక్కడా వసూళ్లు అంటూ లేవు. అదేమి కాపము పెట్టినారోగాని, ఆ ఎన్‌హాన్స్‌మెంటు ఆఫ్ టాక్స్ అప్పుడు ఊరికే తిట్లు తిన్నాముగాని డబ్బు వసూలు అయినట్లు లేదు. అందుచేత దాదాపు 3 కోట్లు రూపాయలు ఈ రెమిషన్సు క్రింద ఉంటుంది. ఒక 3 కోట్లు పోస్ట్‌పోన్‌మెంటు ఆఫ్ సెనస్, అండ్ లోన్సు, అదికూడా ఉంటుంది. ఈ కార్యక్రమం క్లుప్తంగా చెప్పాను. ఇంకేదైనా గౌరవ సభ్యులు సూచనలు వచ్చినట్లయితే అవి తప్పకుండా నోట్ చేసుకుంటాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఏ ఏ జిల్లాలకు ఎంతెంత ఇచ్చారో మాకు ఆ వివరాలు కావాలి.

శ్రీ బి. రత్నసభాపతి :— మేము మంత్రిగారిని అడిగింది, 5, 10 నిమిషాలలో క్లుప్తంగా వారు చెప్పుతారని అనుకొన్నాము కాని వారే 35 నిమిషాలు తీసుకొన్నారు. కాబట్టి 7-30 వరకు మనము కూర్చొంటే అందరిని తృప్తిపరచగలుగుతాము.

శ్రీ వి. బి. రాజు :— మీరు మాట్లాడుతూఉంటే చూస్తాము 7-30 అవుతుందో, 7-15 అవుతుందో. నాకేమీ అభ్యంతరం లేదు.

ఉన్న ఫిగర్సుకూడా చెప్పుతాను. కాస్త నోటు చేసుకోండి. ఏప్రిల్ 1 నుండి నవంబరు 15 వరకు :

శ్రీకాకుళం	....	1,06,86,000
విశాఖపట్నం	....	1,19,50,000
తూర్పు గోదావరి	....	47,95,000
పశ్చిమ గోదావరి	....	40,62,000

శ్రీకాకుళం ఒక కోటి ఆరు లక్షల 86 వేలు. విశాఖ జిల్లా 1 కోటి, 49 లక్షల 50 వేలు, తూర్పు గోదావరి 47 లక్షల 95 వేలు, పశ్చిమ గోదావరి 40 లక్షల 60 వేలు, కృష్ణా 18 లక్షల 21 వేలు, గుంటూరు జిల్లా 55 లక్షల 68 వేలు, నెల్లూరు జిల్లా 60 లక్షల 69 వేలు, కర్నూలు 51 లక్షల 67 వేలు, అనంతపురం 1 కోటి 5 లక్షల 62 వేలు, కడప 8 లక్షల 48 వేలు, చిత్తూరు 39 లక్షల 66 వేలు, హైదరాబాద్ జిల్లా 6 లక్షల 94 వేలు, నిజామాబాద్ 21 లక్షల 22 వేలు, మెదక్ 10 లక్షల 22 వేలు, మహబూబ్‌నగర్ 8 లక్షల 46 వేలు, నల్లగొండ జిల్లా 59 లక్షల 60 వేలు, వరంగల్ 6 లక్షల 7 వేలు, ఖమ్మం 9 లక్షల 5 వేలు, కరీంనగర్ 6 లక్షల 7 వేలు, ఆదిలాబాద్ 2 లక్షల 10 వేలు—మొత్తం 8 కోట్ల 14 లక్షల 67 వేలు —ఈ రెండు డ్రాట్ పీరియడ్స్‌లో—ఏప్రియల్ 1, 1968 నుండి 15-11-68 వరకు అయిన ఖర్చు. మొదటి డ్రాట్ 11 జిల్లాలకు, రెండవ డ్రాట్ 20 జిల్లాలకు.

శ్రీ బి రత్నసభాపతి :— అధ్యక్ష, మంత్రిగారు చాలా వివరాలు చెప్పారు. నేను ప్రప్రథమంగా నిరుడు సంవత్సరం ఇచ్చినటువంటి జిల్లాలలో కడపను ఎందుకు వదిలిపెట్టారు అని అడిగాను. ఆ పాయింటు కొరకు నేను వారిని వివరాలు అడిగాను. పోయిన సంవత్సరం 6 కోట్ల 40 లక్షలు ఖర్చుపెడితే ఆంధ్ర ఏరియాలో ఉన్నటు వంటి 11 జిల్లాలలో ప్రత్యేకించి కడపను వదలివేశారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయము. కాని, ఎందుకు వదిలివేశారో కారణాలు మాత్రం చెప్పలేదు. నేను ప్రయత్నం చేశాను—పోయిన సంవత్సరం అంతా వర్షాపాతం తీసుకొని—నిజంగా కడపలో వర్షాలు లేవా, అక్కడ డ్రాట్ ఉన్నదా, లేదా, లేక వర్షాలు ఎచ్చి కరువు కడపకుమాత్రం లేకుండా పోయిందా—అన్నది ఆలోచిస్తే నాకు దొరికిన లెక్కలు ఇవి. మన ఎకనమిక్స్ బ్యూరోవారు ఇచ్చారు. 1967 లో కోస్టల్ జిల్లాలలో

అక్టోబరు అంతానికి 610 2 మిల్లీమీటర్లు వర్షం వచ్చింది. తెలంగాణాలో 768.3, కడపలోమాత్రం 473.4 మిల్లిమీటర్స్ వర్షం పచ్చింది. సెప్టెంబరు అక్టోబరు తర్వాత వర్షాలు వచ్చాయిగాని ఖరీఫ్ క్రాప్‌కుగాని, మిగతా పంటలకుగాని అది పనికిరాదని మంత్రిగారే సెలవిచ్చారు. అటుపంటప్పుడు 11 జిల్లాలలో మొత్తం పైన పోయిన సంవత్సరం డ్రాట్ ఏర్పడితే కడప జిల్లాలో డ్రాట్ ఎందుకు లేదని డిక్లేర్ చేశారో తెలియదు ప్రభుత్వంవారు కడప జిల్లాకు ప్రత్యేకంగా అన్యాయం చేశారు. ఈ సంవత్సరం లెక్కలు ఇపుడు చెప్పారు. ఈ ఫిగర్స్ చాలా రిలీవింగ్‌గా ఉన్నాయి. మొత్తం అన్ని జిల్లాలలో-ఒకటి రెండు జిల్లాలు మినహా-కడప జిల్లాకంటె ఎక్కువ ఖర్చు పెట్టారు. శ్రీకాకుళం జిల్లాకు కోటి చిల్లర ఖర్చు పెట్టారు. విశాఖకు కోటి చిల్లర ఖర్చుపెట్టారు మిగతా జిల్లాలలో 50 లక్షలు, 60 లక్షలు. 40 లక్షలు చొప్పున ఖర్చుపెట్టారు. అనంతపురంలో ఎక్కువ ఖర్చు పెట్టారు. కడప జిల్లాలో 8 లక్షల 30 వేలు మాత్రమే ఖర్చుపెట్టారు. ఇది మరీ దారుణంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. జూన్‌లో రావలసిన మాన్సూన్స్ పూర్తిగా ఫేయిల్ అయినవి. మీరు కడపజిల్లాలో డ్రాట్ కండిషన్స్ ఉన్నవని సెప్టెంబరులో డిక్లేర్ చేసినట్లు మాకు వార్త వచ్చింది. సెప్టెంబరులో 5 లక్షలు కడప జిల్లాకు వస్తే ...యా రిలీఫ్ వచ్చుకు ఆ నెలలో ఎంత ఖర్చుపెట్టారు? నా దగ్గర ఉన్న ఫిగర్స్‌దట్టి —15 లక్షలు ఇస్తే 17 వేలకంటె ఎక్కువ ఖర్చు కాలేదు ఆదేవిధంగా సెప్టెంబరు, అక్టోబరు, నవంబరులలో చాలా మందకొడిగా జరిగింది. అసలే మీరు ఇచ్చిన మొత్తం చాలా తక్కువ కాగా ఇపుడు జరిగిన కార్యక్రమాలకు మీరు ఎంత ఇచ్చారో మాకు తెలియదు. నేను ప్రతి తడవా బోర్డు మెంబరును. మంత్రిగారిని మీటవుతూ వచ్చాను. కడపజిల్లాలో పని సక్రమంగా జరగటంలేదు. అక్కడ ఎగ్రికల్చరల్ లేబర్‌కు పృత్తులు లేవు. బావులలో మంచి నీరు లేదు; చాలా కష్టపడుతున్నారని నాచగయిదు మార్లు మంత్రిగారికి చెప్పాను. వారు వచ్చారు. కాని అక్కడ వారు చెప్పిన జాబితాలో ఒక కార్యక్రమంకూడా జరగలేదు. ఎన్ని మంచినీటి బావులు కడపజిల్లాలో త్రవ్వారు? ఎన్ని డీపెన్ చేశారు? 11 వేల చిల్లర ఫెయిర్ ప్రయిస్ షాప్స్ పెట్టామన్నారు. ఇది చాలా విచిత్రమైన విషయము. కడపజిల్లాలో ఇదివరకు ఉన్న ఫెయిర్‌ప్రయిస్ షాప్స్, గవర్న్‌మెంటు డీలర్స్ షాప్స్ అన్నికూడ ఇపుడు కుదించి తక్కువ చేశారు. ఇదివరకు ఉన్న నెంబరు ఇపుడు లేదు. అది ఎందువల్ల జరిగిందీ? మీరు ఇక్కడనుండి ఒక జి. ఒ. పంపించినట్లు అర్థం అవుతుంది. ఒక్కొక్క పంచాయితీకి ఒక్కొక్క షాపుకు తక్కువ లేకుండా పెట్టాలని మీరు వ్రాస్తే ...అక్కడ ఉన్నవారు ఇంకో రకంగా ఇంటర్‌ప్రిట్ చేశారు. ఒక పంచాయితీ విస్తీర్ణం ఎక్కువ ఉంటుంది. వైశాల్యం ఎక్కువ ఉంటుంది అక్కడ రెండుమూడు ఫెయిర్‌ప్రయిస్ షాప్స్ ఉండేవి. ఇపుడు అవన్నీ తగ్గించి ఒక్కొక్క పంచాయితీకి ఒక్కొక్క ఫెయిర్‌ప్రయిస్ షాప్ చేసి, ఇదివరకు ఉన్న నెంబరును తగ్గించారు. ఇదివరకు లేనిచోట్ల కొత్తగా ఫెయిర్‌ప్రయిస్ షాప్స్ పెట్టటంగాని, ఇదివరకు ఉన్నచోట్ల ఆక్కడి ప్రజల అవసరం దృష్టిలో పెట్టుకొని ఫెయిర్‌ప్రయిస్ షాప్స్ ఎక్కువ చేయటంగాని కడపజిల్లాలో జరిగిందా అని అడుగుతున్నాను. రిలీఫ్‌వర్క్స్‌గాని, ఇరిగేషన్ వర్క్స్‌గాని, డ్రింకింగ్ వాటర్ వెల్స్‌గాని, ఫెయిర్‌ప్రయిస్ షాప్స్‌గాని కడపజిల్లాలో జరిగిన కార్యక్రమం డ్రాట్ రిలీఫ్‌కు వ్యతిరేకంగా ఉందిగాని, డ్రాట్ రిలీఫ్‌కు ఉపయోగపడినట్లు లేదు. అది డ్రాట్

ఎక్కువ కావటానికి, డ్రాట్ సృష్టించటానికి ఉపయోగపడింది. కడప జిల్లాలో మూడు తాలూకాలను మాత్రం డ్రాట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేశారు. అవి రాయచోటి, రాజంపేట, బద్వేల్ తాలూకాలు. ఈ మధ్యలో సిద్ధటం తాలూకా ఒకటి ఉంది. రాజంపేట, బద్వేల్ తాలూకాల్లో ఉన్నటువంటి వర్షంకంటే కూడ ఎక్కువగా సిద్ధటం తాలూకాలో వర్షం ఉంది. ఇక్కడనుండి మీరు తాకీదు పంపించనంతవరకు జిల్లా అధికారులు ఆ తాలూకాను డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాగా డిక్లేర్ చేసే పరిస్థితి లేదు. కనుక వెంటనే అందుకు తాకీదులు పంపాలని కోరుతున్నాను ఆంధ్రదేశం మొత్తం పైన మెట్టప్రాంతాలలో వర్షాలపైన ఆధారపడి ఉన్నాము. వర్షంవస్తేనే వ్యవసాయం జరుగుతుంది. ఎగ్రికల్చర్ పెరుగుతుంది లేకపోతే లేదని మంత్రిగారు బాగా మాట్లాడారు. అందువల్ల గ్రౌండ్‌వాటర్ ఎక్స్‌ప్లాయిట్ చేసి దానిమీద ఆధారపడాలి అన్నారు. కంప్రెషర్స్, రిగ్స్ రాయలసీమలో చాలాచోట్ల పనిచేశారు. హైదరాబాదు జిల్లాలోకూడ చేశినట్లు తెలుస్తున్నది. కంప్రెషర్స్ ఒకటిన్నర అంగుళాల డయామీటర్ ఉన్న బోర్‌ను త్రవ్వినపుడు ఎక్కడో కొద్దిచోట్ల మాత్రమే నీరు పడింది. మిగతాచోట్ల 100 అడుగులు పోయినప్పటికీ నీరు పడకపోవడం సంభవించింది. హైదరాబాదులో కొన్నిచోట్ల నాలుగున్నర అంగుళం డయామీటర్ కలిగిన రిగ్‌తో పని చేశారు. 100 అడుగులు పోయినా నీరు పడలేదు. ఎందువల్ల నీరు పడలేదో తెలుసుకొనటానికి ఇవాళ మనకు పూర్తి సర్వే రిపోర్టు లేదు. జియోలాజికల్ సర్వే అండర్ గ్రౌండ్ వాటర్ యెంతవరకు మనకు ఎవైలబిలిటీ ఉందిా అది ఏ విధంగా మనకు ఉపయోగపడుతుంది. మంచినీరు త్రాగటానికి ఉపయోగపడుతుందా, కల్టివేషన్‌కు ఉపయోగపడుతుందా, అనే రిపోర్టు లేదు. ఈ డక్కన్ ట్రాప్‌లో చాలా ఓల్డెస్టు రాక్. ప్రపంచంలో ఇంతకంటె ఓల్డర్ రాక్ లేదు. అటువంటిచోట్ల వాటర్ ఉంటుందా, లేదా, అనే సందేహం ఉన్నది. ఈ రోజు మనం హెవీ రిగ్స్ తీసుకువచ్చినంత మాత్రమున మన సమస్య పరిష్కారం అవుతుందాా ఈ రోజు మొట్టమొదట కావలసినది సర్వే. ఆంధ్రప్రదేశ్‌లో 11న్నర లక్షల ఎకరాలు వెల్స్‌క్రింద ఉన్నది. డీప్‌వెల్స్ మనం త్రవ్వినే, యెంతో ఖర్చుపెట్టి మనం హెవీ రిగ్స్ డీప్‌వెల్స్ బోర్ చేస్తే వచ్చే వాటర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది అన్నది ఒక రిపోర్టు తీసుకువచ్చిన తర్వాత ఒక్కొక్క ఏకర్ కల్టివేషన్ ఎక్స్‌పెన్సెస్ యెంత అవుతుంది. అన్నది మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మొట్టమొదట సర్వే రిపోర్టు త్వరితంగా మనం తెప్పించుకోవాలి. రేడియో యాక్టివిటీస్‌తో, ఎలక్ట్రానిక్స్‌తో కొంతవరకు సర్వే చేయవచ్చును అంటున్నారు. రేడియో యాక్టివిటీస్‌తో ఎంతమాత్రం యిది సాధ్యం అవుతుందో తెలియదు. అది ఎక్స్‌పర్ట్స్‌తో కన్సల్ట్ చేసి ఆ రేడియో యాక్టివిటీస్‌తో మనం యీ సర్వే రిపోర్టు తయారుచేసి ఎక్కడ ఎంత వాటర్ పడుతుందో, ఆ వాటర్ ఎందుకు ఉపయోగపడుతుందో తెలుసుకోవాలి. ఎంతవరకు మనకు వర్షం పడుతోంది, పడిన వాటర్ అంతా ఎంతవరకు మనకు ఉపయోగపడుతుంది, అండర్ గ్రౌండ్‌కు ఎంత పోతుంది, ఎవాపరేటు ఎంత అవుతుంది, అన్నది తెలుసుకోవాలి. పైనుండి క్రిందకు పడిన వర్షం అంతా రికూప్ కాదు. అందువలన, రిగ్స్ తెప్పించి బోర్ చేసినంత మాత్రాన సరిపోదు; అండర్ గ్రౌండ్ వాటర్‌కు సంబంధించి సమగ్రమైన సర్వే అక్కడ జరుపవలసిపున్నదని చెబుతున్నాను.

మూడు నాలుగుపేల వరకు బోర్ చేయడానికి ఖర్చుపెడుతున్నారు యివాళ. తరువాత, ఆ వాటర్ ను తియ్యడానికి మనకు కొత్తరకమైన పంపులు కావాలి. ఆ పంపులకు ఎంత ఖర్చు అవుతుంది? ఎలక్ట్రిసిటీకి ఎంత ఖర్చు అవుతుంది? వాటికి సంబంధించి ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేయగలదు? ఈ విషయాలనుకూడా ఆలోచించాలి. రిగ్స్ విషయంలో యింకొకటికూడా చెప్పాలి. రెండుపేలకుపైన డిపాజిట్ కట్టాలి అంటున్నాం. కొన్నిచోట్ల యివి ఫెయిల్ అవుతున్నాయి; అది కూడా కన్సిడరేషన్ లోనికి మనం తీసుకోవాలి. ఇవి సక్సెస్‌ఫుల్ అయి కల్టివేషన్‌కు, డ్రింకింగ్‌కు ఉపయోగపడితే వారు సంతోషపడతారు ఆది ఫెయిల్ గనుక అయినట్లయితే రెండు వేల అయిదువందలు కట్టిన రైతు, చిన్న రైతు ఎంత బాధపడతాడో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. నేను ఒక సలహా యిస్తాను. ఆక్కడ రిగ్ ప్రిపేర్ పెట్టి, ప్రారంభించి పనిచేసి సక్సెస్‌ఫుల్ అయినట్లయితే, వీళ్లు వచ్చినట్లయితే ఆక్కడ డబ్బు వసూలు చేయండి, లేకపోయినట్లయితే, ఆ నష్టాన్ని ప్రభుత్వమే గనుక భరిస్తే వారు సంతోషపడతారు. దీనిని గురించి సీరియస్‌గా ఆలోచించవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆ తరువాత, ఫుడ్ గ్రెయిన్స్‌గూర్చి రాజు గారు చాలా చెప్పారు. ఒక వైపున రైతుకు సరియైన ఫెసిలిటీస్ లేవు; అతనికి యిస్తున్న ధర తక్కువ. ఇటు కన్‌స్యూమర్‌కూ తక్కువ ధరకు దొరకడం లేదు. అంటే—ఇటు రైతుకు, యిటు కన్‌స్యూమర్‌కు కూడా యీనాడు అన్యాయం జరుగుతున్నది. ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి ప్రయత్నించండి. The best thing would be to abolish all the Zones within the State, which is in your hands. Let those districts which can produce surplus, let the surpluses go to all the other districts without check and restrictions. ఈ చెక్‌పోస్టుల దగ్గరవుండే పెద్ద మనుషులు ఎంత సంపాదించుకుంటున్నారో చూడండి. You are unable to stop this flow of surplus from one district to another. I appeal to the Government, let this whole procedure be ended so that there will not be atleast moral degradation. అధ్యక్ష, కడప జిల్లాకు మాత్రం గత సంవత్సరం చాలా అన్యాయం జరిగింది. ఈ సంవత్సరమూ అన్యాయం జరిగింది. ఇప్పుడు జరుగుతున్న ఖర్చుచూస్తే—డ్రాట్ కండిషన్స్‌కు సంబంధించి రిలీఫ్ సక్రమంగా జరగలేదు కాబట్టి, యీ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, కడప జిల్లానుగురించి ప్రత్యేకంగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. కడప జిల్లాకు సంబంధించి జిల్లా పరిషత్తువారు ఒక తీర్మానం చేశారు. దానిని కూడా ప్రత్యేకంగా పరిశీలించమని కోరుతున్నాను.

Sri T. C. Mareppa (Kalyandrug):—Mr. Speaker, Sir. In Andhra Pradesh from 1968 to 1969 twenty districts were affected by the drought conditions particularly Anantapur being situated in a famine area and it was a subject for famine and drought conditions since so many years. But this year early 1969 and towards the end of 1967 the Andhra Pradesh Government and Hon'ble Sri V. B. Raju, Minister for Revenue and Civil Supplies along with the Chief Minister visited the district and particularly the pockets where drought was worst hit and the people were given an opportunity to express their difficulties to the Government, thus creating a faith in the

people. They expected much from the Government. Accordingly for Anantapur district alone the Government was kind enough that it could spend about Rupees one crore and odd on several relief measures such as contour bunding, drinking water facility, road works, minor irrigation works and several other items were taken up. In some villages where there was no provision for taking up road works, they have taken up contour bunding and in some villages where there was scope for taking up minor irrigation works, they have taken up silt clearance, bund repairs, forming small reservoirs and such other things. Thus minor irrigation works have been given an important place in the relief measures.

Secondly, the road works which have been taken up in this drought period was amazingly enough, the works have been executed but in several places the contractors have not been paid. I am not speaking for the contractors. But the actual practical difficulties that we are facing in the district is several contractors have waited and are still waiting to receive the amount. They are just to be adjusted by the Treasury department. There is the Collector, the Personal Assistant to the Collector—there is a long process. The procedure to sanction or to pass the bills to the contractors is a long process and the works have been executed to provide employment for the labourers. That is the difficulty and even now there are several contractors yet to be paid and this is pending because of lack of treasury adjustment.

Thirdly, with regard to the drinking water supply. The Government was kind enough to sanction four—two minor and two major—to Anantapur district. The Zilla Parishad and Zilla Development Board prepared a list of the villages where these rigs have to be employed for sinking water wells. Almost all, say 90% of the bores dug by these rig units are now working well and the drinking water problem was almost solved. Besides that we got rainfall towards the end of September and in the first week of October. Thereby, the drinking water problem has been solved not only for the people but also for the cattle. Originally there was an indispensable problem of fodder to the cattle. Our forests have been dried up and there was no fodder for the cattle. There was no drinking water for the cattle. As we got the rains in the early October, almost all main tanks and small kuntas received supplies and water problem has been solved for the cattle and for the people.

Another thing that I would like to stress here is this. Our taluk being situated in the border of the Mysore State having no irrigation sources like projects or anicuts, we have no perennial source of water. It requires power supply very badly. If power supply is taken up for almost all 5,000 irrigation wells in the District, in the Kalyandurg taluk, the irrigation potentiality and the agricultural products will certainly be increased. So, I request the Government to make a special note of power supply extension to Kalyandurg village and taluk.

Thank you, Sir.

డాక్టర్ టి. యస్. మూర్తి:—అధ్యక్ష, ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశం మొత్తంలో వర్షాభావం కలిగినప్పటి మా వరంగల్ జిల్లాలోకూడ చాల తక్కువగా వర్షాలు

వచ్చాయి. లేటుగా కొంత వర్షంపడినా ఆదునుకుమాత్రం వర్షాలు పడలేదు. జూన్ జూలై లలో సాధారణంగా వర్షపాతం ఎక్కువగా వుంటుంది మా ప్రాంతాలలో. ఈ సంవత్సరంమాత్రం జూన్ జులై నెల్లో ఎక్కువగా లేదు. ఆగస్టులో ఆనలే లేదు. సెప్టెంబరు నెలలో ప్రారంభించి కొద్దిగా వర్షాలు పడ్డాయి. కొద్ది వర్షాలు పడటంవల్ల ఇప్పుడే మంత్రిగారు చెప్పినట్లు పసుగ్రాసానికీ త్రాగేనీటికి ఎక్కువ బాధ లేకపోయినా ఖరీఫ్ పంటలు రావడానికి ఆదను నీరు అందకపోవడం జరిగింది. ప్రతి సంవత్సరం సాధారణంగా 2 లక్షల 60 వేల ఎకరాలలో ట్రాన్స్‌ప్లాంటేషను కావలసినది యీ సంవత్సరం 1 లక్ష 31 వేల ఎకరాలలో మాత్రమే ట్రాన్స్‌ప్లాంటేషను జరిగింది. వర్షాలు ఆలస్యంగా పడి, ట్రాన్స్‌ప్లాంటేషను ఆలస్యమవ్వడంవల్ల వచ్చే యీల్డుకూడా 50–60 పర్సంటుకంటె ఎక్కువ రావడంలేదు. టోటల్ యీల్డు నాలుగవవంతుకు తగ్గిపోయింది. సెప్టెంబరులో కొంత వర్షం పడినా, అది యూనిఫారంగా జిల్లా అంతటా పడలేదు. వరంగల్ తాలూకా, వర్ధన్నపేట తాలూకా, జనగాం తాలూకాలలో వర్షం పడలేదు. ప్రాక్టికల్‌గా నిల్. ప్రతి సంవంత్సరం ఆదవులున్నచోట పెద్ద పెద్ద వర్షాలు పడేవి, ములుగు, పరకాలవంటి ఆదవున్న తాలూకాలలో అదేమి చిత్రమోగాని వర్షాలు సరిగా పడలేదు. పడిన వర్షంకాస్తా పైయిన్సులోనే పడటంవల్ల ఆదవినుంచి వచ్చే జెర్రిపోతువాగు మున్నగునవి పూర్తిగా ఎండిపోయినట్లు అయి పోయాయి. అందువల్ల పాకాల మున్నగు పెద్దపెద్ద టాంకులకు సరైన సప్లయి రాలేదు. వాటికింద పెద్ద ఆయకట్టు వుండేది. యీ సంవత్సరం అక్కడ పంటలు లేకుండా పోయాయి. క్రైటిల్ ఏరియాస్‌లోనే ఎక్కువ డిస్ట్రెస్ ఏర్పడటం తటస్థించింది. అసలు వారికే సాధారణంగా వర్షాలు ఎక్కువగా పడేవి. చీప్ గ్రెయిన్ షాప్స్ పెట్టే విషయంలో పదివేల షాపులు పెడతామని ప్రామిస్ చేశాము, 11 వేలు పెట్టాము అని చెబుతున్నారు. వరంగల్లుకు సంబంధించినంతవరకు 18 షాపులను 30 షాపులను చేయడానికి బ్రహ్మాండమైన ప్రతిజ్ఞలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆఖరికి పెట్టారనుకోండి. కాని వచ్చిన సరుకు ఎక్కడకు పోతుందో తెలియడంలేదు. ప్రజలకుమాత్రం సరిగా అందడం లేదని కంప్లయింట్స్ వినిపిస్తున్నాయి. దానికోసం మేము చేసే సహాయం చేస్తామునాని ప్రభుత్వంవారుకూడ ఎందుకోసం యిట్లా పోతున్నదో దర్యాప్తు చేయవలసిందని మనవిచేస్తున్నాను. ఇప్పుడే రత్నసభాపతిగారు చెప్పారు. జిల్లాపరిషత్తులో రిజల్యూషను పాస్‌చేశారని. చెప్పినట్లు చేయలేదని ఒకటి వచ్చింది. ఎవరు కారకులో నేను గట్టిగా చెప్పలేను. జిల్లాపరిషత్తులో వచ్చింది నిజం అనుకోండి. ఎందుచేత జరగడం లేదనేది నేను చెప్పలేను. 6 లక్షల రూపాయలు ఖర్చుచేశామని మంత్రిగారు చెప్పారు. నా లెక్కప్రకారం ఇప్పటికే 11 లక్షల రూపాయలు ఖర్చు చేశారు 22 లక్షలకీను.

శ్రీ వి. బి. రాజు :—శాంక్షను అయినది చాలా వుంది. నేను ఖర్చు ఆయినది చెప్పాను.

డాక్టర్ టి. ఆన్. మూర్తి:—ఖర్చుపెట్టడం లేదంటే అదికూడా నాకు న్యాయంగా కనబడటంలేదు. ఖర్చుకూడా బాగానే పెట్టారు. ఏజెన్సీ ఏరియాలో ఎక్కువ డిస్ట్రెస్ ఏర్పడిన అడవి ప్రాంతాలలో కలెక్టరు తక్షణమే పరుగెత్తి వెంటనే

రిలీఫ్ కలిగించారు. వారికి సంతృప్తి కలిగించలేకూడా నేను విన్నాను. అధికారుల లోపం వుందని చెబితే అది నాకు అంత కన్విన్సింగ్‌గా కనిపించడంలేదు. ఎవరైనా రాజకీయంగా కొంత యిటూ, అటూ కారణాలు వుంటే వుండవచ్చుగాని, అధికారులు మాత్రం చేయలేదు అని చెప్పడానికి వీలులేదు. ఎక్కడ అవసరమైతే అక్కడకు వెళ్ళి రిలీఫ్ యిస్తూనే వున్నారు. మైనరు యిరిగేషనుకోసం 3 లక్షల 80 వేలు యిప్పటికి యిచ్చారట. ఇప్పటికే 3 లక్షలు ఖర్చు అయిపోయింది. రాబోతున్నది వచ్చినట్లయితే—తొందర తొందరగా డబ్బు యిచ్చినట్లయితే వారికి ఎక్కువ ఉపయోగిస్తుంది. నేనిప్పుడు కాంట్రవర్శీకి వెళ్ళడంకోసం చెప్పడంలేదుకాని.... (శ్రీ టి. పురుషోత్తమరావుగారు లేచి మాట్లాడబోయిరి) ఎవరి అభిప్రాయాలు వారు చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు. వారు నేను మాట్లాడినతరువాత కావాలంటే మాట్లాడవచ్చు. నేను మాట్లాడేటప్పుడే మధ్యలో వారు చెప్పవలసిన అవసరం వుందని నేను అనుకోవడం లేదు. కాని నేను ఫీల్ అయినది ఏమంటే ఎవరో ఒక వ్యక్తిని బలిచేసి—కొన్ని కొన్ని తాలూకాలనుంచి స్కీములను కలెక్టరుకు పంపించారు. తరువాత సజిషన్స్ వచ్చిననాటినుంచి, క్రిటిసిజం వచ్చినదానినుంచి కూడా కొన్ని వారు యాక్సెప్ట్ చేశారు. అందుచేత, కొంచెం ఓపికపట్టినట్లయితే మీరు చెప్పే రిజల్యూషను కూడ అమలులో పెట్టే పరిస్థితులు ఏర్పడుతాయని అనుకుంటున్నాను. ఈనాడు నేను ఎవరికో అపాలజీకోసం యిక్కడ నిలబడలేదు కాని కష్టపడినవారికి క్రెడిట్ యివ్వడం అవసరమనే ఉద్దేశంతో చెబుతున్నాను. అధ్యక్షులవారికి నమస్కారం. సెలవు.

శ్రీ టి. పురుషోత్తమరావు: —అధ్యక్ష, ఒక క్లారిఫికేషన్, సర్, ఇప్పుడు డాక్టర్ టి. యస్. మూర్తిగారు ఒక మాట చెప్పారు. నాకు వారిమీద వ్యతిరేకతలేదు. వారు చెప్పినది కాంట్రడిక్ట్ చేయడం కాదు. నేనే రత్నసభాపతిగారితో వారిని చెప్పమన్నాను—నేనే మాట్లాడటంలేక కాబట్టి, వరంగల్ జిల్లాలో కలెక్టరు డ్రాటువర్క్స్ తీసుకొనే విషయంలో ఇంతవరకు బేసిక్ పాలసీకూడా నిర్ణయించకుండా, కనీసం విలేజెస్‌లో పరిస్థితులు ఎట్లా వున్నాయో, బ్రేకప్ ఫిగర్స్‌కూడా తీయకుండా వున్నారని వరంగల్ జిల్లాపరిషత్తులో. ఏకగ్రీవంగా తీర్మానం చేసినది ప్రభుత్వదృష్టికి వచ్చిందా? వస్తే ఏమి చర్య తీసుకున్నారు, ఏమి చర్య తీసుకోబోతున్నారు?

Mr. Deputy Speaker—He will reply at the end.

శ్రీ డి. ప్రకాశం (ఆద్దంకి):—అధ్యక్ష, మనరాష్ట్రంలో యీ సంవత్సరం 13–14 జిల్లాలవరకు కరువు వచ్చింది. కరువు వచ్చినప్పుడు పశువులకు గడ్డి, మనుషులకు ఆహారం, త్రాగేనీరు—వీటికి బహుబాధలు పడతారనే విషయం అందరికీ తెలిసినదే. నా కాన్‌స్టిట్యూయన్సీ ఆద్దంకి—ఒంగోలు తాలూకా, ఆద్దంకి సబ్ తాలూకాలోకూడ ఎక్కువ కరువు వచ్చింది. ఆక్కడ త్రాగడానికి నీరుకూడ లేక 10–15 ఊళ్ళు బాధపడ్డాయి. 25 మైళ్ళ దూరంనుంచి నీళ్ళు తెచ్చుకుని త్రాగవలసి వచ్చింది. అక్కడకు ముఖ్యమంత్రిగారు వచ్చిచూచారు. చాల కరువు పనులుకూడ చేయించారు. ఆద్దంకి ప్రాంతములో బాహూనా అని పెద్ద చెరువు వుంది. దానిక్రింద 5 వేల ఎకరాల ఆయకట్టు వుంది. ఇటీవరకెన్నడూ ఆ చెరువు ఎండలేదు

సంవత్సరం బీటలు వచ్చేటంతవరకు ఎండిపోయింది. నీరు లేకపోవడంవల్ల చేలు ఒకటిన్నర నెలల ఆలస్యంగా వేయడంవల్ల యీ సంవత్సరం నాలుగవ వంతుకూడ వచ్చేటట్లు లేదు. నాగార్జునసాగర్ కేనాల్సు వచ్చిన తరువాత భావనాల చెరువుకు కొద్ది దూరంలోవున్న కొన్ని చెరువులు నింపినందువల్ల దానికి నీటిపారుదల రావడానికి సావకాశాలు వున్నాయి. గవర్నమెంటు వారు రెండవ పంటకు వెంటనే ప్లషను యిస్తూ. నాగార్జునసాగర్ కెనాల్స్ ద్వారా ఆ చెరువులను జనవరి ఆఖరిలోపుగా నింపడంవల్ల శ్రేయస్సు జరుగుతుంది. ఎస్.ఎస్.పి. ఆయకట్టులో చేరిన భూములు మరమ్మత్తు చేసుకోడానికి అద్దంకి మేజర్‌క్రింద గవర్నమెంటు యిస్తున్న డబ్బు యింతవరకు యివ్వలేదు. ఆ రుణాలు త్వరగా ఇప్పించేట్లుగా ఈ తాకీదులు పంపించ వలసిందని కోరుతున్నాను. సన్నకారు రైతులకు ఫాడర్ లోన్సు ఇచ్చారు. హరిజనులు తిరిగి వెంటనే యివ్వలేరు కాబట్టి ఫాడ్డర్ లోన్సు వారికి రైటాఫ్ చేయించి వారిని తృప్తిపరచి వారితోపాటు మమ్మలను కూడ సంతోషపరచవలసిందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని వేడుకుంటున్నాను,

శ్రీ జి. శివయ్య :—అధ్యక్ష, కరువు విషయమై చెప్పాలంటే, చిత్తూరు జిల్లాలోని తూర్పు తాలూకాలైన పుత్తూరు, కాళహస్తి, సత్యవీడు తాలూకాలలో బియ్యం ధర కిలో రెండు రూపాయలు ఉందంటే కొంతమందికి ఆశ్చర్యం కలుగ వచ్చును. నిజానికి రెండు రూపాయలు పెట్టినా మంచి బియ్యం దొరకడం లేదు. చెరువులలో నీళ్లు లేవు. ఏళ్ళలో అసలు నీళ్లు పారే పరిస్థితులు లేవు. బావులలో అసలే అడుగునకు పోయాయి. ఆ ప్రాంతంలో వర్షమేలేదు. అన్ని పైరులు ఎండి పోయాయి. వర్షం మిగతా జిల్లాలో కురిసింది. కడపజిల్లాలో కురిసింది. శ్రీకాకుళం జిల్లాలో కురిసింది. మమ్మల్ని మాత్రం తప్పించుకుని వెళ్ళిపోయింది, చవక దుకాణాలు పేరుకు మాత్రం ఉన్నాయి. అక్కడికి బియ్యం ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు ఐపోతాయో దేవునికే తెలియాలి. లేదా వి. బి. రాజుగారికి తెలియాలి. మాకు మాత్రం తెలియదు. ఏ ఇంటికి పోయిచూచినా మాకు ఇవ్వలేదనే వారే కాని ఇచ్చామని చెప్పిన ఘటనలేదు. కాళహస్తి, తిరుపతి, సత్యవీడులో నేను తిరిగాను. తిరిగి తెలుసుకున్న విషయం ఇది. ఈ డిసెంబరు ఆఖరులోగా ప్రభుత్వం చవక దుకాణాలు పెట్టి బియ్యం సప్లయి చేయకపోతే ఖచ్చితంగా ప్రజలు తిరుగుబాటుచేస్తారు. మేము నిస్సహాయులుగా ఉన్నాము. తిరుగుబాటు చేయించాలని మా ఉద్దేశం కాదు. తిరుగుబాటు చేసినా ధాన్యం దొరకడంలేదని మా బాధ.

శ్రీ వి. బి. రాజు :—కలెక్టరుగారితో చెప్పారా పర్సనల్‌గానైనా ?

Sri G. Sivayya :—I had written many letters to many people. But no body replied, గత 4, 5 సంవత్సరాలుగా ఆక్కడ తీవ్రమైన క్షామ పరిస్థితులున్నాయి. మేము ఎంతచెప్పినా, ఏడ్చే పిల్లవానికి వెలక్కాయో కొంచెం పాలో ఇచ్చినట్లు కరువు నివారణ పనులంటూ చేయడమే కాని అంతకంటె ఏమీలేదు. పర్మనెంటు ప్లాను అంటూ ప్రభుత్వదృష్టిలో ఏదైనా ఉన్నదేమో కాని అమలుచేయడంలో శ్రద్ధ వహించడంలేదని నా అభిప్రాయం. నాలుగవ ప్రణాళికలోనైనా అనావృష్టి ప్రాంతాల విషయమై 'the maximum that the Government can do' అనేది

దృష్టిలో పెట్టుకుని ఆ విధంగా తయారుచేస్తే భగవంతుడు వర్షము ఇచ్చినా, ఇవ్వక పోయినా మా పరిస్థితి ఇంతే అని తృప్తిచెందవచ్చును. ప్రభుత్వం ఏదో సహాయం చేస్తుందనే ఆశలు తప్ప ఏమీలేదు. పర్మనెంటుగా చేయగలిగింది ఎంతో మాగ్జిమం తెలిస్తే మా బ్రతుకు మేము బ్రతుకుతాము. ఈ విషయం 4వ ప్రణాళికలో సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. The Government will certainly betray the people, if they do not take all these things into consideration and implement schemes to remove drought conditions ఒక చిన్న విషయం. ఎంత నీరు పైకి తీసుకుంటామో అంత నీరు భూమిలోనికి పంపాలనే కదా. శాస్త్రీయంగా మంచి పనే 25, 30 సంవత్సరాలు ఈ రకంగానే పాగిపోతే రాయలసీమ ప్రాంతం అంతా ఒక సహారా ఎడారి అవుతుందనే భయం కూడా ఉంది. మా జీవితంలోనే ఇటువంటిది సంభవిస్తుందనే భయం కలుగుతోంది. ఇతర రాష్ట్రాలవారితో పోలిక చెప్పాలని కాదు కాని మద్రాసు గవర్నమెంటు ఏ ప్లానులోనైనా ముందంజ వేస్తోంది. It is not only the D. M. K. but even the Congress Government, utilised to the best of their advantage any Plan that has been brought by the Central Government. For example, Underground Water Research. కావేరి డెల్టాను పూర్తిగా రిసెర్చి చేసి వదిలారు. ఆ ప్రాంతంలో ఎక్కువ నీరు పంప్ చేస్తే సముద్రం నీరు వచ్చి ఉప్పుగా అవుతుందని ఇన్వెస్టిగేట్ చేసి ఆ ప్రాంతంలో త్రవ్వడానికి వీలు కాదని నిర్ణయానికి వచ్చారు. But, why we have failed and we are crying that each area is a drought affected area. We have not taken any concrete steps. I therefore submit that we need to take a bit interest in the affairs and see that these conditions will not occur in future. If this is continud, I do not know what will happen to the State, people and to Mr. Raju.

శ్రీమతి టి. అనుసూయమ్మ (తంబళ్ళపల్లె):—అధ్యక్ష, మేము శాసనసభకు వచ్చినప్పుడు బిజినెస్ అడ్వయిజరీ కమిటీవారు కరువు చర్చకు కొంత సమయం ఇరికించడం, శాశ్వతంగా కరువు ప్రాంతాలుగా ఉన్న వాటిని రిప్రెజెంట్ చేసే దురదృష్టవంతులైన సభ్యులు తమ బాధను వెళ్ళక్రక్కడం, తిరిగి ఇండ్లకు పోవడం ఒక మామూలై పోయింది. అక్కడకు పోయి పరిస్థితులను చూస్తే ఎక్కడ ఉన్నవే గొంగళి అంతే వేసిన చోటే ఉన్నాను కంబళి అన్నట్లున్నది. అన్ని రంగాలలోను ఏ విధమైన చైతన్యం లేక స్తబ్ధతతో జడత్వంతో ఉండడమన్నది అందరు చూడడానికి విశదమైన నగ్న సత్యం. అక్కడక్కడ ప్రకృతి ప్రమాదాలు హఠాత్తుగా సంభవించి వరదలవల్ల తుపానులవల్ల నష్టం కలిగితే తాత్కాలిక సహాయం ఇస్తున్నారనే విషయం మీ దృష్టికి తీసుకురాదలచుకోలేదు. శాశ్వతంగా శతాబ్దాలుగా కరువు కోరలలో కుమిలిపోతున్న మాకు 25 సంవత్సరాల పరిపాలన తరువాత ప్రభుత్వం ఏమి సహాయం చేసింది, ప్రివెన్షనుకు ఏమి చేసింది అనే విషయం ప్రభుత్వ దృష్టికి, ప్రత్యేకంగా రాజుగారి దృష్టికి, తీసుకురాదలచుకున్నాను. ఈ తాత్కాలిక సహాయమనేది వృధా ఖర్చు, వేస్టుఫుల్ ఎక్స్‌పెండిచర్. దీనివల్ల ఏమీ రిటర్న్స్ ఉండవని రాజుగారే చెప్పారు. పర్మనెంటు రిలీఫ్ ఉంటేనే మంచి ఇన్వెస్టుమెంటు అని చెప్పారు. పర్మనెంటు రిలీఫ్‌కు ప్రభుత్వం ఇంతవరకు ఏ పథకం వేసినట్లు లేదు. ఎటువంటి పథకం ఇంతవరకు మొదలు పెట్టలేదని మీ దృష్టికి బాధపడుతూ తీసుకు రావలసి వస్తున్నది. We do not want the Government to dole out for

food, water and for each thing. We do expect the Government to help the people. నాయుగవ ప్రకాశిక అంటున్నారు. ఏవో ఫిగర్సు చెబుతున్నారు మేము క్రానిక్ ఫామిన్‌లో ఉన్నాము, మాకు త్రాగడానికి కూడా నీరు లేదని చెబుతూంటే, ఎక్కడనో వ్యవసాయానికి నీరు లేదని రాజుగారు చెబుతున్నారు. త్రాగడానికి నీరు లేని వారి విషయంలో రాజుగారు ఏ నిర్వచనం చెబుతారో తెలియదు. లేక క్రానిక్ ఫామిన్ ఏరియా చస్తే చావవచ్చుమ అనే కఠిన హృదయుడు రాజుగారు అనుకోవాలా? సబ్ సాయల్ వాటర్ సర్వే చేసి తీసుకురావడానికి 90 లక్షలు కేటాయించాము అన్నారు. మూ జిల్లావరకు వస్తుందని మాకు నమ్మకం లేదు. రిగ్స్ విషయంలో కూడా మాకు స్పెషల్‌గా ఏ కేటాయింపు లేదు. 10 జిల్లాల డ్రౌట్‌లో ఎక్కడికు పోతుందో, ఏమో. రాయలసీమకు ప్రత్యేకంగా కేటాయింపు లేనిదే—

శ్రీ వి. బి. రాజు:—మీ నమ్మకం కోపం ఒక్కమాట చెబుతాము. చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి, మదనపల్లి, వాయిల్పాడు, పలమనేరు, కుప్పం తాలూకాలు ఈ 71 తాలూకాలలోను ఇన్‌కార్పొరేటు చేయబడ్డాయి.

శ్రీమతి టి. అనసూయమ్మ:—71 తాలూకాలలో రావలసిన వాళ్ళం కాదు. స్పెషల్‌లో స్పెషల్‌గా రావలసిన వాళ్ళం. గుంటూరులోను, నెల్లూరులోను. ఫామిన్ ఎప్పుడో వస్తుంది, పోతుంది. మాది క్రానిక్ ఫామిన్ ఏరియా ఈ రెండింటిని కలపడం అన్యాయం అని చెబుతున్నాను. సబ్ సాయల్ సర్వే చేయకుండా రిగ్స్ వేసినా, బావి త్రవ్వినా, నీరు పడకపోతే రైతు ఖర్చు భరించలేక చచ్చిపోవలసి వస్తుంది. ఇండస్ట్రియల్లీ బాక్‌వర్డ్ ప్రాంతాలకు శివ ప్రకాశికలో చెప్పారు. వ్యవసాయానికి నీరు లేనందువల్ల మూడు రీజియన్స్‌లోను రాయలసీమ మోస్ట్ బాక్‌వర్డ్ అన్నారు. వ్యవసాయం లేక, పరిశ్రమలు లేక ఏ విధంగా బ్రతకాలని రాజుగారిని ప్రశ్నిస్తున్నాను. శివయ్య త్రెటెన్ చేస్తూంటాడు. మా ఇంటి ప్లాన్ శివయ్య జేబులో ఉన్నది. ఎప్పుడు లూటీ చేస్తాడో అని నాకు భయం వేస్తుంటుంది. ప్రభుత్వాన్ని ప్రొటెక్షన్ కూడా కోరవలసి ఉంటుందేమో. 1956లోనే మా యింటి ప్లాను వేసుకుని జేబులో పెట్టుకుని ఉన్నాడు. రాయలసీమలో ముఖ్యంగా కడపలోనూ అనంతపురంలోనూ ఉన్నాయని సి. వి. రామన్‌గారు చెప్పారు. ఇనుము, బెరైటీస్ కూడా దొరుకుతాయి. ఇంత సంపద ఉన్నప్పటికి దానిని పైకి తీసే నాధుడులేడు. మా హయాంలో జరుగుతుందనే ఆశకూడా లేదు. తిరుపతిలో సౌత్ ఇండియన్ చీఫ్ మినిస్టర్సు కలిసి శాశ్వతంగా ఫామిన్ ప్రివెంట్ చేయడానికి 450 కోట్లు కావాలని అడిగినారు. కాని సెంటరు ఏమీ చలించలేదు. నేషనల్ ప్లానుగా తీసుకొని బ్రాడ్ బ్రైడ్ స్టేట్ ప్లాను సహాయం యివ్వమంటే ఏ కొంచెం కూడా యివ్వకుండా నాలుగవ ప్లానుకు యిచ్చిన సహాయంలో 10% కేటాయించాలన్నారు. ఇది నిజంగా సెంపరరీ రిలీఫ్‌కు చాలదు. పెర్మనెంటు రిలీఫ్‌కు ఆశ లేదనిపిస్తున్నది. డ్రాట్ ఏఫెక్టెడ్ ఏరియాస్‌ను అభివృద్ధిచేయడానికి సెంటరు డబ్బు యివ్వదు. స్టేటు దగ్గర డబ్బు లేదు. ఈ రోజున సెంటరుకే హ్యాండోవరు చేస్తే సెంట్రల్లీ అడ్మినిస్టర్డుగా ఉంటే సహాయం చేస్తారేమోననే ఆశకూడా అప్పుడప్పుడు పొడచూపుతూ ఉంటుంది. ఇప్పుడు మన రాజుగారు నేషనల్ డెవలప్మెంటు కౌన్సిలుకు వెళ్లివచ్చారు. బయలు నాటకాలలో రాజువెడలె రవి తేజములలరగ అన్నట్లు వెళ్లారు. ఏమి మూట

తెచ్చారోనని గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నాము. సెంట్రల్ ఎయిడ్ అన్ని స్టేట్స్‌కి 20% ఏవరేజ్ యిచ్చినారు. డ్రాట్ బెల్ట్‌లైనులో మన స్టేట్‌కి 11% మాత్రమే ఉంది. మహారాష్ట్రకు 50% ఉంది. మనరాష్ట్రం ఎక్కువమంది కాంగ్రెసు మెంబర్సును పంపించాము. ఎందుకింత పక్షపాత వైఖరో అర్థం కాపడంలేదు. సెంటరుకి మనం కట్టవలసిన అప్పు హరిశ్చంద్రుడు నక్షత్రకునికి కట్టపలసిన అప్పు మాదిరి ఎప్పటికీ తీరనట్లుంది. ఎప్పటికి తీరుతుందో తెలియచేయాలని కోరుతున్నాను. డ్రాటు ప్రివెన్షనుకోసం 51 కోట్లు పెట్టామని అన్నారు. This is like throwing bones to hungry dogs. ఈ 51 కోట్లు 10 జిల్లాలకు డ్రాట్‌కి అన్నారు. 5 సంవత్సరాలకు 5 కోట్లు అంటే సంవత్సరానికి ఒక జిల్లాకు ఒక కోటి రూపాయలయినా రాదు. కెంపరరీ రిలీఫ్‌కి ఏమాత్రం చాలదు. పెర్మనెంటు ప్రివెన్షనుకి అసలే ఎందుకూ పనికి రాదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. డాక్టర్లు చెబుతూ ఉంటారు. పేషంట్సుకి కొంచెం కొంచెం డోసెస్ యిస్తే డ్రగ్ రెసిస్టెన్సు వచ్చి హోప్‌లెస్ కేసు అవుతుంది. మందు యివ్వకపోయినా ఫరవాలేదు కాని కొంచెం కొంచెం యివ్వకూడదు. ఆ విధముగా కొంచెం కొంచెం ఎయిడ్ యిస్తూంటే డెవలప్మెంటు రెసిస్టెన్స్ ఆయిపోతామేమో అని బాధగా ఉంటుంది. 56% ఆఫ్ ది ఏరియా డ్రాట్ ఏఫెక్టెడ్ అనీ 40% ఆఫ్ ది పీపుల్ యిన్వాల్వ్ అయినారని ఫిగర్సులో యిచ్చినారు. ఇంత బ్రైగాంటిక్ ప్రాబ్లెంకు యింత చిన్న మొత్తం కేటాయించడం బాధాకరంగా ఉంది. ఇరిగేటెడ్ ఏరియా 30% ఆంధ్రలో ఉంటే రాయలసీమ 12% అన్నారు. అటు యిరిగేషను లేకుండా యిటు ఇండస్ట్రీస్ లేకుండా ఏ విధముగా శివయ్యగారి నుంచి తప్పించుకుని ఎలా బ్రతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఫారెస్టుకి 200 లక్షలు పెట్టామన్నారు. త్రాగడానికి నీరు లేని ఏరియాలో 200 లక్షలు పెడితే రూపాయకు ఒక చెట్టు బ్రతుకుతుందా అని సందేహం. రూరలు ఎలక్ట్రిఫికేషనుకు 16 కోట్లు పెట్టారు నాలుగవ ప్లానులో. చీకటిలో తారాడుతున్న మాబోటివారికి నాలుగవ ప్లానులో ఆశాకిరణం లభిస్తుందని కలలు కన్నాము కాని మా ఎడారి బ్రతుకులు ఎండమావులు అవుతాయేమోనని భయంగా ఉంది. హేండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌లో పెర్ క్యాపిటా కన్సంప్షన్ ఆఫ్ పవరులో మహారాష్ట్ర, పంజాబు, బెంగాలు 105, 111, 113 చూపించారు. 1965 కి ఆంధ్ర 28 చూపించారు. ఇక్కడ ఫిగర్సులో 66 నుంచి 68 కి 36 అన్నారు. వారు 150 దాటిపోయి ఉంటారు. ఇంత తక్కువ పెర్ క్యాపిటా కన్సంప్షన్ ఉంది, యింత ఎనర్జీ జెనరేటు చేస్తూ ఉండి కూడా డిస్ట్రిబ్యూటు చేసుకోలేక పోవడం బాధాకరమైన విషయం. తెలంగాణా రిజర్వుఫండు 40 కోట్ల చిల్లర ప్రత్యేకంగా పెట్టడం కాకుండా 30 కోట్లు చిల్లర మొత్తం 71 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు. అది చాలా సంతోషమైన విషయం. కాని బ్రహ్మాండమైన ఆంధ్ర రీజియనులో కరిమ్రింగిన వెలగపండు వలె మాయం అయినాము. రాయలసీమకు కూడా ప్రత్యేక కేటాయింపు కావాలని విన్నవించుకున్నాను. జిల్లా డెవలప్మెంటు బోర్డు విషయంలో రాజుగారు అంతా కలెక్టర్లకు ఏకచత్రాధిపత్యం తీసుకువచ్చారు. అక్కడ ఏమి జరుగుతుందో ఏమి జరగడం లేదో ప్రజా ప్రతినిధులు తెలుసుకునే అవకాశం లేకుండా చేశాడు. ప్రభుత్వం వెనుక

నటన సూత్రధారుడు రాజుగారని మాకు తెలుసును. కలెక్టర్లకు అధికారం యిచ్చి ప్రజాప్రతినిధులను ప్రతి విషయంలో చార్జ్‌-షెన్‌లో పెట్టినట్లనిపిస్తున్నది. మొన్న కరువు వచ్చినప్పుడు 20 లక్షలు ఖర్చు పెట్టారని అన్నారు. ఏమి పెట్టారో ఏమో తెలియదు. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు అడిగితే 20 లక్షలు ఖర్చు పెట్టినా 20 కోట్లు ఖర్చు పెట్టినా ఆది వానజల్లు లాంటిది అన్నారు. నిజమే సెప్టెంబరులో వానజల్లే రాకపోతే రాయలసీమ ఉండేది కాదు. స్మశాన సీమ ఉండేది.

శ్రీ జి. శివయ్య :— మంత్రిగారు క్లారిఫైచేస్తూ గ్రౌండు వాటరు సర్వే చేస్తున్నామన్నారు. అదంతా కాంగ్రెసువారి ఏరియాలోనే జరిగింది కాని మిగతా ఏరియాలలో జరగలేదు. ఎందుకింత పొలిటికల్ వివక్షణ చూపిస్తున్నారో వారు చెప్పవలసి ఉంది.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, కరువు కాటకాలగురించి యిటీవల దుమారం రేగింది. ఈ సందర్భంలో ఒక సూచన చేయదలచాను. Have Revolving Famine Fund, have Officers who will move throughout the region— ఇది పెట్టి ఎక్కడికక్కడ తెలంగాణాకు ఒకటి, రాయలసీమకు ఒకటి, ఆంధ్రకు ఒకటి పెట్టి ఎప్పటికప్పుడు పరిహారాలు యివ్వకపోతే ప్రయోజనం లేదు. ప్లాన్సువేస్తూనే ఉంటారు. ప్లాన్సు ఎవరికి లాభదాయకంగా ఉన్నాయో వారికి ఉపయోగపడుతున్నాయి. రెవెన్యూ మినిస్టరుగారు నెల్లూరు రావడానికి భయపడుతున్నారు. అక్టోబరు నెలవరకు వానలు రాలేదు. అక్టోబరు ఆఖరు వారంలో టార్గెట్‌ప్లాంటేషను జరుపుతున్నారు. అటువంటి సందర్భంలో పైరులు ఎంతవరకు లాభదాయకంగా ఉంటాయో ఆర్థంకావడం లేదు. ఈ రోజున పెన్న నదికి ఒకటిన్నర మైల్సు దూరంలో కోవూరు టౌను ఉంది, అనేక స్కీమ్సువేసి దుమారం లేపారు. ఎలక్ట్రిసిటీ సప్లయితో డీప్‌వెల్సు చాలా ఉన్నాయి. అండర్ గ్రౌండ్ వాటరు లేక అవి ఫ్రక్టీపై కాలేదు. ఎందుకు ఫ్రక్టిపై కాలేదో లోపం ఎక్కడ ఉందో ఆలోచించబోతున్నారా ? డీప్ వెల్సు అంటున్నారు. మూడు వందల అడుగులవరకు తర్విసినప్పటికికూడా నీరు రాలేదు. దీనిగురించి ఆలోచించి సర్వే చేసి ఏరకంగా చేయదలచుకున్నారు. ప్రతి సంవత్సరం మాన్సూన్ ఫెయిలయితే ఏమి చేయదలచుకున్నారు. నెల్లూరు జిల్లాలో డీప్ వెల్సు ఫక్టిపైకాలేదు. దీనిగురించి పర్మనెంటు స్కీము వేయకుండా ఎప్పటికప్పుడు ఏదో చేసి ఆతుకు బ్రిత్తుకుగా తయారవుతున్నది. అందుచేత పెర్మనెంటు ప్లాను వేసి పని చేయాలి. తరువాత ఈ రోజు మీరు డబ్బు యిచ్చామంటున్నారు. ఎవరికి యిచ్చారో ఎవరికి చేరుతుందో నిక్కచ్చిగా చెప్పగలుగుతారా ? వేలుముద్రలు వేసేటటువంటివారు గాని చేవ్రాలు చేసినటువంటివారుగాని మిగతావారికిగాని చేరుతుందని నమ్మకం ఉందా ? ఇటువంటప్పుడు పర్మనెంట్ స్కీము మీరు ఎందుకు వేయరు ? ఇటీవల సోమశిల కాన్సరెన్సుకు సిద్దారెడ్డిగారు వచ్చినప్పుడు ప్రభుత్వం వద్ద డబ్బులేదు కనుక ప్రజలే కంటిబ్యూషన్ ఇవ్వాలని చెప్పారు కాని ఇంతవరకు దానిగురించి ఆలోచించారా అంటే లేదు. రైతులు బాధ రైతులే పడతారనే బ్రిటిష్‌వారి ధోరణలోనే ప్రవర్తిస్తున్నారు. సోమశిలకు ఏదైనా ప్లాను వేశారా. ఆమలు జరుపుతారా ? ఈ రోజు కనిగిరి రిజర్వాయిర్‌లో సిల్ట్ ఎక్కువ అయినది. దానిగురించి అడిగితే మావల్లకాదంటున్నారు. ఆనకట్టువద్ద షట్టర్స్ పెద్దవి ఎందుకు పెట్టరు ? నీరు పోకుండా ఎందుకు ఆపరు ?

పెన్నానదిలోని మూడు వంతులనీరు సముద్రంలోకి పోతున్నది. నీటిని మేము నిల్వ లేము, అలా రూల్స్ వున్నాయి. రూల్స్ ప్రకారం చేస్తున్నాము, అలా సముద్రం లోకి పోవాల్సిందే అని ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారు చెబుతున్నారు. మొట్ట మొదట నీరు సముద్రంలోకి పోతుంది. తరువాత నీరు రాదు. నీరు రాకపోతే పంట పండదు. ఆక్కడక్కడవుండే చిన్న చిన్న వనరులను తీసికొనే విషయం ఆలోచించటం లేదు. కరువు పథకాలు చేశామన్నారు కాని చిన్న చిన్న వనరులు, tanks, గురించి ఏమీ ఆలోచించటం లేదు. చిన్న చిన్న వనరులకు డబ్బు కేటాయించి పనులు చేయించకుండా ఏవో పెద్ద పథకాలు అమలు చేస్తాం. డీప్ బోర్స్ చేస్తాం అంటే లాభం లేదు. మనకు నేషనల్ కాన్షస్‌నెస్, నేషనల్ కారెక్టరు గల వ్యక్తులుకావాలి. డబ్బు ఖర్చుపెట్టేటప్పుడు చిన్న పథకాలలో పెద్ద లాభం వచ్చేవిగావుండేట్లు ఆలోచించాలి. ఏమి చేస్తున్నామో, వాటి పరిణామాలు ఏమిటో ఆలోచించటము లేదు. ముందు చిన్న వనరులు పూర్తిచేయండి.

(శ్రీ వి. బి. రాజు :—చిన్న tanks అంటే వర్షం కురవకపోతే నీరు వుండదు. డ్రాట్ అంటే వర్షం కురవక పోవటం.

(శ్రీ ఎ. మాధవరావు:—మొన్న వర్షాలకు కనిగిరి రిజర్వాయిర్‌కి నీరు వచ్చింది కాని ఆరోజు దానిని నిలుపుకోలేకపోయాము. రామలింగరాజుగారు ఏవో పూజలు చేయించారు వర్షంకోసం. ఈ ప్రభుత్వంలో వానలు కురవకపోవటం పరిపాటి అయింది భగవంతుని ప్రార్థించినాకూడా. మానవప్రయత్నంలో మీరు సైంటిఫిక్‌గా ఆలోచిస్తున్నారుతప్ప వాటి పరిణామాలు ఆలోచించటంలేదు. ప్రణాళికలను కాగితాలమీద చూపటంగాక practical గా ప్రజలకు ఎంతవరకు ఉపయోగంగా వుంటుందని ఆలోచించి చేయాలి. డబ్బు ఖర్చుపెట్టామనేకాకుండా దానిలో వచ్చిన లాభం ఎంతనేది ఆలోచించాలి. ఈనాడు చేసే పనులలో spot inspection, spot idea వుండటం లేదు. ఇప్పుడైనా ఎవాల్యుయేషన్ మెథడ్‌లో వుండే రివాల్వింగ్ ఫామిన్ ఫండ్ ఏర్పాటుచేసి మొబైల్ ఎగ్రికల్చర్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో ఏరియాలు సర్వే చేయించాలి. 3 ప్రణాళికలు ఎలాగూ నష్టమయ్యాయి కనుక కనీసం నాల్గవ ప్రణాళిక అయినా సక్రమంగా చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ జి. కృష్ణమూర్తినాయుడు (గొంప):—అధ్యక్ష, సుమారు నాల్గు సంవత్సరాల నుండి విశాఖపట్నం జిల్లాను కరువు ఆవరించుకొనివుంది. ఈ సంవత్సరం ఆ జిల్లా పూర్తిగా దెబ్బతిన్నది. అక్టోబరునెలలో కొద్దిగా వర్షంపడగానే రైతులు ఆశతో ఊర్లు ప్రారంభించారు. కాని నవంబరునుండి ఒక్క చినుకులేక ఎందుకు పనికి రాకుండాపోయింది. శ్రీకాకుళంలో పడిన వర్షం కొంత పడినా విశాఖపట్టణం పరిస్థితి ఇంత అన్యాయంగా వుండేదికాదు గాలిమాత్రం విస్తృతంగా వీచటం చెఱుకుచెట్లు విరిగిపోయాయి. కనుక ఈ జిల్లాకు హెచ్చు గ్రాంట్ ఇప్పించాలని కోరుతున్నాను. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు వలసపోతున్నారుకనుక ఎక్కువ గ్రాంటు ఇచ్చి నీటివనరులు కల్పించాలని కోరుతున్నాను. కొంత loans ఇచ్చారుకాని అవి చాలవు. ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుద్వారా ఎక్కువ అప్పులు ఇవ్వాలి. కరువు పనులు కేవలం బ్లాకులద్వారా జరపటమే కాకుండా ప్రజా ప్రతినిధులకు తెలిపే ఏర్పాటు చేయాలని

కోరుతున్నాను. విశాఖపట్టణానికి యింతవరకు రిగ్గులు రాలేదు. త్వరగా వాటిని పంపించాలి. తూర్పుగోదావరిజిల్లానుండి గోదావరినీరు విశాఖపట్టణంవరకు పంపులద్వారా సప్లయి చేస్తామంటున్నారు. అలాకాకుండా కాలువద్వారా ఏలమంచిలి, అనకాపల్లి, విశాఖ తాలూకాలగుండా నీరు పంపి ఆచ్చట భూములకు సప్లయి చేయించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

(శ్రీ కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ):—అధ్యక్ష, గత సంవత్సరం కర్నూలు జిల్లాలో దారుణమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి ఈ సంవత్సరంకూడా అదే పరిస్థితి కొనసాగుతున్నది. రెవిన్యూమంత్రిగారు కర్నూలుజిల్లాలో పశ్చిమప్రాంతం పత్తికొండ, ఆలూరు, ఆగ్వేగి. ప్రాంతాలలో పర్యటించి పరిస్థితులు స్వయంగా తెలుసుకొన్నారు. అక్కడ పైరులు పూర్తిగా ఎండిపోయినవి. త్రాగటానికి మంచినీరులేక ఆలేరు, మంతికర ప్రాంతాలలోని ప్రజలు తెల్లవారుయామున "Q" లో నిలబడితే ఎప్పుడో ఒక కడవ నీరు దొరుకుతున్నది. మంత్రిగారు యివన్నీ స్వయంగా చూశారు. అక్కడ యిటువంటి ఘోరమైన దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. ఆలజడి పుట్టినతరువాత అనేక ప్రత్యేక సమావేశాలు, పరిషత్తు ప్రత్యేక సమావేశాలు, సమితి ప్రత్యేక సమావేశాలు, అనేక సమావేశాలమీద సమావేశాలు వేసి అనేక స్కీములు తయారుచేసి డబ్బు ఖర్చు పెట్టారు. ఆ జిల్లాల మొత్తంగా 57 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారన్న మాట. కాని వారు ఖర్చుపెట్టుంటే కొన్ని కోట్ల రూపాయలు, 2 కోట్ల రూపాయలో, 3 కోట్ల రూపాయలోకూడా అక్కడ ఖర్చుపెట్టడానికి అక్కడ తగినటువంటి పరిస్థితి వుందన్నమాట. పంచాయతీరాజ్ డిపారుమెంటుద్వారా కరువుపనులు చేయిస్తారు. ఆ ప్రెసిడెంట్లదగ్గర డబ్బు వుండదు. డబ్బుకోసం ఎక్కడికో పోవాలి. డబ్బు వున్నంతవరకు పని చేస్తాడు. అయిపోయినతరువాత వాటికోసం బిల్లుకు పోతారు. ఆ బిల్లు చేయడంలో ఎంతో జాప్యం జరుగుతుంది. పేద కూలీలు తిండిలేక పనులు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఒకవైపున పనులు పెట్టినట్లేవుంది, ఒకవైపున ఆశ, ఒకవైపున పనులు దొరకవు. 4 రోజులు పనిచేస్తారు, డబ్బులేక 10 రోజులు పని ఆపుతారు. బిల్లు cash కాక పనులు ఆపుతారు. ఈ పరిస్థితులలో మేము ఈ పనులవిషయంలో మా లిస్టు పంపిస్తే ఆ లిస్టును Collector గారు ఆమోదిస్తే తరువాత వాటికి administrative saction అయి డబ్బు చేతికి వచ్చినతరువాత పంచాయితీ ప్రెసిడెంట్లుకాని, contractor లు కాని ఆ వెయ్యో రెండువేలో దొరికిన మేరకు ఖర్చు పెట్టేస్తే ఆతరువాత మరి డబ్బు పుట్టించుకోవడం, ఆతరువాత మళ్ళీ బిల్లు cash అయేంతవరకు ఒక 10 రోజులో, 15 రోజులో 20 రోజులో gap అనేది ఏర్పడుతుందన్నమాట. ఈ పద్ధతిలో ఖర్చు పెట్టుకుంటూ పోతే 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేదు మనం. అంటే ఏమవుతుంది? కూలీలు చాలా బాధపడినారన్నమాట. ఈ 57 లక్షల రూపాయలు మరి ఏమవుతున్నవి? నిజంగా అందులో మధ్యవర్తులే దాదాపు సగ భాగం కొట్టేసినారు. 28 రూపాయలు యూనిట్ ఒకటింటికి యిచ్చేస్తే వాళ్ళకు ముడుతున్నటువంటిది యూనిట్ ఒక్కంటికి, 12 రూపాయలు, 13 రూపాయలు మాత్రమే కాబట్టి వాళ్ళకు గంజికి కూడా చాలీచాలకుండా డబ్బులు ముడుతున్నాయి. ఇది చాలా తీవ్రమైన కరువు. అంటే ఏ 60 ఏళ్ళ

క్రిందట వచ్చిన 100 ఏళ్ళ క్రిందట ఏర్పడినటువంటి కరువుల గురించి కథలు విన్నారు. కాని ఆది యిప్పుడు వాస్తవంగా జీవితంలో అనుభవించినారు ప్రజలు. దినాల కొద్దీ తిండి లేక వూరికే వున్నారు. కాబట్టి ఆ బాధలు భరించలేక అనేకమంది వలసలు వెళ్ళిపోయినారు అంటే మంత్రిగారు పత్తికొండ వచ్చినప్పుడు చెప్తే ఒప్పుకోలేదు; పుట్టినచోట నుండి భార్యా, పిల్లాజల్లా వదిలిపెట్టి వలసలు ఎట్లా పోతారు, పుట్టినవాడు పుట్టినచోటే వుంటాడని, తట్టాబుట్టా తీసుకొని ఎక్కడికీ పోతారండి అని సమాధానం చెప్పారు, కాని వాస్తవం మేము చూస్తున్నాము అంతా పోతున్నారు. మరల సెప్టెంబరులో వర్షాలు వస్తే మరల ఒక్కొక్కరూ మెల్లిగా చేరుకున్నారు. ఆ తాలూకాలో కలరా వచ్చి అనేక చావులు ఆచ్చట తటస్థించినాయి, ఇది వాస్తవం. ఇంకా శాశ్వత నివారణ చర్యలను తీసుకోవాలి. తాత్కాలిక పనులతోబాటు శాశ్వతంగా ఉపయోగపడేటటువంటి పనులు చూపెట్టండి. ఆ ప్రాంతంలో గాజుల దిన్నె ప్రాజెక్టు ఎప్పుడో మా పెద్దల కాలంనుంచీ, తరతరాలనుంచీ అడుగుతున్నారు. ఇది చేస్తే కాలువలను త్రవ్వకుండా ఈ ప్రాజెక్టు అవుతుంది. ఒక శాశ్వత ప్రయోజనం కూడా నెరవేరుతుంది కదా. ఆ విధంగానే చెరువులున్నాయి, ఉదాహరణకు ముత్తకూరు దగ్గర చెరువు క్రింద 6 వందల ఎకరాలు చాలామంచి భూమి సాగవుతుంది. అచ్చట కాలవల త్రవ్వకం పూర్తవుతుంది. మా నీటిపారుదల మంత్రిగారిని ప్రశ్న అడిగితే ఏమన్యూ దానిని ప్రారంభిస్తారా, దానిగురించి ఏమైనా యోచన వుందా అని అడిగితే అన్ని కాంక్షన్‌లూ అయిపోయినాయి, జిల్లా Development Board కూడా శిఫార్సు చేశారు. ఈ సంవత్సరం తీసుకోండి అని. వారు ఉచ్చితంగా లేదు, అని చెప్పారు. ఏమి సహృదయతో.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—మొదలు పెట్టారా అంటే లేదని చెప్పాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :—మొదలుపెడతారా అని అడిగినామండి, మొదలుపెట్టారో లేదో నాకు తెలీదా? పత్తికొండలో మొదలు పెట్టలేదనే, అడిగినాను. మొదలు పెట్టగలరా మొదలు పెడతారా? అని.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—Estimates పాతరేట్సు ప్రకారంగా estimate చేశారు. ఆ estimates ను revise చేసి ఈ drought క్రింద మొదలు పెడతామని చెప్పాను నేను. మానుకోమంటే మానుకుంటామా, యిప్పుడేమీ లేదు.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :—నేను మానుకోమంటే మానుకుంటారా? చేయమంటే చేస్తారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పటికైనా మొదలు పెడతారా చెప్పండి.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :—మాటంచె ఏదైనా అని వుండనివ్వండి ఇప్పుడైనా మొదలు పెడితే చాలా సంతోషమేనండి. ఇటువంటివి ఎన్నో చాలా వుపయోగకరమైనటువంటి ప్రాజెక్టులు, చిన్న చెరువులు, కుంటలు అనేకం వున్నాయి. దాదాపు 20 వేల ఎకరాలకు నీటిపారుదల కలుగచేయగల్గినటువంటివి చూచినాము. అందరూ సమితులు, పరిషత్తు అందరమూ కలిసి చర్చించి ఉపయోగకరమైనటువంటి స్కీములు

నిచ్చాము. కాని వర్షాలు లేకపోతే ఈ చెరువులు ఉపయోగంలేదు కదా అని అంటాము సెప్టెంబరులో వర్షాలు వస్తే కూడా చెరువులు నిండినై. ఎంతో వుపయోగం. ఈ సంవత్సరం పంటలు పండుతాయి. చెరువుల క్రింద, ఆ చుట్టూ వుండేటటువంటి బావుల్లో ఉబికినాయి. చెరువులకు ఈ కాంటూరు బండింగు స్కీముతో ఏమి ప్రయోజనం వుందో?

శ్రీ వి. బి. రాజు:—ఇపుడు ఈ సంవత్సరం ఆలూరులో కాస్త పంటలు బాగా పండినట్లు report వచ్చింది. నిజమేనా అది.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి:—అక్టోబరులో వర్షాలు కురిసినాయండి. ఆలూరు తాలూకాలో.....

శ్రీ వి. బి. రాజు:—అదే పంటలు బాగా పండినాయని.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి:—పంటలు యింకా పండలేదు. దానికి గాలిమీద ఆధార పడి వుందండి. అది రేగడి.....

శ్రీ వి. బి. రాజు:—మీ దగ్గర రిగ్గులుకూడా వచ్చి మంచినీరు బావులు త్రవ్వుతున్నాయటగా.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి:—రిగ్గు ఒకటి ఏదో ఊర్లో వుంది. అది పనిచేయడం లేదట. మూలపడింది. అది వాళ్లకు ఆశాభంగం కలిగించింది. కాబట్టి అక్కడ మంచినీళ్లు లేవట. ఒక్క వక్కరేనిలో నీళ్లున్నాయి. కొన్నాళ్లు ఆ మురుగు నీరు త్రాగుతారు. ఆ తరువాత అవికూడా అయిపోవడం జరుగుతుంది. ఇదీ కర్నూలు జిల్లా యొక్క పరిస్థితి. తరువాత 11 వేల Fair Price Shops పెట్టామంటున్నారు. పంచాయితీకొక Fair price shop అయినా పెట్టమని ఆడిగినాము. అట్లా మేము పెట్టము, మేము వాటిని తణిఖీ చేయడం కష్టం. వాళ్ళను ఆదుపులో పెట్టడం కష్టమని dealers ను ఒక 5, 6 పంచాయితీలకు కలిపి మొత్తం తాలూకాలో 20, 25 కంటె ఎక్కువ shops పెట్టలేదు. ఆ fair price shops కి వచ్చేటటువంటి ధాన్యం విషయంలో wholesale dealers, retail dealers ఎవరికి బాధ్యతలో ఆ వచ్చినధాన్యం ఎంత వస్తుందో, ఎప్పుడు వస్తుందో ఏ అధికారులకు సంబంధమో, ఎంత ఖర్చు పెడుతున్నారో ఎవరికీ తెలియదు. జనానికేమో ఆ ధాన్యం వచ్చిన 4, 5 రోజులు మాత్రమే సరఫరా జరుగుతుంది. ఆ తరువాత ధాన్యం లేదంటారు, దొరకదు, ఇంక తట్టలు పట్టుకొని, గంపలు పట్టుకొని వూరూరూ యిల్లిల్లూ గాలిస్తుంటారు. పాపం ధాన్యం దొరకక—ఇదీ ఈ fair price shkps ద్వారా జరుగుతున్నటువంటి ఉపయోగం. వాటిద్వారా ధాన్యం ఎవరికీ సక్రమంగా అందుబాటులోకి రావడంలేదు. కాబట్టి ఈ కరువు పనులు, రోడ్ల పనులద్వారా బాగుపడింది—ఈ మధ్య దళారీలు, retail dealers, wholesale dealers. వారంతా లక్షలు, వేలు సంపాదించారు. ఇందుకు master plan తయారు చేస్తుంటే నాకొకరోజు తయారు చేయండి, చేయించండి అని ఇచ్చారన్నమాట. Central team కు జిల్లా డెవలప్‌మెంటు బోర్డు master plan కు యిచ్చేందుకుగాను తయారుచేసే పథకాలలో ఈ విధంగా వీళ్ళ రోడ్లే చేర్చేసినారు. ఇంకా 15 రోజుల వర్షం రాకుండావుంటే బాగుండును దేముడా

అని ప్రార్థిస్తూ వర్షం వచ్చిన తరువాత దిగులు పడినటువంటి దళారులు, wholesale, retail dealers వున్నారు. ఈ రోజు మాత్రం plan investigation జరుగుతున్నది. పనులు మాత్రం ఏమీ జరగడం లేదు. కాని యిప్పుడు సరైనటువంటి పంటలు పండుతాయనేటటువంటి ఆశ లేదు. ఎందుచేతనంటే చాలా ఆలస్యంగా సెప్టెంబరులో ఆఖరున వర్షాలు కురిసినాయి. వేరుశనగ ఉరువే లేదు అసలు. ధాన్యం పంట కొద్దో గొప్పో పండచ్చు. కొంచెం జొన్నలుమాత్రం అదికూడా మోటలు మూసుకొని కంకి పడిపోయింది. ముంగారు జొన్నంతా కూడా ఏమీ పండదు. కాబట్టి ఈ పరిస్థితులలో కరువు పనులను అట్లాగే continue చేయకపోతే మాత్రం చాలా దారుణమైనటువంటి పరిస్థితులేర్పడతాయి. కాబట్టి కరువు పనులను continue చేయడంలో దళారులు ఎక్కువ తినకుండా యూనిట్‌కు యింత అని మీరు ఈ మేరకు యిచ్చితీరాలనేటువంటి నిర్ణయం మీరు చేయాలని, దీనిని దృష్టిలోకి తీసుకోవాలని గట్టిగా మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమలో వేల వేల ఎకరాల forests వున్నదండి. వాటిలో చెట్లు పెంచితే మంచిదే. వర్షాలు వస్తాయి, తూసార పరిరక్షణ జరుగుతుంది అని చెప్తున్నాడు. ఇందువల్ల మంచి సారవంతమైన భూములుంటాయి. కాని చెట్లను విపరీతంగా కొట్టేస్తున్నారు. Forest Department వారు సరైనటువంటి పర్యవేక్షణ చేయడం లేదు వీలైనంతవరకు afforestation చేయాలి.

డాక్టర్ కె. నాగన్న (షాద్‌నగర్) :—అధ్యక్ష మహాశయా : ఈ సంవత్సరం ఈ కరువుకాటకాలనేవి మన ఆంధ్రప్రదేశ్ అంతా ఆవరించినది మనకంతా తెలుసున్న విషయమే. కాని ఈ సంవత్సరంలో దాదాపు 20 జిల్లాలలోనూ-ఆక్కడక్కడ కొన్ని తాలూకాలలో ఎక్కడో కొద్దికొద్దిగా మేలనిపించింది కాని అన్ని జిల్లాలలో కూడా భయంకరంగా వర్షాలులేక అకాల వర్షాలు పడికూడా, చాలనష్టమై రాబీ పంటలు పూర్తిగా ఖతమైపోయినాయి. తరువాత ఈ ఫునాస పంటలు, రాబీ పంటలు కూడా అధికి వర్షాలు పడడంవల్ల కూడా చిత్తకార్తి జొన్నలు, తెల్లజొన్నలు అనేవికూడా పండే బాపతుగాలేవు. పెట్టలపైనంతా ఎండిపోవడం, గుంతలలో కొంచెం పచ్చగా వుండడం, యిదీ కథ. అట్టి పరిస్థితుల్లో రెవెన్యూ ఆఫీసర్లు, గ్రామాధికారులు అంతా ఎట్లా చేస్తున్నారంటే, అక్కడ పంటలెలావున్నాయని అడిగితే వాడెక్కడనో చూసేది, ఎక్కడనో ఏదేదో వ్రాసేది. ఈ పద్ధతిగా వుంటున్నది. మొన్న మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని తాలూకాలలో రెవెన్యూ మినిష్టర్‌గారు tour చేసినారు. అక్కడవుండే పరిస్థితులను వారు చూసినారు. సమితులలో meeting లు పెట్టి ప్రజలకు ఏవేవో విషయాలు అక్కడి కరువు కాటకాల గురించి చెప్పారు. వారు బోరింగు బావులను త్రవ్వించుకొంటే ఒక్కొక్క బావికి 5 వందల రూపాయలు యిస్తామని మొదలైన కొన్ని విషయాలు వారు; మంచిగానే చెప్పివచ్చారు. కాని అక్కడ పరిస్థితులు అట్లానే వుండిపోయినాయండి. ఈ క్రొత్తగా బోరింగు బావులు తవ్వుకోవాలంటే చాలా రోజులు పట్టడం జరుగుతున్నది. మామూలుగా బీదరైతులు వారికున్న పెద్దపెద్ద బావులలో పూడికలు వచ్చి చాలాబాధలు పడుతున్నారు. మొన్ననే నేను వెడితే చిన్నచిన్న బావులకు పూడికను మాత్రమే తొలగించినట్లయితే అదే పైరులకు ఎంతో తోడ్పడుతుంది అని అక్కడవుండే ప్రజానీకం అంతా చెప్పినారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో నా తాలూకా అయిన షాద్‌నగర్ తాలూకాలో ఏ ప్రాజెక్టులు కాని ఏమీ నీటివనరులు కాని. చెరువులు, గుంటలూ, వున్నా వాటిలో నీరులేకపోవడం వల్లా అక్కడంతా బావులమీదనే ఆధారపడవలసివస్తున్నదనేది వారు స్వయంగా చూచారుకూడా—కాని వారికి బావులకు విద్యుచ్ఛక్తి కావాలి. మొన్న వారికికూడా మనవి చేసుకొన్నాను. ఒకటి-ఆ బావులకు పూడికలు తీయడం, రెండవది—విద్యుచ్ఛక్తి supply చేయడం, అవి చెస్తేనే ఆ ప్రజలకు కొంచెం గంజి త్రాగడానికి అవకాశం ఉంటుంది. కాని మనయొక్క అలవాటు ఎట్లా ఉన్నదంటే, ప్రతి సంవత్సరం ఎక్కడ అవసరమో అక్కడలేకుండా ప్రతిజిల్లాకు ఇంత, ప్రతి తాలూకాకు ఇంత అని కేటాయించడం వలన, ఇక్కడ ఆకలి గొన్నవాళ్ళు ఆకలితో చస్తూనే ఉంటారు, అక్కడ నీటి వనరులు ఉండేవాళ్ళకు అదీ లాభమే, ఇదీ లాభమే. నేను ప్రభుత్వానికి మనవిచేసేది వారికి తెలియనిది ఏమీలేదు. ఏయే జిల్లాలలో, ఏయే తాలూకాలలో ఎక్కడెక్కడ ఏ కష్టాలు ఉన్నాయనేది మీకు reports వస్తూనే ఉంటాయి. మీరు tours చేస్తూఉంటారు కనుక ఆయా ప్రాంతాలలో ఉన్న పరిస్థితులు బట్టి తగువిధంగా సహాయం చేయవలసిన అవసరం ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్కచోట కష్టము కలిగినా, మిగతావారికి కూడా కష్టము కలగకపోదు. మన దేహములో ఒక అంగానికి, ఒక వేలుకు దెబ్బ తగిలినా, దేహము అంతా బాధపడక తప్పదు. అదేవిధంగానే రాష్ట్రీముయొక్క పరిస్థితికూడా ఉంటుంది. ఇదివరకు సోదర M.L.As. వారివారి జిల్లాలలోని, వారివారి తాలూకాలలోని కష్టనష్టాలు గురించి మనవిచేశారు. నేనుకూడా మనవిచేస్తున్నాను. తప్పకుండా ఈ ఆంధ్రప్రదేశ్‌కు అవరించిన కరువుకాటకాలను తొలగించాలంటె తప్పనిసరిగా చాలా శ్రద్ధతో, ప్రజలందరికీ మేలు కలిగేలాగు కృషి చేయవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, యీనాడు చాలామంది సభ్యులు ఈ drought విషయంలో మాట్లాడారు. నిజంగా దునదృష్టవశాత్తు ఇక్కడ ఈ సంవత్సరం వర్షాలు కురవలేదు. ఎప్పుడూ మనకు వర్షాలు సరిగా రావడం లేదనుకోండి. ఈసారి మంచి time లో వర్షాలురాకుండా చాలా అల్లకల్లోలాలు అయినాయి. అందులో మొత్తము దేశములో అందరూ కష్టపడినారు. ముఖ్యంగా కష్టమంతా వచ్చింది రైతులకు, కూలీలకు. చెరువులలో నీళ్లలేక, కుంటలలో నీళ్లులేక, బావులలో నీళ్లలేక యీ విధంగా వాళ్లు చాలా బాధపడినారు. దానితోపాటు, పశువులకు మేత లేకుండా, మరి త్రాగడానికికూడా ప్రజలకేకాకుండా, పశువులకుకూడా నీళ్లు దొరకకుండా చాలా బాధపడినారు. ఎక్కడ నీళ్లు ఉంటాయో అక్కడికి, 2, 3 మైళ్లు పశువులను తోలుకొనిపోయి నీళ్లు త్రాగించి తీసుకొనివస్తున్నారు. వి.వి. రాజుగారు ఎక్కడెక్కడో పర్యటన చేశారుగాని నిజామాబాదుకు రాలేదు. నేను వారిని request కూడా చేశాను. నిజామాబాదుకు రావాలని. వారు రాలేదు.

శ్రీ వి. వి. రాజు :—నిజామాబాదు కాదు, యల్లారెడ్డి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మొత్తం district గురించి నేను మాట్లాడుతున్నాను. ఒక్క యల్లారెడ్డి విషయం మాత్రం కాదు. దీనినిబట్టి నాకు స్పష్టంగా ఏమి తెలుస్తుందంటె, నిజామాబాదు జిల్లాలో మొత్తానికి మొత్తము అందరూ oppo-

sition Members ఉన్నారు, majority వారే ఉన్నారు అనేది దృష్టిలో పెట్టుకొని రాలేదేమో అనుకొంటున్నాను. సరే, యిప్పుడు ముఖ్యంగా మాధవరావుగారు చెప్పినట్లుగా ఒక permanent scheme ఉండాలి. Permanent scheme అంటే ఏమిటి? మన దగ్గర ఎప్పుడో తాతలనాటికాలంలోనో కట్టినటువంటి చెరువులు, గండిపడిపోయిన చెరువులు ఉన్నాయి. అట్లాగే కాలువులుకూడా ఉన్నాయి. 20 సంవత్సరాలకయినా వాటిని లోతుగా త్రవ్వలేదు, చెరువులను, కుంటలను పెంచిందిలేదు, మరమ్మతులు చేసిందిలేదు. కాబట్టి యీ మద్దతు కూడా ఉన్నాయి అక్కడక్కడ. ఈ మద్దతు క్రిందకూడా P. W. D. వాళ్ళు చేసేవి కొన్ని ఉన్నాయి, Irrigation Department వాళ్ళు చేసేవి కొన్ని ఉన్నాయి, జిల్లాపరిషత్తువాళ్ళు చేసేవి కొన్ని ఉన్నాయి. సమితి వాళ్ళు చేసేవి కొన్ని ఉన్నాయి. ఈ విధంగా ఎవరి బాధ్యత వారు వహించినట్లయితే ఒకమేళ వర్షము రానీ, రాకపోనీ యీ బాధ ఉండదు అని చెప్పుతున్నాను. తరువాత ఇప్పుడు వారు చెప్పారు. 6 కోట్లు 50 లక్షలు ఇచ్చినాడని. ఒక్కొక్క కోటి రూపాయలుకూడా అక్కడక్కడ ఇచ్చినారు. అది న్యాయంగా ఇచ్చినారు. నాకు దానిమీద ఏమీలేదు. ఎందుకంటె, declare చేశారు ఆ areasను వాళ్ళకు ఇచ్చారు, ఇచ్చి తీరాలి, అదికూడా సరిపోదని ఎను అంటున్నాను. కాని ముఖ్యంగా నిజామాబాదులో 7 తాలూకాలు ఉన్నాయి. ఆ ఏడు తాలూకాలలో వారు ఇచ్చింది ఏమిటంటె, five lakhs ఇచ్చినారు.

శ్రీ వి. బి. రాజు :—మీరు సరిగా వినలేదు. అది wrong statement. She is making a wrong statement, Sir. ఖర్చుపెట్టింది నిజామాబాదుజిల్లాలో. ఇప్పుడు నేను చెప్పింది 21 లక్షలు 22 వేలు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మీకు తెలియదు, అది. మా ఎదుట కలెక్టరు పంచింది 5 లక్షలు మాత్రమే. మరి అది యెప్పుడు యిచ్చారో దొంగతనంగా యిచ్చారో ఏమో నాకు తెలియదు.

శ్రీ వి. బి. రాజు :—నిజామాబాదుకు sanction చేసింది 2 నెలల కొరకు 32 లక్షలు, 30 వేలు రూపాయలు, అక్టోబరు, నవంబరు కోసము. అందులో ఇంతవరకు ఖర్చుపెట్టింది, అంటె 15th November వరకు, 21 లక్ష, 22 వేలు రూపాయలు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మరి మిగిలిన డబ్బు ఏమి చేస్తున్నారండి. Sanction అయిన డబ్బు నిజామాబాదుకే కదా!

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు ఏమి చేస్తున్నామంటె, మళ్ళీ మార్చివరకుకూడా ఖర్చుపెట్టేది కావాలంటే యిస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మీరు అలా చెప్పుతున్నారు గాని, నేను జిల్లా పరిషత్తు మీటింగుకు పోయినప్పుడు అక్కడ జరిగిన సంగతి చెప్పుతున్నాను. మా యెదుట కలెక్టరు 5 లక్షలు యిచ్చినట్లుగా దాంట్లో నీటి బావులకు 15 వేలు, 20 వేలు మటుకు ఇచ్చినట్లుగా.....

శ్రీ వి. బి. రాజు :—అవి సమితివి అయి ఉండవచ్చు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—జిల్లాకు చెప్పుతున్నాను నేను, తాలూకాలకు చెప్పుతున్నాను. సమితి విషయం కాదు. వాళ్ళు పంచింది 5 లక్షలు. వీరేమో 21 లక్షలని అంటున్నారు. మరి ఇంత sanction చేసిన తరువాత ఏమిచేశారు అనేది ఇంతవరకు తెలియదు. తరువాత fair price shops అని open చేశారు. అక్కడ చూస్తే ఆ దొడ్డు బియ్యం. 87 రూ.లు, 90 రూ.లు పెట్టి అవి తినలేకుండా ఎర్రగా లావుగా ఉన్నాయి. అవి చూడలేనటువంటి బియ్యం. వీళ్ళు ఈ బియ్యము ఎక్కడ నుంచి సంపాదించారో ఈ కాంగ్రెసు ప్రభుత్వము అటువంటి బియ్యాన్ని పంపించండి అని రైతులను బాధపెడుతున్నారేమో వీళ్ళు. ఆ బియ్యము Ration cards మీద యిస్తే, అది వాళ్ళు తినలేకపోతున్నారు. అవి చూడడానికి అసహ్యంగా ఉన్నాయి. అంతేకాకుండా, పల్లెటూళ్లలో ఎక్కడకూడా fair price shops open చేయలేదు. ఒక్కొక్క పల్లెటూరునుంచి 10 మైళ్ళు, 15 మైళ్ళు దానికొరకు రావలసి ఉంటుంది—ఆ ఇచ్చేచోటికి. ఇవన్నీ మీ దృష్టికి తెస్తున్నాను. ఆ తరువాత యీ drinking water wells విషయం ఉన్నది. ముఖ్యంగా యల్లారెడ్డిలో గాంధారీ అనే village లో Chief Minister గారు కూడా అక్కడికి పోయినారు. ఒక project గురించి వారు అక్కడ పెద్ద meeting చేసినారు. Amount కూడా ఏదో sanction అయింది. కాని 7 సంవత్సరాలు అయిపోయినా ఇంతవరకు దానిని take up చేయలేదు. ఇక Irrigation Minister గారు ఉన్నారు. వారికి నేను ఎన్నోసార్లు చెప్పినాను; అయ్యా చిన్నచిన్న మద్దతులు ఉన్నాయి. ఇవన్నీ మీరు take up చేస్తే బాగుంటుందని ఇటువంటివన్నీ చేస్తే రైతులకు కష్టము ఉండదని చెప్పుతూ యింతటితో నేను ముగిస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్ష, గత నాలుగు సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా తీవ్రమైన కరువుతో బాధపడుతున్నది. మన రెవిన్యూ మంత్రిగారు దయతో ఏప్రియల్ నుండి ఫామిన్ ఫండ్స్ రిలీజ్‌చేసి పనులు మొదలు పెట్టారు. ఫండ్స్ రిలీజ్ అయినప్పటికీ—మేము ఎంప్లాయిమెంట్ ప్రాబ్‌లెమ్‌ను ఎదుర్కొనలేక పోయినాము. రిలీజెస్ సక్రమంగా, సమర్థవంతంగా రావటంలేదు. అక్టోబర్ మిడిల్‌లో రిలీజ్ అయినవి. మా కలెక్టర్ ఎలాట్ చేసేటప్పటికి నవంబరు అయినది. ఒకనెల అసలు ఫండ్స్ లేక ఎంప్లాయిమెంట్ ప్రాబ్‌లెమ్‌ను చాలా ఎదుర్కొవలసి వచ్చింది. అసలు అక్కడ ఫామిన్ ఫండ్ ఖర్చు పెట్టటానికి లేబర్ లేదని గవర్నమెంట్‌వారు చెబుతున్నారు. నవంబరు ఆఖరువారంలో అయినా ఫండ్స్ రిలీజ్ చేస్తే డిశంబరు ఫస్ట్‌కు వర్క్స్ మొదలు పెట్టటానికి అవకాశం ఉంటుంది. అక్కడ పనులు మీరు చేయక—ప్రజలు పనిచేయటానికి రావటం లేదు; అసలు అక్కడ కరువు లేదని మాట్లాడి లాభం లేదని మనవిచేస్తున్నాను. ఫండ్స్ రిలీజ్ చేయటంలో శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. మా జిల్లాలో 30, 40, 100 సంవత్సరాల క్రితం తెగిపోయిన చెరువులు ఉన్నవి. ఈ ఫామిన్ ఫండ్స్‌తో వాటిని పెంటనే మరమత్తు చేయవలసిన అవసరం ఉన్నది. ఇరిగేషన్ మంత్రి సిద్ధారెడ్డిగారు నా కాన్‌స్టిట్యుయన్సీ, ఇంకా ఐదారు కాన్‌స్టిట్యుయన్సీలు తిరిగి చూశారు. ఇప్పటికైనా వాటిని సర్వే చేయించి ఆ చెరువులను మరమత్తు చేయించి పునరుద్ధరిస్తే బాగుంటుంది. ఫీడర్ ఛానల్స్ ప్రతి చెరువుకు త్రవ్వవలసిన అవసరం ఉంది. ప్రక్క నుండి నది

పోతూ ఉంటుంది. ఆ నదియొక్క నీటిని ఓపెన్ మౌత్ ఛానల్స్ ద్వారా, ఆనకట్టల ద్వారా మళ్ళిస్తే ఆ చెరువులలో నీరు నిలిచి కొంత భూమి సాగు అవటానికి అవకాశం ఉంటుంది. చాలా టాంక్స్‌లో సగం సిల్ట్ అయినవి. ఈ ఫీడర్ ఛానల్స్ లేకపోతే ఆ టాంక్స్ పనికి రాకుండా పోతాయి. ఫామీన్ ఫండ్స్ వస్తే జిల్లా కలెక్టర్, ఎం. ఎల్. ఏలు, సమితి ప్రెసిడెంట్స్ మొహమాటం పడలేక ప్రతి సమితికి ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. అట్లా కాకుండా ఎక్కడ ఫామిన్ ఎఫెక్ట్ అయినదో, ఎక్కడ ఇరిగేషన్ ఫెసిలిటీస్ లేవో, ఎక్కడ పనులు లేక ప్రజలు బాధ పడుతున్నారో—ఆ వివరాలు సేకరించి, దాని ప్రకారం ఎలాట్ చేస్తే బాగుంటుంది. ఏదో ఈక్వల్ పద్ధతి ప్రకారం అందరిని సంతోష పెట్టాలని చేస్తే లాభంలేదు. ప్రజలు బాధపడవలసి వస్తుంది. నా కాన్‌స్టిట్యుయన్సీలో ఒక ప్రాజెక్టుగాని, ఇరిగేషన్ సోర్స్‌గాని లేదు. మా కలెక్టరుగారు సమర్థవంతంగా, బాగానే పని చేస్తున్నారుగాని, ఏదో మొహమాటంతో అందరికి ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూటు చేస్తే-కొన్ని చోట్ల నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే కలెక్టరుకు ఆదేశాలు పంపించాలని కోరుతున్నాను. కంటూరుబండింగ్ స్కీమ్సు పెట్టారు. అవి చాలా బెస్ట్ స్కీమ్సు. ఈ సభలో ఉన్న సభ్యులందరూ దానిని ఏకగ్రీవంగా ఆమోదించవలసి ఉంటుంది. ఇపుడు ప్రయివేటు ఫారెస్టు గ్రోయింగ్ స్కీము పెట్టి—కంటూరుబండింగ్ స్కీము మాదిరిగానే ప్రభుత్వం సహాయం చేసి ప్రతి రైతు చేత అతని భూమిలో కొంత ఫారెస్టు వేయిస్తే బాగుంటుంది. అది ఎంకరేజ్ చేస్తే వర్షం ఎక్కువ పడటానికి అవకాశం ఉంటుంది. ప్రయివేటు ఫారెస్టు గ్రోయింగ్‌ను ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను. గవర్నమెంటు ఫారెస్టును లంబాడీలు, ఇతర్ రైతులు కొట్టిపారేసి ప్రతి సంవత్సరం దున్నటం జరుగుతున్నది. దానివల్ల ప్రభుత్వం పెట్టిన లక్షల రులు వేస్టు అవుతున్నది. ఈ విషయంలో కూడ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మా జిల్లాకు మూడు రిగ్స్ ఇచ్చినారు. కాని రెండే వచ్చినవి. ఆ రెండింటిలో ఒక రిగ్ ఇంతవరకు ఒక బావి కూడ త్రవ్వలేదు. ఇటువంటి రిగ్స్ సప్లయిచేస్తే లాభం లేదు. ప్రయివేటు రిగ్స్ రోజూ రెండు బావులు, ఒక బావి త్రవ్వుతుంటే. గవర్నమెంటు పంపించిన రిగ్స్ రెండు రోజులకు ఒక బావి, మూడు రోజులకు ఒక బావి త్రవ్వుతున్నవి, త్రవ్విన బావులకు కూడ ఇంతవరకు పంపింగ్ ఫిక్స్ చేయలేదు. ఆది వెంటనే చేయించాలని కోరుతున్నాను. ఫిబ్రవరినుండి జూన్‌వరకు నల్లగొండ జిల్లాలో తీవ్రమైన కరువుకో ఇబ్బంది పడవలసివచ్చింది. ఆహారధాన్యాలు సరిగా పండలేదు. వరి 50% మాత్రమే పండింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే కరువు పనులు ఎక్కువ చేయటానికి ఆహారధాన్యాలు అక్కడ డిస్ట్రిబ్యూట్ చేయటానికి ప్రయత్నం చేయాలి. కొన్ని అసంపూర్తి రోడ్స్ ఉన్నవి. వాటిని వెంటనే పూర్తిచేస్తే అక్కడి పేద ప్రజలకు పని దొరకటానికి ఫండ్స్ ఖర్చు కావటానికి అవకాశం ఉంటుంది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. Distribution of rice and other foodgrains should be taken up immediately.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్ష, ప్రభుత్వం ఆప్పుడప్పుడు ఇచ్చే జి. ఓ. లు ఎప్పుడైనా ఆర్కెయిన్స్‌లో చదువుకోటానికి ఉపయోగపడేటట్లుండన్నవి.

కాని అవి అమలుజరుగుతున్నట్లు లేవు. Distress loans పర్సనల్ సెక్యూరిటీ మీద యివ్వ మన్నామని జి.ఓ. చూపిస్తారు. కాని గ్రామాలలో పర్సనల్ సెక్యూరిటీ మీద ఇవ్వటానికి వీలులేదని, ప్రాపర్టీ ఉంటేగాని ఇవ్వమని అధికారులు అంటున్నారు. మా సత్తెనపల్లి తాలూకాలో ఆ విధంగా చెప్పారు.

శ్రీ వి. బి. రాజు :— ఆ జి. ఓ. చదవమంటారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది మీరు ఆర్కెయివ్స్‌లో, మ్యూజియంలో పెడితే భవిష్యత్తులో రాబోయేవాళ్లు ''మనవాళ్లు పూర్వం ఇదంతా చేశారు కాబోలు'' అనుకొని అవి చదివి సంతోషిస్తారు. కాని ఇప్పటివాళ్లు మాత్రం ఏడుస్తూ ఉంటారు. మీరు ఆ జి ఓ ఇచ్చినమాట నిజమే. కాని అది ఎందుకు అమలు జరగటంలేదో మీరు ఆలోచించారా ? నేను కలెక్టర్‌ను తహశీల్‌దార్‌ను ఆడిగాను. ప్రాపర్టీ ఉంటేకాని ఇవ్వటానికి వీలులేదు అంటున్నారు. మీరు సత్తెనపల్లి తహశీల్‌దార్‌కు వ్రాసి కనుక్కోండి—వీవు డిపెన్డింగ్ లోన్స్ పర్సనల్ సెక్యూరిటీమీద ఇచ్చావా, లేక, ప్రాపర్టీ ఉంటేగాని ఇవ్వలేదా ?—అవి వ్రాసి కనుక్కోండి.

శ్రీ వి. బి. రాజు :— ఈ దఫా గట్టిగా నిలబెట్టి అడగండి. According to rule 11 of the said rules, personal security may be accepted for the grant of loan mentioned above.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీ సెంటెన్సులు ఎంత క్లియరో తహశీల్‌దార్ అక్కడ పర్సనల్ సెక్యూరిటీమీద ఇవ్వకపోవటం కూడ అంత క్లియరే.

Sri V. B. Raju :— So personal security may be accepted.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 50 రు. లు ఇచ్చారు. ఎవరికైనా ఇన్‌ప్లుయన్స్ ఉంటే వారికి 100 రు. ఇచ్చారు.

Sri V. B. Raju :— The maximum amount of loan permissible for the relief is raised from Rs. 200 to Rs. 500. And the purpose for which the loan could be utilised might also include deepening of irrigation wells. ఇరిగేషన్‌కు డీపెనింగ్ ఆఫ్ వెల్స్‌కు కూడ దీనిని ఉపయోగించవచ్చునని చెప్పాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీరు ఇచ్చిన కాగితాల గతి ఎట్లా పడుతున్నదో చెబుతున్నాను. అవి అమలు జరగటంలేదు. మీరు ఆ జి. ఓ కాపీ ఇవ్వండి. నేను అడుగుతాను. మీరు కూడ వ్రాసి కనుక్కోండి మీరు డిపెన్డింగ్ లోన్స్ ఇచ్చారా ? అని అడగండి. ఈ లోన్స్ ఇచ్చే విషయంలో జరుగుతున్న కరప్షన్ ఇంకా ఎక్కడాలేదని చెబుతున్నాను. రెండు రు. లు ఒకరికి ఇవ్వాలి. 5 రు. లు ఇంకొకరికి ఇవ్వాలి చివరకు రైతుకు మీరిచ్చేదాంట్లో సగంకన్నా ముట్టటం లేదు. చివరకు యీ డబ్బు రాకుండాఉంచేనే బాగుండేదేమోనని మేము అనుకొన్నాము. నా జీవితంలో ఇంత కరప్షన్ ఇంక ఎక్కడా చూడలేదు. బీదవాడు తన పశువులకు మేతకోసం అడిగితే అందులో సగం వెళ్లిపోతోంది. దానినిగురించి ఎవరికి చెప్పాలో అర్థంకాదు. తహశీల్‌దార్ ఊళ్లో ఉండడు. కలెక్టర్‌గారిని అడుగుదామంటే, మంత్రిగారు వచ్చారనిచెప్పి అమరావతి వెడతారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉంది. ఆహార పరిస్థితి విషయంలో — ఫెయిర్ ప్రైయిస్ షాప్స్

పెట్టామంటారు. అవి ఎక్కడ పెట్టారో చెబితే మేము అక్కడకుపోయి కొనుక్కు తెచ్చుకొంటాము. గుంటూరు జిల్లాలో ఎక్కడ పెట్టారో తెలియదు. మా తాలూకాలో ఒకటికూడ పెట్టినట్లు లేదు. కార్పొరేషన్ బియ్యానికి ఒక ధర ఉంటుంది. బయటకొనే బియ్యానికి ఎక్కువ ధర ఉంటుంది. ఆ రెండూ ఒక చోట పెడితే వాళ్ళ మీద కేసులు పెట్టారు. నీవు యీ ధరకు ఎందుకు అమ్ముతున్నావని కేసులు పెట్టాడు. అందువల్ల కార్పొరేషన్ బియ్యం మాకు అక్కరలేదు అన్నారు. తహశీల్దార్ కలెక్టర్ పోయి కొనండి అంటారు. కొని వాళ్లను జైళ్లకు పొమ్మంటారా? చెక్ పోస్టులని చెప్పి మీరు ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌ను పంపించినారు. అది చాలా మంచి ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్. వారి జేబులు మాత్రం నింపుకోటానికి బాగా పనికి వచ్చింది. కాని రాష్ట్రంలో బియ్యం మాత్రం లేకుండాపోయే స్థితి వచ్చింది. కార్పొరేషన్ ధాన్యంలేదు. కార్పొరేషన్‌వారు తప్పిస్తే తక్కినవారు ఇచ్చేవారు లేరు. అక్కడకుపోయి కొనుక్కొటానికి వీలులేదు. ఎవరిని అడిగినా – ఏదో వస్తుంది–అంటారు. జనం ఎట్లా బ్రతుకుతున్నారంటే– వారిలో పొటెన్షియాలిటీ ఉండి, దేవుడు ఇచ్చిన ఆయుస్సు ఉంటే బ్రతుకుతున్నారు. లేకపోతే మనయొక్క సహాయంతో వారు బ్రతకాలంటే బ్రతికేవారు కాదు. కరువు వచ్చింది అనుకొన్నప్పుడు లాంగ్ రేంజ్ ప్రోగ్రామ్ చెప్పారు. వాటిని నేను ఏమీ కాదనను. కంటోర్ బండింగ్ అన్నారు. కరువు, రిగ్స్‌వల్ల పోతుంది అన్నారు. ఇక రిగ్స్ ఎపుడు వస్తాయని దేవుణ్ని మాస్తున్నట్లు చూస్తున్నారు. రిగ్స్‌వల్ల కరువు పోతుందని పెద్ద క్రేజ్ క్రియేట్ చేయటం చాలా నష్టమని చెబుతున్నాను. ఆ రిగ్స్ ఎవరికి పోతున్నాయి? అటు గోవర్ధనరెడ్డిగారు, ఇటు ఈశ్వరరెడ్డిగారుకూడ ఆ రిగ్స్ పనిచేయటం లేదని చెప్పారు. రిగ్స్‌మనకు వచ్చాయి సంతోషమేగాని, అవి ఎఫెక్టివ్‌గా పనిచేయక పోతే ఉపయోగం ఏమిటి? వాటి డిస్ట్రిబ్యూషన్‌లోకూడ చాలా తేడాలతో జరుగుతున్నది. గుంటూరు జిల్లాకు ఒకటి వచ్చింది. వర్క్స్ ఎక్కడ ఏర్పాటు చేస్తే అక్కడ ఫెయిర్ ప్రైస్ షాప్స్ గనుక ఏర్పాటు చేయకపోతే లాభం లేదు. మనం ఏ పర్పస్‌తో చేస్తున్నామో దానియొక్క ఉపయోగమేమీ వుండదు. డ్రాట్ కండిషన్స్‌లో పని చేసేటప్పుడు గవర్నమెంటు ధరకే వారికి యీ షాప్స్‌ద్వారా అందజేసినప్పుడే మనం యీ కార్యక్రమాల ద్వారా వారికి యిస్తున్న డబ్బు ఉపయోగపడుతుంది; లేకపోతే మధ్య దళారీకి పుపయోగపడుతుంది. కాని, దురదృష్టవశాత్తూ ఆ విధంగా జరగడం లేదు. పుడ్ కార్పొరేషన్‌కు, ప్రభుత్వం చెప్పే ధరకూ సంబంధం లేకుండా వున్నది. డ్రాట్ వచ్చినప్పుడు మొదట రెవిన్యూబోర్డు మెంబరుగారు వెళ్లారు. We are very grateful to these వచ్చి రిపోర్టు పంపించారు. వారు వెళ్ళగానే డబ్బు వస్తుందని మేమనుకున్నాం., కాని డబ్బు రాలేదు. మరో రెండు నెలల తరువాత ప్లానింగ్ కమిషన్ సాతీగారు వచ్చారు. మేము అప్పుడు వారిని అడిగాము—'మీరు వచ్చి వెళ్ళడమేనా; మాకేమైనా డబ్బు వస్తుందా?' అని. మేము వెళ్ళిన తరువాత యిస్తామని అన్నారు: ఇదంతా నేను ఎందుకు చెబుతున్నానంటే—మన గవర్నమెంటు. మన గవర్నమెంటు మన ఆఫీసర్సు చెయ్య లేదని చెప్పడానికి కాదు; దీనివలన అక్కడ ఏర్పడిన యిబ్బందిని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. సెంటర్ ఏమంటున్నది? 'మీరు ఎంత ఖర్చు పెట్టారో

చెప్పండి, చానిబిట్టి యిస్తామని' అంటున్నది. స్టేట్ గవర్నమెంట్ ఏమీ ఖర్చు పెట్టకపోతే, ఎంత ఖర్చు అవుతుందో, ఏ విధంగా ఆ ఏరియాస్‌లో ఫామిన్ వచ్చిందో వివరంగా చెప్పకపోతే మేమెందుకు శబ్ద యివ్వాలి ? అన్నారు. సాటిగారు వచ్చినప్పుడు, యితరులు వచ్చినప్పుడు నాగార్జునసాగర్‌కు పోయి రెండు రోజులు అందరితో కూర్చుని చెబితే we are convinced that it is a famine అన్న తరువాత డబ్బు వచ్చింది. మనం ఒక ప్లాన్ వేశాము, యీ డ్రాట్ క్రింద—22 కోట్ల 94 లక్షల ప్లాన్. లేకెస్తుగా చూస్తే—12 కోట్ల రూపాయలు గవర్నమెంట్ యిస్తామని చెప్పింది. ఇచ్చింది తక్కువే. ఇస్తామన్నంత, చివరకు యివ్వలేదు ఇది ఎంతవరకూ అంటే—మార్చి 31 వ తేదివరకూ. డ్రాట్ సంగతి ఆలోచిస్తున్నాం అంటున్నారు. మంచిదే. డ్రాట్ వుండాలని ముందు కూడా రావాలని ఎపెరూ ఆశించరు. ముందుగానే, ఫిబ్రవరిలో నెలలో ప్రారంభమయ్యే గడ్డు పరిస్థితులను గూర్చి ముందుగా ఏమి చెయ్యాలో ఆలోచించడం మంచిదే. ఒప్పుకుంటాను. కాని సెంట్రల్ గవర్నమెంట్—మేము మీకు 12 కోట్ల 55 లక్షలు యిస్తామన్నాం, కాని, మీకు 7 కోట్ల 50 లక్షలే అన్నారు. ఇది ఎప్పుడు యిస్తామని.....

(శ్రీ వి. బి. రాజు :—ఖర్చు పెట్టిన తరువాత యిస్తామన్నారు. మళ్ళీ మొన్న ఢిల్లీ వెడితే ఇంకొక కోటి రిలీజ్ చేస్తామన్నారు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్ ఎప్పుడు వస్తుంది ? మనం ఖర్చు చేసిన తరువాత అన్నారు. కాని, బీహార్‌లో 12 కోట్లు, 22 కోట్లు అక్కడ ఖర్చు చేశారు. మహారాష్ట్ర, యితర ప్రాంతాలలో సెంటర్ ఏ విధంగా పంపుతున్నదో, ఖర్చు పెడుతున్నదో, యిక్కడ ఏ విధంగా చూస్తున్నదో మనం చూస్తూనే వున్నాం. ఇది సవతి తల్లి ప్రేమో, స్వంత తల్లి ప్రేమో తెలియదు గాని, మనం సాధించుకోవలసి వున్నదని మాత్రం మనవిజేస్తున్నాను. ఈ పరిస్థితిలో ప్రభుత్వం ఖర్చు చేయకపోతే మాత్రం ఏమీ లాభం లేదు. అది ఖచ్చితమైన విషయం. అందువల్ల మొట్టమొదటనే ఎడ్వాన్స్‌గా ఎందుకు ఖర్చు చేయకుండా వున్నారు ?

(శ్రీ వి. బి. రాజు :—అంటకనే, అటువంటి జాప్యం జరగకుండా వుండాలనే, 12 కోట్ల రూపాయలు అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు అని స్టేట్ గవర్నమెంట్ వెంటనే శాంక్షన్ చేసిందిగదా.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—స్కీము యిచ్చారుగాని, శాంక్షన్ చేశారా ?

(శ్రీ వి. బి. రాజు :—15 కోట్లలో 6.4 కోట్లు ఖర్చు పెట్టాము—30-9-68 వరకు. ఖర్చు ఆయింది. కాబినెట్ సమావేశమై 12 కోట్లు, అంతకంటే ఎక్కువే యిప్పుడు శాంక్షన్ చేసింది. Over and above Rs. 6.4 crores that has been spent by the State Government—Rs. 6.4 crores has actually been spent till 1st October another Rs. 15 crores have been sanctioned without waiting for Central Grant till end of February 1969—1st March, 1969.

(శ్రీ సి. వి. కె. రావు :—8 కోట్ల 14 లక్షలు ఖర్చు చెప్పారు....

Sri V.B. Raju :— Out of these Rs. 15 crores, another break-up is made, so that there may be sense of urgency. Rs. 5.8 crores have been sanctioned for October and November. Out of Rs. 5.8 crores, they have spent only Rs. 1.7 crores until November—I do not know-upto 15th November, ఈ రెండు నెలలలో తక్కువ ఖర్చు పెట్టారు. చెరువులలో నీళ్ళు వున్నాయి కాబట్టి యిక్కడ తక్కువ ఖర్చు చేశాము అన్నారు. స్టేట్ గవర్నమెంట్ మాత్రం జాగ్రత్త పడి 15 కోట్ల రూపాయిలవరకు శాంక్షన్ చేసినది. It is a Rs. 21.4 crores programme. It is a very big programme. Rs. 6.4 crores has already been spent; another Rs. 15 crores already sanctioned to be spent by the state Government. Total is Rs. 21.4 crores programme.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :— ఈ అయిదు కోట్ల రూపాయిలు ఖర్చు పెట్ట లేకపోయారు అన్నారు. మాకు తెలిసినంతవరకు మా జిల్లాలో ఖర్చు పెట్టవలసిన అవసరం లేకపోవడమేమీ లేదు. మాకు తెలిసినంతవరకు మా జిల్లాకు డబ్బు లేదు. ఇక్కడ నుండి వర్క్ స్టాప్ చేయమని క్లియర్ యిన్స్ట్రక్షన్స్ యిచ్చారు. రెండు నెలలనుంచి పనులు లేక కలెక్టర్ హెల్ప్లెస్‌గా వుంటూ వచ్చారు.

శ్రీ వి. బి. రాజు :— ఇది నా దృష్టికి కూడా వచ్చింది. కలెక్టరుకు యింటిమేట్ చేయబడింది. ఏదో పొరబాటు జరిగింది. ఒకవేళ ప్రభుత్వం ఖర్చు పెట్టలేకపోతే నవంబరుకు, వుంటుంది. That money is available till 1st March.

Sri G. Sivayya :— In this respect, the eastern taluks of Chittoor District, I may state, have no water in any of the tanks. వర్షం కురిసిన చెరువులో నీళ్లు లేవు. బావుల్లో నీళ్లు లేవు, అక్కడ కూడా వర్క్స్ స్టాప్ చేశారు.

శ్రీ జి వి. సుబ్బరామిరెడ్డి (కాళహస్తి) :—చినుకులు పడిన చోట ఆపేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మన మిత్రులు ఆందోళన పడడానికి కారణం వున్నది. మొదట జులైతో ఆఖరు అన్నారు. జులై తరువాత ఎడ్వాన్స్ చేయడమా, లేదా అని అనుకున్నారు. తరువాత అక్టోబరు వరకు యిచ్చాము అన్నారు. అక్టోబరు నుంచి నవంబర్ వరకు అన్నారు. ఈ విధంగా పెడుతున్న ప్పుడు అమాంతం ఆపేసే ప్రమాదమున్నది. అందువలన, ఆ ఏరియాస్‌లో వున్న వారికి 'మీరు పని చేసుకోడానికి అవకాశం వున్నది' అని చెప్పకపోతే లాభం లేదు. సడెన్‌గా డబ్బు అయిపోయింది అని ఆపేసే వారేంకావాలి ? ఆ పనులేం కావాలి ? ఇన్స్ట్రక్షన్స్ యిచ్చేముందు జాగ్రత్తగా ఆలోచించాలి. కలెక్టర్స్‌ను డెవలప్‌మెంట్ ఆఫిసర్స్‌గా పెట్టారు. ఆ అవకాశం ఆయనకే యిస్తే సరిపోతుందిగదా. ప్రతి నిమిషం పైనుంచి ఏమి వస్తుందోనని చూస్తున్నారు యిప్పుడు, పని జరుగుతూ జరుగుతూ వుండగా టెలిగ్రాం వస్తుంది ; దానితో ఆపేస్తారు. అందువలన వారికి చాలా భయంగా వున్నది. ఈ విషయాన్ని మంత్రిగారు చాలా సీరియస్‌గా ఆలోచించాలి. ఇక్కడ మీరు పని చేయండి అన్న తరువాత ఎప్పుడు వస్తుంది ? నెల రోజులకు కాని అక్కడ స్టార్టు కాదు. యాక్చువల్‌గా ఫీల్డుకు పోయేటప్పటికి రెండు నెలలు అవుతుంది.

శ్రీ వి. బి రాజు :—ఇదంతా ఇమాజినరీ. ప్లాను పడ్కున్నా, శాంక్షను అయిన వర్క్స్ తీసుకున్నాము. ఇందులో ప్రైమ్ లాగ్ లేదు. వర్క్ ఆపడం అంటూ లేదు. It is imaginary. There is no question of stopping.

Sri Vavilala Gopala Krishnayya :—That is at your level : we are experiencing it from our level.

Sri V. B. Raju :—Anyhow we will take it up.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో వ్యవహారం చేసేటప్పుడు యీ డ్రాట్ విషయంలో 10 పర్సంటు స్పెషల్ ప్రాబ్లెమ్స్ కోసం యిస్తామన్నారు అంటున్నారు—ప్లానులో. డ్రాట్ కండిషన్సు అనేవి మూడు స్టేట్సులో వస్తే—మనం డ్రాట్‌లో ఎక్కువగా వున్నాము. 60% లో వున్నామి ముగ్గురికి సమానంగా వేసుకోమంటే వారు నాలుగవ ప్లాను డ్రాపు ప్లానులో రికెర్చి చేయండి డబ్బు యిచ్చాము అన్నారు. డ్రాట్ కండిషను లేదు కనుక స్పెషల్ ప్రాబెమ్స్ క్రింద పెట్టిస్తున్నామంటున్నారు. ఇది చాలా నష్టం. బీహారులో 25 కోట్లవరకు ఫామిసుకు ఖర్చు చేయబడింది. మనకు వచ్చేటప్పటికి 5-7 కోట్ల కంటె ఇంతవరకు ఎక్కువ లేదు. సెంటరులో కూర్చుని పలుకుబడినిబట్టి తెచ్చుకోవడమేనా ? ఇండియాలో ఇంటెగ్రిటీ వుండాలని. అన్ని ప్రాంతాలు ఒకే లెవెలులో వుండాలని ప్లానింగు వారు కాని, సెంట్రలు గవర్నమెంటు కాని అనుకుంటోందా ? అట్లా అనుకోకపోతే దానికి మనం తగిన జవాబు చెప్పాలి. అనుకుంటే, మనకు డబ్బు ఏమి వస్తుందో కనుక్కోవలసి వుంటుంది. కాంటూర్ బండింగ్ సంగతి చెప్పారు. ఫామిలీ ప్లానింగ్ అమలు జరిగితే గాని వీలు లేదు, మొత్తం అంతా కాళీ అయిపోతే ఎవరి యిష్టం వచ్చినట్లు వారు పండించుకుంటారేమో అనిపిస్తోంది. అ స్టేజికి తీసుకువెళ్లి ఆలోచించడం పొరపాటు. ప్రాస్పెరిటీ కావాలంటే ఇమ్మీడియేట్‌గా వుండే యిబ్బందులు గవర్నమెంటు అడ్మినిస్ట్రేషనులో వుండే లోపాలు సరిదిద్దుకోవలసి వుంటుంది. ఇచ్చిన ఆర్డర్సు కూడ అమలు జరగకుండా వుండే అధ్వాన్న స్థితి నుంచి దేశాన్ని బాగు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, రాయలసీమలో దాదాపు 40-50 సం.ల నుంచి కరువు ఉంది. అంటే నేను పుట్టినప్పటినుంచి సంగతి చెబుతున్నాను. మనకు స్వరాజ్యం వచ్చి 20 సం.ల పైన అయింది. ప్రత్యేకంగా కరువును గురించి చర్చలు ఇక్కడ రెండవ దఫా అనుకుంటాము. చేస్తున్నందుకు చాల సంతోషం. తాత్కాలికంగా ఉపశాంతికోసం మాత్రం చర్యలు తీసుకుంటే ఏమీ ప్రయోజనంలేదని లోగడ మన ముఖ్యమంత్రిగారుకూడా పదే పదే చెలవిచ్చారు. నాలుగు సంవత్సరములుగా భగవంతుడు యీ అనావృష్టిని ఎందుకు కలుగజేశాడంటే—మన దృష్టిని యీ సమస్యమీద కేంద్రీకృతం చేయడానికే కలుగజేశాడేమో అనిపిస్తోంది. నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం తక్కువ వర్షం పడటం. బాగా పంటలు పండే ప్రాంతాలలో కూడ ప్రజలు బాధలు పడటం, వారుకూడ కరువుకు గురయి. వీరితో పాటు అల్లరిచేయడం—యీ కారణాలుగా ప్రభుత్వంవారి దృష్టి యీ సమస్యమీద కేంద్రీకృతం అయిందనుకుంటాను. నాలుగు సంవత్సరాలనుంచి వరుసగా వర్షాలు పడడం లేదని మనం తెలుసుకున్నప్పుడు బహుశః క్లయిమాటిక్ కండిషన్సులోకూడ

మార్పులు వచ్చాయేమోనని కూడ మనం పూహించవలసి వుంటుంది. పూర్వం సీజనులకు యిప్పటి సీజనులకు కొంత మార్పు వచ్చి వుండవచ్చు. దీనిని మనం గట్టిగా ఆలోచించి ఇండియకు సరిపోయిన మార్పులు మనం వ్యవసాయరంగంలో తీసుకు రావలసిన అవసరం వుంటుందేమోనని కూడ ఆలోచించవలసివుంటుంది. ఇదేకాకుండా బ్రిటిష్ ప్రభుత్వంలో పెంచిన అడవులు, భగవంతుడు మనకు యిచ్చిన అడవులను మనం పోషించడంపోయి అడవులను అదే పనిగా నరుకుకుంటూ వస్తున్నాము. అది వ్యవసాయంకోసం అంటున్నాము. లేక మరొక కారణం చెబుతున్నాము. బ్రిటిష్ వారి కాలంలో ఒక చెట్టును 20 సం.లకు కొట్టడం తటస్థించినట్లయితే, ఆ కాలమకు యింకొకచోట చెట్లు పెరిగేటట్లుగా ప్లాన్ చేసుకుంటూ వచ్చారు అట్లా అడవిసంపద తగ్గడానికి వీలులేకుండా చేశారు. మనవారికి కూడా ప్లాను వుంది. నేను కాదనను. కాని అడవులు ఎక్కడ పెరుగుతాయి. ఎక్కడ పెరగవు అనే ఆలోచనలేదు. ఎంత సేపూ పర్సంటేజి చూచుకుంటున్నారు. 22 పర్సంటు అనీ, 30 పర్సంటు అనీ. పెరిగేచోట అడవులులేవు. పెరగనిచోట అడవులున్నట్లు లెక్కలలో జమ వుంటున్నది. అది చాలా దారుణమైన విషయం. బాగా పెరిగిన చెట్లను కూడా నరికి కాలనీస్‌గా తయారుచేస్తున్నాము. కాలనీలవంటివి కూడ అవసరమేకాని ఒక చోట యేర్పడిన లోటును మరొకచోట అయినా పూరించుకోవలసిన అవసరం వున్నది. ప్రతి గ్రామంలోను బాగా వర్షాలు పడేచోట ప్రజలే, రైతులే చెట్లను పోషించే యేర్పాటు చేసినట్లయితే వర్షాధారం ఏర్పడుతుందని నేను సూచిస్తున్నాను. మనకు మూడు యూనివర్శిటీలు వున్నాయి. మనం వేగరీస్ ఆఫ్ క్లయిమేటు మీద ఆధారపడకుండా ప్రకృతిని కంట్రోలుచేయడానికి వీలుంటుందేమోకూడ వారు ఆలోచించవలసివుంటుందని కోరుతున్నాను. మనం ప్రతి అంగుళం భూమినికూడ వ్యవసాయంలోకి తీసుకు రావలసిన అవసరం లేదు. ఆంధ్రదేశమంతా ఒకే యూనిటుగా చూచుకుంటే ఆంధ్ర దేశానికి కావలసిన ఆహారపదార్థాలను ఎక్కడ ఉత్పత్తి చేసినప్పటికీ ఫరవాలేదు. అట్లా చేసే మన రాష్ట్రానికి సరిపోవడమేగాని ఇతర రాష్ట్రాలకుకూడ ఎగుమతి చేయ వచ్చు. వ్యవసాయానికి లాయకీగాని ప్రదేశాలలో 400 అడుగుల బోర్స్ చేసి వ్యవసాయం చేయాలంటే గిట్టుబాటు కాదు. అటువంటి ప్రదేశాలలో ప్రజలకు బ్రతుకుతెరువుకోసం ఇంకొక మార్గం ఆలోచించాలి. మనకు రాయలసీమలో అనేక రకాల గనులు చాలచోట్ల వున్నాయి. అక్కడ మైనింగు ఇండస్ట్రీ డెవలప్ చేసినట్లయితే, అక్కడి వాకి పర్ కాపిటా ఇన్‌కం వృద్ధిచెంది ఇతరచోట్ల ఉత్పత్తి చేసిన ఆహారపదార్థాలను కొనితెచ్చుకోడానికి వీలుంటుంది. ఇండస్ట్రియలైజేషను కూడా లాప్ సైడెడ్‌గా వున్నది. పరిశ్రమలు పెట్టితే వైజాగులోనే పెట్టేస్తారు, లేక పోతే హైదరాబాదులోనే పెట్టేస్తారు. ఇట్లా కాకుండా, యిక్వి డిస్ట్రిబ్యూషను చేసినట్లయితే లేబరుకుకూడ బ్రతుకుతెరువు చూపించినవారమవుతాము. డ్రాట్ కండిషన్సుమీద ఇదంతా మాట్లాడుతున్నాననుకుంటున్నారేమో—నేను ఆల్టర్నేటివ్‌గా ఇవిచేయాలని చెబుతున్నాను. ఆహారోత్పత్తి చేసినందువల్లనే మనం పామిన్‌ను మారం చేసినవారము కాము, ప్రజల పర్ కాపిటాఇన్‌కం ఇంక్రీజు చేయడానికి పరిశ్రమల అభివృద్ధి, గనుల ఎక్స్‌ప్లాయిటేషను చేసినట్లయితే వ్యవసాయంతో పైకి తీసుకురాలేని ప్రదేశాలలోకూడ కొనుగోలుశక్తి పెంచడానికి వీలవుతుందని మనవిచేస్తూ, యీ క్షేమ యిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) : — అధ్యక్ష, డిబేటు ప్రారంభంలోనే చిత్రగుప్తుడు లెక్కలతో కూడిన బసవపురాణం చెప్పినందుకు చాలా సంతోషం. ఈ సందర్భంలో, అనసూయమ్మగారు చెప్పినట్లు వి. బి. రాజుగారు ఢిల్లీ పోయినప్పుడల్లా వారు తిరిగి వీరభద్రయ్యగా రావాలని మేము అనుకుంటూంటాము. కాని తిరిగి వారు వట్టి భద్రయ్యగా మాత్రమే వస్తూంటారు. కేంద్ర ప్రభుత్వం సక్రమంగా మన విషయాలు అర్థం చేసుకున్నట్లు లేదు. దీనిపై వారు జనసంబంధకాంక్షపై కంప్లయింటుచేసే బదులు ఢిల్లీలో చెబితే బాగుంటుందేమో. రాజుగారు నిధులు ఎక్కడ ఉన్నాయి అన్నారు. అవి ఢిల్లీలో యోజన భవనంనుంచి వస్తాయని అనుకుంటూ వచ్చాము. ఇప్పుడు రియాలిటీస్‌లోనికి దిగాము. జాగ్రత్తగా ఆలోచించకుండా సక్రమంగా జరుగుతున్నాయని అనుకుంటున్నాము. రిగ్గులు చాలా వచ్చాయి అన్నారు. వాటిని నమ్ముకుంటే, అవి పని చేసే తీరు చూస్తే, మనం బిగ్స్ పెట్టుకొని పోవలసివచ్చేట్లున్నది. అంటే టోపాపెట్టుకుని పోవలసివచ్చేట్లున్నది. మన్మారులో పాదర్ ఫెరర్ గురించి విన్నాము. అక్కడ సక్సెస్‌ఫుల్‌గా చేశారని విన్నాము. ఆంధ్రా పరిదేశ్‌కు రావడానికి అదుర్దాపడుతున్నారనికూడా విన్నాము. ఆయనను ఎవరు తీసుకున్నా తీసుకోక పోయినా, మా ప్రాంతానికి తీసుకుపోడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. వర్షం కురిసింది కాబట్టి వరి పండుతుందని భ్రమ. వర్షం కురిసిన తదుపరి ఆరు నెలలు నానా తంటాలు పడితే పండుతుంది. ఈ లోపల పురుగు పుట్రి పడితే అంతా పోతుంది. ఈ మాదిరి లెక్కలను పంపే ఆఫీసర్లను ఏమి అనాలో అర్థంగాదు. మా జిల్లాలోని 13 తాలూకాలలో 11 తాలూకాలలో కరువు తాండవిస్తుంటే మా కలెక్టరు ఒక్కొక్క సంవత్సరం 2, 3 తాలూకాలు చొప్పున రిపోర్టు పంపుతున్నాడు. 11 తాలూకాల విషయం ఎందుకు వ్రాయడో తెలియదు. గోరు చుట్టు మీద రోకలి పోటు అన్నట్లు, మద్రాసుకు బోర్డరుగా ఉన్న సూళూరుపేట తాలూకాలో నాలుగు సంవత్సరాలుగా పంటలు లేక ఏడుస్తుంటే అక్కడ సిస్తులు వసూలు ప్రారంభించారు. త్వరగా వసూలు చేయాలని తహసిల్దారులకు తీవ్రమైన తాఖీదులు ఇచ్చారని వింటున్నాము. వి. బి. రాజు గారు శ్రద్ధ తీసుకుని ఆదిశగా చర్య తీసుకుంటే బాగుంటుంది. సిస్తువసూలు సంగతి చాలా ప్రమాదంగా ఉన్నది. పైనుంచి క్రిందివరకు, పండించండి అని పరిదాన మంత్రి మొదలు పట్వారీ వరకు చెబుతుంటే, మా ప్రాంతంలో పంటలు పడి ఎవరైనా పండిస్తే పి. డబ్ల్యు వారు పర్మిషన్ ఇచ్చినా, కలెక్టరు శాంక్షన్ చేయకుండా పెనాల్టీలు వేస్తున్నాడు. ఇక పండించడానికి ఇన్‌సెంటివ్స్ ఏమి ఉంటాయి? పెనాల్టీలు వేస్తున్నాడు కాదా అని పండించడమే మానుకుంటాడు. ఇక ప్రొక్యూర్మెంటు నోటీసులు వచ్చాయి. మా జిల్లా పరిస్థితులలో కలెక్టరుగారికో చాలా ప్రమాదంగా తంటాలు పడుతున్నాము. కరువుతో సహా కలెక్టరుగారి విషయంకూడా రివెన్యూ మంత్రిగారు విచారించాలని కోరుతున్నాను. మా ప్రాంతంలోనికి ఎలక్ట్రిసిటీ కొంచెంగా వచ్చింది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు మీటీరియలాటీకల్ డిపార్టుమెంటుకు మంచి కోఆర్డినేషను ఉన్నట్లున్నది రాబోయే 40 గంటలలోను గాలివాన వస్తుందని వారంటే ఎలక్ట్రిక్ కరెంటు ఇప్పుడే పోతుంది—గాలి వాన రాక ముందే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఇచ్చిన కరెంటు ఉపయోగపడే పద్ధతిచేస్తే బాగుంటుంది. ఆంధ్రప్రదేశ్ వచ్చినది మొదలు మొన్నటివరకు అన్ని కొరతలలో తంటాలు పడుతూ వచ్చాము. ఇప్పుడు మనకు వచ్చిన బ్రిహ్మన్న, బసవన్న,

తిమ్మన్న రాజ్యంలో తుఫాను ప్రారంభమైనది. దీనిని గురించి ఆలోచించాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు (పడవడ) : — అధ్యక్ష, తీవ్రమైన కరువు పరిస్థితులను గురించి అనేకమంది మాట్లాడుతూ అనేక విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. విశాఖపట్నం జిల్లా శాశ్వతంగా కరువుకు గురి అవుతున్న విషయం గమనించాలని కోరుతున్నాను. విశాఖపట్నం జిల్లాలోని ప్రజలు ఎక్కువమంది ఇతర జిల్లాలకు పట్టణాలకు వలసి వెళ్లిపోతున్న విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు ప్రతి పట్టణంలోను విశాఖపట్నం జిల్లా వారే రిక్షాలు త్రొక్కుకొని బ్రతుకుతున్నారంటే అక్కడ ఎటువంటి కరువు పరిస్థితులున్నాయో అర్థం అవుతుంది. ప్రక్కన ఉండే తూర్పు గోదావరిజిల్లాలో ప్రజలకు బియ్యం కావలసినంతగా దొరుకుతుంటే విశాఖపట్నం జిల్లాలోని ప్రజలు బియ్యం కె. జి 1-50, 1-80 పెట్టి కొనుక్కోవలసిన పరిస్థితి ప్రభుత్వమే కల్పించిందనే అభిప్రాయం అక్కడి ప్రజలలో ఉంది.

శ్రీ సి. వి. కె. రావు :— తూర్పు గోదావరి జిల్లాలో కూడా ఏడు తాలూకాలలో కరువు కాటకాలున్నాయి. బ్లాక్ మార్కెటీర్లను అనండి.

శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు :— కరువు పనుల క్రింద విశాఖపట్నం జిల్లాలో 50 వేల రూపాయిలు ఖర్చు చేసినట్లు గౌరవ మంత్రిగారు చెప్పారు. కరువుఉండే ప్రాంతాలలో ఎంతవరకు ఖర్చు అవుతుందో చూడకుండా ఒకచోట కేంద్రీకృతం చేసి ప్రణాళికలోని పనులు తీసుకొని జిల్లాలో కరువుకు ఖర్చు చేసామని చెబుతుంటే చాలా ఆశ్చర్యంగా ఉన్నది. అక్కడ కరువుతో బాధపడే ప్రజలకు పని కల్పించడం కాని వేరే సహాయం చేయడం కాని జరుగలేదు. ఇది చాలా విచారించవలసిన విషయం. తరువాత, విశాఖపట్నం జిల్లాకు యింతవరకు ఒక రిగ్గుకూడా సప్లయి చేయలేదు. ఒక్క వరు డ్రిల్లుకూడా సప్లయి చేయలేదు. ఈ విషయం మంత్రిగారికికూడా తెలుసును, విశాఖపట్నం జిల్లాలో సమృద్ధిగా నీరు భూగర్భంలో ఉంది. దానిని పరిశీలించి ఆ నీటిని పైకి తీసుకువచ్చి సేద్యానికి ఉపయోగపడే సర్వే ఏర్పాట్లు త్వరగా చేస్తారని ఆశిస్తున్నాను. విశాఖపట్నంలో శాశ్వతంగా కరువు పోవాలంటే విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మెట్ట ప్రాంతాలకు ఉపయోగపడే పోలవరం బ్యారేజి నిర్మాణం చేసి కాలువల ద్వారా విశాఖపట్నం వరకు నీటిని తరలించినట్లయితే శాశ్వత కరువు నివారణ జరిగి ప్రజలు సుఖంగా ఉంటారు కాబట్టి ఆ విధముగా చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :—అధ్యక్ష, శ్రీకాకుళం జిల్లాలో కరువు వుంది. కనుక నక్కమీద తాటికాయ పడినట్లు ఇవతల కరువు రెండవపైపు తుఫాను. ఆ రెండు బాధలకు ఆ జిల్లా గురి అయినది. సెప్టెంబరు 13 వ తేదీన వర్షం పడితే కరువు పోయిందని అన్నారు అధికారులు, మంత్రివర్గం ఢిల్లీ వరకు వారు కరువు లేదన్నారు. వర్షం పడినంతమాత్రాన ఎట్లా కరువు పోతుంది? పేరుకనగ

పూర్తిగా పాడయినది. గోగు వేసినది అట్లాగే ఉండిపోయింది. వరి ఉభా కాలేదు. వర్షం పడిందని విత్తనాలు కావాలని అగ్రికల్చరు డిపార్టుమెంటుకు చెబితే వెస్టు గోదావరికి పోయి విత్తనాలు తెప్పించారు 70 రూపాయలు యిచ్చి కొన్నాము. ఒకటి కూడా మొలవలేదు. ఈ విధముగా ఉన్నది అగ్రికల్చరు డిపార్టుమెంటు. బియ్యం సప్లయి విషయంలో చాలా మందగొడిగా ఉన్నది. అక్కడ కొన్ని రకాల బియ్యాలు అమ్మిస్తున్నారు. బి. టి. లు 113, అక్కుళ్లు రూ. 94 లు అని చెబుతున్నారు. 94 రూపాయలవి పెద్ద పెద్ద ఆఫీసర్లకు వారికి పనికివచ్చే వారికి సప్లయి చేస్తున్నారు 113 రూపాయల రకం గ్రామాలకు పంపిస్తున్నారు. పేద ప్రజానీకం కొనడానికి చాలా కష్టం. పంటలు పోయిన ప్రాంతంలో శిస్తులు మాఫీ చేస్తున్నారు. అది సంతోషమే. కాని చిట్టాలో బాకీలక్రింద చూపిస్తున్నారు. వ్రాటు క్రింద యిచ్చిన గ్రాంట్సు ఖర్చుపెట్టలేదు. అది ఖర్చు పెట్టకుండా ఉండడం ఒకదానికి మంచిదయినది. వెంటనే తుపాను బాధితులకు సహాయం వెళ్ళినది. ఖర్చు పెట్టకుండా ఉంటే అధికారులకు ప్రొమోషను వస్తుందేమోనని సందేహంకూడా కలుగుతోంది. 6 లక్షల గ్రాంటు ఉందనికూడా ఎవరికీ తెలియదు జిల్లా పరిషత్తులో మేము అడిగితే 6 లక్షలు ఉన్నది, డైవర్షను చేస్తున్నాము, మీరు అంగీకారం తెలుపండి అంటే తప్పకుండా అంగీకారమే అన్నాము. లోన్సు విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినది యధార్థం. ఇప్పటివరకు లోన్సు ఎవరికీ డిస్ట్రిబ్యూషను కాలేదు. మాకు లోన్సుకోసం యిచ్చిన గ్రాంట్సుకూడా తుపాను బాధితులకు డైవర్షను చేయవలసి వచ్చింది. లోన్సు డిస్ట్రిబ్యూషనుకాలేదు. ఆస్తి ఉంటేనేగాని యివ్వకుండా ఉన్నాము. ఇక్కడ ఆర్డరు పంపించామంటారు. అక్కడ అధికారులు అందలేదంటారు. అధికారులకు పంపించిన ఆర్డరు మాకుకూడా ఒక కాపీ పంపిస్తే అధికారులను అడుగడానికి బాగుంటుంది. డెవలప్మెంటు బోర్డు ఉంది. వారు ప్రతి సమితికి వెళ్లారు. ఒక్కొక్క సమితికి 2-3 కోట్ల ఎస్టిమేట్సు తయారు చేశారు. కాని యిప్పటికీకూడా కార్యక్రమం పూర్తి కాలేదు. ఇప్పటికి ఒక లక్ష రూపాయలు వారి టి. ఏ. లకు ఖర్చు అయి ఉంటాయని నా అంచనా. గ్రాంట్సు వస్తున్నాయి. జిల్లా పరిషత్తులకు యిస్తున్నారు. రాజాం సమితిలో లక్ష రూపాయలు పని చేయకుండా చెక్కులు తీసుకుని ఖర్చుపెట్టుకున్నారు. ఎంక్వయిరీ జరుగుతోంది. పూర్తి అవుతోంది. ఏదో తప్పు చేసినవారిని పనిష్ చేయవచ్చు. పని చేసినవాడికి డబ్బు యివ్వాలి. వెంటనే విచారణ చేయాలి. అక్రమాలు జరుగుతున్నాయి, జరగకుండా జాగ్రత్తపడాలి. రేషను డిపోలు కొంచెం టార్గెట్టు విధ్యం చేశారు. కరువు ప్రాంతంలో ప్రతి గ్రామానికి ఒక రేషనింగు డిపో పెట్టాలి. నెలకు రెండు డిపోలు బియ్యం యిచ్చేటట్లు ఏర్పాటు చేయాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ విమ్మల రాములు (చిలకుర్తి) :—అధ్యక్ష, నల్లగొండ జిల్లాలో చిలకుర్తి నియోజకవర్గం వెనుకబడి ఉంది. ఆ ప్రాంతానికి రహదారులుగాని చెరువులు కుంటలు గాని ఏ సౌకర్యంకూడా లేదు. ఈ ప్రాంతంలో చాలా అడవి ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో లంబాడీలు చాలా ఎక్కువగా ఉన్నారు. అయినప్పటికీ ఒక సౌకర్యం కూడా లేదు. క్రిందటి సంవత్సరం యిరిగేషను మినిస్టరుగారికి కొన్ని దరఖాస్తులు పెట్టుకున్నాము. చిన్నచిన్న కుంటలు, పురాతన చెరువులు ఎన్నో ఉన్నాయి. వాటిని

బాగుచేయడానికి యింతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. అంతేకాకుండా చిలకుర్తి నియోజకవర్గం దగ్గరగా నాగార్జునసాగర్ నిర్మాణం అయినప్పటికీ 10 గ్రామాలుతప్ప మిగతా ప్రాంతం మెట్ట ప్రాంతం కేవలం వర్షం సమయానికి రాకపోవడంవల్ల ఒక బస్తా గింజకూడా పండించుకోలేరు. చిలకుర్తి నియోజకవర్గానికి ఏమాత్రం కరెంటు సౌకర్యం లేదు. అది ఎంతో కష్టమైన విషయం. లిఫ్టు ఇరిగేషనుకు ఎన్నో అవకాశాలున్నాయి. ప్రభుత్వంకూడా శాంక్షను చేసినది. ఆరు మాసాలు అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాబట్టి శాశ్వతంగా ఆ ప్రాంతానికి కరువు నివారణ కావాలంటే ప్రభుత్వం వెంటనే మైనరు యిరిగేషను కొరకు దరఖాస్తులు పెట్టుకున్నవాటిమీద చర్య తీసుకుని ఎలక్ట్రిసిటీ సప్లయి చేసి లిఫ్టు ఇరిగేషనుకు సహాయపడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి:—అధ్యక్ష, మంత్రిగారు యింతవరకు శలవిచ్చినట్లు ఈ సారి వచ్చినటువంటి కరువు చాలా ముఖ్యమైన కరువు. ఒకసారి నాలుగు జిల్లాలకు వచ్చింది. తరువాత 11 జిల్లాలకు వచ్చింది, యిప్పుడు రాష్ట్రం అంతటా కరువు వచ్చింది. కరువు మూడు నెలల క్రితం వచ్చింది. ఇప్పుడు కాస్త పంటలు వస్తున్నాయని మనకు సంతృప్తికరంగా ఉన్నప్పటికి నేను ప్రభుత్వాన్ని హెచ్చరింప దలచుకున్నాను. రానున్న 8 నెలలలో కరువు వస్తుంది. ఇప్పుడిప్పుడే మనం డ్రింకింగు వాటరు గురించి ఎద్దడులు జరుగుతున్నాయని రిపోర్టు ప్రతి చోటునుంచి వస్తున్నాయి. అది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఇంక ముందు పరిస్థితి ఎట్లా చెడిపోతుందోనని నేను భయపడుతున్నాను. మన రాష్ట్రంలో యిదివరకు నాలుగు నెలల క్రిందట వచ్చిన అనుభవం చూస్తే వచ్చే 8 నెలల్లో పశువులకు మేతకు మరియు నీటికి కరువు వస్తుంది మంత్రిగారికి తెలుసును. వారు చాలా పర్యటనలు చేస్తున్నారు. ప్రతి జిల్లాకు పోతున్నారు. మూలమూలకు పోతున్నారు. అది తృప్తికరమైన విషయం. పెద్దపల్లి తాలూకా విషయం వారి దృష్టికి తెస్తున్నాను. గర్రెపల్లి గ్రామంలో, సుల్తానాబాదు గ్రామంలో పెద్దపల్లి టౌనులో నీరు లేదు అంటే అది సత్యం అని భావించండి. సుల్తానాబాద్ తాలూకా కేంద్రం అయినప్పటికీ అక్కడి చెరువుచూసి వచ్చారు, అది ఎండిపోయింది. ఒక్క చుక్క నీరయినా లేదు. కరీంనగర్ మెట్ట ప్రాంతం. ఒక్క ప్రాజెక్టు అక్కడ లేదు. చిన్న చిన్న కుంటలు అన్నీ ఎండిపోయినాయి. బావులద్వారా సేద్యం చేయటానికి బావులలో నీరు లేదు రైతులు loans తీసుకొన్నది సద్వినియోగం అవుతున్నదో లేదో చూడాలి. మా చిన్నతనంలో దేవతలు ఒక గ్రామంనుండి ఇంకో గ్రామానికి పోతే ప్రజలందరూ రానేవచ్చేరా గోవిందా పోనేపోయారా గోవిందా అనేవారు. ఆ విధంగా కార్యక్రమం జరగకూడదు. మంత్రిగారు కలెక్టర్లద్వారా, తహసిల్దార్లద్వారా ప్రతి గ్రామం విషయం తెలుసుకోవాలి. ఈ సంవత్సరం మా బాధ్యత మీ బాధ్యతకూడ ఎక్కువగా ఉంది. మీరు మంత్రిగారు చదివింది చూస్తే శాశ్వత కరువు నివారణకు ఏమి చేస్తారో చెప్పారు. తాత్కాలికంగా వచ్చినదానికి ఏమి చర్యలు తీసుకొనలేదున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. శాశ్వత కరువు నివారణకు పూర్వంనుండే పథకాలువేస్తే ఈనాడు కరువు రాకుండా వుండేదేమో. ఈ రోజు ముఖ్యంగా పెద్దపల్లిలో ఒక్క నీటి చుక్కలేదు. సుల్తానాబాద్ క్వార్టర్స్‌లో నీటిచుక్క లేదు. గర్రెపల్లిలో అదే పరిస్థితి వుంది రిగ్స్ వస్తాయని చెప్పారు కాని

ఎక్కడకువస్తాయో, వాటిమీద ఎవరికి control వుంటుందో తెలియడంలేదు. ఎక్కడ నీరు లేదో అక్కడ ముందుగా త్రవ్వాలి. మానేరు ప్రాజెక్టు శాశ్వత కరువునివారణకు పనికివచ్చే ప్రాజెక్టు సర్వేఅయిన భూముల విషయంలో చర్య తీసుకోవాలి. 6,7 కోట్ల రూపాయలలో పూర్తి అయ్యే ప్రాజెక్టును మూలబడేవారంటే శాశ్వత కరువు నివారణకు ప్రయత్నించటం లేదని ఆరోపణవుతున్నది. నీరు బొత్తిగాలేని ప్రాంతాల్లో ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఒక plan ప్రకారం విద్యుచ్ఛక్తి ఇవ్వటమేగాక అక్కడ రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలన్నీ కలుగచేయాలని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (సూళ్ళూర్‌పేట్):—అధ్యక్ష, రెవెన్యూమంత్రి గారు క్షామపరిస్థితి గురించి చెబుతూ ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాలో 60 లక్షల 69 వేలు ఖర్చుపెట్టినట్లు చెప్పారు. కాని ఆ డబ్బు జిల్లాఅంతా ఖర్చుపెట్టబడిందా లేక కొన్ని ప్రాంతాలలోనే ఖర్చు పెట్టబడిందా అనేవిషయం ఆలోచించవలి. నిరంతరం కరువుతో బాధపడే తాలూకాలలో 3, 4 తాలూకాలలో మాత్రమే ఖర్చుపెట్టారు కాని వాటిలో సమానమైన ఉదయగిరి, వెంకటగిరి, సూళ్ళూరుపేట, ఆత్మకూరు మొదలైన up land తాలూకాలలో కూడా ఈ benefits ఇవ్వలేదు. మా జిల్లా మొలకొలుకులకు ముఖ్యమైనది. దేశానికి అన్నపూర్ణ అయిన ఈ జిల్లాలో ఈ సంవత్సరం సున్న అయినది. అక్టోబరునెలలో ఒక్కరోజే వర్షం కురిసింది. కోవూరు తాలూకాలో నెల్లూరు తాలూకా సగభాగంలో ఈ మొలకొలుకులు 90 రోజులది పేయబడ్డాయి. అవి ఎంతవరకు ఫలితాలు ఇస్తాయో తెలియటంలేదు. కలెక్టరుగారు చురుకుగానే పని చేస్తున్నారు. వాగు నవంబరు ఆఖరులో కరువుప్రాంతంగా declare చేస్తాం అని చెప్పారు. నవంబరు నెల వెళ్ళింది. ఇప్పటికైనా upland తాలూకాలన్నిటిని కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. వారు కొంత funds ఇస్తున్నారు సంతోషమే. మా ప్రాంతంలో కొన్ని ప్రాజెక్టులు వున్నాయి. పెలపనేరు ప్రాజెక్టుకు 15 లక్షలు ఖర్చుచేస్తే ఆది పూర్తి అవుతుంది. ఒక లక్ష ఇచ్చారు. అది ఎటూ చాలదు. ఆ లక్ష రూపాయలు సప్లయి ఛానల్స్‌కు, మైనర్ ఇరిగేషన్‌కు ఖర్చుపెడితే ఉపయోగంగా వుంటుంది. కనుక ఆ ప్రాజెక్టుకు 15 లక్షలు కేటాయించాలని వారికి చెబితేవారు ఒప్పుకోలేదు. వారింకా పెండ్లికాని వారు. వారు (కలెక్టరుగారు) పట్టిందేపట్టు, చక్కగా పనిచేస్తున్నారు, చాలా సంతోషమే కాని వారు చెప్పినదానికే చాలా పట్టుదలగా వుంటారు. చౌక దుకాణాలు బాగా open చేయించారు. మా ప్రాంతంలో వున్న పాలచూరు ప్రాజెక్టు, వాలుగలమంద మొదలైన ప్రాజెక్టులు వర్షంవస్తేనే ఉపయోగపడతాయి. ఫర్మనెంట్‌గా ఉపయోగపడే వాటిని పూర్తిచేస్తే బాగుంటుంది. ఇవన్నీ spill over works. కనుక వాటికి వెంటనే డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. మాధవరావుగారు సోమశిల ప్రాజెక్టు గురించి చెప్పారు. ఒకవేళ ఆ ప్రాజెక్టువస్తే కేవలం డెల్టా తాలూకాలకే కాకుండా upland తాలూకాలకుకూడా లాభం కలిగేటట్లు చూడాలని కోరుతున్నాను. మా వెంకటగిరి నియోజకవర్గంలో 210 గ్రామాలు వున్నాయి. అందులో 11 గ్రామాలకే విద్యుచ్ఛక్తి వుంది. విద్యుచ్ఛక్తి వుంటే వ్యవసాయానికి అనుకూలంగా వుంటుంది కనుక మిగిలిన గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా

కోరుతున్నాను. ఇంకొక విషయం, మా తాలూకా నాలా వెనుకబడిన ప్రాంతమైయున్నది మా తాలూకా మొత్తానికి ఖయ్యూము చెరువని ఒక్క చెరువే వున్నది. దానికి sup·ly channel వుంది. మా తాలూకాలో వండేది ఆ చెరువు క్రిందనే. దానికి సంబంధించిన channel కూడా repair చేయబడలేదు. మొన్న కలెక్టరుగారి దగ్గరికి వెడితే వెంటనే repairs చేయమన్నారు, అందువల్ల ఈ permanent schemes తీసుకొని. ముందుగా తాత్కాలికమైన schemes, అంటే supply channels, electricity తరువాత deepening of wells అని వున్నాయని చెప్తున్నారు. Deepening of wells విషయంలో ఒక చిన్న విషయం మనవిచేయదలచుకున్నాను. Deepening of wells, సమితివాళ్ళను చేయమన్నారు. Collector గారు చేయమన్నారు. Collector గారి దగ్గరకు వెడితే తీసుకోమంటారు సమితుల్లో funds లేవు. మేము పెద్దపెద్ద పనులకే మా దగ్గరనున్న డబ్బును ఉపయోగిస్తాము. మీరే సమితులే యివన్నీ తీసుకోండి అంటున్నారు. ఆ deepening of wells కు సంబంధించినటువంటి bills అన్నీ అక్కడనే వున్నాయి. కాబట్టి దానిని వెంటనే చేయవలసిందని నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్ష. వానపడిందంటే నేల తడిసినట్లు కాదు. అట్లానే యిక్కడ కోట్లకొలది రూపాయలేమో కనపడుతున్నాయి. కాని గ్రామసీమల్లో ఈ కోట్లు ఎట్లా పోతున్నాయో అర్థంకాకుండా వుంది కర్నూలుజిల్లాకు సంబంధించి నంతవరకు అక్టోబరు, నవంబరు నెలల్లో 27 లక్షల రూపాయలు కేటాయించామని చెప్పారు. జిల్లాపరిషత్తు meeting వగైరాలలో, కాని, మార్కాపూరు తాలూకా, గిద్దలూరు తాలూకాలో అదేవిధంగా ఆళ్ళగడ మెట్టతాలూకాలు చూచుకుంటే, కరువుతో బాధపడేటటువంటి ప్రాంతాలు, ఇవన్నీ చూస్తే అక్కడ ఏమీపని జరుగలేదు. డబ్బును ఖర్చు పెట్టలేదు. ఎంత ఖర్చయినది, ఈ డబ్బు ఎట్లా పోయింది ? అనేటటువంటిది ఆలోచన చేయాలి.

శ్రీ వి. బి. రాజు :—కర్నూలుజిల్లాకు 82 లక్షలు యిస్తే.

శ్రీ పి. సుబ్బయ్య :—51 లక్షలు రూపాయలు చిల్లర, మరి మీరు పొరపాటు చెప్పారెమో.

శ్రీ వి. బి. రాజు :—51 లక్షల 67 వేలు ఖర్చుపెట్టారు. వాళ్ళు sanction చేసినది 82 లక్షల రూపాయలు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇప్పుడే చెప్పారు. రు. 51 లక్షల చిల్లర అవి....

శ్రీ వి. బి. రాజు :—ఖర్చు పెట్టింది రు. 51 లక్షల 67 వేలు sanction అయినదేమో రు. 82 లక్షలు .....

శ్రీ పి. సుబ్బయ్య :—అసలు ఈ 51 లక్షలు ఎక్కడ ఖర్చుపెట్టినారు?

శ్రీ వి. బి. రాజు :—అది మీరు అడగాలి అక్కడ.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్ష, ఈ విషయం కరువు అనేటటువంటిది మనకు చాలా పెద్ద సమస్య. ప్రజా సమస్య. దీనిని ఎంతో పెద్ద ఎత్తున ప్రభుత్వం పోరాడితే

తప్ప పరిష్కారం చేయలేనటువంటి వ్యవహారం యిది. రెండు మూడు మాసాల్లో మనకు పెరిగినటువంటి prices ను తీసుకున్నట్లయితే అంటే ఆహార పదార్థాలు, ఆయిల్స్ విషయంలో చూసుకుంటే అవి 30 to 40 percent వాటి ధర పెరిగింది. మరి మన procurement policy తీసుకున్నట్లయితే చాలా అధ్వాన్నంగా వుంది, ఆధ్యక్ష. పోయినసారి మనం చేయవలసింది 5½ లక్షల టన్నులు. మనం reach అయిన target ఎంత? 3⅛ lakhs tons. ఈ సంవత్సరం.....

శ్రీ వి. బి. రాజు :—ఏమిటి? ప్రొక్యూర్ మెంటా?

శ్రీ పి. సుబ్బయ్య :—ఇంకెంత?

శ్రీ వి. బి. రాజు :—అయ్యయ్యో, ఆబద్ధాలాడుతున్నారు.....

శ్రీ పి. సుబ్బయ్య :—రూ. 3⅛ లక్షల టన్నులు మాత్రమే, చూసుకోండి. కావాలంటే.....

శ్రీ వి. బి. రాజు :—3 లక్షల 30 వేల టన్నులు బినం export చేసినాము.

శ్రీ పి సుబ్బయ్య :—అది కాదండీ. మనం అప్పటికీ export చేయగా మన target ఎంతంటే 5½ లక్షల టన్నులు. మనం. ....

శ్రీ వి. బి. రాజు :—మనం procure చేసింది 6½ లక్షల టన్నులు పైన. బయటికి పంపించింది 3 లక్షల 30 వేల టన్నులు.

శ్రీ పి. సుబ్బయ్య :—కాని ఈ సంవత్సరం మనం 3⅛ లక్షల టన్నులు procure చేయాలనుకుంటున్నాం.

శ్రీ వి. బి. రాజు :—కాదు కాదు వచ్చే సంవత్సరం.

శ్రీ పి. సుబ్బయ్య :—అదే రూ. 3⅛ లక్షలు మనం procure చేయాలనుకుంటున్నాం. కాని అది చాలా తక్కువైంది. మనకు సెప్టెంబరు, అక్టోబరు మాసాలు లీన్ (lien) మాసాలున్నాయి. ఆదీకాక చాలా చెరువులక్రింద చాలా పంట దెబ్బతిన్నది. అట్లాంటప్పుడు 3⅛ లక్షల టన్నులే మనం procure చేసినట్లయితే లీన్ మాసాల్లో వచ్చేటటువంటి ఆహారపదార్థాల కరువును మనం ఎట్లా ఎదుర్కొన గలం. Rising prices ను మనం ఎట్లా ఆరికట్టగలమో అర్థం కావడం లేదు. అదొక వ్యవహారం. రెండవదేమిటంటే కరువు విషయంలో కుప్పతిప్పలుగా డబ్బు ఖర్చుపెట్టాలనివున్నారు. కాని machinery గురించి ఆలోచన చేశారా? మీకు మెషనరీ ఏది? బక్కచిక్కిన మనిషికి పలావు మొదలైన ఆహారములన్నీ ఒక్క రోజున పెడ తానంటే అతడు తారుమారై పోతాడన్నమాట. ఆ పరిస్థితిలో వున్నది. నీవు మెషనరీకి తగినట్లుగానే డబ్బు ఖర్చుపెట్టాలనేటటువంటి పరిస్థితి యిప్పుడు లేదు కాబట్టి మెషినరీ పెంచాలి. డబ్బును ఖర్చుపెట్టదలచుకున్నప్పుడు ఇది న్యాయమైనటువంటి పద్ధతి, పరిస్థితి కాదు పోతే fodder and seed grains కు మనం ఈ రెండవ కారు చెరువులక్రింద వేసుకోవాలి, రైతులకు fodder కు విత్తనాలకు వ్యక్తిగత

loans తప్పనిసరిగా యివ్వాలి. ఆ యిద్దరికి సంతకాలు పెడితే యిస్తామన్నదికూడా వున్నది. దయచేసి దానిని రద్దు చేయండి. ఇచ్చేది 4 వందలో 2 వందలో మాకు వందలో యివ్వదలుచుకున్నది ప్యక్తిగత హామీ కావాలి అంటూ, మళ్లీ యిద్దరు హామీ యివ్వడం ఎందుకువచ్చిందో నాకు అర్థం కావడంలేదు. అక్కడనే మళ్ళా మీరు పెట్టినటువంటి scheme కు ప్రతిఘాతం కలుగుతోంది. తరువాత drinking water విషయం తీసుకుంటే సిద్దిపేట తాలూకాలో సిద్దిపేట గ్రామానికి ఈరోజుకూడా water లేక అచ్చట ప్రజానీకం అనేకవిధాలుగా నకనకలాడుతూ వుంది. అదేవిధంగా గిద్దలూరు, మార్కాపురం తాలూకాలలో కొన్ని కొన్ని ప్రాంతాలలో నీరులేకుండా అవస్థపడుతున్నటువంటి పరిస్థితులున్నై. Rigs పంపించారు. అవి పెట్టడం కరువు యొక్క ఈ ప్రజాసమస్యల శాశ్వత పరిష్కార మార్గమే. అయితే తాత్కాలిక పనులకు మనం వచ్చిన డబ్బును ఖర్చు పెడుతూన్నప్పుడే ఒకవైపున శాశ్వత పరిష్కారాన్నికూడా మనం దృష్టిలో వుంచుకొని అవి చేయాలి. మీరు మన రాష్ట్రాన్ని మూడు zones గా విభజించినారు. Chronicaliy drought affected areas, drought affected areas, adverse seasonal condi ions తో బాధపడే టటువంటి ప్రాంతాలు అని మూడు ప్రాంతాలుగా మీరు విభజించుకొని డబ్బును ఆ మేరకు ఖర్చుపెడితే లేదాలేకుండా మీరు కరువుప్రాంతాలకు న్యాయం చేస్తున్నారా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. అట్లా కాకుండా మీరు చేసినటువంటి పని అంత న్యాయంగా చేసినటువంటి పని కాదని, అందరికీ అంటే లిస్నవాడికి, ఒకపూట తిన్నవాడికి అసలు తిననివాడికి, లేనివాడికి చేసినట్లవుతుంది. ఇది కరువును కరువుగా చూసేటటు వంటి న్యాయదృష్టికాదు అని, నేను మనవిచేస్తున్నాను. ఈ కరువు సందర్భంలో ఒకటి చెప్పాలి. అమెరికన్ wheat మనకు ఎంతో వస్తున్నది. అది ఎన్నో లక్షల విలువగల wheat. ఇది ఎవరిచేతికి వస్తుంది? ఎట్లా ఖర్చు పెడుతున్నారు. అప్పుడు గ్రామసీమల్లో దుబారాగా వందలు, వేల బస్తాలన్నీ పోతున్నాయి. వాళ్ళు యిచ్చినందుకు సంతోషమే. కాని ఆ గోధుమలన్నీ సక్రమంగా కరువు నివారణ పరిస్థితులదృష్ట్యా Red cross society కో లేకుంటే ప్రభుత్వం appointed చేసినటువంటి ఒక కమిటీ ద్వారానో ఖర్చుపెట్టినట్లయితే ఏ ప్రాంతాలలో కరువున్నదో, ఏ ప్రాంతాలలో వారికీ వాటిని అందజేయాలనో వారికి యివ్వడానికి వీలుగా వుంటుంది. లేకపోతే మీకు అమెరికన్ peace corp వారికి సహాయం చేసినట్లుగా అవుతుంది. లేదా అమెరికన్ వాలంటీర్లకు సహాయం చేసినట్లవుతుంది. అది కరువు పరిష్కారంచేసే మార్గంకాదు. మీరు ఈ దేశాన్ని అమెరికన్ గోధుమలకు అమ్ముడుపెట్టేటట్లుగా, అమెరికావాళ్ళయొక్క పేరుప్రతిష్టలు పెంచినవాళ్ళుగా అవుతారు వాళ్ళు యిచ్చినదానికి మనం అభినందనలు తెలియజేయపలసినదేకాని, వాటిని ఖర్చుపెట్టేటటువంటి ఒక సక్రమమైనటువంటి పద్ధతిని ప్రభుత్వం ఆలోచన చేయాలి. అట్లాకాకుండా అదంతా కూడా ఖర్చయినట్లయితే అది చాలా అన్యాయానికి దారితీస్తుందని, అందువల్ల ఈ కరువునుగురించి తీవ్రంగా ఆలోచనచేసి మరి relief works అయితేనేమి, procurement విషయంలో అయితేనేమి, తరువాత fodder, seed grains విషయంలో నైతేనేమి, loans విషయంలోనైతేనేమి ఆలోచించి చేయాలి. ఇంకొకటి consequential గా మీరు వెంటనే remission యిస్తూ తరువాత subsidy బాపులున్నాయి. 66–67, 67–68 సంవత్సరాలలో సబ్సిడీబాపులను త్రగ్వించినటువంటి రైతాంగానికి

యిచ్చిన సబ్సిడీలను ఆయా పంచాయితీసమితులు వసూలుచేయడానికి పూనుకుంటున్నాయి. అట్లానే రాష్ట్రం మొత్తంగా వున్నాయి. ఒకవంక ఏమో అభివృద్ధి కావాలంటారు. ఎక్కువ పండించాలంటారు. రెండవవైపున పండించేటటువంటి రైతాంగాలపైన పెనాల్టీలు వేసి వాళ్ళను పండించకుండా చేయాలని అభివృద్ధికి వ్యతిరేకంగా వ్యవహరించాలని మీ వుద్దేశ్యం. కాబట్టి వెంటనే మీకు ఆ penalities అన్నీ రద్దుచేసి మీయొక్క చిత్తశుద్ధిని మీరు ప్రకటించాలని నేను కోర్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ:—అధ్యక్ష, విశాఖపట్నం జిల్లాలో 1964-65, 66-67, 67-68 వ సంవత్సరాలలో వరుసగా ప్రతి సంవత్సరంకూడా పంటలు పూర్తిగా పోతున్నాయి. అంతేకాకుండా యింతవరకూ కరువుతో బాధపడుతున్న ప్రజలు ఈ సంవత్సరం, మొన్న గతించిన సంవత్సరంకూడా పూర్తిగా పంటలు పోయినాయి. అది మన రెవిన్యూమంత్రిగారుకూడా చాలావరకు చూశారు. అందుచేతనే స్వయంగా విశాఖపట్టణం జిల్లాలో కరువు పనులగురించి ఒక కోటి 55 లక్షల రూపాయలు కేటాయించారని చెప్పారు. చాలా సంతోషమైన విషయం ఈ కేటాయించిన డబ్బు సక్రమంగా ప్రజలకు సంబంధించిన కార్యకలాపాలకు వినియోగించడం జరుగుతుందో లేదో అనే విషయంమాత్రం ఒకసారి ప్రభుత్వంవారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మొన్ననె గత నెల ప్రతి రైతుకు రెండు వందల రూపాయలచొప్పున యిస్తామని చెప్పారు, కాని అక్కడి తాలూకాలలో తహశీల్దారులు మాత్రం రైతులకు సక్రమంగా చెల్లించినట్లు ఎక్కడా కనపడడంలేదు. అయినా ఆ రెండువందల రూపాయలూ యిచ్చిన వెంటనే అప్పటికప్పుడే రైతుకు సాధకబాధకాలు పెరగడంవల్ల అక్కడికక్కడే ఖర్చయిపోతున్నాయి. పోనీ అది పోనివ్వండి. 5 వందల రూపాయలచొప్పున బావులు త్రవ్వించుకోడానికి సన్నకారు రైతులకు యిస్తామని చెప్తున్నారు. ఏదైనా సరే 4, 5 ఎకరాలు గల సన్నకారు రైతులకు ఇది లాభిస్తుందా చేదా, దీనివలన ఏమైనాగాని రైతులకు బెనిఫిట్ ఉంటుందా అని నాకు ఒక భయము వేస్తుంది. ఎందుకంటె, దీనివల్ల, ఏ కార్యాలు కూడా జరగవు అని నా అభిప్రాయము. అయితే దీనికి ఏమిటి ఒక సక్రమమైన మార్గం ఉన్నదా అంటే ఉన్నది, లేకపోలేదు. ఇది ఎట్లా జరగాలంటే, ప్రతి తాలూకాలో కూడా ఇరిగేషన్ సోర్సస్ ఉన్నాయి: చిన్న చిన్న నదులు, చిన్న చిన్న గడ్డలు ఉన్నాయి. ఆవి పృథగా పోతున్నాయి. ఏదో వర్షాలు సకాలంలో పడకపోయినా, ఎప్పుడైనా పడితేనరె —గత నెలలో పడినాయి, ఏదో తుఫాను వస్తుందని భయపడ్డారు. కాని ఏమి దరిద్రము ఏమిటో గాలి అయినా రావడంలేదు. మామూలుగా పాయి నాంపేట, ఇచ్ఛాపురం కొట్టుకొనిపోయింది. విశాఖపట్నం జిల్లాలో మాత్రం ఏమీ వర్షాలు రాలేదు. అది అందరికీ తెలుసు. నా మిత్రులు ఒక సలహా ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వమేకాదు —వాళ్ళు కూడా మొలకలు మొలిపించారనుకోండి. భగవంతునిపల్ల వృక్షాలు పుట్టాయి. దాని మూలాన, సామాన్యంగా ఎక్కడైతే వృక్షాలు ఉంటాయో అక్కడ వర్షాలు పడతాయని పెద్దలు చెప్పుకొనేవారు. గ్రామ ప్రాంతాలలో పూర్వపు వీధి నాటకాలలో బొమ్మలాటలు ఆడిన దగ్గర వర్షాలు పడతాయని కూడా నమ్మకం ఉన్నది. ఇప్పుడు పోయినాయి

అవన్నీ. లలిత కళలు, నాటకాలు, నృత్యాలు, ఇవే జరుగుతున్నాయి. అట్లాగే మనకు ఉండేటటువంటి వృక్షాలు, అడవులు అన్నీ మొత్తం సంపూర్ణంగా మనము పాడుచేస్తున్నాము. ఈ వర్షాలు దానివల్ల పడలేదేమో అని నేను అభిప్రాయపడుతున్నాను. అయితే ఒకటి మాత్రం ఉన్నది. శాశ్వత కరువు నివారణ పథకాలు కావాలంటే ఈ చిన్న చిన్న ఖర్చులు పెట్టుకొనేదాకాకంటే కనీసం 60, 70 లక్షలు రూపాయలు స్కీమ్సు ఏవైనా, ఇప్పుడు గోదావరి, పోలవరం దగ్గర బ్యారేజ్ కడితే, ఈ విశాఖపట్నం జిల్లాకేకాదు. ఇవతల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మెరక ప్రాంతాలకు కూడా నీటి సరఫరా అవుతుంది. కొన్ని లక్షలు ఎకరాలు మనం సాగించుకోవచ్చు. 36 కోట్లు రూపాయలతో కొన్ని లక్షలు సాగుకు వస్తుంది. కొన్నిలక్షలు జనాభా జీవించగలుగుతారు. ఇండస్ట్రీస్‌లో 10 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టామనుకోండి, ఏదో 10 మందో 15 మందో బ్రతుకుతారు. ఈనాడు విశాఖపట్నం ఇండస్ట్రియల్ ఏరియా అని ఒక పెద్ద చరిత్ర క్రింద చెప్పుకొంటున్నాము. కాని ఇండస్ట్రియల్ ఏరియాలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండే విద్యార్థులు గాని లేబర్‌గాని ఎవరైనా జీవిస్తున్నారా అంటే లేదు. ఏ కేరళనుంచో, మహారాష్ట్రనుంచో వస్తున్నారు గాని, విశాఖపట్నంలో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు అవుతూంటే విశాఖపట్నం జిల్లా ప్రజలకు ఏమైనా లాభం ఉన్నదా అంటే లేదు. కాబట్టి దయచేసి ఇరిగేషన్ పనులు పట్టుకోండి. ఈ చిన్న చిన్న బావులు త్రవ్వితే, 30 అడుగులు త్రవ్వారు, నూరు అడుగులు త్రవ్వారు, నీరు పడలేదు. అందుకని అక్కడ ఏమి చేయాలి. అందుకని అనవసరంగా పోతున్న గడలను నిలబెట్టండి. కట్టడాలు కట్టండి. పెద్ద కట్టడాలు అక్కరలేదు. చిన్న కట్టడాలు కట్టండి. ఆ గడ్డల నీళ్లు పొలాలకు ఈనాడు కాకపోయినా, వచ్చే సంవత్సరానికి కాదు, ఆపైన వచ్చే సంవత్సరానికి కానివ్వండి, కరువులు రాకుండా చేయడానికి అటువంటి గట్టి పథకాలు వేయండి. ఇంకొకటి, యలమంచిలి తాలూకాలో తాండవ నది అనాదినుండి కొలిమేర అనే గ్రామంలో ఉన్నది. దాని పథకము మామూలుగా 11 లక్షల ఎస్టిమేట్‌తో తయారై గవర్నమెంటుకు వచ్చింది. దానిక్రింద ఆయకట్టు, మొత్తము 36 వేలు ఎకరాలు పండుతుంది, ఇవతల తుని తాలూకాలో పండుతుంది. యలమంచిలిలో 64 గ్రామాలలో పండుతుంది. అంతేకాదు, విజయనగరం తాలూకాలో చంపావతి నది ఉన్నది.

చైర్మన్ (శ్రీమతి రమా కుమారి దేవి) :—టైము అయిపోయింది, కూర్చోండి.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—మమ్ములను కోరంకోసం పిలిచినట్లు ఉన్నదేగాని, ఈ డ్రాట్ కండీషన్స్ గురించి మాట్లాడి అవి మీ దృష్టికి తీసుకురావడానికి ఏర్పాటు చేసినటువంటి సమావేశము మాత్రము కాదు అని నేను అభిప్రాయపడుచున్నాను.

శ్రీ వి. బి. రాజు :—నేను మాట్లాడవలసిన అవసరం లేకపోతే వారు మాట్లాడవచ్చును.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—మీరు మాట్లాడనవసరం లేదని నేను అనడం లేదు. మా సూచన కూడా తీసుకొని మీరు క్లైరి చెప్పాలి అని, మమ్ములను

మాట్లాడనివ్వకుండా మీరు రిప్లై చెప్పితే, మాకు అనుమానం వచ్చిన ప్రతి మాటకు మాటకు మేము అడుగుతాము, వాటన్నిటికి మీరు సమాధానం చెప్పాలి.

డా॥ టి. ఎస్. మూర్తి :—మైము కొంచెము ఎక్స్‌టెండ్ చేయండి.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్ష, ఇప్పుడు ఈ కరువు ప్రాంతాన్ని గురించి మాట్లాడాలంటె, ఎప్పుడు చూసినా ఈ సర్కారు జిల్లాలలో అంతా బాగానే ఉన్నది. అనేటటువంటి అభిప్రాయంతో ప్రారంభం చేస్తూ ఉంటారు. సర్కారు జిల్లాలు అంటే అక్కడ ఉన్న పరిస్థితి ఎట్లా ఉన్నదంటె, ఇంటి పేరు కస్తూరివారుగారి ఇంటిలో ఏదో వాసన ఆన్నట్లుగా అక్కడ పరిస్థితి ఉన్నది. ముఖ్యంగా, అధ్యక్ష, సర్కారు జిల్లాలలో, శ్రీకాకుళం జిల్లానుంచి నెల్లూరువరకు ఉన్నటువంటి అనేక తాలూకాలలో, మాగాణి ఉన్నటువంటి తాలూకాలలో మెట్ట ప్రాంతాలు ఉన్నాయి. మరి ఈ మెట్ట ప్రాంతాలలో, మాగాణి తాలూకాలలో డెల్టా చివర ఉన్న ప్రాంతాలలో ఎంత భూమి సాగులోకి రాలేదు అనేటటువంటి విషయం మంత్రిగారి దగ్గర వివరాలు ఉన్నాయా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. బందరు తాలూకాలో ఈ drought వల్ల కాలవల చివర ఉండేటటువంటి ప్రాంతాలలో నాటు పడలేదు. అంటే దాదాపు 10 వేలు ఎకరాలు ఒక బందరు తాలూకాలోనే ఉన్నట్లు అక్కడ రివిన్యూ అధికారులు చెప్పారు. ఇది అనధికారులు వేసినటువంటి అంచనా కాదు. అధికారులు వేసినటువంటి అంచనా. ఈ విధంగా, సర్కారు జిల్లాలలో ఎన్ని వేల ఎకరాలలో భూమి సాగులోకి రాలేదో ప్రభుత్వము ఈ రోజువరకు ప్రకటించలేదు. కారణము ఏమైనా, కరువు పనులు ఎప్పే అవి అక్కడక్కడ చేస్తున్నారు, కాని సర్కారు జిల్లాలలో కూడా బాగా వరి పండేటటువంటి ప్రాంతాలలో కూడా ప్రజలు అక్కడ బియ్యం కొనుక్కొంటారు—ఎక్కడ బియ్యంలేదు, ఎక్కడ చౌక డిపోలు పెట్టాలి అనేటటువంటి ఆలోచన కూడా ప్రభుత్వానికి లేకుండా ఉన్నది. మంత్రిగారు, వారు ఇచ్చినటువంటి statement లో అక్కడక్కడ చేసినామని చెప్పుతున్నారు. ముఖ్యంగా మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానంలో సర్కారు జిల్లాలలో కరువు లేదనేటటువంటి అభిప్రాయానికి వచ్చినట్లు ఉన్నది. ఎందుకంటె, డెల్టా తాలూకాలలో Relief works ఒకటి కూడా చేయలేదు.

శ్రీ వి. బి. రాజు :—అసలు ఇచ్చిందే సర్కారు జిల్లాలలో శ్రీకాకుళం, విశాఖపట్నం. East Godavari, West Godavari.

శ్రీ బి. నిరంజనరావు :—ఇప్పుడు సర్కారు జిల్లాలు అంటె. సర్కారు జిల్లాలలో ఉన్నటువంటి మెట్ట తాలూకాలలో అక్కడ ఉన్నటువంటి మెట్ట పైర్లు ఏ విధంగా దెబ్బతిన్నది, కాలవల చివర ఉన్నటువంటి భూములు ఎంత సాగుకు రాలేదు. దానికి తోడుగా అసలు వర్షాలు లేక, ఇటీవల వర్షాలు పడి ఏదో కొద్దో గొప్పో ఊడ్చుకొంటె అదంతా కూడా పోయింది. ఎక్కడైనా ఇతర ప్రాంతాలలో వర్షాలు లేక వారు పెట్టుబడి అయినా పెట్టలేదు గాని సర్కారు జిల్లాలలో, అందులోను డెల్టా తాలూకాలలో పచ్చేటటువంటి దెబ్బ ఏమిటంటె వారు ముందు పెట్టుబడి పెట్టడం ఆ పెట్టింది కాస్తా కూడా చివరకు వచ్చేటప్పటికి దక్కకుండా పోవడం జరుగుతుంది. అందువల్ల మంత్రిగారు ముఖ్యంగా ఈ డెల్టా తాలూకాలలో ఏమి చేశారో వారి రిప్లైలో

తప్పకుండా చెప్పాలని. వారి దృష్టి కేవలం ఒకరియీదనే పడకుండా అందరినీ చూడాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకయ్య :—అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో పెద్దగా కరువు ప్రాంతాలు కానప్పటికి ఈ సంవత్సరం పైరులు పడినప్పటికి పైరులు అభివృద్ధికి రావడానికి నిరోధకంగా పడ్డప్పటికీ చాలా బాధలతో ఉన్న రైతాంగానికి కొద్దో గొప్పో సహాయం చేయాలని ప్రభుత్వము కొన్ని కొన్ని సహాయాలు చేసింది. కాని మా దగ్గర, కరువు చాలా భయంకరంగా వచ్చింది. మొదట్లో వచ్చిన తరువాత పైరులు వేసుకోవాలని రైతులు ఆలోచనలో ఉన్నప్పుడు సకాలంలో వర్షాలు లేక పైరులు వేసుకోలేక ఏదో చిట్టచివరకు వర్షాలు వచ్చి కొన్ని పైరులు మాత్రం వేసుకొన్నారు. అక్కడక్కడ చెరువులలో చాలీ చాలని నీరు వచ్చింది. మా ప్రాంతాలు మెట్ట ప్రాంతాలు. మెట్ట ప్రాంతాలలో సకాలంలో వర్షాలు ఉండినా గాని, అక్కడ ఉన్న పునాస పంటలు కానివ్వండి, లేక పైరు పంటలు గానివ్వండి వర్షాలు సకాలంగా ఉంటేనే తప్ప అక్కడ పంటలు ఎక్కువగా పండే అవకాశం ఉండదు. కోస్టల్ జిల్లాలలో ఎపుడయినా గాలివర్షం పస్తే మాకు చివరలోకూడ ఆ వర్షాలు కొద్ది కొద్దిగా వస్తూ ఉంటాయి. ఈ సంవత్సరం మొన్న వచ్చిన గాలివర్షంవల్ల మేము బాగా జొన్న పండుతుందని ఆశించిన పంట అంతా చెడిపోయింది. ఆ వర్షాలు మాకు పెద్ద చెరుపు చేసినవి; ఆ కార్తిలో వర్షం పడినందున ఒక్క రోజులో జొన్నపంట ఎర్రపడింది. రెండు మాసాలకు కరువు పనులు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో కొన్ని పనులు అక్కడ ఇవ్వటం జరిగింది. అయితే అక్కడి లేబరు పనిలేక, వరికోతలకు కృష్ణాజిల్లా ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలకు పోయినపుడు యీ పనులు ఇచ్చారు. వారు అక్కడ కోతలు కోసి ఇక్కడకు రాగానే "నవంబరులో యీ పనులు చేసుకొనే పరిస్థితిలో లేము" అని కలెక్టరు అనేటప్పటికి అందరం ఆశ్చర్యపోయాము. మనం ఆ జిల్లాకు ఫండ్స్ ఎలాట్ చేశాము. నవంబరు వరకు ఖర్చుకాకపోయినప్పటికీ తర్వాతకూడ ఆ పనులు తీసుకొని అక్కడ ఆ డబ్బు ఉపయోగపడేటట్లు చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మధిరలో మంచినీటికొరకు బావులు యెంత లోతు త్రవ్వినా ఇంకా లోతు పోతున్నదేగాని నీరులేదు. ఆక్కడ ప్రజలకు యీ సంవత్సరం అసలు త్రాగటానికి మంచినీరు దొరుకుతుందా, లేదా, అనే ఆవేదన ఉన్నది. అందుచేత రిగ్‌లను మంచినీటి పొకర్యాలకుకూడ ఉపయోగిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—అధ్యక్ష మహాశయా, ఈ కరువు పనులు జిల్లాల వారీగా అక్కడ ఉన్న కరువు బాధితుల సంఖ్యాబలాన్ని బట్టి డబ్బు మంజూరుచేసి అక్కడి ప్రజల కష్టాలు తీర్చటము కొరకు ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నదా, లేదా, దఫదఫాలుగా హైదరాబాదు వచ్చి రెవిన్యూమంత్రిగారిని ముఖ్యమంత్రిగారిని కలిసి రిప్రజెంట్ చేసుకొన్నవారి జిల్లాలకే ఎక్కువ కోటా పెడుతున్నదా —అన్నది మాకు అర్థం కావటంలేదు. మా జిల్లాకు 47 లక్షల రూపాయలు కరువు గ్రాంటు ఇచ్చినట్లు మంత్రిగారు చెప్పారు. అది చాలా బాధకరమైన విషయము,

శ్రీ వి. బి. రాజు :—మీ జిల్లాకు 59 లక్షలు ఇస్తే 47.9 లక్షలు ఖర్చు పెట్టారు.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—ఖర్చుపెట్టకపోవటానికి పనులు లేక ఆంటారా? జనం లేక ఆంటారా పనిచేయటానికి —ఏమిటి కారణం?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు ఆలస్యంగా డబ్బు పంపించి పనులు తొందరగా చేయమనటంవల్ల పని కాకుండా డబ్బు మిగులుతున్నది.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—మా జిల్లాలో 7 తాలూకాలలో పూర్తిగా పంటలు పోయి మంచినీరు లేక, పశువులకు గడ్డిలేక రైతాంగానికి సంబడటానికి నీడలేని పరిస్థితులు ఉన్నట్లు రెవిన్యూమంత్రిగారు వచ్చి చూశారు. అటువంటి పరిస్థితిలో 47 లక్షలు మాత్రమే ఎందుకు ఖర్చుపెట్టావు, ఎక్కువ ఎందుకు ఖర్చుపెట్టలేదని యీ ప్రభుత్వం కలెక్టరును ఎందుకు అడగలేదు? 7 లక్షల జనాభా ఆక్కడ నిలబడటానికి నీడలేక యెన్నో బాధలు పడుతున్నప్పుడు, యెన్నో గ్రామాలనుండి జనాభా డెల్టా ప్రాంతాలకు పోయి జీవిస్తున్న పరిస్థితిలో 59 లక్షలు ఇస్తే 47 లక్షలే ఎందుకు ఖర్చుపెట్టావు, మిగతా లక్షలు ఏమి చేశావు. ఇంకా ఎంత డబ్బు కావాలి—అని అడగవలసిన బాధ్యత తీసుకోవలసిన ప్రభుత్వం ఎందుకు ఏ విధంగా వ్యవహరిస్తున్నదో అర్థంకావడంలేదు. మా జిల్లా కలెక్టరుగారు, జిల్లా రెవెన్యూ ఆఫీసరుగారు చాలా గట్టి ఆఫీసర్స్. అటువంటి ఆఫీసర్సును మా జిల్లాకు వేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. వారు కరువు ప్రాంతంలోని శాసనసభ్యులను పిలిచి అవసరంబట్టి ఉన్న డబ్బుబట్టి ఎదో తమాషాగా ఎడ్జస్టుమెంటు చేసి తృప్తిపరచి పంపిస్తున్నారు. ఆ డబ్బు కొంత పంచాయితీరాజ్ కంట్రోల్‌లో, కొంత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంట్రోలులో కొంత రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఇంజనీర్ కంట్రోలులో వెడుతుంది. కొంత ఇరిగేషన్ పి.డబ్ల్యు.డి. క్రింద పోతుంది. 4 శాఖలలోకి ఈ డబ్బు డిస్ట్రిబ్యూట్ చేసిన తర్వాత యీ ఇంజనీర్స్ ఆఫీసర్స్ తిరిగి వర్క్స్ మొదలు పెట్టించాలంటే పెద్ద బ్రహ్మప్రళయం అవుతున్నది. జిల్లా పరిషత్‌లో బి. వి. రాజన్ అని ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉన్నాడు. ఆయన తన ఇంటికి కంట్రాక్టర్స్‌వచ్చి ఆయన జేబులిండా డబ్బు కుక్కేవరకు ఎవరికీ ఏ వర్క్స్ ఇవ్వడు, ఎవరిని ఏ వర్క్స్‌కు పిలవడు. కలెక్టర్ గారి ఆర్డర్‌ను కూడ ఎవరు లెక్క చేయటంలేదు. కోట్ల రూపాయలు ఇస్తున్నామంటున్నారు. కాని ఆ డబ్బు అంతా గాలిలోకి వెడుతున్నది. అటువంటి అన్యాయం దుబారా జరుగుతున్నది.

శ్రీ వి. బి. రాజు :— అటువంటిది ఏదైనా ఉంటే ఒక కంప్లెయింట్ పంపించాలికదా. ఏమీ పంపించకుండా, యీ డ్రాట్ ఉపన్యాసంలో ఒక్కసారి ఆ ఆరోపణ చేస్తే ఎట్లా? ఆ ఇంజనీర్ సంగతి కంప్లెయింట్ పంపించవచ్చునుకదా.

శ్రీ ఎం. వీరరాఘవరావు :— శాసనసభలో ప్రతిపాదించాలనే ఉద్దేశ్యంతో చూలు 74 క్రింద కాల్ ఎటెన్షన్ మోషన్ ఇచ్చాను. ఇవాళ అది డిస్ ఎలా చేశామని చెప్పారు. మీరు ఇచ్చే కరువు ఫండ్స్ ఎలా దుబారా అవుతున్నదో చెబుతున్నాను. కరువు పనులకు ఎన్ని వేల రూపాయలు శాంక్షను చేసినదీ, ఆ కరువుపనులుచేసే చోట్లలో

శాంక్షను అయిన మొత్తం ఎంత అన్నది, బోర్డుమీద వ్రాసిపెట్టండి అని కలెక్టర్‌గారు ఆదేశించారు. స్పెసిఫికేషన్స్ అన్నీ వ్రాయమన్నారు. తెలుగులో ఒక రేకు బోర్డు మీద వ్రాసిపెట్టండి అని ఆదేశించారు. ఈ విధంగా అక్కడ శాంక్షన్ అయిన డబ్బు ఎంతో రైతాంగానికి తెలిసినట్లయితే, కంట్రాక్టర్స్, ఇంజనీర్స్, అక్కడ కొంతలు కొలిచే ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్ అంతా కలిసి ఆ డబ్బు తినేయకుండా కంట్రోలు అవుతుందన్న ఆశతో యీ పథకాన్ని రూపొందించి ఇంజనీర్స్‌కు సర్క్యులర్ పంపించారు. కాని ఆ జిల్లా పరిషత్‌తో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధర్మమా అని ఆ రూల్సును ఆ ఆశయాన్ని అమలు జరపకుండా చేశారు. ఇవాళ ఏ పనులకు ఎంత డబ్బు ఖర్చు పెట్టబడిందో గ్రామస్థాయిలో జనానికేకాదు; మాకు కూడ తెలియదు. మట్టికి ఎంత రేటు ఇచ్చారు. రాయి పనులకు ఎంత రేటు ఇచ్చారు, ఏ వర్క్‌కు ఎన్ని వేలు ఇచ్చారు అన్నది తెలియదు. అందుచేత ప్రభుత్వం యీ కరువు ప్రాంతాలలో ఏ వర్క్‌కు ఎన్నివేల రూపాయలు శాంక్షనుచేసిందో, ఆస్పెసిఫికేషన్స్‌అన్నీ నోటీసు బోర్డులో పెట్టించినట్లయితే ప్రభుత్వ డబ్బు దుబారా కాకుండా సద్వినియోగం అవుతుందని మనవిచేస్తున్నాను. ఆయా ప్రాంతంలో ఉన్న బీద రైతులు పేద కూలిజనం కలిసి కంట్రాక్ట్స్ చేసుకొనటానికి మా జిల్లా కలెక్టర్‌గారు కొత్త పథకం పెట్టారు. వాళ్లకి ఒక పర్యాయం చెక్ మెజర్‌మెంట్‌చేసి వారాలకి ఒక పర్యాయం బట్వాడా చేసే ఫక్కీలో పర్క్స్ పేదవారికి ఇస్తే, యీ ఆఫీసర్స్, కంట్రాక్టర్స్ చేసే మాల్ ప్రాక్టీసు కొంతవరకు తగ్గుతుందనే ఉద్దేశ్యంతో ఆ పథకాన్ని అమలుజరపమన్నారు. దానికికూడ అమలుజరపటానికి వీరు అంగీకరించలేదు. ప్రభుత్వం ఇప్పటికి 8 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టామంటున్నారు. ఈ 8 కోట్లు 11 జిల్లాలలో ఏ ఏ పనులకోసం ఎంత ఖర్చుపెట్టబడింది? మా దగ్గర ఖాబితా ఉంది. తిరిగి చెక్ మెజర్‌మెంట్ చేయించటానికి ప్రభుత్వానికో సందేహం ఎందుకు? అనుమానం ఎందుకు? — అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. గంగసుబ్బరామిరెడ్డి: — అధ్యక్ష, నాకు తెలిసినంతవరకు ఈ సంవత్సరమంత అన్యాయంగా వర్షాలు పడింది. ఎప్పుడూలేదని నేను మనవిచేస్తున్నాను. ఎప్పుడో 1948వ సంవత్సరంలో గాంధీగారు చనిపోయిన సంవత్సరంకూడా మాకు కరువు వచ్చింది. అయితేకూడా అప్పుడూ యింతరాలేదు. త్రాగేదానికి నీరులేకుండా, పైరులు పూర్తిగా పెట్టకుండా వుండేంత అన్యాయంగా లేదు. అప్పుడుకూడా నీళ్ళు చాలా నీళ్ళు త్రాగేదానికి కాని పైరులు పెట్టుకునేందుకు సరిపడ్డ నీరు వుండింది. ఏదో కొంచెం యించుమించుగా పడింది. కాని యింత అన్యాయంగా ఈ సంవత్సరం పైరులు పూర్తిగా పోయినాయి. డిశెంబరు నుంచి, కనీసం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వర్షం పడుతుందనుకున్నాం. అప్పుడూ పడలేదు. తరువాత జూలై, ఆగస్టు నెలల్లో పడుతుందనుకున్నాం. అప్పుడూ పడలేదు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలలో పడుతుందని ఆశించాం. కాని అప్పుడుకూడా అలాగనే పూర్తిగా వర్షాలులేనే పోయింది. అంటే పైరులు పూర్తిగా పెట్టనేలేదు. ఈ అక్టోబర్‌లో మాత్రం కొద్దిగా వర్షంపడ్డది. దానికి, తరికెవుండక ఏదో శ్రమపడి కొంతనాటినారు కాని ఆ పైరులు పూర్తిగా పండుతాయని కాని, పండినా అది గింజలవుతుందనే నమ్మకం మాత్రం లేకుండావుండే పరిస్థితిలో వుంది. దయచేసి రెవెన్యూ మంత్రి

గారికి పూర్తిగా ఈ అన్ని వివరాలతో కూడా ఒక letter వ్రాసినాను; మా జిల్లాలో tour చేయవలసినదని కోరినాను; వారిని. కాని వారు రాలేదు. అందుచేత దయచేసి వారు తొందరగా మా జిల్లా అంతా—మా తాలూకాలో మాత్రమేకాదు,—మా జిల్లా అంతాకూడా తిరిగిచూసి ఆవగాహన చేసుకొని, తక్షణమే చర్యలు తీసుకోవానికి ప్రయత్నంచేసి నెరవేర్చమని మాత్రం నేను వారిని ప్రార్థిస్తున్నాను. రెండవది, వారు "ఇప్పుడు కావలసినంత దుడ్డు కావలసినంత యిస్తూవున్నాము కాని అది ఖర్చుకావడం లేదని" చెప్తున్నారు. అంటే మాకేమీ అర్థం కావడంలేదు. వీళ్ళు ఎట్లా ఇచ్చారు అనేదానిని బట్టి చూస్తే నాకేమీ అర్థమవుతున్నదంటే ఏదో దాగా బోంచేసి నాయనకైనా పెట్టడమో లేదా కడుపునొప్పిగా వుండి, నాకు వద్దు ఆనేటటువంటి వాడికైనా పెట్టడమో చేసి, వీళ్లిద్దరికి చూపించి అన్నం వుందని అది మిగిలిపోయిందని చెప్పి మళ్ళీ తీసుకువచ్చి ఇక్కడ చూపించినట్లుగావుందే కాని, యిందాకా శ్రీ రాఘవయ్యగారు, శ్రీ వీరరాఘవరావుగారు చెప్పినట్లు. పనులులేవా? మనుష్యులు లేరా? ఎందుకు ఖర్చుకాకుండా పోతున్నది? అంటే దీనిని గురించి ప్రభుత్వంవారు కూడా ఆలోచన చేయవలసియున్నదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. నా మనస్సుకు తోచినంత వరకుమాత్రం చెప్తున్నాను, collector గారికి development works కు సంబంధించి మాత్రమే వారికి అధికారం ఆప్పజెప్పిదాంట్లో చాలా restriction పెట్టినారు; కాబట్టి యిది కొంచెం యిబ్బంది కలుగజేస్తున్నది. చాలా ఆలస్యంగా యివ్వడం "చాలా తొందరగా పూర్తిచేయాలనడం" వల్ల అందుకని భయపడి మనుష్యులెవరూ ఈ పనులను చేయడానికి ముందుకు రావడంలేదు. ఎక్కడైనా మంచి నీళ్ళ బావి త్రవ్వాలంటే రెండువేలు జనాభావున్న గ్రామంలోనే యివ్వాలి. "ఇప్పుడే start చేయాలి. October లోనే పూర్తిచేయాలి. లేకపోతే grant lapse అవుతుంది" అని చెప్తూండడం మేంకూడా విన్నాం. కాబట్టి యిటువంటి restriction పెట్టినందువల్ల భయపడి ఎవరూ కూడా ముందుకురాకుండా కొన్ని పనులు జరగకుండా పోయుంటారని మాత్రం నేను మనవిచేస్తున్నాను. కాబట్టి మా జిల్లాకిచ్చినది ఒక 50 లక్షలేకాదు, ఒక కోటి రూపాయలు ఒక్క మా తాలూకాలో యిచ్చినాకూడా మూర్చిలోగానే ఖర్చుపెడతామని మాత్రం నేను వారికి మనవిచెస్తున్నాను. కాబట్టి దయచెసి అటువంటి పనులు neglect చేయకుండా తొందరగా ఈ సంవత్సరంలోనే పూర్తిచెయించాలని కోరుతున్నా. ఈ సంవత్సరం ఇదివరకెన్నడూ మెమెరుగున్న తరువాత ఇటువంటి కరువు వచ్చివుండలేదు. కాబట్టి తగిన చర్యలు తీసుకొని దీనినెదుర్కోవాలి ఏదో మామూలుగా వచ్చింది, ఎసెంబ్లీలో మెంబర్లు మామూలుగా చెప్పుకుంటూ వుంటారులే అనే ధోరణిలో లేకుండా దయచేసి దీనిని వారు గమనించాలని మాత్రం నేను ప్రార్థిస్తున్నాను. మేము ఈ విషయంలో యిక్కడ మాట్లాడుకొనేదానికి కూడా ఎట్టి అవకాశం యివ్వడం లేదు. దీనికిగాను యింతదూరం మేము వచ్చేదికూడా. మాకు రోజుకు 20 రూపాయలు భత్యం. మమ్మల్ని యిక్కడ ఊరికే కూర్చోపెట్టి గమ్మున లేనిపొమ్మనేదానికంటే ఆ 20 రూపాయలు బీదవాళ్లకు రోజుకు 20 మంది ఒక్కొక్కరికి ఒక రూపాయ యిచ్చినాకూడా ఎంతో పుణ్యం. కాబట్టి ఎప్పుడైనా రేపు సభ్యుడికి ఏదైనా అవకాశం వచ్చినప్పుడైనా వాళ్ళకుండే కష్టాలను సరిగా పూర్తిగా చెప్పలేకపోయినా కొన్నైనా

సంగ్రహంగా చెప్పుకొనేదానికి, తగుమాత్రంగా, ఒక 10 నిముషాలైనా యివ్వడం మాత్రం సబబు అని మాత్రం మనవి చేస్తున్నాను. కరువు శాశ్వతంగా ఆస్పుడప్పుడు వస్తూనే వుంది. ఈ విషయమై యింతకు ముందు చాలా మిత్రులు మాట్లాడారు. నిప్పులమీద నీళ్ళు చల్లినట్లు ఏదో తాత్కాలికంగా మాత్రం కాకుండా కరువు నెదుర్కొని శాశ్వతంగా నిర్మూలించడానికి యోచన చేయాలని మాత్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అసలు మా రాయలసీమ జిల్లాలలో కరువు అనేది యిప్పటిది కాదు. దేశం పుట్టినది మొదలుకొనే కరువు అక్కడ వస్తూనే వుంది శాశ్వతంగా. మిత్రులు, శ్రీ కోన ప్రభాకరరావుగారు కూడా సర్కారు జిల్లావారే. అయినప్పటికీ కూడా పాపం వారు వారి జిల్లాగురించి ఏమీ మాట్లాడకనే మా రాయలసీమ జిల్లాల గురించి, మా కరువు పరిస్థితిగురించి ఎంతో సానుభూతితో మాట్లాడినారు. వారికి నా కృతజ్ఞతను తెల్పుతున్నాను. శాశ్వత కరువు నివారణ చేయడానికి మాత్రం డబ్బు లేదు, అందువల్ల నిలిచిపోయిందనేది వుండకూడదు. ఏమాత్రం ప్రయత్నం లేకుండా డబ్బు ఎట్లా రావాలి; ఏ విధంగానైనా శాశ్వతంగా ఈ కరువు నివారణ చేయాలంటున్నాను. కాని డబ్బు లేదు లేదంటున్నారు. మన రాష్ట్రం మన దేశానికంత ఆహార ధాన్యాలను సప్లై చేస్తూంది. కొన్ని రాష్ట్రాలలో చెరకు పండిస్తున్నారు. ఒకే ఒక రాష్ట్రంలో jute పండిస్తున్నారు. ఇంకొక రాష్ట్రంలో లవంగాలు, ఇట్లాగే ఒకో రాష్ట్రంలో ఒక్కొక్కటి పండిస్తూ వుంటారు. మన రాష్ట్రంలో ఆహార ధాన్యాలను బాగుగా పండించి యితర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. మనము మిత్రులు శ్రీ రత్నసభాపతిగారు చెప్పినారు;"మన రైతులకు control rate 8 వందలో, 9 వందలో యిస్తున్నారు. ఇదే గవర్నమెంటు యితర దేశాలనుంచి తెప్పించాలంటే 14 వందలో, 15 వందలో యిస్తున్నారు. అప్పుడు ఒక్కొక్క టన్నుకు దగ్గర దగ్గర 56 రూపాయలు వార వున్నప్పుడు, మనం 3 లక్షలో, 4 లక్షల టన్నులో ఇతర రాష్ట్రాలకు పంపించేటప్పుడు ఆ వార మనం తీసి మన రైతులకు ఒకవేళ యివ్వకపోతే యివ్వకపోయారు కాని ఆ వార డబ్బును తీసి అభివృద్ధి కార్యక్రమాలకు ఎందుకు ఉపయోగించకూడదని నేనడుగుతున్నాను. ఎందుకు ఆ డబ్బుతో నీటి సౌకర్యాలను కల్పించకూడదని మనవి చేస్తున్నాను. వాళ్లు రైతులకిచ్చే ధర మాకు యిస్తే ఊరుకుంటారా; ఏదో యిచ్చినారు చాలనుకోండి. తక్కువో చాలో చాలో ఏదో ఒకటి యిస్తూవుండారు. దానిని అంతవరకు తీసి రైతులకు మళ్ళా subsidy రూపంలో యివ్వమని నేను చెప్పడంలేదు. కాని వెంటనే ఆ difference ను తీసి ఎక్కడెక్కడో వుండే రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధికొరకు యివ్వాలని, ఖర్చు పెట్టాలనిమాత్రం మనవిచేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞత తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ రజాబ్‌అలీ (ఖమ్మం):—అధ్యక్ష, మన రాష్ట్రంలో వర్షాన్ని గురించి ఈ చర్చ జరుగుతున్న సందర్భంలో గౌరవనీయులైనటువంటి మంత్రిగారిచ్చినటువంటి వివరణల దృష్ట్యా మా ఖమ్మం జిల్లాలో ఆచరించబడుతున్న విధానాన్ని చూసినప్పుడు ఆశ్చర్యం కల్గుతుంది. మాది 10 లక్షల జనాభా వున్నటువంటి జిల్లా. ఇప్పుడే మా జిల్లాకు సంబంధించినటువంటి అక్కడున్నటువంటి భీకరమైన, కఠోరమైనటువంటి కరువు పరిస్థితులను తొలి రోజుల్లో ఎట్లా ఎదుర్కొనాము; ఏమిటి;

అనేటువంటి విషయాలన్నిటినీ శ్రీ దుగ్గినేని వెంకయ్యగారు చాలా విపరణాత్మకంగా చెప్పారు. ఇంకా ఆభివృద్ధిని strengthenచేయడానికి ప్రయత్నం చేయవలసినటువంటి అవసరం వుందని చెప్పడానికే నేను లేచాననుకోండి. ఆక్కడ ప్రవేశపెట్టి ఆచరించబడినటువంటి విధానమెలా ఉందంటే అక్కడ సత్వర సహాయ చర్యలకుగాను ముఖ్యంగా మొట్టమొదట చౌక డిపోలు చాలా అవసరమనేటువంటి దృక్పథంతో మేము అక్కడ ఆలోచించాము ఈ చౌక డిపోలను పెట్టవప్పుడే అక్కడ మొత్తం 175 దుకాణాల పెట్టమని మేము చెప్పాము. ఈ 175 దుకాణాలను ఎట్లా పెట్టారని అన్నప్పుడు 15, 15 గ్రామాలకు కలిపి ఒక్కో Centre చొప్పున Collector గారు చేసి ఆవిధంగా ఈ 175 దుకాణాలను పెట్టారు. నిజంగా దానిని గురించి కలెక్టరుగారు దగ్గర ఎప్పుడో ప్రస్తావన చేశాను. మీ ఆధికారులు visit చేసి inspection చేయడానికి అనుకూలంగా వుండేటట్లు routes ను plan చేసి వీనిని చేస్తున్నారా లేకపోతే బీదప్రజానీకానికి తిండిగింజలను వాళ్ళకిచ్చి ఈ కరువులో వాళ్ళను ఆదుకోడానికి చేస్తున్నటువంటి కార్యక్రమమా అనేటువంటిదికూడా నేను అప్పుడే Collector గారికి చెప్పాను. అయితే వారు దానివిషయమై ఏమాత్రం చర్యతీసుకోడానికి ఏమాత్రం ఆలోచించలేదు. పైగా ఒక సూచనకూడా మేము అయ్యా ఇది పంచాయితీల ప్రాతిపదికమీద యివ్వండి అని concrete గా చేశాము. మొట్టమొదట పట్వారీలు ఆజ్మాయిషీ చేస్తారని చెప్పి ఒక నిర్ణయాన్ని ప్రకటించారు. పత్రికలలోకూడా వచ్చింది. దానితరువాత ఈ గవర్నమెంటుకూడా దానిని ప్రచారంలో పెట్టింది. అది ఆరకంగాకాకుండా పంచాయితీబోర్డుల ప్రాతిపదికమీద యిచ్చారకు మీరు చేసిన grouping system ఏదైతే వుందో ఆ grouping ప్రాతిపదికమీద యిచ్చినా కనీసం బీదప్రజలు ప్రొద్దస్తమానం కష్టంచేసుకొని ఒక రూపాయి గింజలు కొనుక్కోడానికి వీలుగా వుంటుందనే ఉద్దేశ్యంతో మేము ఈ సూచనలుచేస్తే వాటిని కాలరాయడం జరిగింది. ఎట్లకేలకు ఏదోరకంగా ఆ దుకాణాలను పెట్టారు. ఆదుకాణాలలోకి వచ్చినటువంటి సరుకు పుచ్చిపోయినటువంటి సరుకు. జొన్నలు వచ్చినాయి. జొన్నలను బియ్యానికి పోటీపెట్టారు. నూరు బస్తాలు అని తీసుకుపోతే యిన్ని బస్తాలు యివి తీసుకుపోవాలనేటటువంటి ఒక పోటీ కార్యక్రమాన్ని కూడా అక్కడ ప్రవేశపెట్టారు అది ప్రవేశపెడితే ప్రవేశపెట్టారు పోనీయండి ఏదో ఒకరకంగా జరిగింది. కాని దబ్బు ఒకి దగ్గర దాఖలాచేయడం, గోదాంలోంచి గింజలు తీసుకుపోయినతరువాత transportation వగైరాలను కలిపి చూసుకుంటే 110 పైసలదాకా బియ్యమున్నూ, మరి 75, 85 పైసలదాకా జొన్నలు ఒక్కొక్క K. G. చొప్పున పడడం అనేది జరిగింది. ఇక్కడ మేము గమనించవలసినటువంటి ఈ బియ్యమైనా ఏవో కరువులో తినవలసినటువంటి బియ్యమేననుకోండి. ఆబియ్యపు బస్తాలు open చేసి చూస్తే ఒక్క బస్తాలో యింతంత పొడుగు యినుపమేకులు, యినుపరేకులు కన్పించాయి. యిట్టాంటి ఎన్నికూడా వ్యాపారులు చేశారు. ప్రభుత్వ గోదాములలో, గిడ్డంగులలో వుండేటటువంటి ప్రభుత్వోద్యోగులకు weight చూపించడానికి ఎవరైనా వ్యాపారులు చేశారా ఇవన్నీ తీసికెళ్ళి ఒక గ్రామంలో పెట్టి అక్కడి తహశీల్దారుగారి దృష్టికికూడా తీసుకువెళ్ళాము. ఆ బస్తాలను అక్కడవే open చేసి చూసుకోడానికి వీలులేదు. గవర్నమెంటు యీవేళ వీటినన్నిటినీ ఎట్లా recognise చేస్తోందీ అని అంటే వాటిని ఆగ్రామాలకు పోయినతరువాత అక్కడ open

చేసుకొని అగింజలు కొలిచేటప్పుడు లేక తూచేటప్పుడు యిట్లాంటి వాట్లిలో ఆసందర్భాలలో బయల్పడేటటువంటి అవకతవకలు ఇలాంటివి చాలా వున్నాయని మనవిచేస్తున్నాను ఒక క్వింటాల్‌లో ఐదారు కిలోగ్రాముల ఇనప ముక్కలు వచ్చినప్పుడు కలెక్టరుకు చెప్పినా, డెప్యూటి కలెక్టరుకు చెప్పినాకూడా పరిష్కార మార్గం లేదు. జిల్లా ఫుడ్ అధికారులకు చెప్పినా యీ విషయాలను వారెవ్వరూ పట్టించుకో లేదు. ఖమ్మం జిల్లాలో అంత కరువు వచ్చినప్పటికీ గోళ్లపాడు ఆనకట్ట క్రింద సకాలానికి నాట్లు వేయడం జరిగింది. దానిక్రింద 600 ఎకరాల సెటిల్డ్ ఆయకట్టు వుంది. ఇది కాకతీయులనాటి పరిపాలనా కాలంలో తీర్మానం చేసిన ఆయకట్టు. ఖమ్మం చుట్టూ ఒక మూడు మైళ్ళ దూరంలో ఒక కాలవ ప్రవహిస్తూ వుంటుంది. అది ఖమ్మం ఊరిలో నుంచి కూడా పోతూ వుంటుంది. నేషనల్ హైవే దానికి క్రాస్ చెసి పెడుతుంది కాబట్టి ఆవతలకు కూడా వెళ్లే కాలవ అది. దానికి విపరీతంగా సిల్ట్ పెరిగిపోయింది. కనీసం మెయింటెనెన్స్ చేసే దిక్కు లేదు. ఆ కాలవ మెయింటెనెన్స్ కోసం 75 వేల రూపాయలు కాంగ్రెసుకు ఏజెంటుగా వ్యవహరిస్తున్న ఒక ముఖ్య కార్యకర్తకు యివ్వడం జరిగింది. ఆ కాంగ్రెసు కార్యకర్త ఆ పని చేసినా చేయక పోయినా ఆసిసైంటు యింజనీరుగారు కాస్త హై రేటు కూడా వేసి డబ్బు వారికి ముట్టజెప్పుతూ వుంటారు. కాలవకు మెయింటెనెన్స్ ఏ మాత్రం కూడా జరగడం లేదు. ఖమ్మమునకు అనుకొనివున్న మానేటి ఆనకట్ట గతి చెప్పడానికి వీలులేని స్థితిలో వున్నది. గౌరవ మంత్రిగారు చెప్పిన పద్ధతిలో సిల్టు పేరుకొనిమాత్రం పారకానికి అంతరాయం కలగడం లేదు. తెలంగాణా ప్రాంతములో ఒక కుంట క్రింద 14 ఎకరాలు వుండేది యీ వేళ 25 ఎకరాలు సాగు అవుతోంది. సిల్టు పేరుకొని కుంటలలో కెపాసిటీ తగ్గి వాటర్ తక్కువ అయినందువల్ల యిట్లా పెరిగిందంటారా లేదు. 30 సం. ల యివతల సీటిని సద్వినియోగం చేసుకోడానికి ఆధునిక పద్ధతుల ద్వారా కాలవలు వేసుకొని సెటిల్డ్ ఆయకట్టుకు మించిన దానిలో సాగుచేసుకోవడం చూస్తున్నాము తప్ప సిల్టు పేరుకొని కుంటలలోకి వచ్చిన తరువాత వాటర్ కెపాసిటీని తగ్గించే పద్ధతి నాకు ఎక్కడా కనుపించలేదు. అదేరకంగా యీ గోళ్ళపాడు ఆనకట్ట క్రింద కూడా 600 ఎకరాలు సెటిల్డ్ ఆయకట్టు వుంటే 1,200 ఎకరాల ఆయకట్టు కుషిహాల్ తరి పేరుతో జరుగుతోంది. ఒకవేళ గవర్నమెంటు రికార్డులలో ఆది వుండకపోతే తత్సంబంధీకులైన అధికారుల ప్రొద్, కరణంగారి ప్రొద్ అవుతుంది. ఖమ్మం మెట్టు హిల్ బంగళాలో వుంది చూచినట్లయితే తెలుస్తుంది. నేను మంత్రిగారిని కోరుతున్నాను—ఇంత పెద్ద ప్రొద్ జరుగుతున్నది. కుంటల క్రింద పెరుగుతున్న ఆయకట్టుల క్రింద పెరుగుతున్న భూములకు ఇట్టా సిల్టు ఎక్కువ పేరినందువల్ల దాని మెయింటెనెన్సు క్రింద గవర్నమెంటువారు చాలా ధండుగ ఖర్చు చేస్తున్నారు.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్ష, ఫామిన్ మూడు రకాలుగా వున్నది. ఒకటి ఫామిన్, రెండు అడ్వర్స్ సీజనల్ కండిషన్సు మూడు క్రానిక్ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్. రాయలసీమలో చిత్తూరుజిల్లాలో పడమట తాలూకాలు డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్. ఈ జిల్లాలో దాదాపు 36 లక్షల రూపాయలు ఖర్చుచేశామని మంత్రిగారు

చెబుతున్నారు. ఆ ప్రాంతం జిల్లాలోనికి వస్తే 67 బ్లాక్‌లు సమాచారం ఉంది ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే యీ సంవత్సరం ఫిబ్రవరిలో క్రాప్ ఎఫెక్టెడ్ ఏరియాగా డిక్లేర్ చేసే అవకాశం వచ్చింది ప్రభుత్వానికి. మే జూన్ మాసాలలో మాన్‌సూన్స్ ఫెయిల్ అవుతాయి. కాని యాక్చువల్‌గా జూన్ మాసములో రిలీఫ్‌పనులు ప్రారంభం చేసినా ఆగస్టులో నిలిపివేయబడ్డాయి. ప్రొసీజరులో యీ మార్పులవల్ల కలెక్టరులకు సరైన ఆదేశాలులేవని యీ డబ్బు ఖర్చు చేయడంలేదు. అక్కడ డెవలప్‌మెంటు బోర్డులు స్టార్టుచేసిన తరువాత ఏ వర్క్సు తీసుకున్నదికూడా లెవియడంలేదు. సెలక్టు చేసిన వర్క్సు జరగాలంటే తాలూకాముంచి జిల్లా హెడ్‌క్వార్టర్సుకు వెళ్లి ఎండర్సు చేయాలి. తరువాత అవి శాంక్షన్ అయ్యేటప్పటికి కాలాతీతం అయిపోతున్నది. దీనిని రిలీఫ్ అని చెప్పడానికి అవకాశంలేకుండా వున్నది. రిలీఫ్ అంటే నిజంగా పనులు కల్పిస్తే రిలీఫ్ అవుతుంది. కాని డబ్బు యిచ్చినట్లే యిచ్చి మళ్ళా వాపస్ కట్టుకున్నట్లుగా 36 లక్షలు మాత్రమే ఆ జిల్లాలో ఖర్చుచేశారంటే చాలా శోచనీయమైన విషయం. మంత్రిగారు ప్రభుత్వం తరపున యీ చెరువులన్నిటినీ లోతు చేయించడానికి పూనుకోవాలన్నారు. ఇది కంట్రాక్టరులు బ్రతకడానికి మట్టి ఎత్తి కట్టపైన పోయడం అవుతుంది. అసలు మనుషులకు వర్క్ ప్రొవైడ్ చేయాలి. ఈనాడు చిత్తూరుజిల్లాలో మొత్తం స్టేటులో వున్న బావులలో మూడింట ఒక బావి వుంది. అక్కడ మెట్టప్రాంతం, బావులపైననే సేద్యం అవుతోంది. ప్రభుత్వం యిచ్చే గ్రాంటు సబ్సిడీ రూపేణా రైతులకు యిచ్చి క్రొత్త బావులు త్రవ్వించుకోమని చెబితే బాగుంటుంది. న్యూరో సర్జరీ స్కీమువలె దీనిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. చెరువులు లోతు చేయడానికి బుల్‌డోజర్సు ద్వారా చేయిస్తే ఎక్కువ నీరు నిలవడానికి అవకాశం ఉంటుంది. ఒక ముఖ్య విషయం ఉన్నది. మేము బార్డర్ తాలూకాలో ఉన్నాము. ఫుడ్ పొజిషను చాలా శోచనీయంగా ఉంది. హోల్‌సేలర్ నుంచి రిటెయిలర్ తీసుకుంటాడు. రిటెయిలరుకు ట్రాన్సుపోర్టు రేటు యివ్వడంలేదు. అతను అమ్మడానికి ప్రభుత్వం ఒక రేటు నిర్ణయించింది. కాని అతను ఆ రేటుకు అమ్ముతున్నాడా అంటేలేదు. ప్రభుత్వదృష్టికి తెస్తే వారు ఎక్కువకు అమ్ముకున్నా కాని ఏమీ అడగలేని పరిస్థితిలో వున్నామని తహశీల్దారులు కూడా అంటున్నారు. ప్రభుత్వం రిటెయిలర్సుకు ట్రాన్స్‌పోర్టు రేటు యిచ్చి నిక్కర్చి అయిన రేటుకు అమ్మేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. పూర్వం—ఫుడ్ పాలసీల్లో—ఐడెంటిటీ కార్డులు యిచ్చేవారు. ఇప్పుడు ఆ సిస్టం తీసేశారు. ఏ గ్రామంలోనైనా మొదట ఎవరుపోతే వారికి ఒక పూట భత్యం యిచ్చి మిగతావారికి లేదని చెబుతున్నారు. ప్రభుత్వం యీ బార్డరు తాలూకాలలో ఐడెంటిటీ కార్డులు యిస్యూచేసి యీ భత్యం అందరికీ అందేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. చిత్తూరు జిల్లాకు నాలుగు రిగ్స్ సప్లయి చేశారు. వాటిని యిప్పుడు త్రాగునీటి బావులకోసం ఉపయోగిస్తున్నారు. ఇప్పటికి అవి వచ్చి రెండుమాసాలైనా నాలుగు బావులుమాత్రం లోతు చేయబడ్డాయి. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను హైదరాబాదులో ఉంది. వాటికి ఏ చిన్న సామానుపోయినా హైదరాబాదు నుంచే అక్కడకు వెళ్లవలసి ఉంటుంది. మాకు యిప్పటికే చాలా గ్రామాలలో త్రాగునీరు లేకుండా ఉన్నది. ప్రభుత్వం దీనిని ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలకు త్రాగునీటికోసం రిగ్స్ ద్వారా

బోర్సు వేయించడానికి చూడాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈ బాధా నివారణ కోసం చిత్తూరుజిల్లాలో కొన్ని తాలూకాలు సర్వే చేయడానికి ప్లానులు వేశామన్నారు. ఈ ప్లానులో ఎన్నికకాబడిన తాలూకాలలో అయినా వెంటనే వాటి అభివృద్ధికోసం ప్రత్యేకంగా పూనుకోవాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—ఆధ్యక్ష, మన రెవిన్యూ మంత్రిగారు యీ కరువు నివారణ పనుల గురించి సింహావలోకనం చేస్తూ ఒక సమీక్ష యిచ్చారు. ఇదంతా అంకెల గారడీ మాదిరిగానే ఉంది. అందులో శాశ్వత నివారణ పథకాలు ఏమి రూపొందించినది వారు చెప్పలేదు. డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో 1.5 రిటరన్ కావాలని ప్రభుత్వంవారు శాసనం చేశారు కాని దానివల్ల లాభం ఏమీలేదు. అది తీసివేయాలని ప్రభుత్వానికి మీద్వారా మనవిచేస్తున్నాను. అన్ని ఇరిగేషను వర్క్సుకూడా తీసుకునే వరకు కూడా తాత్కాలికంగా—కరువు నివారణచేసే వీలుండదని మనవిచేస్తున్నాను. చిన్న నదులు, వాగులు మున్నగువాటికి ఆనకట్టలు కట్టి నీటిని నిలవచేయాలి. చెట్లు చేమలు ఉంటేకాని వర్షాలు రావు. మనరాష్ట్రంలో అడవి సంపద 22 పర్సంటు వరకే ఉంది. అది 35 పర్సంటు అయితేకాని వర్షాలు కురవవు. అడవులను విరివిగా పెంచడానికి పూనుకోవాలి. ఫామిన్ రిలీఫ్ వర్క్సు క్రింద ఖర్చుచేసే డబ్బంతాకూడా కాంట్రాక్టరులకే పోతున్నది. ప్రభుత్వమే కొన్ని రిగ్స్ కొని ప్రతి అయిదు ఎకరాలకు ఒక డీప్ బోర్‌వెల్ వేయించి, ఆపరేషన్ హార్డురాక్ అని జియొలాజికల్ సర్వేలో కొత్త వాటరు సప్లయి సోర్సెస్ టాప్ చేస్తేనేగాని మనం రిలీఫ్ యివ్వలేము. విద్యుచ్ఛక్తి సరఫరా విషయం ఉన్నది. ఇది రెమ్యూనరేటివ్ స్కీముకాదని ఆపుదల చేస్తున్నారు కాని కరువు ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి విరివిగా ఇస్తే అక్కడకూడ ఎక్కువ పంటలు పండించడానికి అవకాశాలు లభిస్తాయి. విద్యుచ్ఛక్తికి ఒక హద్దు పెట్టకుండా క్షామపీడిత ప్రాంతాలలో సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత ఎబాలిషన్ పుడ్‌జోన్సు సంగతి చెప్పారు.

(Dr. T. S. Murthy in the Chair)

తరువాత చెక్ పోస్టుల విషయం చెప్పారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. రూజ్‌వెల్టు న్యూ డీల్, లెనిన్ పీపుల్స్ ప్లాన్ తీసుకువచ్చినట్లు మన రాష్ట్రానికి కూడా ఒక ప్లాన్ తీసుకురాకపోతే కరువు శాశ్వత నివారణ చేయలేము. క్షామం ఎప్పుడూ విలయ తాండవం చేస్తూనే ఉంటుంది అని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మానవ సేవే మాధవ సేవ అన్నారు కాబట్టి తిరుపతి తిరుమల దేవస్థానం వారు కొన్ని కోట్లతో డెవలప్‌మెంటు ఫండు పెట్టారు. దాని నుంచి ప్రభుత్వం కొంత ఫండు తీసుకొని క్షామ ప్రాంతానికి సహాయంచేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. క్రాప్ ఇన్సూరెన్సు స్కీము గురించి ఒక్క మాటైనా లేదు. డెన్మార్కు, హాలెండువంటి దేశాలలో హెయిల్ స్టార్మ్సు వచ్చే ప్రాంతమైనప్పటికి కూడా క్రాప్ ఇన్సూరెన్సు జరుగుతుంటే మనదేశంలో ఎందుకు అటువంటి పథకాలు రూపొందించకూడదని అడుగుతున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో విరివిగా ఆహారధాన్యాలు పండుతుంటే కేరళకు మిగతా రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. ఇక్కడ మనకే కరువు పరిస్థితులు ఉన్నప్పుడు ఇటువంటి సరఫరాలను తగ్గించుకొని కేంద్ర సహాయం తీసుకొని ఆదుకోకపోతే మనకు ఎవరు సహాయం చేస్తారు ? కేంద్ర సహాయానికి ఎక్కువగా కృషి చేయాలని కోరు

తున్నాను. శాశ్వత కరువు నివారణకు రాయలసీమకు తెలంగాణాకు ప్రత్యేక నిధులను ఏర్పరచి సత్వర చర్యలు తీసుకోకపోతే ప్రజలకు సంతృప్తికలుగదు. లేకపోతే కరువుకు ఒక మంత్రి ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది అని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) :—అధ్యక్ష. మంత్రిగారు సెలవిస్తూ ఈ సంవత్సరం 20 జిల్లాలలో వచ్చిన కరువుకు 8 కోట్లు రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. అందులో అనంతపురం జిల్లాలో 105 లక్షలు ఖర్చుచేసినట్లు చెప్పారు, మిగతా జిల్లాలలో 7 కోట్లు పైచిలుకు ఖర్చుచేసినట్లు తెలుస్తున్నది. 105 లక్షలలో తుంగభద్ర యెగువ కాలువ సెకండు ఫేజుకు ప్లాను అలాట్మెంటు ప్రకారం ఖర్చుచేసిన 40 లక్షలనుకూడా ఇందులోనికే తీసుకోవాలి. ఆ మొత్తంకూడా ఇందులో చేరడం వల్లనే 105 లక్షలు అవుతోంది. దానికికూడా మేము సంతోషిస్తాము. అనంతపురం జిల్లాకే ఖర్చు చేసారనే అభిప్రాయం ఉండవచ్చును. చేయవలసినంతవరకు పనులు సక్రమంగా చేస్తూ వచ్చారు. వాస్తవానికి 4 రిగ్‌లు పనిచేస్తున్నాయి. తరతరాల నుంచి గ్రామాలలో 3, 4 మైళ్ళు పోతేనేకాని మంచినీళ్ళు దొరకడంలేదు. అటువంటి చోట్ల ఇవి పనిచేస్తున్నాయి. మంత్రిగారు సెలవిచ్చినట్లు 10, 15 గ్రామాలలో మాత్రం మంచినీళ్లు పడలేదు. జియాలజిస్టులు చెప్పినచోట వేసారు. పనులు ఖర్చు పెట్టిన దానికి సక్రమంగానే జరిగాయి. కాని సూపర్‌వైజింగ్ స్టాపును ఇస్తే తప్ప యీ పనులు దండుగ, నిరుపయోగం అయే ప్రమాదం ఉన్నది. చెక్ లేకుండా ఉన్నది. కలెక్టరుగారు ప్రభుత్వ దృష్టికి కూడా తెచ్చారు. స్టాపు శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తోంది. ఆ మాత్రం చేయకపోతే ఖర్చు చేసిన దానికి ఫలితం లేకుండా పోతుంది. రేపు ప్రొద్దుట ఐనా జాగ్రత్తపడవలసి ఉన్నది. తరతరాలనుంచి సంవత్సరం మార్చి సంవత్సరం ఆ ప్రాంతాలలో వస్తున్నది. అటువంటి ప్రాంతాలను అప్పుడప్పుడు కరువు వచ్చే ప్రాంతాలను డిఫరెన్సియేట్ చేయకపోతే ఎట్లా? మొన్ననే పత్రికలలో చూచాము. ప్లానింగ్ కమీషన్‌వారు రెండు మూడు కేటగరీస్ చేయబోతున్నారు. జియాలాజికల్‌గా ప్రకృతి అనుకూలంగా లేని కారణంచేత కరువుకు గురిఅవుతున్న ప్రాంతాలను మొదటి స్థాయి ఇస్తే తప్ప రాయలసీమకు ప్రయోజనం ఉండదు. రోజూ చచ్చేవాడికి ఏడ్చేవాడెవడు అనే ఫీలింగ్ రాయలసీమ వారికి వచ్చిందని మంత్రిగారికి చెప్పక తప్పదు. మేము తరతరాలుగా కరువుతో బాధపడుతున్నాము. వెస్టు గోదావరిలో కొన్నిచోట్ల, విశాఖపట్నం జిల్లాలోను శ్రీకాకుళం జిల్లాలోను కొన్నిచోట్ల ఈ సంవత్సరం కరువు వచ్చినంత మాత్రంచేత, వారు కేకలు వేసినంత మాత్రంచేత, అక్కడ ఖర్చు చేసారని మాకు బాధలేదు కాని మాకు చూపవలసిన శ్రద్ధమాత్రం చూపలేదని చెప్పవలసి ఉన్నది. ఏమి ఖర్చు చేసినా రేపు పర్మనెంటుగా ఉపయోగపడాలి. ఈ కరువు ప్రాంతాలను గురించి మీవద్ద ఏదయినా మాస్టరు ప్లాను ఉన్నదా? అటువంటి మాస్టరు ప్లాను తయారుచేసి దానిక్రింద ఖర్చు చేసినట్లయితే ఉపయోగం ఉంటుంది. అటువంటి మాస్టరు ప్లాను లేదు. ఇప్పుడయినా మాస్టరు ప్లాను తయారు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంగయ్య (మార్కాపూర్) :—అధ్యక్ష. మంత్రిగారి ప్రకటనలనుసరించి 10 మాసాలుగా నా నియోజకవర్గంలోని ప్రజలందరికి ప్రభుత్వం కరువు పరిస్థితులను ఎదుర్కొడానికి సిద్ధంగా ఉన్నదని ప్రచారంచేస్తూ వచ్చాను. నెలరోజుల

క్రిందట నా నియోజకవర్గంలోని ప్రజలకు ఇక మిమ్ములను దేవుడే రక్షించాలని చెప్పి వచ్చాను. అదే ఈనాడు మంత్రిగారికి చెబుతున్నాను దయచేసి ప్రభుత్వం కూడా దేవునే నమ్ముకోండి, ప్రభుత్వాన్ని నమ్ముకోవద్దు అని చెప్పినట్లయితే అందరికీ మేలు చేసినట్లు అవుతుంది. మంత్రిగారికి నేను ఒకటి చెప్పదలచుకున్నాను—మీరు మీ అధికారుల లెక్కలవల్ల మోసపోతున్నారు. మీరు మిమ్ములను మోసపుచ్చుకుంటున్నారు. మమ్మల్ని మోసపుచ్చుతున్నారు. మేము వెళ్ళి ప్రజలను మోసపుచ్చాలని మీ అభిప్రాయం ఏమో తెలియదు. ప్రభుత్వం ఏదో చేస్తుందని చౌకదుకాణాలు పెడతారని మీ ఏజంటుగా నేను ప్రచారం చేసాను. గ్రామ గ్రామాన తిరిగి చెప్పాను. అసలు ఇది కరువు కాదని మీ డిప్యూటీ కలెక్టరు ప్రచారం చేస్తున్నాడు. డ్రాట్ అనండి అంటున్నారు. మీ బుద్ధికి పుట్టినట్లు అంటాము. ప్రజలకు సహాయం చేయండి. దీనికి పలికేవారు లేరు. రెవెన్యూ మంత్రిగారి ఉద్దేశం మంచిదే కావచ్చు. అక్కడ ఏవీ అమలు జరగడంలేదు. మీకు వచ్చే లెక్కలు సక్రమమైనవి కావు. మధ్య మాకు సంకటం అయిపోయింది. శాసనసభ్యులుగా పేరుకు మాత్రం ఉంటున్నారా అని అడుగుతున్నారు. ప్రభుత్వం ఈ విధముగా చేస్తున్నదని చెబితే మరుక్షణమే తహశీల్దారు, కలెక్టరు హామీ ఉందా, సెక్యూరిటీ ఉందా, లంచాలు ఏవి అని అడుగుతూ ఉంటే మీరు ఎందుకు శాసనసభ్యులుగా ఉండేది అని నిలదీస్తి అడుగుతున్నారు. అందు చేత మా నియోజకవర్గాలలో గ్రామాలకు వెళ్ళడానికి మొగం చెల్లడంలేదు. మార్కాపురం నియోజకవర్గం కర్నూలు జిల్లాలో ఎప్పుడూ సీరియస్‌గా ఫ్యామిన్‌తో సఫరవుతున్న నియోజకవర్గం. మంత్రిగారు ఆంధ్ర రాష్ట్రంలో పేరుపొందిన కంభం చెరువులో ఒక చుక్క నీరుకూడా లేదు అన్న యదార్థాన్ని స్వయంగా చూశారు. మూడు పైరులు పెయిలు కావడం చూసి ఆబ్బా అని ఆశ్చర్యపడినారు; అయినా కరువు పని ఒకటికూడా యివ్వడంలేదు. 51 లక్షలు యిచ్చినారంటున్నారు. మైనర్ ఇరిగేషనుకు నార్మలు పబ్లికు వర్క్స్, సమితి పనులకు, ఫారెస్టు పనులు యివన్నీ కలిపి లెక్కపెట్టి కరువు పని క్రింద యిచ్చినారంటున్నారు. చాలా జాగ్రత్తగా చూసినాము. ప్రభుత్వం చేసిన ప్రకటనలో కరువు అనే మాట లేదు. అందుచేత దేవుని నమ్మవలసినదని ప్రభుత్వాన్ని నమ్ముకోవద్దని నియోజకవర్గంలో చెప్పిన విషయం బాధాకరంగా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇకమీదటనైనా ఒకసారి అధికారులను ప్రజాప్రతినిధులను సమావేశపరచి విధానంతో ఎక్కడ లోపం ఉందో తెలుసుకుని మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నాను. ఉద్దేశ్యము బాగానే ఉంది కాని అమలు జరగడం లేదు. లోటు ఎక్కడ ఉందో గ్రహించాలి. ఒక గౌరవ సభ్యుడు వచ్చే 8 మాసాలలో కరువు ఎదుర్కోవాలన్నారు. క్షమించండి. ఒక ప్రశ్న వేస్తున్నాను. నిజంగా ప్రభుత్వం కరువు యింకా ఉందని భావిస్తే బ్లాకు ఫేమిను కమిటీలను ఎందుకు రద్దుచేసినారు? దానిలో ఎం.ఎల్.ఏ. సమితి ప్రెసిడెంటు, తహశీల్దారు, బి. డి. ఓ. వీరు నలుగురు మెంబర్స్. వాటిని నెల క్రిందట రద్దు పరచినారు. ఈ ఒకదానికి సమాధానం చెప్పాలి, ప్రభుత్వం మరచిపోయిందా? వర్షం కురిసినంతమాత్రాన కరువు పోయిందనుకుంటున్నారా? కరువులేదనుకుంటున్నారా?

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్ష. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా క్లుప్తంగా ముఖ్యమైన విషయాలకు సమాధానం చెబుతాను. మొట్ట మొదటిది అసలు

కరువువల్ల ఎంత నష్టం జరిగింది అనే ఆంచనా అవసరం. ఎందుకంటే భారత ప్రభుత్వమును సహాయం కోరడానికి కూడా extent of the damage caused రెండవది extent of the relief to be given మనం ఎంతవరకు సహాయం యివ్వ గలుగుతామ. మూడవది సహాయాన్ని అందజేయడానికి తగిన ఏజెన్సీ మెషినరీ ఏది ? ఈ మూడు విషయాలపై ఎక్కువ చర్చ జరిగింది. నాకు కొద్దిగా బాధ అనిపించింది. చాలమంది గౌరవసభ్యులు పరిపాలనా యంత్రాంగం ప్రజా ప్రతినిధులతో సంప్రదించడం లేదని సంతృప్తిని కలిగించడంలేదని ప్రభుత్వ దృష్టికి వ్యక్తిగతంగా శాసన సభ్యులు పెద్దలు చెప్పారు. వారు నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వ్రాయడం జరిగింది. మళ్లా ఉత్తరం వ్రాయడం జరిగింది. ప్రజా ప్రతినిధులను సంప్రదించి తీరవలెనని. మొన్న యిక్కడ శాసనసభ్యులు ఒకరు వారి నియోజకవర్గంలో అప్పులు యిచ్చే పద్ధతి సక్రమంగా లేదు, ఎవరికి అందవలెనో వారికి అందడం లేదు. ఎవరికి అవసరం లేదో వారికి పోతున్నదని చెప్పంగానే నేను కలెక్టరుగారికి టెలిఫోను చేసి యిది మంచిపని కాదు, శాసనసభ్యులను సంప్రదించకుండా ప్రజా ప్రతినిధులకు తెలియకుండా కార్యక్రమం జరిగితే విలువపోతుంది, విమర్శకు గురి అవుతారు కాబట్టి ఏమి చేయదలచారో ఏది అవసరం ఉందో వారిని సంప్రదించి చేయవలసింది, శాసనసభ్యులను సమితి ప్రెసిడెంట్లను కాన్ఫిడెన్సులోకి తీసుకోవాలని చెప్పడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : — జనగాంలో శాసన సభ్యురాలు శ్రీమతి విమలాదేవి గారిని 'నువ్వు ఎవరివో తెలియదు, బయటికి వెళ్లు' అని అవమానించిన విషయం మంత్రిగారికి తెలియదా ?

శ్రీ వి. బి. రాజు :— అది సరిచేయబడింది. వారు చెప్పినది సత్యమేనని భావిస్తూ ఎందుకు జరిగిందని ఆలోచనలో పడవలసిన అవసరముంది. ఎక్కడయితే ఉద్యోగస్తుల మనస్తత్వం ప్రజలను కలుపుకుపోదాం అని ఉన్నదో అటువంటి చోట బాగానే జరుగుతోంది. నేను కలెక్టర్ల పేర్లను చెప్పదలచుకోలేదు. నేను జిల్లాలలో పర్యటన చేస్తున్నప్పుడు ప్రజా ప్రతినిధులను వెంటపెట్టుకొని శాసనసభ్యులను సమితి ప్రెసిడెంట్లను సూటిగా ప్రశ్నిస్తున్నాను. నేను బహిరంగంగా ప్రకటన చేస్తూవచ్చాను. మీరు చేస్తున్నపని ఏది అవసరమో ఏది అవసరం లేదో మీరు ఏది చెబితే దానిని విని అధికారులు చేయాలి కాని అధికారులు కొరింది చేయడంకాదు అని చెప్పడం జరిగింది. నేను రివిన్యూ శక్రటరీతో చెబుతూ వచ్చాను. ఎందుకంటే వారు ఛార్జ్ ఆఫ్ డ్రాట్ రిలీఫ్. పదే పదే యివన్నీ జ్ఞాపకం చేయవలసిందని మళ్లా జ్ఞాపకం చేస్తున్నాము. కొద్ది కాలంలో పొరపాటు ఉంటే సవరిస్తాను. ఇకముందు ఏజెన్సీ విషయంలో అటువంటి విమర్శకు అవకాశం లేకుండా చేస్తాను. కలెక్టరుగారిని ఎందుకు ఉంచామంటే తొందరగా కార్యక్రమం జరగడానికి. అంతకంటే వేరే కారణం లేదు. అతని పైన ఎక్కువ బాధ్యత పెట్టడం జరిగింది. ఆ యనతో జిల్లా పరిషత్తు చైర్మను ప్రజాప్రతినిధి యిద్దరినీ కలిపి బోర్డు అన్నాము. వారికి అప్పచెప్పినాము. ఈ లోపల హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఏమి అడిగినారు, అయ్యా, కలెక్టరుగారికి యీ పనులు అప్పచెప్పడంవల్ల పేమెంటులో ఆలస్యం అవుతుంది అంటే ఏ డిపార్టుమెంటుకి ఆ డిపార్టుమెంటు విడగొట్టమంటే చీఫ్ ఇంజనీర్, మేజర్, మైనర్

రోడ్స్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారికి కూడా అప్పచెప్పినాము. తొందరగా పని జరగడానికి ఎన్ని పద్ధతులు అనుసరించాలో అవి అనుసరించాము. సక్రమంగా పని జరగడం. ఏది జరిగినప్పటికి ప్రజలకు సంతృప్తి రావాలి. 8 కొట్లు గాని 10 కోట్లు గాని ఖర్చు అయినప్పటికి సక్రమంగా జరుగుతున్నదని ప్రజలకు సంతృప్తి కలగాలి. దీని గురించి యికముందు కూడా శ్రద్ధ వహిస్తాము. ప్రజలు బాధపడుతున్నామని కేకలు వేసి నినాదం చేసేవరకు ప్రభుత్వం ఆగలేదు. వెనకటి అనుభవంతో పోల్చినప్పుడు ప్రభుత్వం ముందడుగు వేసినది. దానికి నిదర్శనం రాష్ట్ర చరిత్రలో 21 కోట్ల 75 లక్షలు శాంక్షను ఎప్పుడూ జరగలేదు. మనం పేదరికంలో ఉన్నప్పుడు వేస్ అండ్ మీన్స్ పొజిషన్ కష్టంలో ఉన్నప్పుడు ఏప్రిలు 68, మార్చి 1969 మధ్య ప్రభుత్వం గ్రాట్ రిలీఫ్ కోసం శాంక్షను చేసినది. 21 కోట్ల 75 లక్షలు శాంక్షను చేయడం బోల్డ్ స్టెప్. నేను ప్రభుత్వంలో ఒక భాగంగా ఉన్నాను కనుక చెబితే బాగుండదు కాని ది చీఫ్ మినిస్టర్ డిజర్వ్స్ ఆల్ కంగ్రాట్యులేషన్స్ ఫర్ ది బోల్డ్ స్టెప్స్ హి హేజ్ టేకెన్ యాజ్ ఫైనాన్స్ మినిస్టర్. ఈ పొజిషన్‌లో అంత మొత్తం డ్రాట్ రిలీఫ్‌కోసం శాంక్షను చేయడం కమిట్మెంటు చాలా పెద్దది. రిలీజెస్ కూడా 12.55 కోట్లు చేసినాము. దానిలో 8.1 కోట్లు అడ్మినిస్ట్రేషను ఖర్చు చేయగలిగినది. అంతకంటే ఎక్కువ ఖర్చుచేయలేకపోయింది. ఎందుకు ఖర్చు పెట్టలేకపోయిందో కూడా కనుక్కున్నాను. వర్షాలు పడ్తే చెరువు నిండడానికి ఏర్పాటు చేయండిగాని గట్లమీద మట్టి పోయడం వద్దన్నాను. నాగొంతన్నా కొయ్యండి గాని గట్టుమీద మట్టి పోయకండి అన్నాను. ఎక్కువ ఫీడరు చానల్సు పూడిపోయినవాటిని త్రవ్వండి నాలుగు చుక్కలు నీరు రావడానికి బాగుచేయండి. డిస్ట్రిబ్యూటరీస్ బాగుచేయించండి అన్నాను. పాత రోడ్లు బాగుచేయండి, కాంటూరు బండింగ్ చేయించండి అన్నాను. ముఖ్యమంత్రిగారు కూడా డబ్బుకోసం ఆగవద్దు పని చేయించండి అని చెప్పినారు. 8.1 కోట్లు ఖర్చుపెడితే దానిలో భారత ప్రభుత్వంనుంచి వచ్చిన అసిస్టెన్స్ 7.5 కోట్లు. నేను మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు మన వేస్ అండ్ మీన్స్ పొజిషన్ బాగులేదంటే వెంటనే ఒక కోటి రిలీజ్ చేస్తున్నామని చెప్పినారు. ఈ పాటికి రిలీజ్ చేసే ఉంటారు. ఇంకా రిలీజ్ చేయడానికి ప్రామిస్ చేసినారు. ఏప్రిలునుంచి మార్చివరకు 12 55 కోట్లలో మీరు ఎంత ఖర్చుపెడతారో మరునాడే రిలీజ్ చేస్తాము. ఆ లిమిటు వరకు. సుబ్లా మా టీము మీ దగ్గరకు వస్తుంది. పరిశీలనచేస్తారు. శ్రీకాకుళంలో 55 లక్షలు రిలీజు చేశారు, దానిగురించి ఆలోచిస్తున్నాము. డిసెంబరు మధ్యలో మా టీము వస్తుందని చెప్పారు. I have no ground to complain against the Central Government. డెప్యూటి ప్రధానమంత్రిగారు ఇక్కడకు వచ్చి చూశివెళ్ళారు. When I went to him he spoke with all sympathy and was ready to release money. కేంద్రప్రభుత్వాన్ని అని లాభంలేదు. దీనికో ఫార్ములా వుంది. ఐ విల్ ఇన్‌ఫార్మ్ ఇట్ లేటగ్ ఆన్, లోన్ విషయంలో కాని, ప్రి గ్రాంట్ విషయంలోకాని మన ప్రభుత్వం ఏమీ లోటు చేయలేదు. ఇట్ హ్యేజ్ టేకెన్ ఎ బోల్డ్ స్టెప్. స్కీమ్స్ విషయం నేను ఇంతకుముందే చెప్పాను. ప్రొడక్టివ్ స్కీమ్స్ అని చెప్పాను. భారతప్రభుత్వము, ప్లానింగు కమీషన్ ఎప్పటికప్పుడు ప్లాన్స్ పంపించండి అంటున్నారు ఇక ఇలాంటి చిక్కులలో పెట్టదలచుకోలేదు. ఏవో గీతలు గీయడం కాదు

71 తాలూకాలు ఏవి వున్నాయో, ఏవి క్రానిక్ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ వున్నాయో వాటికి మ్యాప్స్ తయారుచేయించాము, రిపోర్టు సిద్ధంగా వుంచాము. అనంతపురంలో 11 తాలూకాలు, చిత్తూరులో 8 తాలూకాలు, కడపలో 8 తాలూకాలు కర్నూలులో 13 తాలూకాలు, నెల్లూరులో 6 తాలూకాలు, గుంటూరులో 4 తాలూకాలు, హైదరాబాదు జిల్లాలో 4 తాలూకాలు, మెహబూబ్‌నగర్‌లో 10 తాలూకాలు, నల్గొండలో 7 తాలూకాలు, వరంగల్లులో 1 తాలూకా మొత్తం 71 తాలూకాలు క్రానిక్ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్. జూన్‌లో ఇంకా కొన్ని పచ్చాయనుకోండి. ఐ విల్ కీప్ ఎ వాచ్ ఓవర్ ఇట్. బేసిక్‌గా అన్నిటినులూ కావాలి. కాని ప్రైయారిటి వుండాలి, మొట్టమొదట దేనికి ఎక్సైండ్ కావాలి అంటే వాటర్. అందుకనే యగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారిని అడిగాము; మీరు ఏ కార్యక్రమం చేయగలుతారు అని. వారు పదివేల బోరింగ్ పెల్స్ ఇస్తామని చెప్పారు, ఇది ఫరమ్ కమిట్‌మెంట్, ఎంతడబ్బు ఖర్చుపెట్టామనేది కాదు. మన ఫిజికల్ టార్గెట్ చూసుకోవాలి. సుబ్బారాయుడుగారు చెప్పారు. దట్ వాజ్ ఎ గ్రేట్ సక్సెస్ అనంతపురం ఏరియాలో ఎప్పుడూ మంచినీటికి నోచుకోని ప్రదేశాల్లో ఇవాళ మంచి నీరు పడింది, వారి ప్రాబ్లెమ్ పర్మనెంటుగా తీరిపోయింది. ముందు డ్రింకింగు వాటర్‌కు ప్రైయారిటి ఇవ్వాలి. 1969 లో ఇది పూర్తిచేయాలని ప్రయత్నం చేస్తున్నాం. ఈ సెంటిఫిక్ ఏజ్‌లో, ఈ టెక్నాలాజికల్ ఏజ్‌లో క్లయిమ్స్ మీద ఆధారపడి వ్యవసాయానికి ప్లాన్స్ వేయడం మంచివి కాదు; వంద సంవత్సరాల చరిత్రలో మనకు కనబడుతున్నది సకాలంలో వర్షం కురవనప్పుడు మీరు ఏమి చేస్తున్నారని రైతులు అడుగుతున్నారు. ఈ సమయంలో we must take the fullest advantage of technology. ఈ గ్రౌండ్ వాటర్‌ను తీయడంలో ఈ టెక్నాలజి అండ్ సైంటిఫిక్ నాలెడ్జిని పూర్తిగా ఉపయోగించుకోవాలి. ముందు సర్వే కావాలి. నేను సుబ్బయ్య గారితో ఎర్రగొండపాలెం వెళ్ళాను. ఒక బావి దగ్గరకు వెళ్ళి చూశాను. ఆ రైతు అయ్యా నేను మోట కొట్టినప్పుడు ఎన్ని ఎకరాలు సాగుచేశానో, ఎంత పండించానో ఇవాళ పంపు పెట్టినా అన్ని ఎకరాలే, అంత సాగే అవుతున్నది, నేను పెట్టిన 4,000 పెట్టుబడి నిరుపయోగం అయినది అని చెప్పాడు. There is no cooperation at that level. ఇన్‌డిస్క్రిమినేట్‌గా బావులు త్రవ్వారు. వంద గజాలకో బావి ఉంది. బావి త్రవ్వుకొని విద్యుచ్ఛక్తి పెట్టుకొంటే బాగుపడతాయని రైతుకు చెప్పాను. ఈజ్ ఇట్ కరెక్ట్? వెనుక 5 ఎకరాల పొలం, రెండెద్దులు, ఒక బావి. పంపు. విద్యుచ్ఛక్తి యిస్తే రైతు బాగుపడతాడని చెప్పాము. వంద గజాలలో నాలుగు బావులు త్రవ్వుకొన్నారు. అందరూ దెబ్బ తిన్నారు. Therefore this economy is bad. Agro-Industrial Corporation is our future. దానినుండి సంపూర్ణమైన లాభం పొందాలి. వారు పదివేల బావులు యిస్తామన్నారు. ఇప్పుడు కోస్టల్ డిస్ట్రిక్ట్సు ఆఫ్ ల్యాండ్‌లో, తెలంగాణాలో, రాయలసీమలో నీరు కావాలి. నీరు ఎక్కువగా డెల్టా ఏరియాలో వుంది. యుగస్లేవియా నుండి ఎక్స్‌పర్టు కంట్రాక్టు తీసుకొంటామన్నారు. ఒక బావి త్రవ్వితే 150 నుండి 200 ఎకరాల వరకు సాగు అవుతుంది. ఒక్క బావికి లక్ష రూపాయలు అవుతుంది. తెలంగాణాలో వంద అడుగులు పోయి త్రవ్వితే లాభంలేదు. 50 అడుగుల నుండి హార్డ్ రాక్. ఎక్కడ నీరు వుంటుందో

అక్కడ్నుంచి తీయాలి. అది ప్లెంటిస్ను చేయాలి. జియాలాజికల్ సర్వే కావాలి. దానికోసం నాల్గవ ప్రణాళికలో 90 లక్షలు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. మొన్ని మధ్య నేను కేంద్రమంత్రి పేథీగారితో మాట్లాడాను. వారు చెప్పారు, ఐ ఎన్ సైర్ లీ ఎగ్రి విత్ యు. యు కాల్ ఎ మీటింగ్ ఇన్ జనవరి ఇన్ హైదరాబాద్. జియాలాజికల్ పీపుల్ను పిలుద్దాం, ప్లానింగు కమీషన్ వారిని పిలుద్దాం. నైబరింగ్ స్టేట్ మహారాష్ట్ర, మైసూరు వారిని పిలుద్దాము. గ్రౌండ్ వాటర్ను సంపూర్ణంగా మనం తీయటానికి పథకాలు ఆలోచించాలి, లెటజ్ ప్రిపేర్ ఎ స్కీమ్ అని వారు అన్నారు. ఇదే డ్రాట్ రిలీఫ్ స్కీమ్ అన్నారు. 150 కోట్లు అంటే కాదు. వుయ్ మస్టు గో ఐటమ్ బై ఐటమ్ అన్నారు. నాల్గవ ప్రణాళికలో ముఖ్య కార్యక్రమం స్పిల్ ఓవర్ స్కీమ్స్. డెవలప్మెంటు ఆఫ్ దీజ్ ఏరియాస్. ప్లాను కేవలం నీరు తాగుదామనే కాదు. ఎంతవరకు బండింగ్ చేసి స్ట్రిక్ట్స్ ఆపామో ఆంతవరకూ లాభంలేదు, నేను శ్రీకాకుళం పర్యటనకు వెళ్ళినప్పుడు సూపరెంటిండింగ్ ఇంజనీర్కు చెప్పాను. కాల్వలలోని నీరు సముద్రంలోకి పోతున్నది. ఒక్కొక్క మైలుకు రెండు మూడు గుండు రాళ్లు అడ్డం వేయండి. వర్షం వచ్చినప్పుడు రెండు గంటలు నీరు ఆగుతుంది. అక్కడ సర్కులేట్ అవుతుంది, అన్ని స్ట్రిక్ట్స్కు అలా చేయించండి అని చెప్పాను. నేను కర్నూలు వెళ్ళాను. పిఠతల రంగారెడ్డిగారు నా వెంట ఉన్నారు. బండ్ను కూడా దున్ని వేరుసెనగ వేశాడు. హి డిడ్ నాట్ రియలైజ్ ది ఇంపార్టెన్స్ ఆఫ్ ది బండ్. బండ్ కూడా దున్నితే అదీ పోయింది. ఇదీ పోయింది.

శ్రీ ఎం.బి. పరాంకుశం :—శ్రీకాకుళంజిల్లాలో కాల్వలలో నీటిని అడ్డిభూములకు పంపటానికి మంత్రిగారు తాపత్రయపడుతున్నారు. కాని నదులలో నీటిని 5 పర్సంటు మాత్రమే వుపయోగించి మిగిలినదంతా సముద్రంలోకి పోతుంటే దానిని పంప్ సెట్ను ద్వారా తోడి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా వుపయోగించటానికి వీలుగా వుంటె ఆ పనిని మాని భూగర్భంలో వున్న నీరు తీయడానికి మంత్రిగారు ఎందుకు తాపత్రయపడుతున్నారు?

శ్రీ వి. బి. రాజు :—నేను అక్కడే భేదిస్తున్నాను. ఒక చెరువుక్రింద పది ఎకరాలకు నీరు సరిపోతుందనుకోండి. రైతుంతో పోటీపడి మరో పది ఎకరాలకు నీరు పారిస్తే మొత్తం అంతా పోతుంది. అందుచల్ల నేను చెప్పేది ఈ డిఫికల్ట్ ఏరియాస్లో సర్ఫేస్ వాటర్ను ఉపయోగించుకొందాం అనే తాపత్రయం పోవాలి. కృష్ణా, గోదావరి, పెన్న లేక పంశధార, నాగావళి యీ పెద్ద సిస్టమ్స్ క్రింద కాదు నేను చెప్పేది, అక్కడక్కడవుండే చిన్నచిన్న కాల్వలు ప్రవహిస్తూవుంటాయి. రెండుగంటలసేపు వర్షంపడితే దానిని గనుక ఆపకపోయినట్లయితే అది సర్ప్లస్కాదు. పెద్ద పంప్ సెట్స్ పెట్టి గనుక నీళ్ళు తీసుకున్నట్లయితే వాటర్ లెవెల్ క్రిందకు పెడుతుంది. ఈ విషయాలన్నింటిగురించి ఆలోచించడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—కాంటూర్ బండింగ్ గురించి మంత్రిగారు చెబుతున్నారు. వన్ఫోర్త్ గవర్నమెంటు సబ్సిడీ యిస్తున్నది. త్రీ ఫోర్త్స్ రైతు భరించాలి. క్రానికల్లీ ఎఫెక్టెడ్ ఏరియాస్లో 75 పర్సెంట్ వరకూ గవర్నమెంటు బేర్ చేయవిదే లాభంలేదు, వానిగూర్చి ఎందుకు ఆలోచించడం లేదు?

శ్రీ వి. బి. రాజు :—మనముందు బిల్లు వున్నది. దానిని చర్చించబోతున్నాం. ముఖ్యమంత్రిగారుకూడా యీ విధంగా ఆలోచిస్తున్నారు. ఈ అప్పులు యివ్వడం, రెవిన్యూ డిపార్టుమెంటు వసూళ్ళకు వెంటబడి బాధించడం.....యీ విధంగా అప్పు యివ్వడంవలన, వారు పుచ్చుకోవడంవలన ఎంతవరకు పనిజరుగుతున్నదీ? అనేది ఆలోచించాలి. పది బావులకొరకు అప్పులు యివ్వాలి అంటే— ఎలక్ట్రిసిటీ బోర్డుకొరకు లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ దగ్గర తాకట్టుపెట్టడం, పంపుసెట్టు తీసుకురావడం, రెస్టు పెట్టడం యీ గొడవంతా పడ్డేకంటే, ఒక పెద్ద బావి ఏర్పాటుచేసి, ఒక రోటరీ పంపు పెట్టి దీనికంతా గవర్నమెంటే ఖర్చుపెట్టి చేసి, వాటర్ రేట్ గవర్నమెంటు తీసుకుంటే యీ కార్యక్రమం జరగదా? అని వున్నది. రిజర్వ్‌బ్యాంకు, ఫినాన్సింగ్ కార్పొరేషన్, లాండ్ మార్టిగేజ్ బ్యాంకు వారివద్దకు, వీరివద్దకు పోయి బాధలు పడడంకంటే.....ఎట్లాగూ రిజర్వ్‌బ్యాంకు డబ్బేగదా, ఆ డబ్బుతో గవర్నమెంటే చేసి వాటర్ రేటు తీసుకుంటే ఆ డబ్బు సఫలంకాదా? అనే ఆలోచన వున్నది. కాంటూర్ బండింగ్ విషయంలో—రేపు తీసుకొచ్చే బిల్లులోకూడా—వెయ్యి, రెండువేల ఎకరాలు తీసుకుని, నోటిఫై చేసి, దానిని డెవలప్ చేస్తాం. దానిపై డెవలప్‌మెంటు సెస్ వేస్తాం. అప్పుఅని, సబ్సిడీఅని యివన్నీ ఎందుకు? ఆ ఆలోచన వున్నది. అలాగే, మరొకసారి యీ ఫిగర్స్‌కూడా జిల్లాలవారీగా చదివేస్తే గౌరవసభ్యులకు గుర్తువుంటుంది. ఇంతవరకు 69 రిగ్స్ ఫీల్డులో వున్నవి. ఇంతవరకు పి.డబ్ల్యు.డి. వారు, అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు ఉపయోగిస్తున్న రిగ్స్‌కూడా అగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ క్రిందకు వచ్చాయి. ఈ రోజున రిక్వయిర్‌మెంటు యీ విధంగా వున్నది; హైదరాబాదు జిల్లాలో—9; మెదక్ జిల్లాలో—3; నిజామాబాద్ జిల్లాలో—2; వరంగల్లు—2; కరీంనగర్—1; నల్గొండ—3; ఖమ్మం—2 ఈస్టు గోదావరి—12 (అప్ లాండ్స్‌లో) శ్రీకాకుళం—2 ; కృష్ణా—5; గుంటూరు—1; కడప—2; నెల్లూరు—3; చిత్తూరు—4; కర్నూలు—4; అనంతపురం—4; ఆదిలాబాద్—4; మహబూబ్‌నగర్—2; ఈ విధంగా వున్నాయి. ఇందులో విశాఖపట్నం ఎందుకు చేరలేదో, కారణమేమిటో నేను కనుక్కుంటాను. ఇంకో ఫిగర్‌కూడా చెప్పి నేను ముగిస్తాను. ఏప్రిల్‌నుంచి శాంక్షన్ చేసిన మొత్తం— శ్రీకాకుళానికి 134 లక్షల 65 వేలు యిస్తే 106 లక్షల 56 వేలు ఖర్చుపెట్టారు— 15వ తారీఖు ఎరకు. విశాఖపట్నానికి ఒకకోటి 79 లక్షల 65 వేలు యిస్తే ఒక కోటి 49 లక్షల 50 వేలు ఖర్చుపెట్టారు. ఈస్టుగోదావరి— 58 లక్షల 86 వేలకు 47 లక్షల 95 వేలు ఖర్చు పెట్టారు. వెస్టు గోదావరికి 46 లక్షల 86 వేలు యిస్తే 40 లక్షల 62 వేలు ఖర్చుపెట్టారు. కృష్ణకు 22 లక్షల 51 వెయ్యి యిస్తే 18 లక్షల 21 వెయ్యి ఖర్చుపెట్టారు. గుంటూరుకు 7 లక్ష 83 వేలు యిస్తే 55 లక్షల 68 వేలు ఖర్చు పెట్టారు. నెల్లూరుకు 65 లక్షలు యిస్తే 60 లక్షల 69 వేలు ఖర్చుపెట్టారు. కర్నూలుకు 81 లక్ష 91 వెయ్యి యిస్తే 51 లక్ష 67 వేలు ఖర్చుపెట్టారు. అనంతపురం— కోటి 39 లక్షల 10 వేలు యిస్తే కోటి 6 లక్షల 62 వేలు ఖర్చుపెట్టారు. కడపకు 2 లక్షల 15 వేలు యిస్తే 8 లక్షల 45 వేలు ఖర్చుపెట్టారు. చిత్తూరుకు 66 లక్షల 83 వేలు యిస్తే 39 లక్షల 66 వేలు ఖర్చుపెట్టారు. ఇంక, హైదరాబాదు

జిల్లాకు 18 లక్షల 52 వేలు యిస్తే 6 లక్షల 94 వేలు ఖర్చుపెట్టారు. నిజామాబాద్ 32 లక్షల 73 వేలు యిస్తే 21 లక్షల 22 వేలు ఖర్చుపెట్టారు. మెదక్ - 31 లక్ష 63 వేలు యిస్తే 10 లక్షల 22 వేలు ఖర్చుపెట్టారు. మహబూబ్‌నగర్ 33 లక్షల 71 వెయ్యి యిస్తే 8 లక్షల 45 వేలు ఖర్చుపెట్టారు. నల్గొండకు 81 లక్షల 74 వేలు యిస్తే 59 లక్షల 60 వేలు ఖర్చుపెట్టారు, వరంగల్లుకు 22 లక్షల 87 వేలు యిస్తే 6 లక్షల 7 వేలు ఖర్చుపెట్టారు. ఖమ్మంమెట్టుకు 20 లక్షల 84 వేలు యిస్తే, 9 లక్షల 7 వేలు ఖర్చుఅయింది. కరీంనగర్‌కు 35 లక్షల 16 వేలు ఇస్తే 6 లక్షల. 7 వేలు ఖర్చయింది. ఆదిలాబాద్‌కు 15 లక్షల 59 వేలు యిస్తే 2 లక్షల 10 వేలు ఖర్చుపెట్టారు. ఈ విధంగా శాంక్షన్ అయిన మొత్తాలనుండి ఖర్చుపెట్టడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పిన విషయాలన్నింటినీ దృష్టిలోకి తీసుకోవడం జరిగిందని మనవిజేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం : మంత్రిగారు యిచ్చిన లెక్కలప్రకారంగా చూసినట్లయితే జిల్లాలవారీగా యింతమొత్తం శాంక్షన్ అయినప్పటికీ, అక్కడ అంత తక్కువగా ఖర్చుపెట్టడానికి గల కారణాలేమిటి?

శ్రీ వి. బి. రాజు :—నేను చెప్పాను. సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో వర్షాలు కురిసి, చెరువులు, కాల్వలలోకి నీళ్లు రావడంతో వ్యవసాయపనులు ప్రారంభం కావడంతో యీ మైనర్ యిర్రిగేషన్ పనులు జరగలేదు.

శ్రీ డి. వెంకటేశం :—రెయిన్ ఫాల్ ఆన్ యావెన్‌గా వుంటుంది. లేనిచోట్ల కూడా తక్కువ ఖర్చుపెట్టడానికి కారణమేమిటో తెలుసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—మేము ఎక్స్‌ప్లనేషన్ అడుగుతాము.

మినర్ చైర్మన్ :—రేపు ఉదయం 8.30 గంటలకు తిరిగి సమావేశమవుదాం.

(The House then adjourned till Half-past Eight of the Clock on Wednesday the Fourth December. 1968.)